ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారం, మార్చి 27, 2015,

ఇరవై మూడవ సమావేశం, సంపుటం-3, నంబరు-15,

**FRIDAY, THE 27TH DAY OF MARCH, 2015,**

**TWENTY THIRD SESSION, VOLUME - 3, NO.15,**

* * * * *


శాసన పరిషత్తు సచివాలయము,
పబ్లిక్ గార్డెన్స్,
హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **కార్యదర్శి (ఇన్‌ఛార్జ్)** | : | శ్రీ కె. సత్యనారాయణరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు<br>శ్రీ ఎమ్. విజయరాజు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి<br>శ్రీ కె. రాజ్‌కుమార్<br>శ్రీమతి ఆర్. వనితారాణి<br>శ్రీ పి. నరసింహ<br>శ్రీ బి. కమలాకర్<br>డా. వై. కామేశ్వరి<br>శ్రీ ఇ. సంజీవరావు<br>శ్రీ కె. వెంకటేశ్వరరావు<br>శ్రీ డి. జగన్‌మోహన్‌రావు<br>శ్రీ బి. ప్రభాకర్‌రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | శ్రీ ఆర్. శ్రీనివాసరావు |

* * * * *

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు

**శుక్రవారం, మార్చి 27, 2015.**

## అధికార నివేదిక

---

విషయ సూచిక

---

(1) సభా కార్యక్రమం – ప్రకటనలు
(2) ప్రశ్నోత్తరాలు
(3) సభాసమక్షంలో ఉంచే పత్రాలు
(4) ప్రత్యేక ప్రస్తావన
(5) అర్జీలసమర్పణ
(6) కమిటీ నివేదిక సమర్పణ
(7) సమితి నివేదికను ఉంచుట
(8) ప్రకటన
(9) ప్రభుత్వ బిల్లులు

---

**ANDHRA PRADESH LEGISLATIVE COUNCIL**
FRI**DAY, THE 27TH DAY OF MARCH, 2015.**

(THE HOUSE ASSEMBLED AT 10.00 A.M.)
(HON'BLE CHAIRMAN IN THE CHAIR)

* * *

(1) సభాకార్యక్రమం:

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN: I am to announce to the House that I have received the following Message from the Hon'ble Speaker, Andhra Pradesh Legislative Assembly.

"In accordance with Rule 123 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly, I transmit a copy of the following Bills as passed by the Legislative Assembly on 26th March, 2015 and signed by me:

1. The Andhra Pradesh (Issuance of integrated registration and furnishing of combined returns under various Labour Laws by certain establishments) Bill, 2015 (L.A. Bill No.5 of 2015) (As passed by A.P. Legislative Assembly)

2. The Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2015 (L.A. Bill No.6 of 2015) (As passed by A.P. Legislative Assembly).

3. The Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.7 of 2015) (As passed by A.P. Legislative Assembly).

4. The Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015) (As passed by A.P. Legislative Assembly).

5. The Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.9 of 2015) (As passed by A.P. Legislative Assembly).

6. The Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2015 (L.A. Bill No.1 of 2015) (As passed by A.P. Legislative Assembly)

7. The Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015 (L.A. Bill No.3 of 2015) (As passed by A.P. Legislative Assembly).

8. The Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015 (L.A. Bill No.2 of 2015) (As passed by A.P. Legislative Assembly).

9. The Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2015 (L.A. Bill No.4 of 2015) (As passed by A.P. Legislative Assembly).

The above Bills will be taken up today and the Amendments to the above Bills will be received up to 11.30 A.M. today.

**ANNOUNCEMENT**

MR. CHAIRMAN: I am to announce to the House, that the answers pertaining to 70 Starred Questions, 8 Un-starred Questions which were not included in the business, on any day till 27.03.2015, are placed on the Table of the House and they shall form part of the proceedings of the House.

I am also to announce to the House that the Ministers concerned are, hereby, directed to furnish the replies directly to the Members, as regards the remaining Starred, Un-starred, Short Notice Questions and Notice under Rule 70 which were admitted and communicated to the Departments and for which answers have not been furnished, under intimation to this Secretariat.

MR. CHAIRMAN: Now Item No. I question hour.

(2) **ప్రశ్నోత్తరాలు ః**

**ఎస్‌టిల కోసం ప్రత్యేక డియస్‌సి**

ప్రశ్న నెం.8114 (62)
శ్రీమతి పి. శమంతకమణి, డా. ఎమ్. గేయానంద్, ఎమ్.ఎల్.సిలు

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ సాధికారత, గిరిజన సంక్షేమ సాధికారత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియచేస్తారా?

అ) ఎస్‌టిలకు ఉపాధ్యాయ భర్తీ పరీక్ష (డిఎస్‌సి) ను ప్రత్యేకంగా నిర్వహించడానికి ఏదైనా ప్రతిపాదన ఉన్నదా?
ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి?
ఇ) గిరిజన పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమ సాధికారత, గిరిజన సంక్షేమ సాధికారత శాఖ మంత్రి (శ్రీ రావెల కిషోర్ బాబు):

అ) అవునండి.
ఆ) 2014, ప్రత్యేక డిఎస్‌సి ద్వారా నేరు నియామక కోటా క్రింద అనుసూచిత ప్రాంతాలలోని 402 ఉపాధ్యాయ ఖాళీ పదవులను భర్తీ చేసే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో ఉంది.
ఇ) ప్రభుత్వం ఈ క్రింది చర్యలను తీసుకుంటున్నది.

- ఎస్‌టి విద్యార్థులకు నాణ్యమైన విద్యను పొందే అవకాశాన్ని కల్పించడానికి 1,15,985 మంది మొత్తం సంఖ్యతో గిరిజన సంక్షేమ శాఖ 361 ఆశ్రమ పాఠశాలలు, 197 హాస్టల్స్, 136 నైవాసిక విద్యా సంస్థలను నిర్వహిస్తున్నది.
- జనావాస స్థాయిలో ఎస్‌టిలకు ప్రాథమిక విద్యను అందించడానికి గిరిజన సంక్షేమ శాఖ 1622 ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలను (జిపిఎస్) నిర్వహిస్తున్నది.
- 2015 -16 నుండి అందరికీ నైవాసిక విద్యను అందించడానికి ప్రభుత్వం ఇప్పుడు చర్యను ప్రారంభించింది.
- కేంద్ర ప్రభుత్వ సహాయంతో బడిమానేసే విద్యార్థుల సంఖ్యను తగ్గించడానికి ప్రస్తుతం ఎన్‌టిఆర్ విద్యా జ్యోతిగా పేరు మార్చిన రాజీవ్ విద్యా దీవెనలో భాగంగా 9 మరియు 10 తరగతులలోని ఎస్‌టి డే స్కాలర్ విద్యార్థులకు ప్రీ - మెట్రిక్ ఉపకార వేతనాలను అందించడం జరుగుతున్నది.

- గిరిజన సంక్షేమ విద్యా సంస్థలలోని ఎస్టి బోర్డర్లందరికీ పాఠశాల విద్యా శాఖ ఉచిత పాఠ్య పుస్తకాలను సరఫరా చేస్తుంది.
- మధ్యాహ్న భోజన పథకాన్ని కల్పించడం.
- 4 జతల యూనిఫారంలు, టవళ్లు, బెడ్ షీట్లు, కార్పెట్‌లు, ట్రంకు పెట్టెలు, ప్లేటులు మరియు గ్లాసులు, అలంకరణ సామాగ్రి / పాకెట్ మనీ ఛార్జీలు, బాలురకు హెయిర్ కటింగ్ ఛార్జీలు, పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, స్టేషనరీ తదితరాలను ప్రతి సంవత్సరం ఉచితంగా సరఫరా చేయడమవుతుంది.
- బోధనలో నాణ్యతను మెరుగుపరచడానికి ఉపాధ్యాయ శిక్షణను చేపట్టడమయింది.
- హాస్టల్స్, ఆశ్రమ పాఠశాలలు, నైవాసిక పాఠశాలలలో ఉండే వారికందరికీ మెటీరియల్, వర్క్ బుక్‌లను అదనంగా సరఫరా చేయడమవుతుంది.
- నైవాసిక పాఠశాలలు, కళాశాలలను నిరంతరం తనిఖీ చేయడమవుతుంది.
- నెలవారీగా ఆరోగ్య పరీక్షలను నిర్వహించడమవుతుంది.

డా. ఎం. గేయానంద్ (ఉపాధ్యాయ నియోజక వర్గం – కడప, కర్నూలు, అనంతపురం): అధ్యక్షా, స్పెషల్ డి.ఎస్.సి. గురించి మంత్రిగారు చెబుతూ, అది ప్రాసెస్‌లో ఉందని చెప్పారు. అది చాలారోజులుగా ప్రాసెస్‌లోనే ఉందని చెబుతూనే ఉన్నారు. డి.ఎస్.సి.ని ఎప్పుడు నిర్వహిస్తారో స్పష్టమైన ఒక కాల ప్రణాళికను సూచించవలసిందిగా తమరిద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ బి.చెంగల్ రాయుడు (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, అన్ని గురుకుల పాఠశాలల్లో పనిచేస్తోన్న ఉపాధ్యాయులకు నెలకు రూ. 4 వేల జీతాన్ని మాత్రమే చెల్లిస్తున్నారు. ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి తీసుకువస్తే, ప్రభుత్వ నిధులనుంచి కాంపెన్సేట్ చేసి కసూరిబా పాఠశాలల్లో పనిచేసే విద్యావాలంటీర్లకు చెల్లిస్తున్న మాదిరిగా గురుకుల పాఠశాలల్లో పనిచేస్తోన్న ఉపాధ్యాయులకు కూడా చెల్లిస్తామని చెప్పారు. కానీ, ఇప్పుడు కూడా ఆ రూ. 4 వేలతోనే వారు సరిపెట్టుకోవలసి వస్తోంది. గురుకుల పాఠశాలల్లో ఉపాధ్యాయులుగా పనిచేసే వారంతా గిరిజనులే. కాబట్టి, వారు ఇచ్చిన హామీ మీద మరొక హామీని కూడా ఇవ్వవలసిందిగా తమరిద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ ఆర్.కిశోర్‌బాబు ః అధ్యక్షా, గౌరవ మండల సభ్యులు చెప్పినట్లుగా స్పెషల్ డిఎస్‌సి ద్వారా ఉపాధ్యాయుల ఖాళీలను భర్తీ చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. వచ్చేవారం ఆర్థికశాఖతో ఒక సమావేశాన్ని నిర్వహిస్తున్నాం. ఆ సమావేశంలో ఫైనలైజ్‌చేసి స్పెషల్ డిఎస్‌సి క్రింద ఆ ఖాళీలన్నింటినీకూడా భర్తీ చేయడానికి అన్ని చర్యలూ తీసుకుంటున్నాం. అదేవిధంగా సిఆర్‌టిల వేతనాలు రూ.4500 నుండి రూ.9500కు పెంచాలనే ప్రతిపాదనలు కూడా పరిశీలనలో ఉంది. దానిపై కూడా తగు చర్యలు తీసుకుంటాము.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం ః (పట్టభద్రుల నియోజక వర్గం ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) అధ్యక్షా, జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు పాఠశాలలకు సర్వశిక్షా అభియాన్ నుంచి విపరీతంగా పోస్టులు వస్తున్నాయి. ఆ పోస్టులు ఎంత ఎక్కువగా ఉన్నాయంటే రేషనలైజేషన్ చేసి ఇక ఇంత అవసరంలేదు అనేటట్లుగా వస్తున్నాయి. మరి మన గిరిజన పాఠశాల దగ్గరకు వచ్చేటప్పటికి ఈ సర్వశిక్షా అభియాన్ నుంచి, ఆర్‌యంఎస్ఎల నుంచి పోస్టులు తెచ్చుకోగలుగుతున్నారా లేదా?

అసలు విద్యాశాఖ మనల్నేమైనా పట్టించుకుంటోందా లేదా? ఆ పోస్టులుకానీ వస్తే కేంద్రప్రభుత్వ నిధులతోనే మనం పోస్టులు భర్తీ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆర్ఎంఎస్ఎ పోస్టులు, సర్వశిక్షా అభియాన్ పోస్టులు వాళ్ళు ఇస్తున్నదీ, లేనిదీ తెలియజేయమని మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు ః (పట్టభద్రుల నియోజక వర్గం – కృష్ణా, గుంటూరు) జనరల్ డిఎస్సికి టెట్ అనేది ఒక అర్హత. చాలామంది ఆ టెట్ పరీక్షలలో ఉత్తీర్ణులు కావడంలేదు. దానికి సరిపడా అభ్యర్థులు రావడంలేదు. అందుకని ఈ ఎస్టి అభ్యర్థుల కోసం నిర్వహించే స్పెషల్ డిఎస్సికొరకు అవసరమైతే టెట్ నుంచి మినహాయింపునిచ్చి, వెంటనే డిఎస్సి నిర్వహించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఆర్.కిశోర్‌బాబుః అధ్యక్షా, సర్వశిక్షా అభియాన్‌కి మంజూరు చేసిన రెండు పోస్టులను తీసుకోమనిచెప్పి మండలి శాసనసభ్యులు సూచించారు. దానిని పరిశీలిస్తాం. అంటే ఇక్కడ ఒక సమస్య ఉంది. షెడ్యూల్డ్ ఏరియాలో కేవలం గిరిజనులతోనే ఆ పోస్టులను భర్తీ చేయాలి. అందుకోసమే స్పెషల్ డిఎస్సిని పెట్టడం జరిగింది. ఇందాక టెట్ విషయంకూడా లక్ష్మణరావుగారు చెప్పారు. వాస్తవానికి వాళ్ళు టెట్‌లో ఉత్తీర్ణులు కాకపోవడంవల్ల స్పెషల్ డిఎస్సి నిర్వహించడానికి కొంత ఆలస్యం జరిగింది. అందువల్ల అవసరమైతే టెట్ రాసేటటువంటి ఎస్.టి ఉపాధ్యాయులకు ప్రభుత్వ ఖర్చులతో కోచింగ్ ఇచ్చి వాళ్ళు ఆ పరీక్ష పాసయ్యే విధంగా చర్యలు తీసుకోమని చెప్పడం జరిగింది. లక్ష్మణరావుగారు సూచించిన విధంగా టెట్‌నుంచి మినహాయింపు గురించి కూడా పరిశీలిస్తాం. వాస్తవానికి డిగ్రీలో వచ్చిన మార్కులకు 50 శాతం, బిఇడి, డిఇడి పరీక్షలలో వచ్చిన మార్కులకు 30 శాతం వెయిటేజి ఇస్తాం. లక్ష్మణరావుగారు చెప్పినట్లు టెట్ పాసైనవాళ్ళకి 20 శాతం వెయిటేజి ఇస్తాము. అయినా చాలామంది ఉత్తీర్ణులు కావడంలేదు. దానికి రెండు మార్గాలున్నాయి. ఒకటి వాళ్ళకి స్పెషల్ కోచింగ్ ఇవ్వడం, రెండోది వారిని టెట్ నుంచి మినహాయించడం. ఈ రెండింటినీకూడా పరిశీలిస్తాము. అయితే ఇప్పుడు సర్వశిక్షా అభియాన్‌కు సంబంధించి మొత్తం 6,277 పోస్టులకు గాను 5,159 భర్తీకాగా, మిగిలిన పోస్టులను పదోన్నతిద్వారా, కొత్తగా రిక్రూట్‌మెంట్‌ద్వారా ఇలా రెండు రకాలుగా భర్తీ చేస్తున్నాము. రిక్రూట్‌మెంట్‌కు సంబంధించినంతవరకూ షెడ్యూల్డ్ ఏరియాలో డిఎస్సి ద్వారాను, నాన్ షెడ్యూల్ ఏరియాలో జనరల్ రిక్రూట్‌మెంట్ ద్వారాను భర్తీ చేయడం జరుగుతుంది. పదోన్నతులద్వారా భర్తీ చేసే విషయానికి వస్తే కేవలం గిరిజనులకే పదోన్నతులు ఇవ్వాలని విడుదలైన జీ.ఓకు వ్యతిరేకంగా గిరిజనేతరులు హైకోర్టులో, ట్రిబ్యునల్‌లో కేసు వేశారు. పదోన్నతులలో కూడా గిరిజనులకు ప్రాధాన్యాన్ని ఇవ్వాలని, వాళ్ళతోటే ఆ ఖాళీలను భర్తీచేయాలని 2014 సంవత్సరంలో హైకోర్టు ఉత్తర్వులు ఇచ్చారు. దానిని కూడా ఇప్పుడు మేము అమలుచేస్తున్నాం.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యంః అధ్యక్షా, విద్యాహక్కు చట్టం అమలుచేయడానికి కేంద్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల పోస్టులు చాలా ఎక్కువ ఇస్తోంది. విద్యాహక్కు చట్టం అమలు కావలసింది ముందుగా గిరిజనులకే. కానీ సర్వశిక్షా అభియాన్‌వాళ్ళు సోషల్ వెల్ఫేర్, ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్స్‌ను పాఠశాలలకిందనే లెక్కవేస్తున్నట్లు లేదు. ఏదో వాళ్ళ రాజ్యం వేరైనట్లు, వీళ్ళదంతా ఇంకొకటైనట్లుగా లెక్కవేస్తున్నారు. న్యాయంగా అయితే కేంద్ర ప్రభుత్వం నుండి చాలా పోస్టులు వచ్చి ఉండేవి. అనేక సమావేశాలలో నేను మాట్లాడిన తరువాతనే మీకు ఈ సమాచారం ఇస్తున్నాను. మీరు సర్వశిక్షా అభియాన్‌ను అప్రోచ్ అయ్యి విద్యాహక్కు చట్టం ప్రకారం మాకు మొట్టమొదటి పోస్టులు ఇవ్వాలని అడగండి. కేంద్ర ప్రభుత్వం ఇవ్వడానికికూడా సిద్ధంగా ఉంది. దానివల్ల మనకు బరువు చాలా తగ్గిపోతుంది. గురుకుల పాఠశాలలకుకూడా ఆర్ఎంఎస్ఎ పోస్టులు ఎందుకు రావు? ఆర్ఎంఎస్ఎ పోస్టులు వచ్చేది 9, 10 తరగతుల పిల్లలు ఉండే

పాఠశాలలకి. మన దగ్గర 9, 10 తరగతుల పిల్లలు ఉన్నారు కదా. ఆ పోస్టులు ఇవ్వకపోవడం చాలా ఘోరం. విద్యాశాఖ మా గురించి ఏమీ పట్టించుకోవడంలేదు. పోస్టులన్నీ తెచ్చుకోవడం, వాళ్ళు పంచుకోవడం, ఆ తరువాత రేషనలైజేషన్ చేస్తున్నామని చెప్పడం ఘోరం. మనకేమో పిల్లలున్నారు. కానీ ఉపాధ్యాయులులేరు. వాళ్ళకేమో ఉపాధ్యాయులున్నారు. కానీ పిల్లలులేరు. ఇదెక్కడి విచిత్రం.

శ్రీ ఆర్.కిశోర్‌బాబు : అధ్యక్షా, గౌరవ మండలి సభ్యులు వ్యక్తం చేసిన సూచనలు, సలహాలు తప్పకుండా స్వీకరిస్తాం. సర్వశిక్షా అభియాన్ నుంచి కానీ, ఆర్‌యంసిఎ నుంచి కానీ గత ప్రభుత్వం 1,319 పోస్టులను మంజూరు చేసినమాట వాస్తవమే. అయితే వాటిని అమలు చేయడంలో చాలా అలసత్వం వహించారు. ఇప్పుడు మళ్ళీ ఆ పోస్టులు మంజూరు చేయడానికి అన్ని చర్యలూ తీసుకుని తప్పకుండా ఎస్.టి విద్యార్థినీ, విద్యార్థుల్లో అక్షరాస్యత పెంచడానికి, వాళ్ళయొక్క విద్యా ప్రమాణాలు పెంచడానికీ అన్ని చర్యలూ మా ప్రభుత్వం తీసుకుంటుందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

## బి.సి హాస్టళ్ళలో ట్యూటర్లకు వేతనాలు

ప్రశ్న నెం. 8138 (63)
శ్రీ ఎండపల్లి శ్రీనివాసులు రెడ్డి, శ్రీ కె.ఎస్.లక్ష్మణ రావు, డా. ఎం.గేయానంద్, ఎం.ఎల్.సిలు.

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ప్రభుత్వ ఎస్‌సి హాస్టళ్ళలో ట్యూటర్ల భత్యాన్ని రూ. 500/-ల నుండి రూ.1500/- లకు పెంచిన విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, దీనిని బిసి హాస్టళ్ళలో పనిచేస్తున్న ట్యూటర్లకు కూడా వర్తింప చేయడమయిందా?

గౌరవనీయులైన వెనుకబడిన తరగతుల సంక్షేమం & సాధికారత, చేనేత & ఆబ్కారీ శాఖ మంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర):

అ) అవునండీ, 30-12-2013 తేదీగల సాంఘిక సంక్షేమ (విద్యా.1) శాఖ, జి.ఓ.ఎం.ఎస్.నెం.98 ద్వారా ప్రభుత్వ ఎస్‌సి హాస్టళ్ళలోని ట్యూటర్ల పారితోషికాన్ని రూ. 500/-ల నుండి రూ.1500/-లకు సాంఘిక సంక్షేమ శాఖ పెంచింది.

ఆ) లేదండీ. ఈ విషయం పరిశీలనలో ఉంది.

శ్రీ కె.ఎస్.లక్ష్మణరావు: బి.సి, ఎస్.సి హాస్టళ్ళలోని పిల్లలు బడినుంచి వచ్చిన తరువాత స్టడీ అవర్స్ నిర్వహించడానికి ట్యూటర్లు ఎంతో సహాయం చేస్తున్నారు. వాస్తవానికి ఫలితాలు బాగా వస్తున్నాయంటే ట్యూటర్లు నిర్వహించే స్టడీ అవర్సే కారణం. మంత్రిగారు అంగీకరించినట్లు ఎస్.సి హాస్టల్‌లో రూ.500/-ల నుంచి రూ.1500/-లకు పెంచారు. రూ.500/- నెలకి అంటే అది ఎంత తక్కువ వేతనమో మీరు ఆలోచించండి. అసలు బి.సి హాస్టల్స్‌లో ఎంతమంది ట్యూటర్లు పనిచేస్తున్నారు? అలాగే రూ.500/ల నుండి రూ.1500/-లను ఎప్పటిలోగా అమలుచేస్తారో తెలియజేయాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గౌరవ సభ్యులు లక్ష్మణరావుగారు చెప్పినట్లుగా రాష్ట్రంలో 2850 మంది ట్యూటర్స్ ఉన్నారు. ఒక్కొక్క సబ్జెక్టుకి రూ.500/-ల చొప్పున ఇవ్వడం జరుగుతోంది. నాలుగు సబ్జెక్టులు చెప్పడంకోసం వారిని నియమించడం జరిగింది. వీరికిచ్చే పారితోషకాన్ని పెంచడానికి ఆర్థికశాఖకు మేము రెండు,మూడుసార్లు ప్రతిపాదనలు పంపినప్పటికీ కూడా వారు తిరస్కరించడం జరిగింది. వచ్చే ఆర్థిక సంవత్సరంలో తప్పకుండా దానిని అమలుచేయడానికి కృషి చేయడం జరుగుతుంది.

డా. ఎం.గేయానంద్ : సార్, ఇప్పుడు ఈ అలవెన్సులవీ పంపించాము రాలేదంటున్నారు. కానీ ఇవ్వాల్సిన డబ్బులు కూడా ఇవ్వడంలేదు. కర్నూలు జిల్లాలో బి.సి హాస్టల్స్‌కు సంబంధించిన మెస్ బిల్స్ బకాయిలే దాదాపు రెండున్నరకోట్ల రూపాయల వరకూ ఉన్నాయి. అదేవిధంగా రీయింబర్స్‌మెంట్, మెయింటెనెన్స్ ఛార్జెస్‌కు సంబంధించి రూ.62కోట్ల పైన బకాయిలు ఉన్నాయి. అవి ఎప్పుడిస్తారో చెప్పండి.

శ్రీ కొల్లు రవీంద్ర : అధ్యక్షా, గత ప్రభుత్వంలో వాళ్ళు చేసిన కొంత అశ్రద్ధవల్ల దాదాపుగా నూతన ప్రభుత్వం వచ్చిన తరువాత రూ.1135కోట్లు మేము కట్టాల్సి వచ్చింది. బి.సిలకు రూ.885 కోట్లు, ఇబిసిలకు రూ.250 కోట్లు కట్టాల్సి వచ్చింది. అవన్నీ క్లియర్ చేశాం. ఇవికూడా త్వరలోనే క్లియర్ చేయడం జరుగుతుంది.

డా. ఎం.గేయానంద్ : మొన్న మీరు కర్నూలుకు వెళ్ళి సమీక్షించారు. రాష్ట్రమంతా చెప్పి సమీక్షించి కూడా ఎక్కడా లేకుంటే ఎలా సార్? కర్నూలులో మీరు ఎప్పుడు క్లియర్ చేస్తారో చెప్పండి.

ఉ. 10.20

## గోదావరి డెల్టా ఆధునీకరణ

ప్రశ్న నెం. 8079 (64)
సర్వ శ్రీ అంగర రామ మోహన్, బొడ్డు భాస్కర రామారావు, ఎం.ఎల్.సి.లు

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) ఇప్పటివరకు గోదావరి డెల్టా నవీకరణ పనులలో 30శాతం మాత్రమే పూర్తి అయ్యాయన్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, మిగిలిన పనులను పూర్తి చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి ?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు):

అ) అవునండీ.

ఆ) ప్రాధాన్య ప్రాతిపదికపై గోదావరి డెల్టా నవీకరణ పనులకు పూర్తి చేయడానికి కార్యక్రమాన్ని రూపొందించడమయింది.

శ్రీ అంగర రామ మోహన్ (స్థానిక సంస్థల నియోజక వర్గం - పశ్చిమ గోదావరి): అధ్యక్షా, ఈ సంవత్సరం పశ్చిమ గోదావరి జిల్లాలో నారుమళ్లకు నీరు అందించలేక పంటలు ఎండిపోతాయని రైతులు నారుమళ్లు వేయడం మానేద్దామనుకునే పరిస్థితులలో ప్రభుత్వం మరియు నీటిపారుదల

శాఖ మంత్రిగారు చక్కని సమీక్షలు పెట్టి రైతాంగానికి నీటి కొరత లేకుండా చేసి, పంటలు చేతికి వచ్చే విధంగా చేశారు. అందుకు మంత్రి గారిని, ప్రభుత్వాన్ని అభినందిస్తూ, అదేవిధంగా ఆధునికీకరణ పనులకు సంబంధించి గత నాలుగు సంవత్సరాల క్రితం టెండర్లు పిలిచారు, కానీ ఇప్పటికీ 30 శాతం కూడా ఖర్చుపెట్టలేని పరిస్థితులు ఉన్నాయి. కనీసం ఇప్పటికైనా త్వరితగతిన ఖర్చుపెట్టగలిగితే రైతాంగానికి బాగా ఉపయోగపడుతుంది. నీటి కొరత విషయంలో మోడ్రనైజేషన్ పనులు పూర్తయితే రైతాంగానికి బాగా ఉపయోగపడుతుంది. ప్రధానంగా మా కాకాపూర్ NSP కెనాల్ లో రూ. 135కోట్లతో నాలుగు సంవత్సరాల క్రితం టెండర్లు పిలిచారు. త్వరగా ఆ పనులన్నీ పూర్తి చేయాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయంలో తగు జాగ్రత్తలు తీసుకుని, ఈ సంవత్సరం పనులు ప్రారంభించడానికి, వేగవంతం చేయడానికి చర్యలు తీసుకుంటాము. అదేవిధంగా ఈ సంవత్సరం రబీలో కూడా గోదావరి, సీలేరు జలాలన్నింటినీ కూడా సద్వినియోగం చేసుకుని 80 ఎకరాలు ఒక క్యూసెక్కు నీటితో పండే పరిస్థితి లేని సందర్భంలో, 37 శాతం వర్షపాతం తక్కువగా ఉన్నప్పటికీ కూడా 1 క్యూసెక్కు నీటితో సుమారుగా 108 ఎకరాల పంట పండించడం జరిగింది. తూర్పు గోదావరిలో సుమారు 4,83,199 ఎకరాలు, పశ్చిమ గోదావరిలో 5,29,962 ఎకరాలు, సుమారుగా మొత్తం 8,96,533 ఎకరాలు, సుమారుగా 80 టిఎంసీలు గోదావరి జలాలు, సీలేరు జలాలు సద్వినియోగం చేసి, ముఖ్యమంత్రిగారు ముందు చూపుతో రైతుల అవసరాలు దృష్టిలో పెట్టుకుని రూ.15 కోట్లరూపాయలు అడ్డుకట్లకు, డ్రెయిన్‌లలో నీటిని సద్వినియోగం చేసుకోవడానికి గాను విడుదల చేశారు. ఎకరానికి 50 నుండి 54 బస్తాల ధాన్యం రబీలో పంట చేతికి వచ్చి గోదావరి జిల్లాల రైతాంగం కళ్లల్లో ఆనందం చూస్తున్నాము. చెరుకూరి వీరయ్య ఆధ్వర్యంలో ఎక్స్‌పర్ట్ కమిటీ నివేదిక సమర్పించింది. ఈ ఖరీఫ్‌లో, రబీలో రైతాంగం ఎక్కడెక్కడ ఇబ్బంది పడ్డారో వాటన్నింటినీ కూడా దృష్టిలో పెట్టుకుని భవిష్యత్తులో రాబోయే సంవత్సరంలో ఆ ఇబ్బందులు లేకుండా ఉన్న నిధులతో ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలి, పనులను వేగవంతం చేయాలనే దిశలో ప్రభుత్వం ముందుకు వెళుతోంది.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, రబీ పంట కాలంలో రాష్ట్రప్రభుత్వం తీసుకున్న చర్యల వలన రైతాంగం అంతా గట్టెక్కిన పరిస్థితి ఉంది. రైతులు కూడా సంతోషంతో ఉన్నారు. దానికి సంబంధించి రాష్ట్రప్రభుత్వానికి ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా గత నాలుగైదు సంవత్సరాల నుండి డెల్టా ప్రాంతంకు సంబంధించిన ఫ్లడ్ బ్యాంక్స్‌ని పూర్తిగా చేయకపోవడం వలన మరీ ముఖ్యంగా మా ప్రాంతం రాజోలు నియోజక వర్గానికి సంబంధించి చూసినట్లయితే గోదావరీ నీరు సముద్రంలో కలిసే ప్రాంతం కాబట్టి వరదలు వచ్చే సమయంలో ఏటి గట్లను సరిగ్గా చేయకపోతే ఆ ప్రాంతాలన్నీ మునిగిపోయి చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సిన పరిస్థితి వస్తోంది. గడచిన నాలుగైదు సంవత్సరాలలో కొంత భాగం మాత్రమే చేసి, మిగిలిన పనులు అలాగే ఉండి పోయాయి. గతంలో రాష్ట్రప్రభుత్వం దృష్టికి కూడా తీసుకువచ్చినా ఫలితం శూన్యంగా ఉంది. ప్రస్తుతం గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకురాగా వారు తప్పని సరిగా చేస్తామని వాగ్దానం చేయడం జరిగింది. ఈ ప్రాంతంలో ఉన్న ఫ్లడ్ బ్యాంక్స్‌ని పటిష్టం చేయాల్సిన ఆవశ్యకత ఉంది. లేకపోతే ఆ ప్రాంతంలో వరదలు వచ్చినప్పుడు చాలా తీవ్రమైన ఇబ్బంది ఎదుర్కోవాల్సి వస్తోంది.

అదే కాకుండా, సఖినేటి పల్లి నుండి అంతర్వేదికి వెళ్లే ఫ్లడ్ బ్యాంక్ ఉంది. అది సుమారుగా గత నాలుగైదు సంవత్సరాల నుండి సంబంధిత కాంట్రాక్టరు సబ్ కాంట్రాక్ట్ ఇచ్చి, వారికి సరైన

రెమ్యునరేటివ్‌గా లేకపోవడం వలన పనులు వదిలి వెళ్లి పోవడం జరిగింది. ఆ పనులు అలాగే ఉండిపోవడం వలన అంతర్వేది ప్రాంతానికి సమీపంలో ఉన్న మార్గం కూడా ఇబ్బందిగా ఉంది కాబట్టి దయచేసి రాజోలు నియోజక వర్గానికి సంబంధించి ఎక్కడైతే ఈ ఫ్లడ్ బ్యాంక్స్ చేయలేదో త్వరితగతిన వాటిని పూర్తి చేసే బాధ్యతను గౌరవ మంత్రిగారు తీసుకోవాలని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, తప్పనిసరిగా సముద్రం ఏటి గట్లను పటిష్టపర్చుకోవాల్సి అవసరం ఉంది. రాజోలు ఏటిగట్లు, అంతర్వేది పనులను తగు జాగ్రత్తలు తీసుకుంటాము. నేనే స్వయంగా ఒకసారి నియోజకవర్గానికి వచ్చి పరిశీలిస్తాము. ఇక్కడున్న గౌరవ సభ్యులందర్నీ నేను రిక్వెస్ట్ చేస్తున్నాను. "నీరు చెట్టు" కార్యక్రమం క్రింద దాదాపు రూ.70కోట్లు నిధులు ఉన్నాయి. ఈ కార్యక్రమం క్రింద ఎంతైనా సరే నిధులు ఇస్తామని ప్రభుత్వం ముందుకు వస్తోంది. దయచేసి మీ మీ నియోజక వర్గాలలో చెఱువులు బాగు చేయించడం, చెఱువు గట్లు పటిష్టపర్చుకోవడం, చెఱువులోకి వచ్చే కాలువలు బాగు చేయించడం, వంటి పనులు పూర్తి చేసేందుకు కృషిచేద్దాము. అదేవిధంగా రాయలసీమలోని కడప, కర్నూలు, అనంతపురం, చిత్తూరు వంటి ప్రాంతాలలో గ్రౌండ్ వాటర్ దాదాపుగా 1500 అడుగుల లోతులో ఉన్నాయి. చాలా దారుణమైన పరిస్థితులున్నాయి కాబట్టి వీలైనంత వరకు ఏప్రియల్, మే, జూన్‌లో వర్షాలు వచ్చేవరకు పెద్ద ఎత్తున ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ఈ "నీరు చెట్టు" కార్యక్రమంలో భాగస్వాములు కండి. ఈ కార్యక్రమం అమలు చేసేందుకు ఎంత నిధులు ఖర్చు చేయడానికి అయినా సరే ప్రభుత్వం సిద్ధంగా ఉంది. దయచేసి జిల్లా యంత్రాంగం కలెక్టర్ గారి అధ్యక్షతన సూపరిటెండెంట్ ఇంజనీరు అదేవిధంగా జిల్లాలలో కో ఆర్డినేట్ చేసుకోవడానికి చీఫ్ ఇంజనీర్లుని కూడా నియమించడం జరిగింది. మండల స్థాయిలలో ఏ.ఈ, డీ.ఈ లను అందుబాటులో ఉంచాము. దయచేసి మీ మీ జిల్లాలలో ఎక్కడ ఏ చెఱువు బాగు చేయించాలన్నా కూడా వెంటనే కలెక్టర్ గారికి ఆదేశాలు ఇచ్చి, పనులు ప్రారంభించమని చెప్పాము. కాబట్టి దయచేసి ప్రజాప్రతినిధులు అందరూ కూడా ఈ "నీరు చెట్టు" కార్యక్రమం, ప్రాజెక్టు పనులలో కూడా భాగస్వాములు కావాలని మీద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

## కడప, కర్నూలు రైతుల ఇక్కట్లు

ప్రశ్న నెం. 8151 (65)
శ్రీ పి.జె. చంద్రశేఖర రావు, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) కె.సి కాలువ & బ్రహ్మసాగర్‌లో తగినంత నీరు లేని కారణంగా కడప, కర్నూలు రైతులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం వాస్తవమేనా ?

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకుంటున్న చర్య ఏమిటి ?

గౌరవనీయులైన సాగునీటి శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు):

అ) అవునండీ, తుంగభద్ర డ్యామ్ కేటాయింపు నుండి కె.సి కెనాల్‌కు దాని కోటా నీరు అందటం లేదు. అట్టి నీటి విడుదల మేరకు నీరు సరిపోవడం లేదు. బ్రహ్మసాగర్‌లో కూడా ఇదే పరిస్థితి నెలకొని ఉంది.

ఆ) వెలుగొండ రిజర్వాయర్ మరియు బ్రహ్మసాగర్ మధ్య (ఎస్‌పివిబిఆర్) తెలుగుగంగ కాలువ లైనింగ్ దెబ్బతిని భారీ లీకేజీలకు కారణం అవుతున్నది. ఫలితంగా, తగినంత నీరు రిజర్వాయర్‌కు చేరడం లేదు. లైనింగ్ సమకూర్చడం ద్వారా కాలువలో లీకేజీలను అరికట్టడానికి చర్య తీసుకోవడమవుతున్నది. లీకేజీలను అరికట్టడానికి అంచనా తయారీలో ఉంది మరియు ప్రభుత్వం ఇచ్చిన ఆమోదం ప్రకారం వెంటనే పనులు ప్రారంభించడమవుతున్నది.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు (శాసనసభ నియోజకవర్గం): అధ్యక్షా, ఈ తుంగభద్ర డ్యామ్ నుండి కె.సి కెనాల్‌కు కోటా నీరు అందటం లేదని గౌరవ మంత్రిగారు తెలిపారు. అయితే దానికి అదే సందర్భంలో శ్రీశైలం ప్రాజెక్టు పోతిరెడ్డి పాడు నుండి కూడా నీరు వచ్చే అవకాశం ఉంది. దాని ద్వారా నీటిని కేటాయించే విషయంలో ప్రభుత్వం ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా అని మంత్రిగారిని కోరుతున్నాను. అలాగే బ్రహ్మసాగర్ కు కూడా ఇదే పరిస్థితి ఉంది. తెలుగుగంగ ప్రాజెక్టులో భాగంగా బ్రహ్మసాగర్‌కు నీళ్లు తీసుకురావాలి. వాటిని ఏ విధంగా చేస్తున్నారనేది తెలుసుకోగోరుతున్నాను. అలాగే వెలిగొండ రిజర్వాయరుకు సంబంధించిన కాలువ లైన్లు దెబ్బతిని పెద్ద గందరగోళమైంది. అదంతా స్టాండర్స్ ప్రకారం జరగలేదని ఫిర్యాదులు కూడా వెళ్లాయి. అయితే ఇప్పుడు ఆ లైనింగుని లీకేజీ అని చెప్పడానికి లేదు, నీళ్లు ప్రక్కనుండి పోయే విధంగా ఉన్నాయి. నీళ్లకు తూట్లు పడి డైవర్షన్ లాగా ఉంది తప్ప, లీకేజీ మాదిరిగా లేదు. కాబట్టి దీనిని అరికట్టేందుకు ఏం చర్యలు తీసుకుంటున్నారు, ఏం కేటాయింపులు చేస్తున్నారు, ఎప్పటిలోగా పూర్తి చేస్తారు, దీనికి నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికను తెలపాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఉ. 10.30

శ్రీ సి. రామచంద్రయ్య (శాసనసభ నియోజక వర్గం): అధ్యక్షా, చాలా సబ్‌స్టాండర్డ్ వర్క్ జరిగింది. మామూలుగా 3 ఇంచుల వరకు సాయిల్ వేసి, వాటర్ వేసి కన్సాలిడేట్ చేస్తారు. ఒక్కొక్కసారి మూడు ఇంచుల బదులు మూడు అడుగులు వేసి కన్సాలిడేట్ చేశారు. దీని విషయంలో అప్పట్లో గవర్నరు గారికి కూడా కంప్లైంట్ ఇచ్చాము. ఒక డెలిగేషన్ కూడా ఆయన వద్దకు వెళ్లింది. అప్పుడు నేను తెలుగుదేశం పార్టీలోనే ఉన్నాను. But, it cannot be technically called as leakage. కాలువ తెగిందని, పక్క నుండి నీరు పోతోందని పైన వాటర్ అరెస్ట్ చేశారు. పైన వాటర్ రిలీజ్ చేయడం లేదు. ఇది జరిగి చాలా కాలం అయింది. మేము స్థానికంగా ఉన్న ఇంజనీర్లతో మాట్లాడితే, సార్ ఇది స్ట్రాంగ్‌గా చేస్తేనే తప్ప నిలవడం కష్టమన్నారు. అంచనాలు వేశారు. ఇది ఎప్పుడు జరిగిందనేది మంత్రి గారు చెప్పాలి. అక్కడ సమస్య ఎంత జటిలంగా ఉందంటే, స్థానిక ఎంపీ నేను ఎం.పి. ల్యాడ్స్ నుండి డబ్బులు ఇస్తామనంటే, జిల్లా కలెక్టరు అబ్జెక్షన్ పెట్టారు. మీరు దీనికి ఇవ్వడానికి అవకాశం లేదు. నేను పర్మిషన్ ఇవ్వనన్నాడు. కానీ, ఇప్పటికీ ఇబ్బంది పడుతున్నారు. ఇంకొక విషయమేమిటంటే, ఇది తెలుగు గంగలో ఒక భాగం. నేను పైన చెప్పింది కె.సి.కెనాల్ నీటిని గురించి. తుంగభద్ర నుంచి తీసుకువచ్చేవి. మాకు ఇప్పటికే తుంగభద్ర నుండి వచ్చే 10 టి.ఎం.సిల నీరు ఇప్పుడు లేదని నేను హోం మంత్రిగారికి చెబితే ఆయన వైల్డ్ అయిపోయారు. నేను స్వర్గీయ శ్రీ ఎన్.టి.రామారావు గారు అందర్నీ సమావేశపరచి, మాకు ఇచ్చే నీళ్లు కె.సి.కెనాల్ ద్వారా అనంతపురానికి ఇచ్చి, మాకు తుంగభద్ర నుంచి ఇస్తామన్నారు. ఆ విధంగా మీరు కూడా సమావేశమయ్యి కన్విన్స్ చేయండి అని అంటే, ఆయన ఏదో వారి పద్ధతిలో మాట్లాడారు. అయితే అది వేరే విషయం. తుంగభద్ర డ్యామ్ నుంచి ఆ వాటర్ లెవెల్స్ చూస్తే, సాయిల్ ఎక్యుములేట్ అయ్యి స్టోరేజీ కెపాసిటీ కూడా తగ్గింది. అక్కడ సిల్ట్ ఫార్మ్ అయ్యింది.

అటువంటి పరిస్థితులలో మీరు అక్కడి నుంచి నీళ్లు డ్రా చేయలేని పరిస్థితులలో సోమశిల నుంచి నీళ్లిచ్చే అవకాశం ఏమైనా ఉందా?

రెండోదేమంటే – మీరు చెప్పే వెలుగొండ ప్రాజెక్టుకు నీళ్లు ఇవ్వాలంటే, సోమశిల నుంచే ఇవ్వాలి. So, throughout substandard construction is there. ఇది మీరు సీరియస్‌గా తీసుకోవాల్సిన విషయం, దాని మీద ఏదైనా చేసి ఈ బండ్స్‌ని స్ట్రెంగ్తెన్ చేయకపోతే బ్రహ్మంగారు కాలజ్ఞానంలో చెప్పినట్లు జరిగే ప్రమాదముంది. పరిస్థితి ఎలా ఉందంటే, సోమశిల స్ట్రాంగ్‌గా కట్టారు నేను కాదనడం లేదు. సోమశిల రిజర్వాయరుకు ఏ మాత్రం ప్రమాదం జరిగినా, నెల్లూరు వాషౌట్ అయిపోతుంది. నెల్లూరు మొత్తం బంగాళాఖాతంలోకి వెళుతుంది. కానీ, సోమశిల చాలా బలంగా కట్టారు. కానీ ఈ బ్రహ్మ సాగర్ ప్రాజెక్టు మాత్రం మూడు ఇంచుల కన్సాలిడేషన్‌ని, మూడ అడుగుల కన్సాలిడేషన్ చేశారని అప్పట్లో కంప్లైంట్ కూడా చేశాము. ఇంతవరకు దానిని రెక్టిఫై చేయలేదు. మాకు నీళ్లు రావడానికి... సార్, నేనేం తప్పు పట్టడం లేదు. I want to make a suggestion.

శ్రీ వాకాటి నారాయణరెడ్డిః (స్థానిక సంస్థల నియోజక వర్గం–నెల్లూరు) అధ్యక్షా, సభ్యులు రామచంద్రయ్య గారు చెప్పిన దానిలో చిన్న పొరపాటు ఉంది. సోమశిల మా జిల్లాలో ఉంది కాబట్టి నేను చెబుతున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, సోమశిలను చాలా బాగా కట్టాము. మేము చాలా శాక్రిఫైస్ చేశాము. మా దగ్గర కొన్ని వందల గ్రామాలు మునిగిపోయాయి. ఆయకట్టు నెల్లూరు జిల్లాది, మునక ప్రాంతం మాది. మేము నేషనల్ స్పిరిట్‌లో పనిచేశాము.

శ్రీ వాకాటి నారాయణరెడ్డిః అధ్యక్షా, సోమశిల అనేది మట్టితో కట్టిన రిజర్వాయరు. ఎప్పుడు ఏమవుతుందో తెలియదు. ఆసియాలో ఇంతవరకు మట్టితో కట్టిన డ్యామ్ ఇంత పెద్దది లేదు. వారు ఏదో బాగా కట్టారు, బాగా చేశారని చెబుతున్నారు. దానికి చాలా చేయాల్సి ఉంది. అది మంత్రిగారికి కూడా తెలుసు.

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, బ్రహ్మ సాగర్ ప్రాజెక్టుతో పోలిస్తే, సోమశిల ప్రాజెక్టు బాగా కట్టారు. Somasila Project is far superior construction. ఇప్పటికి 72 టి.ఎం.సి.లు నిల్వ చేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయి. దానికి మంత్రి గారు చెబుతారు.

శ్రీ వాకాటి నారాయణరెడ్డిః ఎల్‌ఒపి గారు నేను చెప్పేది కూడా అదే. నేను సభదృష్టికి తీసుకువస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ః మినిస్టరు గారూ..

శ్రీ సి. రామచంద్రయ్యః అధ్యక్షా, నన్ను పూర్తి చేయనివ్వండి. ఇది చాలా ఇబ్బందికరమైన ప్రాజెక్టు. చాలా సబ్ స్టాండర్డ్ క్వాలిటీతో కట్టారు. ఆనాడు గవర్నరు గారి దగ్గరకు వెళ్లిన డెలిగేషన్‌ని ఎన్.చంద్రబాబు నాయుడు గారే లీడ్ చేశారు.

మిస్టర్ ఛైర్మన్ః నిన్నంతా తెలుగు విశ్వవిద్యాలయం గురించి, తెలుగు గురించి మాట్లాడారు. Substandard అంటే ఏమిటో తెలుగులో చెప్పండి.

శ్రీ సి. రామచంద్రయ్యః కట్టడం లోపభూయిష్టంగా ఉందని సార్. ఈ కెనాలే కట్టయిపోయింది. లీకేజీ అంటే మధ్యలో ఎక్కడి నుండైనా వచ్చేనీళ్లు. కెనాలే కట్టయ్యి, వాటర్ డైవర్ట్ అయిపోతుంటే ఆ నీళ్లన్ని వృథా అయిపోతున్నాయని, పైన వాటర్ రిలీజ్ చేయకుండా ఆపేశారు. అదీ కారణం. స్థానిక ఇంజనీర్లు కూడా చెప్పారు. ఈ విషయం చాలా సీరియస్‌గా ఉంది. మంత్రిగారు కూడా దీనిని సీరియస్‌గా తీసుకుని, తొందరగా పూర్తి చేసే ప్రయత్నం చేయాలి. మీ దగ్గర నిధులు లేకపోతే, మా ఎం.పి.ల్యాడ్స్ కూడా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాము.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డిః అధ్యక్షా, ఎల్ఒపి గారి ఆవేదన అంతా అర్థమవుతోంది. ఆయన రాయలసీమ వాసి కాబట్టి రాయలసీమకు నీళ్లు కావాలనడంలో తప్పులేదు. రాయలసీమలో ఉన్న రైతులందరూ మంచినీళ్ల కోసం చాలా ఇబ్బంది పడుతున్నారు. త్రాగునీటికే కాక, సాగునీటికి కూడా ఈ రోజు బోర్లు వేసినా కూడా వాటర్ రీచార్జ్ లేక అవి కూడా పనిచేయడం లేదని చెప్పడంలో మేము కూడా ఆయనతో ఏకీభవిస్తున్నాము. కానీ, నెల్లూరులో ఉన్న సోమశిల రిజర్వాయరు చాలా బాగా కట్టామని చెప్పారు. మీ ప్రాంతంలో ఉన్న ఇబ్బందులు చెప్పడంలో తప్పులే దు. కానీ మా ప్రాంతంలో ఉన్న మట్టి డ్యామ్ గురించి చెబుతున్నారు. బ్రహ్మంగారు కాలజ్ఞానంలో “నెల్లూరు నేలమట్టం” అవుతుందని చెప్పారని ఇప్పటికి కూడా అంటుంటారు. బహుశా అది ఇదేనేమో. నెల్లూరు నేలమట్టమయ్యే పరిస్థితిలో ఉంది. కాబట్టి, మీరు సభ దృష్టికి తీసుకువచ్చారు కాబట్టి, మంత్రిగారిని నేను కోరేదేమంటే – సోమశిల మీద త్వరగా ప్రతిపాదనలు పంపించి, దానిని కూడా ఒక శాశ్వతమైన డ్యామ్‌గా పరిగణనలోకి తీసుకుని, దానికి ప్రత్యేకమైన నిధులు కేటాయించమని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తూ, ఆ పని త్వరితంగా పూర్తి చేయవలసిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడుః అధ్యక్షా, సోమశిల ప్రాజెక్టు లీకేజ్‌లను అరికట్టడానికి అంచనా తయారీలో ఉంది మరియు ప్రభుత్వం ఇచ్చిన ఆమోదం ప్రకారం వెంటనే పనులు ప్రారంభించడమవుతుంది. అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ కాకుండానే ఆమోదం జరుగుతుందా? అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అని అంటున్నారు, అంచనాలు అని మరొకటి అంటున్నారు. దీనిలో రెండు ఉన్నాయి. ఒకటి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ అంటే ఇప్పటికే చేసినవి. రెండోదేమంటే, అంచనాలు ప్రిపరేషన్‌లో ఉన్నాయన్నారు. ఇవి రెండూ క్వైట్ కాంట్రవర్షియల్ గా ఉన్నాయి. ఎన్నింటికి అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇచ్చారు? ఎన్నింటికి ఆమోదం ఉన్నాయి? మీరు సబ్ స్టాండర్డ్ అన్నా, నెల్లూరులో లోపభూయిష్టంగా ఉందన్నా, ఈ కాలువలు లోపభూయిష్టంగా ఉన్నాయన్నా, కాలువలు పొంగుతున్నాయన్నా ఇక్కడ సబ్ స్టాండర్డ్ వర్క్స్ జరిగిన మాట వాస్తవం. లీకేజీలు ఎక్కువగా ఉన్నాయి. అసలు మన ఇంజనీరింగ్ డిపార్టుమెంటులో క్వాలిటీ కంట్రోల్ వింగ్ పనిచేస్తున్నదా, లేదా? అది ఎఫెక్టివ్‌గా పని చేయగలిగితే, ఈ సీపేజ్‌లనేవే ఉండవు. దానిమీద మీరు ఎక్కువ శ్రద్ధ పెట్టాలి. కాబట్టి, ఈ పదేళ్లలో ప్రాజెక్టు పనులు పర్యవేక్షించి, ఈ లీకేజీలకు/సీపేజ్‌కు కారణమైన క్వాలిటీ కంట్రోల్ విభాగంలోని ఇంజనీర్ల మీద మీరు ఏవిధమైన చర్యలు తీసుకుంటారు? Especially in Irrigation Department? ఆ వివరాలు చెప్పండి.

SRI DEVINENI UMA MAHESWARA RAO: Sir, the lining of the Telugu Ganga Canal between Velugonda Reservoir and Brahma Sagar (SPVBR) is damaged causing heavy leakages. With the result, sufficient water is not reaching to the reservoir. Action is being taken to arrest leakages in the Canal by providing lining. The estimate for arresting leakages is under preparation and works will be taken up at the earliest duly according approval by the Government. తప్పకుండా గౌరవ సభ్యులు చెప్పింది...

శ్రీ బి. చెంగల్‌రాయుడుః మంత్రి గారూ.. మీరిచ్చిన సమాచారంలో తెలుగులో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ ఇవ్వలేదు.

ఉ.10.40

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అదే చెపుతున్నాను, ఇబ్బందులు ఎలా వస్తున్నాయనేది. తప్పకుండా ఇవన్నీ కూడా రెక్టిఫై చేద్దాము. ఎందుకంటే ఇంకా బాగా తెలుగును మనము ప్రోత్సహించాలి.

శ్రీ బి.చెంగల్ రాయుడుః ఎందుకు administrative sanction ఇవ్వలేదు.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః అవన్నీ కూడ జాగ్రత్తలు తీసుకుందాము. అలాగే శ్రీ సి.రామచంద్రయ్య గారు చెప్పిన విషయాన్ని కూడా మన శాసన సభలో చర్చకు వచ్చినప్పుడు కూడా దాని మీద వివరంగా అన్నీ రిపోర్టులను ఇవ్వమని చెప్పి అధికారులను ఆదేశించాను. అలాగే శ్రీ రామచంద్రయ్య గారిని కూడా దాని మీద వివరంగా మీ దృష్టికి వచ్చిన విషయాలను ఒక నోట్ ద్వారా పంపించండి. తప్పకుండా నేను ఒక సారి పరిశీలిస్తాన పోతురెడ్డి -పాడు, ద్వారా ఈ సంవత్సరం వచ్చినటువంటి నీళ్లలో మనము కొంతభాగము సద్వినియోగం చేసుకున్నాము. రాబోయే కాలంలో వరద వచ్చిన నీళ్లను, ముఖ్యంగా కడప, కర్నూలు జిల్లాలలో, చాలా జాగ్రత్తగా ఉపయోగించుకోవాలి. కర్నూలులో సుమారుగా 304 టి.ఎమ్.సిల వరకు నీళ్లు నిల్వ పెట్టుకునే అవకాశం ఉంది. అదే విధంగా కడప జిల్లాలో 92 టి.ఎమ్.సిలు నిల్వ పెట్టుకునే అవకాశం ఉంది. ఈ రిజర్వాయర్‌కు సంబంధించినటువంటి పనులన్నీ కూడా వేగవంతంగా చేయాలి. ఎలాగైనా కర్నూలు, కడప, అనంతపురం, చిత్తూరు ఈ నాలుగు జిల్లాలలో వరదలు వచ్చిన సమయంలో మనము ఏ మేరకు నీళ్లను తీసుకొని వెళతాము అనే దాని మీద ఈ పనులను వేగవంతం చేయడానికి పోతురెడ్డి-పాడు, హంద్రీ-నీవా కాలువ మీద, గాలేరు నది, గండికోట వరకు నేనే స్వయంగా అన్నీ కాలువల మీద తిరిగాను. Next phaseలో అసెంబ్లీ పూర్తవగానే వెలుగోడుకు నేనే స్వయంగా వెళ్లి వచ్చాను. అలాగే వెలుగోడును ఏదైతే ఈ బ్రహ్మసాగర్ విషయం కూడా శ్రీ సి.రామచంద్రయ్య గారికి నేను చెబుతాను. ఒక వారంలో మేము కాలువ మీదకు వెళతాము అప్పుడు మీరు కూడా రండి. ఈ పనులను వేగవంతం చేయడానికి ఈ సంవత్సరం మనం నీళ్లు నిల్వ పెట్టుకొనడానికి జాగ్రత్తలు తీసుకుందాము. పనులను వేగవంతం చేయాలి ఎందుకంటే కర్నూలు జిల్లా సుంకేసులలో 1.20 టి.ఎమ్.సిల నీటిని పెట్టకోవచ్చు. అలాగే శ్రీశైలంలో పూడిక తీయడం వల్ల 263 టి.ఎమ్.సిలు నిలువ ఉంచుకోవచ్చు. ఈ పూడిక తీయనందు వల్ల నాగార్జున సాగర్‌లో కూడా ఇబ్బందులు వస్తూన్నాయి. అలాగే అలగనూరు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 2.97 టి.ఎమ్.సిలు, వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 16.96 టి.ఎమ్.సి లు నిలబెట్టుకొనే అవకాశం ఉంది. ఔకు రిజర్వాయర్‌లో 4.15 టి.ఎమ్.సిలు పెట్టుకునే అవకాశం ఉంది. ఒక టన్నెల్ పనులను కూడా వేగవంతం చేయమని ఏజన్సీల మీటింగ్‌లో ముఖ్యమంత్రిగారు స్వయంగా అదేశాలు ఇచ్చారు. పనులు వేగవంతం చేస్తున్నారు. అలాగే ఏదైతే నరసింహ రాజ్ సాగర్, గోరకల్ బ్యాలెన్సింగ్ రిజర్వాయర్‌లో కూడా 12.44 టి.ఎమ్.సిలు నిలబెట్టుకునే అవకాశం ఉంది. అదే విధంగా గాజులదిన్నెలో 2, అదే విధంగా పత్తికొండ రిజర్వాయరు 1.13 టి.ఎమ్.సి, క్రిష్ణగిరి రిజర్వాయర్‌లో 0.16 టి.ఎమ్.సి., మొత్తం సుమారుగా 304 టి.ఎమ్.సిలు ఒక కర్నూలు జిల్లాలో మనం నీళ్లు నిలబెట్టుకునే అవకాశం ఉంది.

శ్రీ సి. రామచంద్రయ్యః మీరు ఒక టైమ్ ఫ్రేమ్‌ను ఇవ్వండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః రాబోయే నాలుగు సంవత్సరాలు.

శ్రీ సి. రామచంద్రయ్యః లీకేజిల గురించి చెప్పండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు ః లీకేజిలను ఈ సంవత్సరంలోనే మనం జాగ్రత్తలు తీసుకొని ఏ మేరకు ఏప్రిల్, మే, జూన్ వర్షాలు, వరదలు వచ్చేలోపు ఎంత మేరకు డబ్బు అవసరమైతే ఆ మేరకు కేటాయించడానికి ముఖ్యమంత్రిగారు అదేశాలు ఇచ్చారు. స్వయంగా నేనే కాలువ మీదకు వెళ్లి పనులు వేగవంతం చేస్తాను అని చెప్పి తెలియజేస్తూ, సోమశిల రిజర్వాయర్ విషయంలో గౌరవసభ్యులు చెప్పిన సమస్యలను కూడా మీరు నోట్ ద్వారా మాకు అందచేయండి. మీరు చెప్పిన విషయాలను కూడా నేను నోట్ చేసుకున్నాను. తప్పకుండా మా అధికారులకు కూడా

అదేశాలు ఇచ్చి ఏ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలి, ఏ విధంగా ఇబ్బందులు, తేడాలు ఉన్నాయి వాటన్నింటిని కూడా గమనించి భవిష్యత్తులో ఎటువంటి దురదృష్టకర సంఘటనలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకునే విధంగా వాటిని రెక్టిఫై చేయడమే కాకుండా సంబంధిత అధికారుల మీద చర్యలు తీసుకుంటాము. గౌరవసభ్యులు చెప్పిన అంశాలను కూడా మరొకసారి పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Next question i.e. Q.No.8181 (66) postponed at the request of the Member. Next question.

## హార్స్‌లీ హిల్స్‌కు త్రాగునీరు

ప్రశ్న నెం. 7834 (67)
శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి, ఎం.ఎల్.సి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) హార్స్‌లీ హిల్స్‌పై తీవ్ర త్రాగునీటి సమస్యను అధిగమించడానికి ప్రభుత్వం ఏవేని శాశ్వత చర్యలను చేపట్టిందా?
ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలు ఏమిటి ?

గౌరవ ముఖ్యమంత్రి తరఫున కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖ మంత్రి (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ) లేదండీ.
ఆ) ఏమైనప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ భూమిలో భూగర్భ జలాలులేనందున, ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ, బోరు బావుల నుండి, చుట్టు ప్రక్కల గ్రామాల నుండి నీటిని తీసుకొంటూ ప్రస్తుతం వున్న పైపు లైనుల ద్వారా తగురీతిగా నీటిని సరఫరా చేస్తూ హార్స్‌లీ హిల్స్‌పై త్రాగు నీటి సరఫరా పథకాన్ని నిర్వహిస్తున్నది.

SRI REDDIVARI REDDAPA REDDY (nominated): Horsely Hills is one of the important destinations in the State. It is also a profit making unit of A.P. Tourism Development Corporation. But, drinking water is a perennial problem there. Both Forest and Tourism Departments are interlinked there. పర్యావరణం, అడవులు, శాస్త్ర మరియు సాంకేతిక విజ్ఞానం మరియు సహకార శాఖ మంత్రిగారు శ్రీ బి. గోపాలకృష్ణారెడ్డి గారు కూడా ఇక్కడ ఉన్నారు. అడవులలో కూడా కొన్ని బోర్లు వేద్దామనుకుంటే కొన్ని objections వచ్చాయి. ఎందుకంటే అడవులను, టూరిజం వాళ్లు వాడకూడదు అని. If you come in a proper form, Central Government is also prepared to give money for water supply to Horsely Hills. అది గత సంవత్సరం తయారు చేయించాము. అప్పుడు రాష్ట్ర విభజన సమస్య రావడం వలన దానిని నిలిపివేయడం జరిగింది. కేంద్ర ప్రభుత్వంతో టూరిజంతో దీనిని ఇంటర్‌లింకింగ్ చేసి, దానిని కూడా తీసుకొని వచ్చి నీటి సమస్యను తీర్చవలసివుంది. శాశ్వత పరిష్కారంగా హంద్రీ-నీవా లేదా కండలేరు రావాలి. Irrigation Minister is also there. హామీలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి. బడ్జెట్ సపోర్ట్ లేదు. దాని వలన మాకు నిరుత్సాహంగా ఉంది. హంద్రీ-నీవాకు మీరు 16వందల కోట్ల రూపాయలు ఇవ్వండి దాని వల్ల బ్రహ్మాండంగా మిమ్మల్ని అభినందిస్తాము. 160 కోట్లు హంద్రీనీవాకు ఇచ్చారు. పడమటి ప్రాంతం అంతాకూడా మనుషులు వలసలు పోతున్నారు.

చెట్లు కూడా ఎండిపోతున్నాయి. ఏ మామిడి తోట అయినా చూడండి 50 శాతం ఎండిపోతున్నది. పర్మనెంట్ మెజర్స్ ఆలోచించే సమయం వచ్చింది . మీరే చెప్పారు బోర్లలో నీళ్లు లేవు. కాబట్టి There is no alternative but to take permanent measures. దానికి హంద్రీ-నీవా నుండి గానీ, కండలేరు నుండి నీటిని సరఫరాచేయాలి. కండలేరులో గత ప్రభుత్వం 6 టి.ఎమ్.సిలను డెడ్ రిజర్వాయర్ నుంచి తీసుకొనడానికి ప్రతిపాదనలు పెట్టాను. ఈ ప్రభుత్వంలో దాని గురించి మాట్లాడటమే లేదు. అది టేకప్ చేస్తారా? అబాండన్ చేస్తారా? Since all the three concerned Ministers are here, I request them to give a reply on this.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : అధ్యక్షా, నేను స్వయంగా హార్స్‌లీ హిల్స్ సంబంధించి చిత్తూరు వెళ్లాను. చెట్లు మొత్తం ఎండిపోయిన పరిస్థితి అక్కడ ఉంది. తంబళ్ళపల్లిలో నీరు చెట్టు కార్యక్రమాన్ని ముఖ్యమంత్రిగారు ఆ రోజు ప్రారంభించారు. 1500 అడుగులు లోతు నీళ్లు వెళ్లాయి. 1500లకు కూడా నీళ్లు అందని పరిస్థితి అక్కడ ఉన్నది. 10 సంవత్సరాలుగా చెరువులకు నీళ్లు రాని పరిస్థితి అక్కడ ఉన్నది. కుప్పం కానీ తంబళ్ళపల్లి కానీ, మదనపల్లి కానీ ఆ ప్రాంతాలంతా చాలా దయనీయపరిస్థితి ఉన్నది. కాబట్టి హంద్రీనీవా పనులు బడ్జెట్‌లో ఎన్ని కేటాయింపులు ఉన్నా కూడా ముఖ్యమంత్రి గారు ప్రత్యేకంగా దృష్టి పెట్టి భూసమీకరణకు సంబంధించి కూడా ప్రత్యేకమైన దృష్టి పెట్టి సంబంధిత మంత్రిగారికి కూడా ఆదేశాలు ఇచ్చి ఢిల్లీకి పంపించి clearances అన్నీ కూడా తీసుకువస్తున్నాము. ఎట్టి పరిస్థితిలో ఈ సంవత్సరం మదనపల్లి, తంబళ్ళపల్లి ఆ ప్రాంతాలకు నీళ్లు తీసుకువెళ్లాలనీ మీరు చెప్పినట్లు HNSS-I జీడిపల్లి ఈ సంవత్సరం 16.8లో సుమారుగా 11.5 టి.ఎమ్.సిల నీళ్లు తీసుకువెళ్లడం వలన 23వేల బోర్లు చార్జ్ అయ్యి, ఆ చార్జ్ అయిన బోర్ల క్రింద రెండవ పంట వేస్తున్నారు. వాళ, హార్టీకల్చర్ ఆ విధంగా అనంతపురం జిల్లాలో బోర్ల క్రింద రైతులు ఒక విప్లవం సృష్టిస్తున్నారు. కాబట్టి దీని ప్రాధాన్యాన్ని గుర్తించి ఇంకా ఎక్కువ నిధులను కూడా కేటాయించాలనీ కేంద్ర, రాష్ట్ర నిధులలో, మన ఆర్థిక శాఖ మంత్రి కూడా ఇక్కడనే ఉన్నారు, కాబట్టి తప్పకుండా అత్యంత ప్రాధాన్యాన్ని నీటిపారుదల, వ్యవసాయానికి ఇస్తామని అన్నారు. తప్పకుండా ఆ నిధులను కేటాయించుకొని HNSS-I పూర్తిగా ముగిస్తే తప్ప రెండవ దశకు నీళ్లు రావు. రెండవ దశకు నీళ్లు రావాలంటే.........

శ్రీ ఆర్. రెడ్డపరెడ్డి : టైము చెప్పండి సార్,

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు : మేము 2015-16 ఈ రెండు సంవత్సరాలలో HNSS, GNNS ను పూర్తి స్థాయిలో చేయాలనేటువంటి పెట్టుకున్నాము. ముఖ్యంగా గండికోటకు GNSS ను ఒక టార్గెట్ పెట్టుకున్నాము. ముందు HNSS phase-I పూర్తి చేసి చిత్తూరులోని మదనపల్లికి నీరు తీసుకువెళ్లాలనే లక్ష్యంతో కృషి చేస్తున్నాము. తప్పకుండా మీరు కూడా కాలువల మీదకు వచ్చి ఎక్కడెక్కడ సమస్యలు ఉన్నాయో కూడా చెప్పండి. నేను కూడా రాబోయే వారం, 10 రోజులలో ఏజన్సీలందరిని కూడా కాలువల మీదకు రమ్మన్నాం. పనులు ప్రారంభం చేయమన్నాం. ఎక్కడైనా ఎవరైనా పనులు ప్రారంభం చేయకపోతే వేంటనే వేరే వాళ్లకు పనులు అప్పచెప్పమని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు. కాబట్టి యుద్ధ ప్రాతిపదికన త్వరితగతిన ఈ సంవత్సరం ఈ మేరకు మనము లబ్ధి పొందాము. వచ్చే సంవత్సరం 40 టి.ఎమ్.సిలు అన్నా తీసుకొని వెళ్లాలనే పట్టుదలతో మా ప్రభుత్వం పనిచేస్తున్నది. తప్పకుండా పాజిటివ్ దృక్పథంతో చర్యలు తీసుకుంటాము.

ఉ. 10.50

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి : (పట్టభద్రుల నియోజక వర్గం - ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు) అధ్యక్షా, అసలు ఈ ప్రశ్నను నేను కూడా వేశాను. కానీ, ఇందులో నా పేరు రాలేదు. ఇది ఎలా

సాధ్యమవుతుంది? సుమారు రూ.1800కోట్లు కావాలంటే, రూ.160కోట్లు ఇచ్చారు. మొన్న మీరు పులివెందులకు సంబంధించి తీసుకున్నామని, శ్రీమతి పమిడి శమంతకమణి గారి ఊరికి తెచ్చామని అన్నారు, చాలా సంతోషపడ్డాము. మీరే స్వయంగా ఆ ప్రాంతాలను చూశారు. సుమారు 1500అడుగులు బోర్ వేయాలంటే, సుమారు రూ. 1,50,000లు ఖర్చు అవుతుంది. అంత డబ్బులు కట్టలేక మా స్నేహితులు ముగ్గురు, నలుగురు ఆత్మహత్యలు చేసుకున్నారు. రూ.1800కోట్లు కావలసిన చోట మీరు రూ.160 కోట్లు ఇస్తే ఏ విధంగా సాధ్యమవుతుంది. కండలేరు ద్వారా చిత్తూరుకు పైప్‌లైన్ల ద్వారా తీసుకువెళ్ళే నీటి స్కీములకు 6 టిఎంసిలను కండలేరు డెడ్ స్టోరేజ్ నుంచి మంజూరు చేస్తూ, సుమారు రూ.6,500కోట్లు మంజూరు చేశారు. వాటిని నిలిపేశారా? లేకపోతే, అక్కడ మనకు వచ్చిన ఇబ్బందులు ఏమిటి? అసలు అక్కడ నీటి సమస్య ఎలా ఉందంటే, చిత్తూరు పట్టణానికి ఒక్క హంద్రీ-నీవా మాత్రమే వరప్రసాదం కాదు. దానికి తోడు కండలేరు ప్రాజెక్టు కూడా వస్తేనే ఇది సాధ్యం అవుతుంది.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణా రెడ్డి : చిత్తూరు జిల్లా హార్స్‌లీ హిల్స్, తంబళ్ళపల్లి ఒక్కటే కాదు, మొత్తం అక్కడ పరిస్థితి అంతా అలాగే ఉంది. అక్కడ చాలా ఘోరమైన పరిస్థితి ఉంది. ఎవరైనా అక్కడ బావుందని చెప్పే పరిస్థితి లేదు. అది నిర్వివాదాంశం. ఇక్కడ మరొక అంశం ఏమిటంటే, I am thankful to the Minister for Irrigation and the Minister for Finance for their efforts to bring water to this area. ఎట్టి పరిస్థితులలోను ఒక ఏడాదిలోపల పూర్తిచేస్తామని చెపుతుంటే, ఎప్పుడు పూర్తిచేస్తారు, వాటికి అంత ఇచ్చారు, కండలేరుకు ఎంత ఇచ్చారు, అని అడుగుతున్నారు. Kandaleru is altogether a different thing.

శ్రీ సి. రామచంద్రయ్య : ప్రభుత్వానికి, అపోజిషన్‌కి ఈ విషయంలోనే కాన్‌ఫ్లిక్ట్ వస్తోంది. ఇప్పుడు మీకు హంద్రీనివా, గాలేరు-నగరి ఆయకట్టు చివరి వరకూ నీరు తీసుకువెళ్ళాలంటే, కొన్ని వేల కోట్ల రూపాయలు ఖర్చు అవుతుంది. వారు ఇచ్చిన అంచనాలే ఇవన్నీ, నేను వేరుగా అనడం లేదు. 2016వ సంవత్సరం చివరికల్లా ఇస్తామని అన్నారు. ఈ సంవత్సరం ఒకదానికి రూ.216కోట్లు, మరొకదానికి రూ.160కోట్లు చిల్లర ఇచ్చారు. ఆ మరుసటి సంవత్సరానికి మిగతా అంతా ఇచ్చేస్తారా? గౌరవ మంత్రులు చెప్పే జవాబులైనా మమ్మల్ని కొంచెం కన్విన్స్ చేసేటట్లుగా ఉండాలి కదా! అది చెపుతుంటే, మీరు అడ్డం చెప్పారు, మీరు అపోజ్ చేస్తున్నారని అంటున్నారు. మేము మా ప్రాంతాలకు వెడితే, అక్కడ రాళ్ళు వేసే పరిస్థితి ఉంది.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి : లేదండీ. ఆ ప్రాంతాలలో సుమారు 10 సంవత్సరముల పాటు నిర్లక్ష్యం చేయడం వలన భూగర్భజలాలు అడుగంటిపోయి, సుమారు 1,000 అడుగుల నుంచి 1500ల అడుగుల వరటూ నీటిమట్టాలు తగ్గిపోయాయి. ఇప్పుడు నీరు అందించే ప్రయత్నం చేస్తామని చెపుతుంటే, ఎలా ఇస్తారు? ఇవ్వలేరు కదా అంటున్నారు. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగానే నడుచుకుంటాము.

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, నేను వారిని క్రిటిసిజమ్ చేస్తున్నామని కాదు.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి : నన్ను మాట్లాడనివ్వండి.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు చెప్పండి, ఈ సభలో మిగతా సభ్యులు కన్విన్స్ అయ్యారా? It requires more than Rs.2000 crores.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి : అవును ఇస్తామని చెపుతున్నాం కదా! ఫారెస్ట్ స్టేజ్-1క్లియరెన్సులు తెచ్చాము, స్టేజ్-2 క్లియరెన్సు కూడా ప్రాసెస్‌లోవుంది. ఆ అనుమతులన్నీతీసుకుని, త్వరలో పూర్తిచేస్తామని చెపుతున్నాము. అదేవిధంగా గౌరవ సభ్యులు చెప్పినట్లు రూ.120కోట్లు కేటాయించారా? రూ.160కోట్లు కేటాయించారా? అది చర్చ కాదు కానీ, వచ్చే సంవత్సరానికల్లా వంద శాతం నీళ్లు ఇచ్చి తీరుతామని చెపుతున్నాము.

శ్రీ రెడ్డివారి రెడ్డప్పరెడ్డి : హార్స్‌లీ హిల్స్ నుంచి కూడా అనుమతులు తీసుకోండి.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు నీళ్ళు ఇస్తామంటే చాలా సంతోషం. కానీ, ఇంత తక్కువ సొమ్ముతో ఏ విధంగా పూర్తిచేస్తారు?

(అంతరాయం)

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, గత సంవత్సరం సుమారు 8 టిఎంసిల నీరు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం వందలకోట్ల రూపాయలు ఖర్చుపెట్టకుండానే సంకల్పంతో మా అధికారులను తీసుకుని కాలువల మీదకు వెడితే, సుమారు 16 టిఎంసిల వరకు తీసుకువెళ్ళడం జరిగింది. అక్కడ ఏవైతే లోటుపాట్లు ఉన్నాయో తెలుసుకుని, తక్కువ ఖర్చుతో, పనులు ఏ విధంగా చేసుకోవాలో వాటికోసం ప్రయత్నిద్దాము. ఈ సంవత్సరం ఆ అనుభవం వల్ల సుమారు 16టిఎంసిల నీళ్ళు వచ్చాయి. వచ్చే సంవత్సరం సుమారు 40 టిఎంసిల నీటిని తీసుకురావచ్చనే నమ్మకం, సంకల్పం మేము పెట్టుకున్నాం. అలాగే, చిత్తూరు-మదనపల్లికి ఏ విధంగా డబ్బులు ఖర్చుపెట్టుకోవాలి? ఈనెల చివరకు ఎలా ఖర్చుపెట్టుకోవాలో, వాటికి సంబంధించి మాకు ముఖ్యమంత్రిగారు ఇచ్చిన ఆదేశాలు, అలాగే, ఆర్థిక శాఖ మంత్రిగారికి కూడా లాండ్ అక్విజేషన్ మరియు ఆర్ అండ్ ఆర్‌కి సంబంధించి కూడా ఆదేశాలు జారీచేయడం జరిగింది. ప్రస్తుతం మనకు ఉన్న డబ్బులు, అప్పులు పోగా, ఉన్న నిధులలో వివిధ శాఖలకు కేటాయించగా మిగిలిన డబ్బులను ఏ రకంగా ఇరిగేషన్ డిపార్టుమెంటుకు సర్దాలి? వచ్చే సంవత్సరం మరిన్ని నిధులు వచ్చేవిధంగా కృషి చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వం వెడుతోంది. రాయలసీమ యొక్క కష్టాలు చెప్పేవి కాదు. ఒక గంట, ఒక రోజు అయినా సమయం సరిపోదు. తప్పనిసరిగా పాజిటివ్ దృక్పథంలో పనులన్నీ పూర్తిచేసి, నీళ్ళు ఇస్తాము.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి : (మైకు లేకుండా) సార్, మంత్రిగారు చాలా పాజిటివ్‌గా సానుభూతితో, సహృదయంతో సమాధానం చెప్పారు, సంతోషం. హంద్రీ-నీవా ప్రాజెక్టుకు ఒకసారి ఎంత ఖర్చుపెట్టారో చూడండి.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, అసలు ఈ సమావేశాలు అయ్యాక మేము ఊరికి వెడితే, అక్కడ మేము జవాబులు చెప్పలేము. మొన్న ముఖ్యమంత్రిగారు సస్యశ్యామలం చేస్తామని అన్నారు. కానీ, అక్కడ లెట్రిన్‌కు వెళ్ళడానికి కూడా నీళ్ళు లేని పరిస్థితి ఉంది. ఆ ప్రాంత ప్రజలు మాకు లెట్రిన్‌కు వెళ్ళడానికి నీళ్ళు లేవు, ఇంక ఏం సస్యశ్యామలం చేస్తారని అంటున్నారు. సార్, ఒక్క విషయం అర్థం చేసుకోండి. శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డిగారు మీకు పరిస్థితులు అన్నీ తెలుసు. ఈ ఇష్యూ చాలా ముఖ్యమైనది. మీ ఆశయం మంచిది. కానీ చాలామంది మేము ఎండిపోతున్నాము, మీరు నీళ్ళు ఇస్తామన్నారు, అంతకన్నా గౌరవంగా మేము ఏమీ చేయలేము. మాకు ఏ విధంగా ఇస్తారో నమ్మకం కలగడం లేదు కాబట్టే ఇంత బాధపడుతున్నాము. మాకు కూడా కొంత విజ్ఞత ఉంది, ఇరిగేషన్ మీద కూడా అవగాహన లేక, మరొకటి లేక కాదు.

శ్రీ బొజ్జల గోపాల కృష్ణారెడ్డి : మీరు ట్విస్ట్ చేసి చెబుతున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య : లేదు, నేను ట్విస్ట్ చేసేది కాదు. మీరు కూడా ఆ ప్రాంతాలకు సంబంధించిన వారే. ఇలా అయితే ఇబ్బంది పడతారని చెపుతున్నాను. రాయలసీమ అంతా చాలా ఇబ్బంది పడుతోంది. ఎవరైతే అక్కడి సమస్యలను చాలా తేలికగా తీసుకుని మాట్లాడడమో, లేకపోతే ప్రజలను హుడ్‌వింక్ చేసే పరిస్థితి ఉందంటే రాయలసీమలో ఈ పొద్దు మీరు చాలా ఇబ్బంది పడతారు. మీరు అస్సూరెన్సు ఇస్తున్నారు, చాలా సంతోషం. ఇన్ని వేల కోట్లు అవసరం ఉంటే, ఎలా వీలవుతుందో ఆలోచించండి. సుమారు రూ.200, 300కోట్లతో ఏ రకంగా వీటిని పూర్తిచేస్తారో అంటే మమ్మల్ని ఎగతాళి చేస్తారెందుకు?

(అంతరాయం)

MR. CHAIRMAN: It is not a regular debate. I have not given mike to anyone. Minister to reply.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః (మైకు లేకుండా) అధ్యక్షా, హార్స్‌లీ హిల్స్‌లో ఫారెస్ట్ గెస్ట్ హౌస్‌లో బోరు వేసుకుని, నీళ్ళు వస్తే, హార్స్‌లీ హిల్సుకు నీళ్ళు వస్తాయి. ఆ మాట చట్టాలే చెపుతున్నాయి, మంత్రులను చెప్పమని చెప్పండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః అన్నీ చెపుతాను. అధ్యక్షా, ఇందులో శ్రీ సి. రామచంద్రయ్యగారు గానీ, ప్రతిపక్ష పార్టీల సభ్యులు బడ్జెట్ గురించి మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం 5 సంవత్సరములకు మ్యాన్‌డేట్ తీసుకుంది. మీరు చక్కగా మాట్లాడుతున్నారు, అన్నీ హామీలు ఇస్తున్నారు. ఇవి జరుగుతాయా? బడ్జెట్‌లో కేటాయింపులు ఎలా ఉన్నాయి? నిన్ననే అసెంబ్లీలో అపోజిషన్ లీడర్ కూడా ప్రతి సంవత్సరం, ప్రతి నెలా పెన్షన్లు ఇస్తుంటే, మీకు 5 సంవత్సరములకు పెన్షన్ల నిమిత్తం ఇంత డబ్బు ఖర్చవుతుందిగా అన్నారు. మీరు బడ్జెటులో ఇంతే పెట్టారు, సుమారు 10 మాసాల పెన్షన్లు ఆపేశారని తెలివిలేనటువంటి ప్రశ్నలు వేస్తున్నారు.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్, ఇక్కడ తెలివిలేని ప్రశ్నలు కాదు వేసేది. 2016 మార్చి నెలా ఖరుకు ఇస్తామని అంటున్నారు. ఆ సమయం లోపల మీరు ఎన్ని వేల కోట్లు ఖర్చుపెడతారో చెప్పండి. You give the assurance on the Floor of the House. మేము మాట్లాడేది మీరు ఎగతాళి చేయమాకండి. మీకు మా ప్రాంత సమస్యలు తెలియకపోతే, I can't help it.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః అధ్యక్షా, నేను చెప్పేది ముందు వినండి...

శ్రీ సి. రామచంద్రయ్య ః మంత్రిగారు 2016వ సంవత్సరంలో రెండు ప్రాజెక్టులను పూర్తిచేస్తామని చెప్పారు. ఆ ప్రాజెక్టులు పూర్తిచేయాలంటే, సుమారు రూ.2,000కోట్ల పై చిలుకు అవసరం అవుతుంది. ఇవి ఇంజనీర్లు ఇచ్చిన అంకెలే. మీరు ఈ సంవత్సరం రెండు ప్రాజెక్టులకు కలిపి సుమారు రూ.300కోట్లు ఇచ్చారు. వచ్చేసంవత్సరం వీటికి రూ.2,000కోట్లు ఇస్తారా? ఎలా? దీనిని ఎగతాళి చేయమోకండి. మీకు మాన్‌డేట్ ఉంది. మీరు మీ మ్యాన్‌డేట్ నుంచి 2050 వరకు మీరు ప్లాన్ చేస్తున్నారు. మేము దానికి కూడా అబ్జక్షన్ పెట్టలేదు. మ్యాన్‌డేట్ 5 సంవత్సరములు అయితే, మీరు 50 సంవత్సరములకు పెడుతున్నారు, నేను దానిని ప్రశ్నించడం లేదు. కానీ మీరు మాకు చెప్పిన సమయానికి ఎలా పూర్తిచేస్తారు? ఇలా చెప్పి, మమ్మల్ని నోరు మూసుకోమంటే, ఎలా మాట్లాడాలి అధ్యక్షా? మీరు నీటి సమస్యను చాలా తేలికగా తీసుకుంటున్నారు. మేము కాలువలు, చేలు, మళ్ళు ఎక్కువగా తిరిగినవాళ్ళం. మీరు ఏదో వాటర్ మేనేజ్‌మెంటులో 0.5 టిఎంసీ, 1 టిఎంసి నీటిని ఇక్కడ ఇచ్చామంటే, That is not the solution for Rayalaseema. రాయలసీమకు శాశ్వతంగా ప్రాజెక్టులను పూర్తిచేసి నీళ్ళు ఇచ్చే పరిస్థితిని తీసుకురండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః అధ్యక్షా, శ్రీ సి. రామచంద్రయ్యగారు, ఎవరైనా మాట్లాడితే అర్థం ఉంది కానీ, రామచంద్రయ్యగారు మాట్లాడితే,

శ్రీ సి. రామచంద్రయ్య ః అయ్యా, నేను మాట్లాడింది మీరు అర్థం చేసుకోవడం లేదు. నా ఖర్మ. మీరు అర్థం చేసుకోండని చెపుతున్నాను. నేను ఎగతాళి చేయడం లేదు. నేను మిమ్మల్ని క్రిటిసైజ్ చేయడం లేదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః అర్థం చేసుకున్నాము. మీరు మంచి సలహా ఇచ్చారు. మేము చేసి చూపిస్తామని చెప్పాము. మొన్ననే కాలువలు బావుండలేదు, కాలువలలో పూడిక తీయలేదని, ఆ ప్రయత్నం చేయలేదంటే, మేము వాటిని చేశాము. మొన్ననే 10– టిఎంసిల నీటిని రాయలసీమ ప్రాంతాలకి వెళ్ళే పరిస్థితి లేకపోతే కనీసం ఆ ప్రయత్నం చేయాలి. 2016వ సంవత్సరానికి,

ఫలానా తారీఖుకి మీరు ఇస్తామన్నారు కాబట్టి, ఇస్తారా, లేదా వాగ్దానం చేయండి అంటే, అది పద్ధతి కాదు. చిత్తశుద్ధితో, అంకితభావంతో, మేము .....

శ్రీ సి. రామచంద్రయ్య : నేను చెప్పిన మాటలను మీరు అర్థం చేసుకున్నారా? నేను మాట్లాడింది మీకు అర్థమైందా? మీకు అర్థమైతే మీరు ఇచ్చే జవాబు కరెక్ట్ కాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : నేను అర్థం చేసుకున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : నేను చెప్పింది మీరు అర్థం చేసుకున్నట్లయితే, మీరు ఇచ్చే జవాబు కరెక్టు కాదు. రూ.2,000కోట్లు పై చిలుకు అవసరం ఉండే ప్రాజెక్టులు 2016లో పూర్తిచేయలేరు. మీరు ఏ విధంగా పూర్తిచేస్తారు. మరుసటి సంవత్సరం అదనంగా మరొక రూ.2,000కోట్లు ఇస్తారా అని అడుగుతున్నాము. మీరు అట్లా అడగమాకండి, ఇట్లా అడగమాకండి అంటే ఇంక ఎట్లా?

శ్రీ కె. అచ్చన్నాయుడు : అడగమాకండి అంటే ఎలా, మీరు అడగాలి, మేము చెప్పాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : అది కాదండీ, మీరు ఏం చెపితే అది వినిపోయేదానికి మేమేమన్నా పూలు పెట్టుకోవడానికి వచ్చామా?

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు వినవలసిన అవసరం లేదు. మీ గురించి కాదు, ప్రజల గురించే నేను చెపుతున్నాము.

శ్రీ సి. రామచంద్రయ్య : ఇంత దారుణంగా మాట్లాడితే ఎలా సార్? మేము ఏమన్నా తప్పులు మాట్లాడితే మీరు అనవచ్చు. మేము తప్పులు మాట్లాడడం లేదు. అక్కడి వాస్తవాలు ఇలా ఉన్నాయని చెపుతున్నాము.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : (శాసనసభ నియోజక వర్గం) అధ్యక్షా, గౌరవ సభ్యులు ఇంతకు ముందు ఒక మాట అన్నారు. లెట్రిన్‌కి వెడితే నీళ్ళు లేవని అన్నారు. ఈ నీరు లేనిది ఆరు నెలల నుంచా, లేక 10 సంవత్సరముల నుంచా?

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు బ్లేమ్ గేమ్‌ని వదిలెయ్యండమ్మా.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ధనయజ్ఞం చేసింది ఎవరు? జలయజ్ఞం పేరుతో డబ్బులు కాజేసింది ఎవరు?

శ్రీ సి. రామచంద్రయ్య : అమ్మా, నాయకులు అటెన్షన్‌ని డ్రా చేయడానికి సవాలక్ష మార్గాలు ఉన్నాయి. మీరు మమ్మల్ని ఎగతాళి చేసి కాదు. మమ్మల్ని ఎగతాళి చేయమాకండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : 10 సంవత్సరముల నుంచి ఉన్న విషయాల గురించి చెప్పమనండి. ఏమిటో, ఇప్పుడు క్రొత్తగా లెట్రిన్‌కి నీళ్ళు లేవని అంటున్నారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, రాజకీయంగా విమర్శించాలని కాని, గతంలో జరిగిన లోపాలు చెప్పాలని కాని మా ఉద్దేశం కాదు.

శ్రీ సి. రామచంద్రయ్య : మీకు ఫిగర్స్ ఇచ్చినా చెప్పడం లేదు. ఏం చేయమంటారు మమ్మల్ని. గత 10 సంవత్సరాలలో ఎంత ఖర్చుపెట్టారు, ఇప్పుడు ఎంత ఖర్చుపెడుతున్నారో, మీకు అంకెలలో చూపించా. మీరు ఒప్పుకోకుంటే నన్నేం చేయమంటారు. అర్థం చేసుకోకపోతే ఎలా? ప్రతిసారీ అదే దండకం చదివితే ఎలా?

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు చెప్పిందే చెపుతున్నారు.

MR. CHAIRMAN: I have not given mike to anybody. I have given mike only to the Minister. It has become a regular debate, but it is only a question hour.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, రాష్ట్రం విడిపోయింది. ఆర్థికంగా సమస్యలు ఉన్నాయి. ఇది అందరికీ తెలుసు, ఒప్పుకోవాలి. సమస్యలున్నా సరే, ఈ ప్రభుత్వానికి, శ్రీ ఎన్. చంద్రబాబు

నాయుడు గారికి కూడా మొదటి ప్రాధాన్యాంశం త్రాగునీరే. ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి నీటిబొట్టుని ఏదో ఒక రకంగా ఉపయోగించుకుని, ఈ రాష్ట్రాన్ని కరువు రహిత రాష్ట్రంగా తయారు చేయాలని ఒక అంకిత భావంతో పనిచేస్తున్నారు. ఈ సంవత్సరం...

శ్రీ సి. రామచంద్రయ్య : శ్రీ కె. అచ్చన్నాయుడుగారు ఇది చట్ట సభ, పబ్లిక్ మీటింగ్ కాదు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఉండండి, నన్ను చెప్పనివ్వండి. నేను చెప్పేది వినండి. మీరు మాట్లాడితే చట్టసభల్లో, మేము మాట్లాడితే, చట్టసభల్లో మాట్లాడినట్లు కాదా? మేము చెప్పింది మీరు పూర్తిగా వినాలి కదా! పూర్తిగా విన్న తరువాత అడగాలి.

శ్రీ సి. రామచంద్రయ్య : మీరు డిఫరెన్స్ తెలుసుకుని మాట్లాడమంటున్నా. మీరు సమర్థులు. ఒక చుక్క నీరు రాకపోతే మొత్తుకున్నాం. వచ్చి కాళ్ళు పట్టుకున్నాం.

MR. CHAIRMAN: Let the Minister give reply, why interference?

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, వారు చాలా impracticable గా, impossible suggestions వాళ్లు చెపుతుంటే, ఎలా సార్ మమ్మల్ని నమ్మమంటారు.

MR. CHAIRMAN: I can't decide which is correct then. Let the Minister reply.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు రాసి ఇవ్వండి నేను చదువుతాను...

శ్రీ సి. రామచంద్రయ్య : అధ్యక్షా, అసలు మాకు అడిగే అవకాశం లేదా? వాళ్ళు ఏం చెపితే అవి వినడానికా మేము ఇక్కడ ఉండేది. నేను హార్సిలీ హిల్సు గురించి మాట్లాడడం లేదు. మంత్రి గారు చెప్పినటువంటి కమిట్‌మెంట్ గురించి మాట్లాడుతున్నాను. అది అర్థం చేసుకోకుండా మీరు హార్సిలీ హిల్సు ప్రశ్న గురించి మాట్లాడితే ఎలా?

ఉ.11.00

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: నేను హార్స్‌లీ హిల్స్ గురించి మాట్లాడటం లేదు. అయితే, ఈ రోజున్నటువంటి పరిస్థితుల్లో ప్రాధాన్యాన్నిచ్చి కొంత బడ్జెట్ కేటాయించారు. మీరు చెప్పింది కూడా వాస్తవం. మీరు ఫలానా తేదీ నాటికి ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తామన్నారు. ఇంజనీరింగ్ ఎస్టిమేషన్స్ ప్రకారం ఇన్ని వేల కోట్లు అవుతుంది, మీరెలా పూర్తి చేస్తారని మాట్లాడుతున్నారు. బడ్జెట్ అనేది మనం కేటాయిస్తాము. ఇంకా నిధులు అవసరమైతే, బయట ఎక్కడనుండైనా మనం నిధులు తెచ్చుకున్నా, సెంట్రల్ గవర్నమెంట్ నుండి ఫండ్స్ వచ్చినా ఏ ప్రాజెక్టుకు మనం ప్రాధాన్యం ఇవాలి, దేనికి మనం ముందుగా కేటాయించాలనేది ఒక దాని తరువాత ఒకటి చర్చించుకుని, మేమిచ్చిన మాటను నిలబెట్టుకోవడానికి మేమంతా చిత్తశుద్ధితో పనిచేస్తున్నాము.

అధ్యక్షా, హార్సిలీ హిల్స్‌కు సంబంధించి నీటి సమస్య చాలా ఎక్కువగా ఉంది. ఇప్పటికే మనం నెలకు రూ.3 లక్షల చొప్పున ఖర్చుపెట్టి, అక్కడున్న ఆఫీసులకు గానీ, పర్యాటకులకు గానీ ప్రస్తుతానికి ఇబ్బంది లేకుండా చూస్తున్నాము. ప్రస్తుతానికి అక్కడ బోర్లు వేసినా నీరు పడే పరిస్థితి లేదు కాబట్టి, ప్రక్కనే ఒక కిలోమీటరున్నర దూరంలో ఫారెస్టు ల్యాండ్ ఉంది. అక్కడ బోర్లు వేయాలని ఫారెస్టు క్లియరెన్స్ కూడా తీసుకున్నాము. దీనికి సుమారుగా రూ.7 కోట్లు ఖర్చవుతుంది. ఎస్టిమేషన్స్ కూడా ప్రిపేర్ చేశాము. వీలైనంత త్వరగా అనుమతులన్నీ తీసుకుని, ఫారెస్టు ల్యాండ్‌లో బోర్లు వేయడం జరుగుతుంది. నిజానికి హార్సిలీ హిల్స్ అనేది కేవలం చిత్తూరు జిల్లాకే పరిమితం కాదు. అది ఆంధ్రప్రదేశ్‌లో ఊటీతో సమానమైన పర్యాటక ప్రాంతం. కాబట్టి, దానికి పూర్తిగా త్రాగునీరు గానీ, ఇతర అవసరాలకు కావాల్సిన నీరు గానీ అందించడానికి ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోంది.

MR.CHAIRMAN: Now, the Question Hour is over.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, ఒక ప్రశ్నకు సమాధానం రాలేదు. కండలేరు నుండి పైపులైను ద్వారా చిత్తూరు జిల్లాకు నీరందించే పథకానికి సంబంధించి మంత్రి గారి నుండి సమాధానం రాలేదు. మొన్న కూడా ఈ ప్రశ్న సభలో వచ్చింది. సభ్యులు శ్రీ ఆర్. రెడ్డప రెడ్డి గారి ప్రశ్న అడ్మిట్ అయ్యింది. ప్రస్తుతం ఇరిగేషన్ మినిస్టర్ గారు కూడా ఇక్కడే ఉన్నారు. వాస్తవానికి నేను కూడా ఆ ప్రశ్న వేశాను. కానీ, ఎందుకో నా పేరు లిస్టులో ఆ రోజున రాలేదు. దయచేసి, ఈ ప్రశ్నకు సమాధానం కావాలి. కండలేరు నుండి పైపులైను ద్వారా చిత్తూరు జిల్లాకు నీటిని తరలించే స్కీము ఏమయ్యింది? గత సమావేశంలో కాంట్రాక్టర్ల మధ్య ఒప్పందం కుదిరాక చేస్తామన్నారు. అసలు ఇది ఉందా? లేదా, రద్దు చేశారా? దయచేసి చెప్పాల్సిందిగా మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను. (మైకు లేదు)

SRI R. REDDAPA REDDY: Sir, already execution is over. Financial tie-up is over. (Without mike)

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, గ్లోబల్ వార్మింగ్ మొదలయ్యి, ప్రపంచ వ్యాప్తంగా 65 శాతం వర్షాలు పడని ప్రాంతాలున్నాయి. ఇటువంటి ప్రత్యేకమైన పరిస్థితులున్నప్పుడు, ప్రాజెక్టులేవీ మనం అనుకున్నంత త్వరగా పూర్తి కావు. తెలుగు గంగ ఎప్పుడో ప్రారంభించబడింది.... (మైకు లేదు)

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డిః సాగు నీళ్లు వస్తే, త్రాగునీళ్లు వస్తాయి. (మైకు లేదు)

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః కండలేరు పైపులైన్ స్కీము ఇప్పుడేమన్నా డ్రాప్ చేశారా అని మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ బొజ్జల గోపాలకృష్ణారెడ్డిః డ్రాప్ చేశారా అని అడుగుతున్నారు. దానికి మళ్లీ సమాధానం చెబుతాము. (మైకు లేదు)

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః మళ్లా కాదండీ. డ్రాప్ చేస్తే, డ్రాప్ చేశామని చెప్పండి. (మైకు లేదు)

MR.CHAIRMAN: Mr. Srinivasulu Reddy Garu… Please resume your seat. We will go into the next question.

## విద్యుత్ ఛార్జీల పెంపు

ప్రశ్న నెం.8022 (69)
సర్వశ్రీ డి.వి.సూర్యనారాయణరాజు, ఆదిరెడ్డి అప్పారావు, మేకా శేషు బాబు, ఎం.ఎల్.సి.లు.,

గౌరవనీయులైన ముఖ్యమంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) రాష్ట్రంలో విద్యుత్ వినియోగంపై సర్ ఛార్జీలను విధించడానికి ప్రభుత్వం ఏదైనా నిర్ణయం తీసుకుందా?

ఆ) అయితే, ఆ వివరాలు తెలపండి.

గౌరవనీయులైన ముఖ్యమంత్రిగారి తరఫున, కార్మిక & ఉపాధి కల్పన, కర్మాగారాలు, యువజనులు & క్రీడలు, నైపుణ్యాల అభివృద్ధి మరియు వ్యవస్థాపకత శాఖామాత్యులు (శ్రీ కింజరపు అచ్చన్నాయుడు):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ డి.వి.సూర్యనారాయణరాజు (స్థానిక సంస్థల నియోజక వర్గం – విశాఖపట్టణం): అధ్యక్షా, విద్యుచ్ఛక్తి మీద సర్‌ఛార్జీనే లేదా? ఇప్పటివరకు ఎప్పుడూ విధించలేదా? ఒకవేళ సర్ ఛార్జీ విధించి ఉంటే ఎంత విధిస్తున్నారు? ఏ పర్సంటేజ్ మేరకు విధిస్తారు? ఇవాల్టి వరకు ఎంత వసూలు చేశారు? పాత సర్‌ఛార్జీనే కొనసాగుతుందా, మళ్లా కొత్తగా ఏమన్నా సర్‌ఛార్జీ విధించే ఉద్దేశం ప్రభుత్వానికి ఉందా?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడుః అధ్యక్షా, సర్‌ఛార్జీ అనేది గతంలోనూ ఉండేది. గత పది సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో చూస్తే.. అంటే నేను విమర్శించడానికి చెప్పడం లేదు, ఉన్నటువంటి వాస్తవాల్నే మీ ముందు ఉంచుతున్నాను. గత పది సంవత్సరాల్లో సర్‌ఛార్జీ పేరుతో రూ.28,000 కోట్లు ప్రజల మీద భారం వేశారు. డైరెక్టుగా ఒక్క రూపాయి కూడా భారం వేసినట్లు లేదు. కానీ, సర్‌ఛార్జీ పేరుతో రూ.28,000 కోట్లు గత పదేళ్లలో ఎవరైతే విద్యుత్ వినియోగదారులు ఉన్నారో, వాళ్ల మీద భారం వేశారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత సర్‌ఛార్జీ పూర్తిగా తీసేశాము. ఈ రోజున పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీలున్నాయి. అవన్నీ చాలా నష్టాల్లో ఉన్నాయి. ఈ నష్టాలు కూడా గత ప్రభుత్వం చేసిన నిర్వాకమే. నేను ఎప్పుడూ కూడా ఎవర్నీ విమర్శించను. కానీ, ఈ రోజున వాస్తవాలు చెప్పాల్సిన అవసరముంది. డా.వై.ఎస్.రాజశేఖర రెడ్డి గారు అధికారంలో ఉన్నప్పుడు, ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రవేశపెట్టారు. ఆ ఉచిత విద్యుత్‌కైన ఖర్చును ప్రభుత్వం నుండి ప్రతి ఏటా ఈ విద్యుత్ పంపిణీ సంస్థలకు ఇవ్వాలి. పేరుకు మాత్రమే ఉచిత విద్యుత్‌ని ఇవ్వడం జరిగింది. అయితే, సంస్థలకు మాత్రం ప్రభుత్వం నుండి ప్రతి ఏటా ఇవ్వవలసిన ఈ బడ్జెట్ ఇవ్వకపోవడం వల్ల మొత్తం బకాయిలు పడి, సుమారుగా రూ.8,000 కోట్ల మేరకు ఈ పంపిణీ సంస్థలు అప్పుల్లో కూరుకుపోయాయి. అయినాసరే, డిస్కంలు గానీ, ఇఆర్‌సి వారు గానీ రూ.8,000 కోట్ల బకాయిలున్నాయి, ఇబ్బందులున్నాయి కాబట్టి మేం కరెంటు ఛార్జీలు పెంచుకుంటామంటే ప్రభుత్వం దానికి అనుమతించకుండా, ముందు మీరు అన్ని రకాల ప్రయత్నాలు చేయండి, విద్యుత్ చౌర్యాలు బాగా జరుగుతున్నాయి కాబట్టి, వాటిని ముందు అరికట్టుకోండి, అప్పటికీ కాకపోతే మన బాధలు, ఇబ్బందులు ప్రజానీకానికి చెప్పి, గత పది సంవత్సరాల్లో దొడ్డిదారిన విద్యుత్ ఛార్జీలు పెంచినట్లుగా కాకుండా, ఉన్న వాస్తవాలని ప్రజలకు చెప్పి చేద్దామని మొన్ననే 5 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచాము.

5 శాతం కూడా 86 శాతం మందికి ఒక్క శాతం కూడా పెంచకుండా, అంటే సుమారుగా 1 కోటీ 30 లక్షల మంది విద్యుత్ వినియోగదారులుంటే, అందులో 10, 15 లక్షల మంది వినియోగదారులకు మాత్రమే ఈ 5 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచాము. దానివల్ల ప్రజలకు ఎటువంటి ఇబ్బందీ లేదు. గతానికీ, ఇప్పటికి తేడా ఏమిటంటే – ఆ రోజున రూ.28,000 కోట్ల మేర ప్రజలపై భారం వేసి, రోజులో 16 గంటల పాటు కరెంటు ఇవ్వలేదు. ఆ విషయం అందరికీ తెలుసు. అయితే, మేము అధికారంలోకి వచ్చేసరికి, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టే నాటికి, మన, మన గ్రామాల్లో 15, 16 గంటల పాటు విద్యుత్ లేనటువంటి పరిస్థితిని చూశాము. ఈ రోజు కేవలం ఒక్కనెలలోనే విద్యుత్‌పైన ప్రత్యేకమైన దృష్టిపెట్టి, మళ్లీ వ్యవస్థనంతా గాడిలో పెట్టి, ఈ రోజున 24 గంటల పాటు కరెంటిస్తున్నాము. కాబట్టి, విధిలేనటువంటి పరిస్థితుల్లో తక్కువ మందికి 5 శాతం విద్యుత్ ఛార్జీలు పెంచడం వల్ల ఎక్కడా కూడా ప్రజలకు ఇబ్బందులు లేకుండా సహకరించారు. సర్‌ఛార్జీ అయితే ఇప్పటి వరకు లేదు, భవిష్యత్తులో కూడా ఉండదని మీ ద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR. CHAIRMAN: Now, the House is adjourned Tea Break for 15 Minutes followed by a group Photo Session.

(Then, the House adjourned at 11.07 a.m.)

---

ఉ. 11.50 & మ.12.00

**AFTER TEA BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 11.57 A.M.**
**(THE HON'BLE CHAIRMAN IS IN THE CHAIR)**

* * *

MR. CHAIRMAN: Now, I will take up Item No.II of the Agenda. - All the papers are deemed to have been laid on the Table of the House.

(3) **PAPERS LAID ON THE TABLE**

1. A copy in each of the 42nd and 43rd Annual Reports of the Andhra Pradesh Trade Promotion Corporation Limited for the years 2011-12 and 2012-13, as required under Section 619-A(3) of the Companies Act, 1956.
2. A copy of the 40th Annual Report of the Andhra Pradesh Industrial Infrastructure Development Corporation Limited for the year 2012-13, as required under Section 619-A(3) of the Companies Act, 1956.
3. A copy in each of the Annual Statement of Accounts and 9th to 15th Annual Reports of the Andhra Pradesh Electricity Regulatory Commission for the years 2005-06 & 2006-07 and 2007-08 to 2013-14, as required under Sections 104 and 105 of the Electricity Act, 2003.
4. A copy of the Report of the Comptroller and Auditor General of India (Public Sector Undertakings) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.
5. A copy of the Report of the Comptroller and Auditor General of India (Economic Sector) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.
6. A copy of the Report of the Comptroller and Auditor General of India (Local Bodies) for the year ended 31st March, 2014, as required under Clause (2) of Article 151 of the Constitution of India.
7. A copy of the Statement of Fiscal Policy, as required under Section 5 of the Andhra Pradesh Fiscal Responsibility and Budget Management Act, 2005.
8. A copy of the 18th Annual Report of the Andhra Pradesh Road Development Corporation partly for the period from 01.04.2014 to 01.06.2014, as required under Section 39 (4) of the Andhra Pradesh Road Development Corporation Act, 1998.
9. A copy in each of the Thirty Sixth and Thirty Seventh Annual Reports of the Andhra Pradesh Meat Development Corporation Limited for the years 2012-2013 and 2013-2014, as required under Section 619-A of the Companies Act, 1956.
10. A copy of the Notification issued in G.O.Ms.No.36, Agricultural Marketing and Co-operation (AM.III) Department, dated 30th March, 2013, as required under Section 33(5) of Andhra Pradesh (Agricultural Produce and Livestock) Markets Act, 1966.

Now, Special Mention by Sri Vitapu Balasubramanyam.

(4) **ప్రత్యేక ప్రస్తావన** ః

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, ప్రకాశం జిల్లాలోని ప్రాజెక్టులకు సంబంధించి ప్రత్యేక ప్రస్తావన చేస్తున్నాను. ఈ ప్రాజెక్టులకు దాదాపు రూ.6015 కోట్లు అవసరముంటుంది. ఇప్పటికే దాదాపు రూ.4409కోట్లు ఖర్చు పెట్టడం జరిగింది. ప్రభుత్వం కొద్దిగా డబ్బు ఖర్చు పెట్టినట్లయితే ఈ ప్రాజెక్టులన్నీ పూర్తి కావడానికి అవకాశముంది. అది బాగా వెనుకబడిన ప్రాంతం. వీటని తొందరగా పూర్తి చేయడానికి చర్యలు తీసుకోవలసిందిగా స్పెషల్ మెన్షన్ ఇస్తున్నాను.

(సంబంధిత పేపరును గౌరవ అధ్యక్షునికి అందచేయడం జరిగింది)

MR. CHAIRMAN : Now, presentation of Petition by Sri V. Balasubramanyam.

(5) **అర్జీల సమర్పణ :**

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం : అధ్యక్షా, కృష్ణా జిల్లా కైకలూరు మండలం కలిదిండిలో ఒక కో-ఆపరేటివ్ జూనియర్ కాలేజీని ప్రభుత్వం 2011వ సంవత్సరంలో స్వాధీనం చేసుకుంది. ప్రభుత్వం ఆ కాలేజీని స్వాధీనం చేసుకున్నప్పుడు ఆ పోస్టులన్నింటిని మేమే తీసుకుంటామని, వారికి జీతాలు ప్రభుత్వమే చెల్లిస్తుందని జీ.ఓలో స్పష్టంగా చెప్పారు. కాని అప్పటి నుండి ఇప్పటివరకు వారి చేత అన్ని విధాల ఎగ్జామినేషన్ డ్యూటీలు, పేపర్ వాల్యుయేషన్లు చేయిస్తున్నారు. ఆ కాలేజీ గత ఐదు సంవత్సరాల నుండి నడుస్తుంది. అయినా అక్కడ పని చేస్తున్న సిబ్బందికి గత నాలుగు సంవత్సరాల నుండి జీతాలు చెల్లించడం లేదు. చాలా అన్యాయం జరిగింది. గతంలో పులివెందులలో ఉన్న ఒక కాలేజీకి మాత్రమే ఇచ్చి మిగతా కాలేజీలకు ఇవ్వకుండా ఆ రోజు ఆపి వేశారు. మేము ఆ రోజు కూడా మెన్షన్ చేశాము. This is the Petition being submitted to you Sir. దయచేసి పరిశీలించవలసిందిగా కోరుతున్నాను.

(అర్జీని గౌరవ అధ్యక్షునికి అందజేయడం జరిగింది. )

MR. CHAIRMAN : Now, presentation of Petition by Sri Bachala Pullaiah.

డా. బచల పుల్లయ్య (ఉపాధ్యాయ నియోజక వర్గం - కడప, కర్నూలు, అనంతపురం): అధ్యక్షా, ఇది ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు సంబంధించిన అంశం. ఇంతకు ముందు ఎయిడెడ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు అన్-ఎయిడెడ్ పీరియడ్‌కు సంబంధించి కూడా డిఈఓల ద్వారా ఇంక్రిమెంట్ ఇవ్వడం జరిగింది. ఆనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఉన్నప్పుడు వాళ్లకు ఆ విధంగా ఇవ్వడం జరిగింది. అయితే, 2005 వ సంవత్సరంలో డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత ఆ ఇంక్రిమెంట్‌ను రద్దు చేస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది. అక్కడ ఎయిడెడ్ వ్యవస్థలో ఉన్నటువంటి వారికి అన్యాయం జరిగింది కాబట్టి దీనిని పరిశీలించవలసిందిగా మీ ద్వారా అర్జీని సమర్పిస్తున్నాను.

(అర్జీని గౌరవ ఛైర్మన్‌కు అందజేయడం జరిగింది)

MR. CHAIRMAN : Special Mention and Presentation of Petitions are completed. Now, I will take up Item No.III of the Agenda i.e. Presentation of the Committee Report, Committee on Papers Laid on the Table.

CHAIRMAN: I request Sri B. Changal Rayudu, Chairman of the Committee to lay on the Table a copy of the Report of the Committee on Papers Laid on the Table.

(6) **కమిటీ నివేదిక సమర్పణః**

SRI B. CHANGAL RAYUDU: Sir, ఈ కౌన్సిల్ పునరుద్ధరింపబడిన తరువాత సమర్పించిన రిపోర్టులకన్నా ఈసారి స్పెషల్ ఫీచర్ ఏమిటంటే.. ప్రత్యేకంగా లీగల్ ఒపీనియన్ తీసుకొని ఆరు సొసైటీలకు పంపిస్తూ, రిపోర్టును సబ్మిట్ చేయమని చెప్పడం జరిగింది.

Chairman Sir, I beg to present the First Report of the Committee on Papers Laid on the Table.

MR. CHAIRMAN: Motion moved.

The Committee Report was presented to the House.

(7) **సమితి నివేదికను ఉంచుట ః**

MR. CHAIRMAN : Sri Rudraraju Padma Raju, to lay on the Table a copy of the Report (First) on Report of the Comptroller and Auditor General of India (Civil) for the year 2010-11 pertaining to Planning Department.

Sri RUDRAJAJU PADMARAJU : Chairman Sir, I beg to Lay on the Table a copy of the Report (First) on Report of the Comptroller and Auditor General of India (Civil) for the year 2010-11 pertaining to Planning Department.

MR. CHAIRMAN: Motion moved.

The Committee Report was laid on the Table. Government Bills will be taken later. ముఖ్యమంత్రి గారూ.. మెంబర్లు కొంతమంది రిటైర్ అవుతున్నారు. మే, 1 తేదీన కొంతమంది సభ్యులు రిటైర్ అవుతున్నారు. రేపు ఆదివారం కూడా ఒక సభ్యుడు రిటైర్ అవుతున్నారు. They want Chief Minister's Message from this House.

శ్రీ సింగం బసవపున్నయ్య ః అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు సభలోనే ఉన్నారు కనుక రిటైర్ అవుతున్న సభ్యుల తరఫున చిన్న రిక్వెస్ట్. రిటైర్ అయ్యే వాళ్లకు కనీసం రూ.50 వేలు పెన్షన్ ఉండే విధంగా చేస్తే, వారు బ్రతకడానికి సుఖంగా, గౌరవంగా ఉంటుంది. ఆ విధంగా చేస్తే భారతదేశం మొత్తం మన ముఖ్యమంత్రి గారిని పొగుడుతుందని తెలియజేస్తున్నాను.

రెండవది, రిటైర్ అయ్యే వాళ్లకు రాజధాని ప్రాంతంలో ప్రత్యేక కాలనీ కట్టించి ఇవ్వండి. అక్కడ గుడి కట్టించి భారతమాత విగ్రహాన్ని పెట్టి, ఆమె చేతిలో రాజ్యాంగం పుస్తకాన్ని ఆమె చేతిలో పెడుతున్నట్లు ఒక బొమ్మను ఏర్పాటు చేస్తే రోజు గుడికి వెళ్లి దండం పెట్టుకొని కొబ్బరికాయ కొట్టి అక్కడే కూర్చుంటాము. అది రాజధాని ప్రాంతంలో ఇళ్లు కట్టిస్తే మంచిదని నా అభిప్రాయం.

MR. CHAIRMAN : There is a good message from the Chief Minister for the retiring Members and your message will give peace for their Family Members. We want peace apart from prosperity.

శ్రీ నారా చంద్రబాబునాయుడు ః అధ్యక్షా, ఈరోజు ఇప్పుడే బయట ఫోటో సెషన్ కూడా అయింది. దానికి సంబంధించి ప్రత్యేకంగా మీరు నాకు తెలియచెప్పడం, కొంతమంది సీనియర్ సభ్యులు రిటైర్ అవుతున్నారు కాబట్టి ఒక ఫోటో ఉంటే బాగుంటుందని చెప్పి తప్పకుండా రావాలని చెప్పారు. అందులో కూడా, సర్వశ్రీ జి. తిప్పేస్వామి గారు, నన్నపనేని రాజకుమారి గారు, రుద్రరాజు పద్మరాజు గారు, సింగం బసవపున్నయ్య గారు, ఐలాపురం వెంకయ్య గారు, కె.వి.వి.సత్యనారాయణ రాజు గారు, కె.యస్. లక్ష్మణరావు గారు, జూపూడి ప్రభాకర రావు గారు, బలశాలి ఇందిర గారు, డి.వి. సూర్యనారాయణ రాజు గారు 01.05.2015న రిటైర్ అవుతున్న వీరిని మరల కలవలేకపోతాము కాబట్టి వారికి కూడా అభినందనలు తెలియజేయడం కోసం మన వాళ్లు వారి పేర్లు కూడా వ్రాసారు. దగ్గరదగ్గర 10 మంది సభ్యులు రిటైర్ అవుతున్నారు. గత 6 సంవత్సరాల నుండి వారు చేసిన సేవలు, కృషి , ప్రజా సమస్యల పట్ల ఏ విధంగా స్పందించారనే దానిని చూస్తే.. ఈ సభకు వస్తే ఒక ప్రశాంత వాతావరణం కనబడుతోంది. ఇక్కడ వాస్తు బాగుంది.

(సభలో హర్షధ్వానాలు)

ఒక హుందా తనం, పెద్దల సభ అంటే ఎలా ఉండాలో తెలుస్తుంది. పెద్దలు చాలా హుందాగా, సబ్జెక్ట్ మీద ఎక్కువ concentration చేస్తూ, సమస్యలపై ఎక్కువగా మాట్లాడుతున్నారు. చాలా సంతోషం.

అధ్యక్షా, మీరు కూడా ఎక్కడో టెక్నిక్స్‌ను బాగా నేర్చుకొన్నట్లున్నారు. అందరు ప్రిసైడింగ్ ఆఫీసర్లు మీ మాదిరిగా సభను నిర్వహిస్తే, సమస్యలు పెద్దగా ఉండవనుకుంటున్నాను. దానికి మనస్ఫూర్తిగా మిమ్ములను కూడా అభినందిస్తున్నాను.

(సభలో హర్షధ్వానాలు)

ఈ రోజు ఇక్కడ సీనియర్స్ చాలా మంది ఉన్నారు. బసవపున్నయ్య గారైతే వయస్సులో పెద్ద వారైనా, వారి మనస్సు మాత్రం చాలా చిన్నదిగా కనబడుతుంది. ఎప్పటికప్పుడు నవ్వుతూ, అందరి మీద జోక్స్ వేస్తూ, చిన్న, పెద్ద అందరిని కలుపుకుంటూ, చాలా ముందుకు పోతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : 8 సంవత్సరాల పిల్లవాడిగా కనబడుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, మరీ 8 సంవత్సరాలంటే కష్టాలు వస్తాయి. పాల డబ్బాలు వంటివి కావలసి వస్తాయి. వారి వయస్సు 80, 81 సంవత్సరాలైనా, 18 సంవత్సరాల వయస్సులో ఎలా ఉండాలో వారిలో కూడా ఆ స్పిరిట్ ఉంది. దానికి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

శ్రీ సింగం బసవ పున్నయ్య : సార్, కృతజ్ఞతలు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అధ్యక్షా, ఎప్పుడు కూడా సైకలాజికల్‌గా ఏది చేయాలన్నా కూడా స్పిరిట్ అనేది చాలా ముఖ్యం. అలాంటిది పెద్దలందరిలో చూస్తున్నాం. వెంకయ్య గారు వయస్సు మాత్రం చెప్పలేదు కాని నేను కూడా యాక్టివ్‌గానే ఉన్నానని చెబుతున్నారు. అదే విధంగా, అందరూ కూడా చాలా బాగా యాక్టివ్‌గానే పని చేస్తున్నారు. వారు చూపించినటువంటి చొరవ, చేసిన కృషికి మరొకసారి మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను. ఇంతకుముందు కూడా మనం చాలాసార్లు మాట్లాడుకున్నాం. ఈరోజు కొంతమందికి టర్మ్ అయిపోయి రిటైర్ అవుతున్నా కూడా వాళ్లు రాజకీయాలలో రిటైర్ అయ్యే పరిస్థితి ఉండదు. రాజకీయమనేది నిరంతరం కొనసాగే ప్రక్రియ. ఎందుకంటే.. రాజకీయ నాయకులు ప్రజా సేవ చేయడానికి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా, పదవిలో ఉన్నా, పదవిలో లేకపోయినా ప్రజల కోసం నిరంతరం పని చేస్తుంటారు. ఒక మాటలో చెప్పాలంటే అలాంటిది మనకు ఒక అలవాటు కూడా. ఒక్కొసారి రాజకీయ నాయకులకు పెద్ద సమస్య. ఖాళీగా కూర్చో లేరు. రిటైర్ అయిన తరువాత ఇంట్లో కూర్చుంటే చాలా సమస్యలు వస్తాయి. 24 గంటలు మనుష్యులు వాళ్ల దగ్గరకు రావాలి. వారి సమస్యలు విని పరిష్కారం చేయాలి. ఆ విధంగా భవిష్యత్తులో కూడా చొరవ తీసుకొని ముందుకు పోవాలని కోరుతున్నాను. ఇప్పుడే బసవపున్నయ్య గారు ఒకటి చెప్పారు. మాకు కూడా అక్కడ ఇళ్లు కట్టించండి. మేము కూడా అక్కడ సంతోషంగా ఉంటామని చెప్పారు. మీరు అక్కడ ఉండలేరు.

శ్రీ సింగం బసవ పున్నయ్య : సార్, ఉంటాము.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : రాజకీయ నాయకులు ఒక చోట కూర్చోలేరు. ప్రజా జీవితంలో ఉండే వారు చివరి వరకు పని చేస్తూనే ఉంటారు తప్ప రిటైర్‌మెంట్ లేదు. బసవపున్నయ్య గారూ.. మీకు ఆ బాధ లేదు. మిమ్ములను చూస్తుంటే చాలా ఉత్సాహంగా

కనపడుతున్నారు. వయస్సుతో నిమిత్తం లేకుండా చివరి వరకు పనిచేస్తారు. అందుకనే మిమ్ములను రాజధానిలో పెట్టి లేనిపోని confine చేయడం కూడా మంచిది కాదని అనుకుంటున్నాను.

శ్రీ సి. రామచంద్రయ్య : సర్, మైండ్ పనిచేస్తుంది కాని, బాడీ పనిచేయడం లేదని బసవపున్నయ్య గారు బాధ పడుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : రామచంద్రయ్య గారూ.. బసవ పున్నయ్య గారి మైండ్ ఎంత షార్ప్‌గా ఉందో ఆయన బాడీ కూడా అంతే షార్ప్‌గా ఉంది. దానిలో ఎటువంటి అనుమానం అవసరం లేదు.

అధ్యక్షా, ఈరోజు నూతన రాజధాని నిర్మాణానికి మీ అందరి సహకారం కూడా అవసరం. రాష్ట్రం విడిపోయిన తరువాత ఇటీవల కాలంలో మనం మొదటి బడ్జెట్‌ను పెట్టుకున్నాం. మొదటి బడ్జెట్‌లోనే వీలైనంతవరకు ఏమేమి చేయగలమో స్పష్టంగా చెప్పడం జరిగింది. అయితే, రాష్ట్రం విడిపోయిన తరువాత మొన్ననే మొదటి నూతన సంవత్సరం ఉగాది వేడుకలను నూతన రాజధానిలోనే జరుపుకున్నాము. అది రామచంద్రయ్య గారికైతే ఇష్టం లేకపోవచ్చు.

శ్రీ సి. రామచంద్రయ్య : సర్, ఇష్టం లేక కాదు, మాకుండే అనుమానాలను తొలగించమని అడిగాము. దానికే మేము వ్యతిరేకించినట్లు మీరు ఫీల్ అవుతున్నారు.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : రామచంద్రయ్య గారు.. మేము ఫీల్ కావడం లేదు. కొంతమందికి కొన్ని, కొన్ని ఆలోచనలు ఉంటాయి. ఇప్పటికైనా reconcile అయ్యారేమో అని అనుకుంటున్నాను. అందుకే మొదటి నూతన సంవత్సర (ఉగాది) వేడుకలను అక్కడనే సెలబ్రేట్ చేశాము కాబట్టి ఇప్పటికైనా మీ ఇష్టాన్ని అక్కడ పెంచుకోవాలి.
మ.12.10

నూతన రాజధానిపైన ఇష్టం పెంచుకోగలిగితే ఫ్రీక్వెన్సీస్ పెరుగుతాయి. కడపకే కన్‌ఫైన్ అయ్యే పరిస్థితి ఉండదు. కడప ఎంత ముఖ్యమో, నూతన రాజధాని కూడా అంతే ముఖ్యం. తప్పకుండా వస్తారని ఆశిస్తున్నాను. ఒంటిమిట్ట గురించి రామచంద్రయ్యగారు కూడా నాకు ఒక లెటర్ వ్రాశారు. ఒంటిమిట్ట రామాలయం చాలా ప్రాచీనమైనది. One of the ancient and best temples. రేపు శ్రీరామనవమి అక్కడే జరుపుకుంటున్నాము. అక్కడ మనం శ్రీరామనవమి వేడుకలు చేస్తున్నామంటే వచ్చే భక్తులు కూడా పెరిగారు. I am very happy for that. అటువంటి దేవాలయాలను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. అందుకు ఇనీషియేట్ తీసుకున్న రామచంద్రయ్య గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నారు.

MR. CHAIRMAN: New Capital should be shifted soon and it is also better. గతంలో కర్నూలులో ఏ క్యాంపు డేరా, బి క్యాంపు డేరాలను వేసుకుని పనిచేశారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : ఆ రోజులు బాగున్నాయి అధ్యక్షా, కానీ, ఈ రోజుల్లో కొత్త రాజధానికి రమ్మంటే భయపడుతున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ఆ రోజుల్లో సీనియర్ ఐఏఎస్ అధికారులు కట్టుబట్టలతో మద్రాసు నుండి ఆంధ్రాకు వచ్చారని మా ఇంట్లో అనుకునేవారు.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు : నేను కూడా చూశాను. ఆ రోజుల్లో చెన్నై నుండి స్వచ్ఛందంగా వచ్చారు. కానీ, ఇక్కడ నుండి అన్‌విల్లింగ్‌గా వస్తున్నారు. వచ్చిన సమస్య అది. ఎందుకంటే, ఇక్కడ 50, 60 సంవత్సరాల నుండి ఉండడం, ఇక్కడ అడ్జస్ట్ కావడం, పిల్లల చదువులు, ఇళ్లు ఉండడం వల్ల ఈ ప్రాంతంతో అటాచ్‌మెంట్స్ పెంచుకున్నారు. ఏది ఏమైనా వీలైనంత త్వరలో మనం రాజధానికి వెళ్లవలసిన అవసరమున్నది. ఎందుకంటే, మనం ప్రజలకు దగ్గరగా, అందుబాటులో ఉండాలి. ఏం చేస్తే బాగుంటుందని కూడా ఆలోచిస్తున్నాము. అక్కడకు వెడితే ముందుగా దాదాపు 20, 25 వేలమందికి ఇళ్లు కావాలి, కార్యాలయాలు కావాలి. తగిన వసతి లేకపోయినా ఇక్కడ నుండి రావాలంటే ఇబ్బందిగా ఉంటుంది. ఇప్పుడైతే గుంటూరు, విజయవాడ ప్రాంతాలలో ఇళ్లు కూడా దొరకడం లేదు. ఆ సమస్యలున్నాయి. మేము కూడా ఆలోచిస్తున్నాము. వీలైనంత త్వరలో తాత్కాలికంగా కార్యాలయాలను ఏర్పాటు చేయడం, ఏ విధంగా ఉద్యోగులందరికీ ఇళ్లు కట్టించి ఇవ్వాలనే విషయంపై కూడా ఆలోచిస్తున్నాము. మిగతావాటికి సంబంధించి ప్లాన్స్ త్వరలోనే తయారవుతాయి. అల్టిమేట్‌గా నేను సభ్యులందరినీ కోరేదేమంటే, మనకి సమస్యలు చాలా ఉన్నాయి. ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయి. కొత్త రాజధాని కట్టుకోవాలి. మరో పక్క పెద్ద ఎత్తున పరిశ్రమలు రావాలి. దానివల్ల ఎంప్లాయిమెంట్ పెరగాలి. విద్యా విషయంలో తిరుపతిలో, విశాఖపట్టణంలో ఐఐటి, శ్రీసిటీలో ట్రిపుల్ ఐటిలకు శంకుస్థాపన చేస్తున్నాము. ఇవన్నీ వస్తే, కొంతవరకు వెసులుబాటు వస్తుంది. అదే మాదిరిగా ఆ ప్రాంతాలలో అనుకూలతలు కూడా చాలా ఉన్నాయి. వాటిని ఏవిధంగా ఉపయోగించుకోవాలి అనే విషయంలో కూడా మనం ముందుకు వెళ్లవలసిన అవసరం ఉంది. నిన్న శాసనసభలో కూడా నేను చెప్పాను. సమైక్యంగా ఉన్నప్పుడు తెలంగాణా ప్రాంతంలో హైదరాబాద్ మాత్రమే కాకుండా మొత్తం మారుమూల ప్రాంతాలను కూడా మనం అన్నివిధాలా అభివృద్ధి చేయగలిగాము. దానివల్ల ఇక్కడ మెరుగైన ఫలితాలు వచ్చాయి. మన రాష్ట్రంలో కూడా కొంతవరకు మౌలిక వసతులు ఉన్నా, ఇంకా వసతులను సమకూర్చుకోవాలి, ఎకానమీని కూడా అభివృద్ధి చేసుకోవాలి. వనరులు ఉన్నంతమాత్రాన సరిపోదు, దానిని ప్రొడక్టివ్‌గా ఉపయోగించుకోగలగాలి. అలాగే, ఎకనామిక్ యాక్టివిటీ పెరగాలి. భారతదేశంలోనే కాదు, ప్రపంచం మొత్తం మీద ఎక్కడ చూసుకున్నా గ్రామీణ ప్రాంతాలతో పోలిస్తే, పట్టణ ప్రాంతాలలోనే ఎకనామిక్ యాక్టివిటీ ఎక్కువగా ఉంది. అయితే, గ్రామీణ ప్రాంతాలను విస్మరించడానికి వీలు లేదు. గ్రామీణ ప్రాంతాలలో కూడా అర్బన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను ఏర్పాటు చేయగలిగితే వలసలు తగ్గుతాయి. ఈ రెండింటినీ బ్యాలెన్స్ చేసుకుంటూ ముందుకు పోవలసిన అవసరం ఉన్నది. అందుకని అనేక ప్రయత్నాలు చేస్తున్నాము. ప్రభుత్వం వచ్చిన ఈ పదినెలల్లో ఎప్పటికప్పుడు వనరులను సమీకరించుకోవడం జరుగుతోంది. ఎక్కడెక్కడ లోటుపాట్లు ఉన్నాయో వాటిని సవరించడం జరుగుతోంది. ఉదాహరణకు ఇసుక విషయంపై శ్రద్ధ పెట్టకపోవడం వల్ల కొంతమంది మాఫియాగా తయారై, వారి ఇష్టానుసారంగా వ్యవహరించే పరిస్థితికి తీసుకువచ్చారు. మా ప్రభుత్వం ఇప్పుడు తీసుకున్న నిర్ణయం వల్ల ఇప్పటికే రోజుకు మూడు కోట్లు వస్తున్నది. అంటే నెలకు రూ.90 కోట్లు వచ్చే పరిస్థితి ఉన్నది. దీనిని ఇంకా రేషనలైజ్ చేస్తున్నాము. ఎక్కువ దూరం ఉన్నప్పుడు ట్రాన్స్‌పోర్టుకు ఖర్చవడం వంటివి ఉన్నప్పటికీ చాలామందికి అందుబాటులోకి తీసుకురాగలిగాము. ఇంకా fine tune చేస్తున్నాము. దూరంగా ఉన్న రీచెస్‌ను కూడా తెరవడం, కొన్ని స్టాక్ పాయింట్లు పెట్టడం వంటివి చేసి వినియోగదారునికి వీలైనంతవరకూ కాస్ట్ ఎఫెక్ట్‌గా ఇసుక దొరికే విధంగా

ఆలోచిస్తున్నాము. దీనివల్ల వచ్చే వనరులను సమీకరించుకుని ఏ విధంగా సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్లాలనేదానిపై ఒక ప్రణాళికను తయారుచేస్తున్నాము. ఈరోజు మనకున్న గంధపుచెక్కలను వినియోగించుకోకుండా ఉండడం వల్ల స్మగ్లింగ్ పెరిగిపోయి చాలా ఇబ్బందులు వస్తున్నాయి. అంతర్జాతీయ స్మగ్లర్లుగా పెరిగిపోతున్నారు. దానిని నిలువరించడానికి దృఢసంకల్పంతో ముందుకు వెడుతున్నాము. ఆ విషయంలో భారతప్రభుత్వాన్ని కన్విన్స్ చేసుకోగలిగితే, మన రాష్ట్రానికి అతి పెద్ద వనరుగా తయారవుతుంది. బెరెటీస్ వనరులను కూడా సమీకరించుకోవడానికి మన రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలుంటాయి. టాక్సేషన్ విషయంలో కూడా ఎప్పటికప్పుడు ముందుకువెడుతూ వనరులను సమీకరించుకుంటున్నాము. ప్రభుత్వం ఎన్నో ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఒక పక్క వనరులను సమీకరించుకుంటూనే, మరోపక్క ఎన్నికలలో మేము ఇచ్చిన కమిట్‌మెంట్స్‌ని అమలుచేయడానికి శ్రీకారం చుట్టడం జరిగింది.

రైతు ఋణ మాఫీ విషయంలో కూడా చాలా ఇబ్బందులున్నాయి. మన దగ్గర డబ్బులు లేవు. ఆర్‌బిఐ ఒప్పుకోలేదు, బ్యాంకర్లు ముందుకు రాలేదు. కేంద్రప్రభుత్వం కూడా ఒక రాష్ట్రానికి ఇస్తే, మిగతా రాష్ట్రాలు అడుగుతాయి కాబట్టి ఇవ్వలేమని అన్నారు. అయినా కూడా చెప్పిన మాట నిలబెట్టుకోవడానికి ఈ సంవత్సరం దగ్గర దగ్గర ఏడువేల కోట్ల రూపాయలను రిలీజ్ చేశాము. మిగిలింది కూడా అడ్జస్ట్ చేశాము. భవిష్యత్తులో కూడా రూ.50,000 కంటే తక్కువ ఋణం తీసుకున్నవాళ్లకు నూరు శాతం మాఫీ చేస్తాము. స్కేల్ ఆఫ్ ఫైనాన్స్‌ను కూడా రు.50,000 పెట్టలేదు. దీనిని మినహాయించాము. ఎవరైనా రూ.50,000 కంటే ఎక్కువ తీసుకుంటే, స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ పెట్టి, అందులో 50,000 కంటే తక్కువ వస్తే, దానికి కూడా వన్‌టైం సెటిల్‌మెంట్ కింద ఇస్తున్నాము. రూ.50,000 లకంటే ఎక్కువ అంటే లక్షా యాభైవేలు తీసుకున్నవాళ్లకు 20 శాతం ఇచ్చి మిగిలిన డబ్బులకు 4 ఇన్‌స్టాల్‌మెంట్స్ పెట్టి ప్రతి ఇన్‌స్టాల్‌మెంట్‌కి 10 శాతం వడ్డీ రేటుతో ఒక్క పైసా కూడా వాళ్లు కట్టే పరిస్థితి లేకుండా ఇవ్వడానికి ప్రభుత్వం ముందుకు వచ్చింది. ఒకవేళ వాళ్లు రీషెడ్యూల్ చేసుకుంటే, మళ్లీ బ్యాంకు వాళ్లు 4 శాతానికి ఇస్తారు. మనం అదనంగా 6 శాతం వడ్డీ ఇవ్వడం జరుగుతుంది. ఇదే కాకుండా హార్టీకల్చర్‌లో ఎకరానికి రూ.10,000 చొప్పున 5 ఎకరాలకు ఇస్తున్నాము. ఎందుకంటే ఆ రోజు నేను ప్రామిస్ చేయలేదు. కానీ, రైతులకు ఇది కూడా చేయాలి. కొంతమందికి ఇచ్చి, కొంతమందికి ఇవ్వకపోతే బాగుండదు అని టమాట ఇతర హార్టీకల్చర్ పంటలకు ఇవ్వడం జరిగింది. దీనివల్ల కూడా దాదాపు రూ.2,000 కోట్లు ఖర్చవుతాయి. భారతదేశ చరిత్రలో ఇప్పటివరకూ చేయని విధంగా మొత్తం మీద రూ.22 నుండి 23 వేల కోట్లు ఖర్చుపెట్టి రైతులను ఋణవిముక్తి చేసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాము. ఇది చాలా పెద్ద కార్యక్రమం. యుపిఎ ప్రభుత్వంలో దేశం మొత్తం మీద రూ.60,000కోట్లు అయితే, సమైక్యాంధ్రప్రదేశ్‌కు వచ్చింది రూ.9,000కోట్లు. ఈనాడు ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోనే రూ. 22 నుండి, 23వేల కోట్లు ఇస్తున్నాము. వివరాలన్నీ కూడా ఆన్‌లైన్‌లో పెడుతున్నాము. ప్రతి గ్రామానికి పంపిస్తున్నాము. ప్రతి ఒక్క లబ్ధిదారునికి చెక్ రాసి పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాము. ఎవరైనా, ఎక్కడైనా నిబంధనల ప్రకారం రాకపోతే ఒక గ్రీవెన్స్ సెల్ పెట్టి నూరు శాతం వారి సమస్యలను పరిష్కరించేందుకు ప్రభుత్వం ముందుకు వస్తుందని తెలియచేస్తున్నాను.

డ్వాక్రా సంఘాలకు కూడా మా ప్రభుత్వం హామీ ఇచ్చింది. వచ్చే ఏప్రియల్ నెలలో వారికి కూడా ఏదో విధంగా ఇవ్వవలసిన అవసరం ఉంది. సంఘంలో ఉండే ప్రతి మెంబరుకు రూ.10,000లు చొప్పున ఇస్తున్నాము. నేను అనౌన్స్ చేసిన తరువాత ఈ మధ్యకాలంలో కొంతమంది డబ్బులు కట్టలేకపోయారు. అలాంటివారికి వడ్డీ పడుతోంది. వారికి కూడా పూర్తిగా

వడ్డీ మాఫీ చేస్తామని హామీ ఇచ్చాము. వారికి వడ్డీ మాఫీ చేసి నెలా, రెండు నెలల్లో మెంబరుకు పదివేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం చేసే బాధ్యత, వాళ్ల రుణాన్ని తగ్గించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని మనవిచేస్తున్నాను.

మ.12.20

అంతేకాకుండా, ఈరోజు దేశంలో ఎక్కడాలేని విధంగా 42 లక్షలమందికి పైగా మనం పెన్షన్లను ఇస్తున్నాము. ఈ పెన్షన్ల భారం నెలకు రూ. 450 కోట్లు అవుతుంది. ప్రతి పంచాయితీకి ఒక tablet ను ఇచ్చి దానిలో ఐరిస్ లేదా ఫింగర్ ప్రింట్ టెక్నాలజీని పెట్టి వృద్ధులు, వికలాంగులు లేదా వితంతువులు ఎక్కడా బ్యాంకు లేదా పోస్టాఫీసుకు వెళ్లే పనిలేకుండా నేరుగా వారి ఇంటికే వెళ్లి డబ్బులిచ్చే విధానాన్ని తీసుకొస్తున్నాము. ఇప్పుడు 'రూపాయి కార్డు' విధానాన్ని కూడా ప్రవేశపెట్టారు. దానిని కూడా పంపిణీ చేయమని చెప్పాము. అవసరమైతే వారికి రూ. 1000 లు వస్తే, రూ. 200 లు ఖర్చులకు తీసుకుని e-Banking ద్వారా నేరుగా రూ. 800 లు బ్యాంకులో వేసుకునే ఏర్పాటును చేస్తూ, వారి కార్డులన్నీ అప్‌డేట్ చేయాలని చెబుతున్నాము. ఆ విధంగా చేయగలిగితే కొంచెం సేవింగ్స్ కూడా వస్తాయి. ఆ సేవింగ్స్ కూడా ఉపయోగపడతాయనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టడం జరిగింది. కొన్ని గ్రామాలలో లక్ష లేదా రెండు లక్షలమంది నిజమైన లబ్ధిదారులు మిస్ అయ్యారని సమాచారం వచ్చింది. వారికి కూడా వృద్ధాప్య పింఛన్లు ఇవ్వడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, సంక్షేమం విషయానికి వస్తే, ఒక్కొక్కరికి 4 కిలోల బియ్యాన్ని ఇస్తున్నాము. అది కూడా 20 కిలోల సీలింగ్‌ను పెట్టాము. నేడు 5 కిలోల చొప్పున ఫుడ్ సెక్యూరిటీ చట్టం క్రింద ఎంత మంది ఉంటే ఆ కుటుంబంలో అన్ని 5 కిలోల బియ్యాన్ని ఇవ్వడం జరుగుతుంది. ఉదాహరణకు, ఒక కుటుంబంలో 5 మంది ఉంటే 25 కిలోలు, 7 మంది ఉంటే 35 కిలోలు ఏప్రిల్ మాసం నుంచి ఇచ్చే కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టబోతున్నామని తమరిద్వారా నేను సభకు తెలియజేస్తున్నాను.

కొంతమందికి రేషన్‌కార్డులు లేవు. వారికి కూడా రేషన్‌కార్డులివ్వాలని ఆ కార్యక్రమానికి కూడా శ్రీకారం చుట్టి వీలైనంత త్వరలోనే ఆ కార్యక్రమాన్ని కూడా పూర్తిచేస్తాము. ఉద్యోగులకు 58 సంవత్సరాల నుంచి 60 సంవత్సరాలకు పదవీవిరమణ వయస్సును పెంచాము. ఉద్యోగులకు 43 శాతం ఫిట్‌మెంటును కూడా ఇచ్చాము. ఆరోగ్యబీమా పథకం ద్వారా వారందరికీ హెల్త్‌కార్డులను జారీచేయడం జరిగింది. సమైక్యాంధ్ర ఉద్యమంలో పోరాడిన ఉద్యోగులపై నమోదైన కేసులను కూడా మాఫీ చేయడం జరిగింది. ఈ విధంగా ఉద్యోగుల అభివృద్ధికోసం ఏమి చేయాలో అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరిగింది. ఇటీవల అంగన్‌వాడీ టీచర్లు జీతాలు తక్కువగా ఉన్నాయని, వాటిని పెంచాలని వారు ఒక రిప్రజెంటేషన్‌ను ఇచ్చారు. అది కూడా ప్రభుత్వ పరిశీలనలో ఉంది.

ఈ ప్రభుత్వం ఏమి ఆలోచిస్తున్నదంటే, తాత్కాలికంగా సంక్షేమానికి మరియు అభివృద్ధికి కూడా ప్రాధాన్యాన్నివ్వాలి. అభివృద్ధి చేయకపోతే ఆదాయం పెరగదు. ఆదాయం పెరగకపోతే సంక్షేమ కార్యక్రమాలు చేసే పరిస్థితి ఉండదు.

డా.ఎం.గేయానంద్: అధ్యక్షా, అజెండాలో వారు రాయలసీమకు నీటి సరఫరాను చేర్చారు. రాయలసీమలో పారిశ్రామికీకరణను కూడా అజెండాలోకి తీసుకువచ్చి ఏవిధంగా చేస్తారో చెప్పవలసిందిగా నేను తమరిద్వారా గౌరవముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. అంతేగాక, రాయలసీమకు స్పెషల్ ప్యాకేజి గురించి ప్రామిస్ కూడా ఉంది. ఏవిధంగా చేస్తారో తెలియజేయవలసిందిగా తమరిద్వారా గౌరవముఖ్యమంత్రిగారిని నేను కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు: అధ్యక్షా, అన్ని జిల్లాలను బ్యాలెన్స్ చేసుకోవలసిన అవసరముంది. విభజన బిల్లులో కూడా చూసినట్లయితే, రాయలసీమలో నాలుగు జిల్లాలు, ఉత్తరాంధ్రలో మూడు జిల్లాలు, మొత్తం ఆంధ్రప్రదేశ్‌లో ఏడు జిల్లాలను వెనుకబడిన జిల్లాలుగా చూపించడం జరిగింది. రూ. 50 కోట్లు మాత్రమే ఈ సంవత్సరం ఇచ్చారు. ఆ మొత్తాన్ని పెంచడానికి నెగోషియేట్ చేస్తున్నాము. రూ. 25 కోట్లు లేదా రూ. 30 కోట్లు మళ్లీ ఇస్తామని అంటున్నారు.

అధ్యక్షా, రాయలసీమలో బ్రహ్మాండమైన భూములున్నాయి. కానీ, అక్కడున్న పెద్ద సమస్య, అక్కడ నీరు లేదు. రాయలసీమ ప్రాంతంలో నీరు వస్తే, బంగారం పండుతుంది. అనంతపురం జిల్లాలో రాష్ట్రంలో ఎక్కడా రానంత మంచి రుచిగల పళ్లు పండుతాయి. పులివెందులలోనే కాక, రాయలసీమ ప్రాంతమంతా ప్రపంచ స్థాయి అరటిపళ్లు పండుతాయి. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమ తయారయ్యే పరిస్థితి వస్తుంది. నేను గతసారి కూడా సభలో చెప్పాను. రాయలసీమ ప్రాంతానికి నీరు ఇవ్వవలసిన బాధ్యత ఉంది. గతసారికి, ఇటీవల కాలానికి మధ్య జరిగిన అభివృద్ధి గురించి సభకు చెప్పాలి. నేను ఒక్కటే చెబుతున్నాను. తూర్పుగోదావరి మరియు పశ్చిమగోదావరి జిల్లాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ మా ప్రభుత్వం అన్యాయం చెయ్యదు. ఎందుకంటే, రాష్ట్రంలో అన్ని జిల్లాలకంటే ఎక్కువగా గౌరవించిన వారికి అన్యాయం జరగదు. వాళ్లకు కొన్ని రిజర్వేషన్లున్నాయి. అవి కూడా నేను చెప్పాను. 12.5 శాతం కాకుండా, 13.5 శాతం కనుక పెట్టుకుంటే, సముద్రంలోకి వెళ్లే నీరును లిఫ్ట్ చేయడానికి అవకాశముంటుందని వారు సలహానిచ్చారు. సముద్రంలోకి వెళ్లే మిగులు నీటిని పట్టిసీమ ద్వారా రాబోయే రోజుల్లో పోలవరం ద్వారా క్రిష్ణాడెల్టాకు తీసుకువస్తాము. నీటి సమస్య చాలా సున్నితమైన సమస్య. నీరు ఉంటే ఏదైనా సాధించగలం. పోలవరం ప్రాజెక్టు వచ్చేవరకు పట్టిసీమ ప్రాజెక్టు పనిచేస్తుంది. పోలవరం ప్రాజెక్టు వచ్చిన తర్వాత ఎంత నీటిని మనం తీసుకురాగలుగుతాము, పోలవరంలో గోదావరి ట్రిబ్యునల్ అవార్డును చూస్తే, 80 టి.ఎమ్.సి.ల. నీటిని మనం తెచ్చుకుంటే, 35 టి.ఎమ్.సి.ల నీరు మహారాష్ట్ర మరియు కర్నాటకకు వెళుతుంది. 45 టి.ఎమ్.సి.ల నీటిని మనం ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది. కానీ, ఒక్కొక్కసారి 5 వేల టి.ఎమ్.సి.లు, మరొకసారి 2 వేల టి.ఎమ్.సి.లు, అంటే సగటున 20 సంవత్సరాలలో సముద్రంలోకి పోయే గోదావరి నీరు సుమారు 3 వేల టి.ఎమ్.సి.ల వరకూ ఉంది. కృష్ణా ట్రిబ్యునల్‌లో చూస్తే, సమైక్యాంధ్ర ఉన్నప్పుడు 811 టి.ఎమ్.సి.ల నీటిని మనం వాడుకునే పరిస్థితి వచ్చింది. ఆంధ్రప్రదేశ్ విభజన జరిగిన తర్వాత 500 టి.ఎమ్.సి.లకు పైగా మనకు కృష్ణానీరు వచ్చే అవకాశముంటుంది. అయితే, గోదావరి నీటిని మనం తెచ్చుకుని కృష్ణా, పెన్నాకు మళ్లించుకుంటే, అవతలవారికి కూడా హక్కు ఉండదు. మనకు ఏదైతే నూరుశాతం ఇవ్వాలో అంతవరకూ కాంపన్సేట్ చేసుకుని ఇవ్వడానికి అవకాశం ఉంది. నా ఆలోచన ఒక్కటే, గోదావరి నీటిని ఎంతవరకూ మనం ఉపయోగించుకోగలిగితే రాష్ట్రంలో కరవు అంత నివారించుకోగలిగే అవకాశం వస్తుంది. ఆ నీటిని తప్పకుండా కృష్ణాకు తీసుకురావడం, లెవెల్స్ అనుమతిస్తే కొంచెం లిఫ్టులు పెట్టుకున్నా క్రిష్ణా డెల్టానే కాకుండా ప్రక్కనుండే నాగార్జునసాగర్‌కు నీటిని తీసుకెళ్లడం, అల్టిమేట్‌గా ఈనాడు జాతీయస్థాయిలో రివర్ లింకేజ్ ప్రాజెక్టులు మీరు చూస్తే, గోదావరి నీటిని పెన్నాకు మరియు కృష్ణాకు కూడా తీసుకురావాలని చాలా స్పష్టంగా ఉంది. అది వచ్చేలోపున Intra river linkage కింద మనం గానీ నీరు తీసుకుపోగలిగితే చాలా ఉపయోగపడుతుంది మరియు ఫ్లెక్సిబులిటీ వస్తుంది. మనకు వచ్చిన ఫ్లెక్సిబులిటీ కృష్ణా నీరు ఏదైతే ఉపయోగించుకుంటున్నామో ఆ ఆయకట్టుగానీ గోదావరి నీరు గానీ ఉపయోగించుకోగలిగితే మనకు హయ్యర్ లెవల్‌లో శ్రీశైలం మరియు నెల్లూరుకు ఉపయోగించుకునే పరిస్థితి వస్తుంది. మొన్న కూడా మేము 6 ప్రాజెక్టులను

top priorityగా పెట్టుకున్నాము. వాటిలో పట్టిసీమ, హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తోటపల్లి, రామతీర్థం లాంటి ప్రాజెక్టులున్నాయి. తోటపల్లి ప్రాజెక్టుకు సంబంధించి అన్ని పనులు పూర్తయ్యాయి. ఆ ప్రాజెక్టును పూర్తిచేయగలిగితే 1.25 లక్షల ఎకరాలకు నీరిచ్చే పరిస్థితి వస్తుంది. శ్రీకాకుళంలో వంశధార ప్రాజెక్టును కూడా top priorityగా తీసుకుని ముందుకు వెళుతున్నాము. ఈ ప్రాజెక్టులన్నింటినీ ఎట్టి పరిస్థితుల్లో ఈ సీజన్‌లో పూర్తిచేయాలని కాంట్రాక్టర్లకు ఆదేశాలిచ్చాము.

అధ్యక్షా, రాయలసీమలో పరిశ్రమల విషయానికి వస్తే, సోలార్ ఎనర్జీ హబ్‌గా రాయలసీమ తయారవ్వబోతోంది. చాలా పెద్దఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయి. ఒకసారి సోలార్ ఎనర్జీ వచ్చిన తర్వాత డిఫెన్స్, ఏరోస్పేస్ కూడా ఎక్కువగా వచ్చే అవకాశముంది. ఈరోజు రాయలసీమ ప్రాంతానికి accessibilityని చూస్తే ఒక ప్రక్క బెంగుళూరు, దాని సమీపంలోనే అనంతపూర్ ఉన్నాయి. బెంగుళూరు సిటీకి అతి సమీపంలో అనంతపురం జిల్లా ఉంది. మరొక పక్క హైదరాబాదుకు దగ్గరగా కర్నూలు ఉంది. ఇంకొకపక్క కర్నూలు నుంచి నూతన రాజధానికి డైరక్టుగా 6 లేన్ల రహదారిని తీసుకుంటున్నాము. కనెక్టివిటీని ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. అవసరమైతే, పరిశ్రమలకు స్పెషల్ ప్యాకేజీని ఇచ్చి రాయలసీమలో పెద్దఎత్తున ప్రమోట్ చేయాలనుకుంటున్నాము. త్వరలోనే మీరంతా చూస్తారు. ఇప్పటికే కర్నూలు మరియు అనంతపూర్‌లో పరిశ్రమలను నెలకొల్పడానికి చాలామంది ముందుకు వస్తున్నారు. కడప జిల్లాలో స్టీల్‌ప్లాంట్ పెట్టడానికి కూడా వర్కవుట్ చేస్తున్నాము. మనకు భూమి కావాలి. ఒకసారి భూమిని కనుక సేకరించుకోగలిగితే, నీరు ఇవ్వడం చాలా సులభం. ఆ తరువాత, రహదారులు నిర్మించగలం, విద్యుత్తును సరఫరా చేయగలుగుతాము. ఇవన్నీ వస్తే, ఆటోమేటిక్‌గా పరిశ్రమలు వచ్చే అవకాశముంటుంది. మీరు ఏవైతే కన్‌సర్న్ చూపిస్తున్నారో మేము వాటన్నింటిపై శ్రద్ధతీసుకుని చాలా స్పష్టంగా ఫోకస్ అప్రోచ్‌ను తీసుకుని ముందుకు వెళుతున్నాము. గతంలో మాదిరిగా కొన్ని ప్రాంతాలే కాకుండా భవిష్యత్తులో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయాలని ముందుకు వెళుతున్నాము. కానీ, కొన్ని ప్రాంతాలు తప్పకుండా అభివృద్ధి చెందాలి. అలా జరిగినపుడే రాష్ట్రానికి మంచి ఆదాయం వస్తుంది. ఉదాహరణకు, విజయవాడను నూతన రాజధానిగా అనుకుంటే, దానికుండే అనుకూలతలు, ప్రయోజనాలు దానికున్నాయి. ఒకపక్క మచిలీపట్నం, మరొకపక్క వాన్‌పిక్ రెండు పోర్టులు వచ్చే అవకాశముంది.

మ. 12.30

తిరుపతి, నెల్లూరు, చెన్నై ఈ మూడింటిలోనూ మూడు విమానాశ్రయాలు, రెండు పోర్టులు వచ్చే అవకాశాలున్నాయి. కాబట్టి అక్కడ ఒక tri-cityగా అభివృద్ధి చేయడానికి అవకాశముంది. అదేమాదిరిగా విశాఖపట్నం, విజయనగరం దగ్గర భోగాపురం, కాకినాడ, రాజమండ్రి వీటిలో మూడు పోర్టులు, రెండు ఎయిర్‌పోర్టులు వస్తాయి. అక్కడ మనం అభివృద్ధి చేయడానికి అవకాశముంటుంది. అదేమాదిరిగా కడప, కర్నూలు, అనంతపూర్ జిల్లాలలో ప్రకృతి సిద్ధంగా నీళ్ళు రాగలిగితే access to Bangalore, Hyderabad, Chennai, Vijayawada నూతన రాజధానికి వచ్చే పరిస్థితి వస్తుంది. ఇవన్నీకూడా logistics workout చేస్తున్నాము. ఈ సంవత్సరం ఇబ్బందులున్నా మొదటిసారిగా 8.4 శాతం మనకు గ్రోత్‌రేట్ వచ్చింది. దీనిని రాబోయే సంవత్సరం రెండు అంకెలకు తీసుకుపోవాలనుకుంటున్నాము. దీంట్లో వ్యవసాయంపైన ఎక్కువ శ్రద్ధపెట్టాం. ఇండస్ట్రీస్, సర్వీసులమీద దృష్టి సారిస్తున్నాం. ఇవి చేయగలిగితే మనకు ఆదాయం పెరిగే అవకాశం, ఉద్యోగాలను కల్పించే అవకాశం వస్తుంది. 80:20 అంటే 20శాతంపైన ఎక్కువ శ్రద్ధ పెడితే 80శాతం ఫలితాలు వచ్చే అవకాశముంటుంది. దానినికూడా వర్కవుట్ చేస్తున్నాం. మేము ఈ ప్రభుత్వంలో ఒక ఫోకస్డ్ అప్రోచ్ తీసుకున్నాం.

పర్‌ఫార్మెన్స్‌లో కూడా ఎక్కడికక్కడ ఒక పద్ధతి ప్రకారం ముందుకుపోతున్నాం. మీరందరూ కూడా చాల సలహాలు, సూచనలు ఇచ్చారు. ఇప్పుడు సమయంకూడా తక్కువ ఉంది కాబట్టి నేను ఎక్కువ మాట్లాడడంలేదు. నాకు మీ అందరి సహకారం అవసరం. మనందరమూ కలిసి ఎప్పటికప్పుడు మాట్లాడుకుందాం. ఈ ప్రభుత్వం ఏం చేస్తున్నా అన్ని విషయాలూ మీ ముందరపెడతాం. మీ ఆలోచనలను కూడా తెలియచేయండి. అన్ని ప్రాంతాలను సమానంగా అభివృద్ధిచేసి ఈ రాష్ట్రాన్ని మళ్ళీ ఒక అత్యున్నతమైన రాష్ట్రంగా తయారుచేయాలనే ఆలోచనతో ముందుకు పోతున్నాం. అందులో నాకు ఏమాత్రం అనుమానంలేదు.

నిన్న, మొన్నా కొంతమంది ఓ.ఎన్.జి.సి ప్రతినిధులు వచ్చి కలిశారు. వారు చెప్పినవన్నీ విన్నప్పుడు ఒకపక్క ఉత్సాహంగా అనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్‌లో కేజి బేసిన్‌లో ఓఎన్‌జిసి వారి త్రవ్వకాలలో మేగ్జిమం గ్యాస్ అండ్ ఆయిల్ పడి ప్రతి సంవత్సరం 25 మిలియన్ క్యూబిక్ మీటర్స్ వరకూ వచ్చే అవకాశముందని వారు చెప్తున్నారు. దీనివల్ల ఆయిల్, గ్యాస్ విషయంలో భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ నెంబర్ వన్ అవుతుంది. ఇది విన్నప్పుడు చాలా సంతోషం కలుగుతుంది.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

అదేమాదిరిగా ఇంకొకపక్క చూస్తే అక్కడున్న పరిశ్రమలకు ఈ గ్యాస్ ఇవ్వకుండా వేరే రాష్ట్రాలకు వెళ్ళిపోతే మనకు లాభం రాదు. దానిపై పరిశ్రమలు శ్రద్ధ వహించాల్సిన అవసరముంది. మనకుండే వనరులన్నీ ఉపయోగించుకుని స్థానికంగా పరిశ్రమలను ప్రమోట్ చేయడంతోపాటు, మనకుండే మౌలిక వసతులను ఇంకా మెరుగుపరుచుకోవాల్సిన అవసరముంది. ఆంధ్రప్రదేశ్ ఒక logistic hubగా తయారవుతుందని నేను ఎన్నోసార్లు చెప్పాను. South East Asia gatewayలాగా తయారయ్యే పరిస్థితి ఉంది. ఇవన్నీ వర్కవుట్ చేస్తున్నాం. ఎప్పటికప్పుడు మీరిచ్చే సూచనలు తీసుకుని, ప్రజలలో కూడా చర్చచేస్తూ ఇంకా స్ఫూర్తిదాయకమైన విధానంతో ముందుకుపోతూ ఈ రాష్ట్రాన్ని బాగు చేయడంకోసం అన్నివిధాలా ప్రయత్నం చేస్తాం.

డా. బచల పుల్లయ్యః సార్, కేంద్రం నుంచి వచ్చే ప్రత్యేక హోదా గురించి.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః ప్రత్యేక హోదా, స్పెషల్ ఇన్సెంటివ్ ఫర్ ఇండస్ట్రీస్, రాజధానికి ఆర్థిక సహాయం, ఈ సంవత్సరపు ఆర్థికలోటు, విశాఖపట్నంకు జోనల్ రైల్వేజోన్ ఇలా మొత్తం ఐదారు అంశాలు కేంద్రం నుంచి రావలసినవి ఉన్నాయి. వీటిగురించి ఎప్పటికప్పుడు వాళ్ళతో కూడా మాట్లాడుతున్నాము. 13వ ఆర్థిక సంఘం డబ్బులు తీసుకురావడానికి మన మంత్రులు, కార్యదర్శులు ఢిల్లీలో కూర్చుని పనిచేశారు. కొంతవరకు తెచ్చుకోగలుగుతున్నాం.

అదేమాదిరిగా ఈరోజు పోలవరంకు రూ.250కోట్లు రావలసివస్తే ప్రతిరోజూ నేను కూడా కో-ఆర్డినేట్ చేస్తున్నాను. మనం చేసిన పనులకు ఈ సంవత్సరమే రావాల్సి ఉంది. ఆ డబ్బులుకూడా విడుదల చేశారు. ఈరోజు వాటర్ రిసోర్స్ మినిస్టర్‌గారు సంతకంకూడా పెట్టారు. ఈరోజో, రేపో ఆ డబ్బులు వస్తాయి. మనం ఎన్ని ప్రయత్నాలు చేయాలో అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం. అదేమాదిరిగా వాళ్ళుకూడా కొంతవరకూ సహకరిస్తున్నారు.

పెద్ద, పెద్ద విషయాలలో మనకు అక్కడి నుంచి ఇంకా నిధులు రావాల్సిన అవసరముంది. ఈరోజు మధ్యాహ్నం మీతో మాట్లాడిన తరువాత నేను ఢిల్లీకి వెళ్తున్నాను. రేపు మళ్ళీ నాకు తిరుపతిలో ఐఐటి, ఐఐయస్ఇఆర్ విద్యాసంస్థల శంకుస్థాపన, 29వ తేదీ పట్టిసీమ ప్రాజెక్టు శంకుస్థాపన కార్యక్రమాలున్నాయి. ఇటీవల మరణించిన సింగపూర్ మాజీ ప్రధాని లీ క్వాన్‌యూ చనిపోతూ ఒకమాట చెప్పారు. తాను చనిపోయిన తరువాత కార్యాలయాలకు కానీ, కళాశాలలకు

కానీ సెలవు ఇవ్వద్దనీ సాధారణంగా ఎప్పుడూ జరిగే విధంగానే కార్యక్రమాలన్నీ జరగాలని ఆయన చాలా స్పష్టంగా చెప్పారు. అందుకే ఆయన చనిపోయిన తరువాత అక్కడ సెలవులు ఇవ్వలేదు. రాజధానిమీద సమావేశం కోసం సింగపూర్‌వాళ్ళు నాకు 30వ తారీఖున సమయమిచ్చారు. అయితే, లీ క్వాన్‌యూ అంత్యక్రియలు 29వ తారీఖున ఉన్నాయి. అవి అయిన తరువాత 30వ తారీఖున జరిగే సమావేశాన్ని మామూలుగానే నిర్వహిస్తున్నారు. అంటే వాళ్ళకు ఎంత క్రమశిక్షణ, కార్యదక్షత ఉందో అర్థమవుతుంది. వాళ్ళతో కూడా చర్చిస్తున్నాం. స్పష్టత వస్తే రాజధాని మీద వీలైనంత తొందరలో మాస్టర్‌ప్లాన్ తయారుచేసుకుని పనులు ప్రారంభించే పరిస్థితి వస్తుంది. కాబట్టి మీరు చెప్పినవి ఏవైతే ఉన్నాయో అన్నింటిపైనా వర్కవుట్ చేస్తున్నాం.

కేంద్రం నుంచి మనం ఏ విధంగా వనరులు, సహాయం తీసుకోవాలో అవి తీసుకుంటూనే, ఏ విధంగా అభివృద్ధిచేయాలో ఆ విధంగా అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. నాకు నమ్మకముంది. తాత్కాలికంగా ఇబ్బందులున్నాయి. కేంద్రం కూడా సహకరించాలి. వాళ్ళ సహకారం తీసుకోవడంతోపాటు మనంకూడా కష్టపడాలి. కొంతమంది మనదగ్గర డబ్బులు బాగానే ఉన్నాయనే ఉద్దేశాన్ని కూడా వ్యక్తం చేశారు. అవన్నీ వింటే మాత్రం చాలా బాధేస్తుంది. ఎందుకంటే, మనదగ్గర డబ్బులులేవు.

ఈరోజు తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలు మిగులు బడ్జెట్‌లో ఉన్నాయి. 14వ ఆర్థిక సంఘంలో తెలంగాణాకు రూ.1,18,000కోట్లు, కర్నాటకకు రూ.1,66,000కోట్లు, తమిళనాడుకు రూ.88,000కోట్లు మిగులు బడ్జెట్ ఉంది. 14వ ఆర్థికసంఘంలో కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన డబ్బులు తీసుకున్నా, రెవెన్యూ డెఫిసిట్ తీసుకున్నా 5వ సంవత్సరం కూడా మనం లోటులోనే ఉన్నాం. అయితే ఈరోజు మనందరమూ కష్టపడి అభివృద్ధి చేసుకోగలిగితే రెవెన్యూ మిగులుకు వస్తాం తప్ప అంతకంటే ఇంకోటి కాదు. అందుకనే level playing field క్రియేట్ చేయమని మనం కేంద్రాన్ని అడిగాము. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, తెలంగాణ ఈ నాలుగు రాష్ట్రాలు పక్కపక్కనే ఉన్నాయి. ఆ మూడు రాష్ట్రాలతో సమానంగా వచ్చేవరకూ మాకు చేయూతనివ్వండి. తరువాత మేము ఈ దేశాభివృద్ధికోసం పనిచేస్తామని, కృషిచేస్తామని, ఆ తరువాత మాకు out of the way ఏ ఫేవర్ అవసరం లేదని చాలాసార్లు కేంద్రాన్ని కోరాం. ఆ level playing field చూసుకోవాలి తప్ప మనమేదో పింఛన్లు ఇస్తున్నాం కాబట్టి మనం బాగున్నామని అనుకోకూడదు. మామూలుగా పన్నులు రాకుండా ఉండదు. కొన్ని పన్నులు వస్తాయి. కానీ మిగిలిన రాష్ట్రాలతో పోలిస్తే వాళ్ళకు ఎంత వస్తున్నాయి? మనదగ్గర ఎంత వస్తున్నాయనేది చూడాలి. వాళ్ళు అభివృద్ధిలో మనకంటే ముందు ఎక్కడికి పోతున్నారు? మనం వాళ్ళని రీచ్ అవ్వాలంటే ఏం చెయ్యాలి? ఇవికూడా చాలా ముఖ్యం. అలా మనం రీచ్ అయ్యేవరకూ గట్టిగా పోరాడుదాం. దానికి మీ అందరి సహకారం తీసుకుని ఏ విధంగా ముందుకుపోవాలో ఆ విధంగా పోతాం.

శ్రీ సి.రామచంద్రయ్యః మీరు రాష్ట్రానికి, రాష్ట్రానికి మధ్యన level playing field చెప్తున్నారు. రాష్ట్రంలో ఉన్న జిల్లాలలో కూడా level playing field పెడితే బాగుంటుంది.

శ్రీ నారా చంద్రబాబునాయుడుః తప్పకుండా. అందుకే మొదటిసారిగా జిల్లాలో జియస్‌డిపి ఎస్టాబ్లిష్ చేస్తున్నాము. ఇంతవరకూ జియస్‌డిపి అంటే రాష్ట్రాలకే తెలియదు. అలాంటిది ఇప్పుడు13 జిల్లాలలో జియస్‌డిపి భాగస్వామ్యం ఎంత ఉంది? పర్ కాపిటా ఇన్‌కం ఎంత ఉంది అనేది పెడుతున్నాం. ఆ పర్ కాపిటా ఇన్‌కం, జియస్‌డిపిని చూసినప్పుడు కర్నూలు, శ్రీకాకుళం, విజయనగరం, కడప, చిత్తూరు, ప్రకాశం, అనంతపూర్ జిల్లాలు వెనుకబడి ఉన్నాయి. ఏ ఏ సెక్టార్‌లో ఎంత ఆదాయం వస్తుందో పెడుతున్నాం. వ్యవసాయంలో ఎంత వస్తోంది?

పరిశ్రమల్లో ఎంత వస్తోంది? సర్వీసులో ఎంత వస్తోంది? అలాగే వ్యవసాయంలో దేంట్లో ఎంత వస్తోంది అనేది పెడుతున్నాం. ఎందుకంటే, వ్యవసాయంలో ఈరోజు కడపకంటే అనంతపురం బాగుంది. కారణమేమంటే ఇటీవలికాలంలో అనంతపూర్‌లో ఉద్యానవన పంటలపై ఎక్కువ శ్రద్ధపెట్టారు. అదేమాదిరిగా ఆ జిల్లాలో చూస్తే కొంతవరకూ నీటిని పెట్టుకుని డ్రిప్ ఇరిగేషన్, స్ప్రింక్లర్ ఇరిగేషన్‌తో పంటలు పండిస్తూ మంచి ఆదాయం వచ్చే పరిస్థితి ఉంది. కొంత డబ్బులు మనం 16 టియంసిలకు ఇచ్చాము. అదికూడా ఉపయోగపడింది. దీనికంటే కూడా ప్రకాశంజిల్లాలో కొంత మంచి ఆదాయం వస్తోంది. ప్రకాశంజిల్లాలో మత్స్యపరిశ్రమ, గ్రానైట్, పండ్లతోటలు, పాడి పరిశ్రమ, పొగాకు ఉన్నందువల్ల వాళ్ళు బాగా అభివృద్ధి చెందడానికి అవకాశం వచ్చింది. అదేమాదిరిగా శ్రీకాకుళంలో నీళ్ళున్నాయి. కానీ మైగ్రేషన్ ఉంది. రాయలసీమలో నీళ్ళు లేవు. నిన్నా, మొన్నా నేను చూశాను. ఆంధ్రా మొత్తం తీసుకుంటే 10 మీటర్స్‌లో నీళ్ళున్నాయి.

మ. 12.40

రాయలసీమలో 22 మీటర్ల లోతుకు భూగర్భజల మట్టం పడిపోయింది. కొన్ని చోట్ల 40-50 మీటర్లకు పడిపోయింది. విజయనగరంలో 10 నుండి 20 అడుగులలో నీళ్లున్నాయి, కానీ అక్కడున్న పరిస్థితులను బట్టి అక్కడ అభివృద్ధి కాలేదు. ఇటువంటివన్ని కూడా ఉన్నాయి. నేను ఈ సారి చాలా సిస్టమాటిక్‌గా జిల్లాల వారీగా తీసుకుంటున్నాం, జిల్లా వారీగా ఫోకస్ పెడతాం, లెవెల్ ప్లేయింగ్ కూడా జిల్లాల వారీగా పెడుతున్నాము. కావాలంటే మీ అందరి ముందు పెడతాను. నియోజకవర్గాల వారీగా, టౌన్ వారీగా తీసుకుపోతాము. ఒక జిల్లాలో ఒకే ప్రాంతం కాకుండా జిల్లాలో అన్ని ప్రాంతాలు అభివృద్ధి చేయడానికి వర్కౌట్ చేస్తాము.

ఒకప్పుడు చిత్తూరు జిల్లా సత్యవేడు చాలా వెనుకబడిన ప్రాంతం, శ్రీ సిటీ వచ్చిన తరువాత ఆటోమేటిక్‌గా తలసరి ఆదాయం పెరుగుతోంది. అదే విధంగా తెలుగుగంగ రావడంతో నీరు వచ్చింది, కరెంట్ వచ్చింది, శ్రీ సిటీ వచ్చింది, ఈ విధంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెందింది. నేను మిమ్మల్ని కోరేదేమంటే పరిశ్రమలు రావాలంటే భూమి కావాలి, భూమి ఇవ్వటం వరకూ గౌరవసభ్యులలందరూ సహకరించండి, నేను నీళ్లు, కరెంట్ తీసుకురాగలుగుతాను. రోడ్లు వేయగలుగుతాము, ఇన్‌సెంటివ్స్ తీసుకురాగలుగుతాము. హ్యూమన్ రిసోర్స్‌లో one of the best human resource provide చేస్తాము. స్కిల్ డెవలప్‌మెంట్ ఉంది, కాలేజీలున్నాయి, ఏ కాలేజీ కావాలంటే అవన్నీ తీసుకువస్తాము. ఇలాంటివి చర్చిద్దాము. తరువాతి సెషన్‌లో మీరు కూడా పాల్గొనండి, ప్రతీ జిల్లాలో చాలా స్పష్టంగా ఆ జిల్లా ఎక్కడుంది, జిల్లాలో మండలాలు ఎక్కడుందీ చూసుకుని ఒక సమీక్ష చేస్తున్నాము. GSDP కాంట్రిబ్యూషన్ ప్రతీ జిల్లాకు తీసుకుని వెనుకబడిన జిల్లాలను ఏ విధంగా తీసుకురావాలనేది ఆలోచన చేద్దాం.

డా. ఎం. గేయానంద్ : అధ్యక్షా, నా సలహా ఏమంటే GSDP కి Skilled employment కు లింక్ పెడితే బాగుంటుందని మీ ద్వారా కోరుతున్నాను.

శ్రీ నారా చంద్రబాబునాయుడు : అది కూడా పెడుతున్నాము, అందుకే పారామీటర్స్‌కు క్రింద GSDP లో అగ్రికల్చర్, ఇండస్ట్రీ, సర్వీసులు ఉంటాయి. వ్యవసాయానికి ముఖ్యంగా మనకు ఎంప్లాయ్‌మెంట్, రెండవది నైపుణ్యత కావాలి. నైపుణ్యత అనగానే మనం పరిశ్రమల గురించే ఆలోచిస్తున్నాము కానీ, వ్యవసాయంలో కూడా రావాలి. అన్ని రంగాలలో రావాలి. GSDP Vs Skill development, Education Vs GSDP, Servicesలో కూడా తక్కువ ఖర్చుతో ఎక్కువ మందికి ఉద్యోగాలు వచ్చే అవకాశం ఉంది. ఇవన్నీ కూడా వర్కౌట్ చేస్తున్నాము. సమయం ఉంటే ఇవన్నీ మీతో కూడా చర్చించేవాళ్లం, మీ అభిప్రాయలు కూడా తీసుకునేవాళ్లం. అవన్నీ కూడా తీసుకుని

మనం ముందుకు పోదాము. అదే విధంగా UNO డెవలప్‌మెంట్‌కు గోల్స్ పెట్టుకున్నాము. స్మార్ట్ విలేజ్, స్మార్ట్ వార్డ్స్ పెట్టుకున్నాము. 20 Non-negotiable indicators పెట్టుకున్నాము. ఒక ఐడియా, విజన్ ఉంటే వీలైనంత త్వరగా సమస్యలన్నీ పరిష్కారమవుతాయని మా ఉద్దేశం. అనుకున్నవన్నీ కలిసి వస్తే వచ్చే సంవత్సరం రాయలసీమలో హంద్రీ-నీవా, గాలేరు-నగరి, తోటపల్లి, పట్టిసీమ ఈ నాలుగు ప్రాజెక్టులను పూర్తి చేసి, 60 నుండి 70 టిఎంసీల నీటిని, వర్షాలు పడితే ఇంకా ఎక్కువ నీటిని ఇవ్వగలిగితే వ్యవసాయ రంగంలో చాలా అభివృద్ధిని సాధించవచ్చు. నేను ఊరికే మాట్లాడడం లేదు. రాబోయే ఐదారు సంవత్సరాలలో రూ. 27 నుండి 28వేల కోట్ల రూపాయలు కేవలం నీటిపారుదలకు ఖర్చుపెట్టాలనుకుంటున్నాము. ఈ సంవత్సరం రూ.5వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాము. దీనిలో ఒక్క పైసా కూడా కోత పెట్టము. అదీ కూడా ప్రాధాన్యతాక్రమంలో వెళతాము. ఈ సంవత్సరం మొదట హంద్రీ-నీవా నుంచి పుంగనూరు వరకు నీళ్ల తీసుకువెళ్లాలి. ఎంతవరకు తీసుకుపోగలుగుతాము? అదే విధంగా గాలేరు-నగరి. తప్పనిసరిగా గండికోటకు నీళ్ల తీసుకుపోవాలి. ఎంతవరకు తీసుకువెళతాము, ఎంత డబ్బులు కావాలి. తోటపల్లి ఫీల్డ్ ఛానల్స్ అన్నీ పూర్తి చేసి 1 లక్షా 20 వేల ఎకరాలకు నీళ్ల ఇవ్వాలి, ఇస్తాము. రామతీర్థం, గుండ్లకమ్మను కూడా పూర్తి చేయాలి. గుండ్లకమ్మకు కేవలం రూ. 50 నుండి 100 కోట్ల వరకూ ఖర్చు పెట్టి చిన్న చిన్న పనులు పూర్తి చేయగలిగితే 80వేల ఎకరాలకు నీటిని అందించవచ్చు. నేను తక్కువ ఖర్చుతో ఎక్కువ ఫలితాలు వచ్చే వాటిని ముందు పెట్టుకున్నాను. వాటన్నింటికీ ప్రణాళికలు తయారు చేశాము. నిన్న కూడా మేము సమీక్ష చేసుకున్నాము. ఇవన్నీ కూడా వంద శాతం చేయడానికి ఏమేమి చేయాలో అవన్నీ కూడా చేస్తాము.

డా. ఎం. గేయానంద్ : సార్, హంద్రీ-నీవాకు రూ. 210 కోట్లు ఇచ్చారు..........

శ్రీ నారా చంద్రబాబునాయుడు : మీరు ఒకటి గుర్తు పెట్టుకోండి, నిధులు ఏవైతే పెట్టామో నిన్న మనకు ఉండే వనరులు అడ్జెస్ట్ చేశాము తప్ప, భవిష్యత్తులో ఆ పనులు చేయడానికి 100 కోట్లు గాని 200 కోట్లు గాని 300 కోట్లు గాని re-appropriation చేసుకుంటాము. మొదటి ప్రయారిటీగా వీటినే పూర్తి చేస్తామని చెబుతున్నాము. దానిలో అనుమానం ఏమీ లేదు, మీరే చూస్తారు. మొత్తం ఈ ప్రాజెక్టులు పూర్తి చేసే పూర్తి బాధ్యత తీసుకుంటాము.

(ట్రెజరీ బెంచెస్ వైపు నుండి హర్షధ్వానాలు)

I am thanking all of you, again and again ఈ రోజు రిటైర్ అవుతున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ, ప్రజలకు వారి సేవలు ఎప్పుడూ ఉంటాయని మనస్ఫూర్తిగా ఆశిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: The Members are also thanking for the excellent message.

( గౌరవ ముఖ్యమంత్రితోపాటు ట్రెజరీ బెంచెస్ వైపున ఉన్న గౌరవ సభ్యులు కొంతమంది మరియు ఇతర మంత్రులు సభ నుండి నిష్క్రమించారు. శ్రీ కింజరపు అచ్చెన్నాయుడు గారు, శ్రీమతి పీతల సుజాత తమ స్థానంలో ఉన్నారు.)

Now, I will take up Item No.V of the Agenda i.e Government Bills. I have received an Amendment for the Bill Nos.6, 8 & 9 and they are part of the record. Now, the Minister for Labour will take up this. Now, we will take up L.A. Bill No.5.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, ట్రెజరీ బెంచెస్‌లో ఎవ్వరూ లేరు, వారు వచ్చేంత వరకూ wait చేద్దాము.

MR. CHAIRMAN: Mr. Ramachandraiah Garu, Minister for Labour is ready. He has also intimated.

**(8) సభాకార్యక్రమం – ప్రకటన:**

MR. CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged at 1-30 p.m. for the Members in the Dining Hall. As such, all the Members are requested to participate in the lunch. The Press is also invited to participate in the lunch

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, మమ్మల్ని సంతోషపెట్టేందుకు చెబుతున్నారా లేక సమాచారం ఇస్తున్నారా? సార్ ఇప్పుడు మొత్తం 9 బిల్లులు పాస్ చేయాలి, ద్రవ్యవినిమయ బిల్లును పాస్ చేయాలి, బిజినెస్ షెడ్యూల్ పెట్టేటప్పుడు ఈ విధంగా చేస్తే ఎలా? Do you expect us to go through all the Nine Bills today itself, then move the Amendments and get it passed? ఎందుకిలా జరుగుతోంది? ఒక్క పూటలో 9 బిల్లులు ఎలా పాస్ చేస్తారు? మీరు భోజనం పెట్టినప్పటికీ మరో మూడు గంటలు పనిచేస్తాము. I am saying about the style of working of the Upper House.

MR. CHAIRMAN: Yesterday, itself all the Bills were circulated to all the Members.

శ్రీ సి. రామచంద్రయ్య : సార్, మనది ఎగువ సభ, చాలా మర్యాదగా, గౌరవంగా ఉండాలి. ఎంతవరకు సభ్యుల హక్కులను suppress చేస్తారు? ఒక్కరోజే 9 బిల్లులు పాస్ చేస్తారా? Appropriation Bill is also there and that Bill is very important. మెంబర్స్ ఏమైనా మాట్లాడాలనుకుంటే ద్రవ్యవినిమయ బిల్లు మీద మాట్లాడతారు. దానికే ఒకరోజు పడుతుంది. మళ్లీ ఈ రోజే కొంతమంది గౌరవసభ్యులు రిటైర్ అవుతున్నారు. మొత్తం ద్రవ్యవినిమయ బిల్లు మీద ముఖ్యమంత్రి సమాధానం ఇచ్చేశారు. అంతవరకూ సంతోషం.

MR. CHAIRMAN: The Finance Minister is also coming.

శ్రీ సి. రామచంద్రయ్య : ముఖ్యమంత్రిగారికి మించిన సమాధానం ఆర్థిక మంత్రిగారు ఏం ఇస్తారు? దాని గురించి కాదు. I am thankful to him. మీరైనా ఆలోచించాలి కదా సార్. With due respect towards the Chair, ఈ విధంగా సభ నిర్వహిస్తే interest ఏం ఉంటుంది సార్? నా పాయింట్ మీరు అర్థం చేసుకోండి. 9బిల్లులు, మరియు ద్రవ్యవినిమయ బిల్లు మూడు గంటలలో పాస్ చేయమంటే ఏ ఆశయంతో ఈ చర్చలు జరుగుతాయి? మా వద్దనుండి chair అది expect చేస్తున్నదా. నేను మిమ్మల్ని ప్రశ్నించడం లేదు. With all due respect I am asking you. ఎగువ సభ ఇదే పద్ధతిలో నడుస్తుందా?

MR. CHAIRMAN: We will also take up the Bills. I will allow the Members whoever wants to speak. The Amendments are received only from the single person.

శ్రీ సి. రామచంద్రయ్య ః సార్ బిఏసీ సమావేశంలో మనం ఆరు చర్చలు పెట్టాము. మేము ఈ ఆరే కాకుండా మరో రెండు విషయాల గురించి మాట్లాడతారు అనుకుంటున్నాము, కానీ ఈ ఆరులో కూడా ముఖ్యమైనవి తీసేశారు.

MR. CHAIRMAN: No, it is not like that. I have not eliminated.

శ్రీ సి. రామచంద్రయ్య ః దయచేసి, నన్ను చెప్పనివ్వండి. భూసమీకరణ మీద చర్చను ఎందుకు తీసేశారు? నేను నిన్న కూడా మీ ఛాంబర్‌లో భూసమీకరణ మీద చర్చ పెట్టండి, ముఖ్యమని చెప్పాము.

మిస్టర్ ఛైర్మన్ ః రామచంద్రయ్య గారు, సాధారణంగా ఎప్పుడు సమావేశాలు జరిగినా సరే శాసనసభలో discussion on demands జరిగినప్పుడు శాసనపరిషత్తుకి సెలవు ప్రకటించేవారు. For the first time, in the History of the Council సెలవులు ప్రకటించకుండా మనం సభ నిర్వహించాము. అందుకే మనం 8 అంశాలు తీసుకున్నాం. It was never in the History of the Council. నన్ను ప్రెస్ వాళ్లు కూడా సెలవు ప్రకటించకుండా సభ నిర్వహిస్తున్నారేమిటని అడిగారు, then I said that, we have decided to take up Short Discussions on various subjects. You may be correct from your point of view. గతంలో జరిగిన సభల రికార్డు చూశాను. ఎప్పుడూ సెలవు ప్రకటించేవారు. ఈసారి సెలవులు వద్దనుకున్నాము, అలాగే చేశాం.

మ 12.50

శ్రీ సి.రామచంద్రయ్య ః అధ్యక్షా, నేను మీ దృష్టికి తీసుకువచ్చేది బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో డిసైడ్ చేసినవి. It is under the consensus. Both Treasury Benches and the Opposition side have accepted it. Now, how can it be skipped without consent of the House?

MR. CHAIRMAN: No, it is not skipping. ఒకటి రెండు విషయాలు ఉంటే వాటిని కలిపి చర్చించుకుంటాము. It was also on record.

శ్రీ సి.రామచంద్రయ్య ః అధ్యక్షా, ఎక్కడ కలిపారు? ప్రభుత్వం ఏమైనా చెప్పవచ్చు, కానీ మేము వాటికి ఎలా ఒప్పుకుంటాము? ప్రభుత్వం వాళ్లకు అనుకూలంగా జరగడం కోసం మమ్మల్ని బయటవేసి చర్చను నడుపుకుంటున్నారు.

MR. CHAIRMAN: Just, half an hour back only you have spoken to him during the Tea-Break. The Finance Minister also informed that he is also prepared to discuss on that issue. I also reminded him to make a statement on this issue. He has also agreed to discuss on that issue.

SRI C. RAMACHANDRAIAH: Will you certify for such a structured discussion?

MR. CHAIRMAN: I have seen. మీరు ఎవరెవరు మాట్లాడారో ప్రొసీడింగ్స్‌లో చూడండి, సభ్యులు ల్యాండ్ గురించి, కరువు పైన మాట్లాడారు.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, ఈ సభలో నాకు కూడా కొంత అనుభవం ఉంది. అనుభవం లేకుండా నేను మాట్లాడడం లేదు. గవర్నరు ప్రసంగానికి ధన్యవాదముల తెలిపే సమయంలో, బడ్జెటు పైన మాట్లాడేటప్పుడు Members are at liberty to speak on any subject under the sky. Whether it may be Land Pooling or Special Status. అంత మాత్రాన అది మీరు స్ట్రక్చర్డ్ డిస్కషన్‌గా ఎలా తీసుకుంటారు. ఇలాంటి నిర్ణయం తీసుకుంటే I can't help it Sir. మేము అక్కడ ఒప్పుకున్న తరువాత, ఆ విషయంపైన చర్చ రావాలనుకున్నప్పుడు మీరు దానిని తీసుకోకపోతే ఎలా? ప్రభుత్వానికి అంత తొందర ఎందుకు? అంత తొందర పడవలసిన అవసరం లేదు. తొమ్మిది బిల్లులు ఒకటే రోజు, అదే రోజు appropriation కూడా పెడితే ఎలా?

MR. CHAIRMAN: Let the discussion will go on. You take your own time. The Members will take their own time to discuss on the Amendment Bill. Okay, I will allow the time.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, ప్రభుత్వ పద్ధతిలో మీరు చెబితే ఎలా? మేము ఇక్కడ మాట్లాడుతుంటే ప్రభుత్వం దానిని తోసి పారేసి, సభ జరుపుతుందంటే ఇక్కడ ఏమి జరుగుతున్నట్లు? Sir, purpose serve కాని సభ ఎందుకు?

మిస్టర్ ఛైర్మన్ : మీరు చర్చించకపోతే ఆ మాట అనవచ్చు. I know the value of the time.

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, తొమ్మిది బిల్లులు ఒకేరోజు ఎలా చర్చిస్తారు? Will it possible? Will you expect a purposeful discussion will take place on this issue?

MR. CHAIRMAN: Definitely, I will allow the Members' to speak on the Bills.

SRI C. RAMACHANDRAIAH: Sir, I am sorry, with a strong protest I am sitting against the style of working in the House and against the way they are proceeding in the House.

MR. CHAIRMAN: If the Members are not allowed to speak then…..

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, ఈ సభలో చర్చలు జరిగే తీరుపైన నేను ప్రొటెస్ట్ చేస్తూ కూర్చుంటున్నాను. ఇది అన్యాయం.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, బి.ఏ.సి.లో ఐడెంటిఫై చేశారు. బి.ఏ.సి. లో కాకుండా మీరు గవర్నరు ప్రసంగంమీద, రాష్ట్రపతి......

శ్రీ సి.రామచంద్రయ్య : అధ్యక్షా, మీరు మాట్లాడకూడదంటే.......

శ్రీ బి. చెంగల్‌రాయుడు : అధ్యక్షా, మీరు మమ్మల్ని కన్విన్స్ చేయవచ్చు, లేకపోతే ఏదోలాగ ఒప్పించవచ్చు. కానీ, సభయొక్క పవిత్రత దెబ్బతింటుంది.

మిస్టర్ ఛైర్మన్ : మంత్రిగారిని అడగండి, వారు కూడా చెప్పారు. We will also have another meeting. If you want Business Advisory Committee Meeting, I will convene a meeting. Now, itself I will give the break and we will go for Business Advisory Committee meeting. If the Members want I have no objection.

శ్రీ సి.రామచంద్రయ్య ః అధ్యక్షా, బి.ఏ.సి. లో డిసైడ్ చేసిన వాటిని ఇంప్లిమెంట్ చేశారా? మరల బి.ఏ.సి.లో మీట్ అయ్యి ఏమి చేస్తారు?

మిస్టర్ ఛైర్మన్ ః సభలో ఇదే ఎందుకు రెయిజ్ చేశారు, కాబట్టి దానికి రిప్లై ఇచ్చారు. I have to distribute the time to others also and there are other Items yet to be discussed.

SRI C. RAMACHANDRAIAH: Sir, how preciously we have spent our time?

MR. CHAIRMAN: Everybody knows how it was spent.

SRI C. RAMACHANDRAIAH: I know the Government Business is a priority one. గవర్నమెంటు బిజినెస్ పైన మేము ముందే చెప్పాము.

MR. CHAIRMAN: The Members can discuss on the Bill. But, how many Members will discuss on the Bill? Okay, I will allow them to speak without any time limit. I agree with you. But, let the Members take part and discuss more effectively on the Bills.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః అధ్యక్షా, తొమ్మిది బిల్లులను ఒకే రోజు ప్రవేశపెడితే దానికి ఎలా న్యాయం జరుగుతుంది? చెప్పండి...

SRI C. RAMACHANDRAIAH: The Appropriation Bill is a very important one. We are totally being bulldozed .ఛైర్మన్‌గారు కూడా ఇలా మాట్లాడితే మేము ఎక్కడకు వెళ్లాలి.

MR. CHAIRMAN: I have said, I will allow the Members to speak on the Bills without any time limit.

SRI C. RAMACHANDRIAH: Sir, are you prepared to postpone the Business for the next day?

MR. CHAIRMAN: The House will decide and the Committee will also decide. There is no objection for that. Yes, I should not make a limitation for this. The Chair should not make a limitation on the time.

శ్రీ సి.రామచంద్రయ్య ః ముందుగానే ప్లాన్ చేసి ఉంటే బాగుండేది.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు ః సార్, ఇవి చాలా చిన్న సవరణ బిల్లులు.

MR. CHAIRMAN: Let them take their own time. Why do you say like that?

SRI C. RAMACHANDRIAH: What is the intention behind bulldozing it?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు ః ఈరోజు మనం తీసుకున్న బిల్లులన్నీ కూడా చాలా చిన్న చిన్న సవరణలు. నిన్న కూడా శాసనసభలో 30 నిముషాలలో అన్నీ కూడా పాసయ్యాయి. అందరూ చర్చించిన తరువాత అందులో కొత్త బిల్లు కానీ, లేదా ఎవరికీ నష్టం వచ్చే బిల్లులు కానీ లేవు. మీరన్నీ చూసే ఉంటారు. దయవుంచి.....

శ్రీ సి.రామచంద్రయ్య ః మేము అసెంబ్లీని అనుసరించడం లేదు. మేము ఇక్కడ గౌరవంగా ఉన్నాము.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు ః చిన్న బిల్లులు కాబట్టి దీనిని మనం అంత వివాదము చేయనవసరం లేదు. ఎవరు ఏమి మాట్లాడినా సమాధానం చెబుతాము.

శ్రీ సి.రామచంద్రయ్య ః అధ్యక్షా, ప్రతి ఒక్కటీ మీరు గ్రాంటెడ్‌గా తీసుకుని, అది అలా, ఇది ఇలా అంటే ఇక్కడ మేము ఎందుకు? మీరు సభను ఛాంబర్‌లోనే నడుపుకోండి. From tomorrow onwards we will not attend the proceedings of the House. సభను మీరే నడుపుకోండి.

**(9) <u>GOVERNMENT BILLS</u>**:

MR. CHAIRMAN: Now, I request the Minister to move the Bills.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

10. That the leave be granted to introduce the Andhra Pradesh (Issuance of integrated registration and furnishing of combined returns under various Labour Laws by certain establishments) Bill, 2015 (L.A. Bill No.5 of 2015).
11. That the leave be granted to introduce the Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2015 (L.A. Bill No.6 of 2015).
12. That the leave be granted to introduce Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.7 of 2015).
13. That the leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015).
14. That the leave be granted to introduce the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.9 of 2015).

MR. CHAIRMAN: Motion moved. The question is:

1. That the leave be granted to introduce the Andhra Pradesh (Issuance of integrated registration and furnishing of combined returns under various Labour Laws by certain establishments) Bill, 2015 (L.A. Bill No.5 of 2015).
2. That the leave be granted to introduce the Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2015 (L.A. Bill No.6 of 2015).
3. That the leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.7 of 2015).
4. That the leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015).
5. That the leave be granted to introduce the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.9 of 2015).

(PAUSE)

The Motion was adopted and the Bills were introduced.

Now, the Minister will explain the salient features on the above Bills.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, మొదటిది పరిశ్రమల స్థాపనకు Shops and Establishments ఏర్పాటు చేయడానికి ఐదు చట్టాల కింద లైసెన్సు తీసుకోవలసిన పరిస్థితి ఇప్పుడు ఉంది. ఈ ఐదు చట్టాలను కూడా ఒకే సందర్భంలో కాకుండా ఒక నెల ఒక చట్టం రెన్యువల్ చేస్తే, ఇంకొకనెల ఇంకో చట్టం ఒక సమయం లేకుండా ఒకే తారీఖు లేకుండా, ఐదు చట్టాలను వివిధ తారీఖులలో తీసుకోవడం వల్ల చాల ఇబ్బందులు కలుగుతున్న ఉద్దేశంతో ఈ ఐదు చట్టాలను ఒకే సారి తీసుకునే వెసులుబాటు కల్పించడం జరిగింది. ఇవి చాలా చిన్నవి. ఇందులో మార్పు ఏమి చేయలేదు. ఒక నెల ఒక చట్టం ఇంకొక నెల ఇంకో చట్టం తీసుకుని వాటిని రెన్యువల్ చేయాలంటే ఆ యజమాని, ఆ పరిశ్రమలోనివారు చాలా ఇబ్బంది పడేవారు, అలాకాకుండా ఐదు చట్టాలు ఒకేసారి, ఒకే తేదీన తీసుకునే అవకాశం ఈనాడు కల్పించాము. ముందు నేను ఐదు బిల్లుల గురించి వివరిస్తాను. వాటిపైన సభ్యులకు ఏమైనా అనుమానాలుంటే తెలియజేయవలసిందిగా తమరిద్వారా వారిని కోరుతున్నాను. తరువాత మీరు ఓవరాల్‌గా......

శ్రీ పి.జె చంద్రశేఖర రావు : అధ్యక్షా, ప్రభుత్వం రిఫర్ చేసిన ఈ ఐదు చట్టాల యొక్క పరిధిగానీ, వాటియొక్క objects గానీ different గా ఉన్నాయి. కొన్నింటికి Accounting year complete అయ్యాక, వాటిని assess చేసి measures ఇవ్వాలా, రెన్యువల్ చేయాలా, అంగీకరించాలా అనేది సాధ్యమవుతుంది. కొన్నింటికి calendar year ప్రకారంగానే చేయవలసిన అవసరముంది. ఎవరైతే returns దాఖలు చేసేటటువంటి యాజమాన్యానికి సంబంధించిన వారు ఉన్నారో, వాళ్లు ఈ ఐదు చట్టాలకు సంబంధించిన returns దాఖలు చేయడానికి ఒకటే తారీఖును అంటే క్యాలండర్ ఇయర్‌ను ప్రాతిపదికగా తీసుకోవడం జరిగింది. నేను మనవి చేసేదేమంటే, భారతప్రభుత్వానికి చట్టాలు ఎక్కువ, అవి మన ఆంధ్రప్రదేశ్‌కి సంబంధించిన చట్టాలు కావు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః అధ్యక్షా, కాంట్రాక్టు లేబర్ రెగ్యులేషన్ అండ్ అబాలిషన్ ఆంధ్ర ప్రదేశ్ అమండ్‌మెంట్ బిల్లుకు సంబంధించి నేను అమెండ్‌మెంట్ ఇచ్చాను. గౌరవ మంత్రిగారు ఈ అమెండ్‌మెంటును ప్రతిపాదిస్తూ, కాంట్రాక్టు దగ్గర ఉండే 20 అను పదమునకు బదులుగా 50 మందికి అన్నారు. 20 మందికి కాంట్రాక్టు ఉండే దానికే మొత్తం అన్ని రంగాలలో కాంట్రాక్టు లేబర్, ప్రైవేటు ఇండస్ట్రీస్‌లో ఉండేవారు అంతా ఎక్కువైపోతున్నారు. 20మంది కన్నా తక్కువ ఉన్నట్ల యితే, లైసెన్సు అవసరం లేనటువంటి పరిస్థితి ఉన్నది. ఇప్పుడు మీరు ఆ లైసెన్సు ఆవశ్యకతను 20 నుంచి 50కి తీసుకువెడితే, అసలు లైసెన్సు ఎవరూ తీసుకోరు. 50 మందికి 49మందిని పెట్టు కుని పరిశ్రమలను నడిపిస్తూ ఉంటారు. లేబర్‌డిపార్టుమెంటుకి కానీ, మరొకరికి కాని వాటిని నియంత్రించడానికి అవకాశం ఉండదు. వీరు కాంట్రాక్టులో పనిచేస్తున్నారా, లేక ఉత్తగా పని చేస్తున్నారా, వాళ్ళకి లైసెన్సు ఉన్నదా, వారికి వెల్ఫేర్ బెనిఫిట్లు వస్తున్నాయా లేదా అనేది ఆలోచించాలి. మొత్తం దేశం అంతా కూడా ఆలోచిస్తున్నది ఏమిటంటే, కార్మికులు అందరూ కోరు కుంటున్నదేమిటంటే, వాటిని 10 మందికి తక్కువ చేయండి. 10 మంది కాంట్రాక్టు కార్మికులు, 5 మంది కాంట్రాక్టు కార్మికులు పనిచేసేదగ్గర కూడా కాంట్రాక్టు లైసెన్సు తీసుకుని లేబర్ డిపార్టు మెంటు, కాంట్రాక్టు లేబర్ అండ్ రెగ్యులేషన్ యాక్టు క్రిందకు వచ్చేందుకు షరతులను విధించ మంటున్నాము.

ప్రభుత్వం ఈ కాంట్రాక్టర్ల వైపుకి, యాజమాన్యాల వైపుకు ఫెసిలేట్ చేసే పద్ధతులలో 50 మంది ఉన్నా, కాంట్రాక్టు లైసెన్సు అవసరం లేదనే పద్ధతిలో ఉంటోంది. ఇది మొత్తం మాన్యుఫాక్చరింగ్ సెక్టారులో ఉన్న ఉద్యోగస్తులందరినీ, కాంట్రాక్టు క్రిందకి కన్వర్ట్ చేస్తున్నారు. ఇది ఇప్పటికే కన్వర్ట్ అయిపోయింది. ఇది 20 మంది దగ్గర ఉన్నా కన్వర్ట్ అయిపోయింది. కానీ, 40 మందికి పెంచడం అంటే, ఇది పూర్తిగా తాళాలన్నీ కూడా యాజమాన్యాలకి ఇచ్చి, కార్మికులకి సంకెళ్ళను వేసి వారి కళ్ళముందే వాళ్ళ కాళ్ళు చేతులు కట్టేసినట్లు అవుతుంది కాబట్టి, దీనిని నేను మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. ఇది చాలా ప్రమాదకరమైనటువంటి, దోపిడీకి మూలమైన టువంటి ప్రతిపాదన. కావున, అమెండ్‌మెంట్ ద్వారా 50 నుంచి 10కి మార్చమని తమ ద్వారా కోరుతున్నాను. So that progressive గా కనపడుతుంది. దీనిని 10కి తక్కువ చేసినట్లయితే, కొంత ప్రోగ్రెసివ్‌గా ఉంటుంది. మిగిలినవాటికి ఆదర్శంగా ఉంటుంది. మీరు 20 ఉన్నచోట, 50కి పెంచడం వలన దేశంలో దోచుకునేదానికి ఆంధ్రప్రదేశ్ ఒక మార్గం చూపించినట్లుగా చరిత్రలో మనం మిగిలిపోతాం. కావున దయచేసి నేను ప్రతిపాదించిన అమెండ్‌మెంటును ప్రభుత్వం వారు ఆమోదించి, అంగీకరించాలని తమ ద్వారా కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు ః అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ పి.జె. చంద్రశేఖర్ రావుగారికి అభి మానం ఉండవచ్చు. ఇప్పుడున్నటువంటి చిన్న సంస్థలు కానీ, లేకపోతే, చిన్న చిన్న కాంట్రాక్టు కార్మికులు కానీ, ఇతర కార్మిక చట్టాల పరిధిలోకి ఇప్పటికే వచ్చారు. దీనివల్ల ఎవరికి, ఎటువంటి ఇబ్బంది జరగదు. అయితే, వీటివల్ల మనం ఎక్కువగా పరిశ్రమలను తీసుకురావడానికి అవకాశం ఉంటుంది. 5 మంది ఉన్నా, 10 మంది ఉన్నా, ప్రతిదానికి అనుమతులు, లైసెన్సులు తీసుకోవాలనే సమస్య కాకుండా, కనీసం 50 మంది దాకా పెట్టుకుంటే, అది ఒక పరిశ్రమగా ఉంటుందనే ఉద్దేశంతోనే దీనిని తీసుకురావడం జరిగింది. దీనివల్ల ఎవరికీ నష్టం వచ్చే పని ఉండదు.

SRI P.J. CHANDRA SEKHARA RAO: 85 Percent of the total industries that are employing are less than 300 people. మళ్ళీ వచ్చి చూసినట్లయితే, 75 percent of the total industries that are engaged are less than 100 people. అయినప్పుడు 50 మందికి ఈ కాంట్రాక్టు లైసెన్సు అవసరం లేదనుకుంటే, అసలు కంట్రోల్ ఎక్కడ ఉంటుంది? నియంత్రణ ఎలా ఉంటుంది. ముఖ్యంగా ఈ కాంట్రాక్టు లేబర్ అబాలిషన్ రెగ్యులేషన్ యాక్టులో బేసిక్‌గా ఆరోజు పార్లమెంటులో వచ్చిన గజేంద్ర గడ్కర్ గారు సుప్రీంకోర్టులో జడ్జిమెంటు ఇచ్చిన దానిలో the Contract Labour system is shame on the part of a welfare State. అన్నారు. ఇప్పుడు ఇది మాకు shame కాదు, ఇది మాకు shine అన్నట్లుగా చెపుతుంటే ఎలా సార్? అసలు ఇది రాబోయే కాలంలో దీనిని క్రమబద్ధీకరించడం ఎలా? దీనిని రద్దుచేయడం ఎలా అనేదానికోసం చట్టం తీసుకువస్తే, దీనిని విస్తరించడం ఎలా, దీనిని శాశ్వతం చేసే చట్టం తీసుకు వస్తే ఎలా సార్? The basic structure, aim and objectives of this Act are very much defeated. నేను మొత్తం దానిని ఎత్తివేయమని చెప్పడం లేదు. కనీసం దీనిని 20 దగ్గర 10కి మార్చండి, లేకపోతే ఆ అమెండ్‌మెంటుని మానుకుని, 50కి పెట్టడం వలన ఈ కాంట్రాక్టు సిస్టంలో వచ్చే పరిస్థితులలో మరియు ఈ కాంట్రాక్టు అబాలిషన్ అనేది చట్టం పరిధిలోకి రాకపోతే ప్రభుత్వం వారిని ఏ విధంగా నియంత్రిస్తుంది? ఎవరు లైసెన్సులు తీసుకుంటున్నారు, ఎవరు కాంట్రాక్టు సిస్టంలో పనిచేస్తున్నారు, ఎవరికి బెనిఫిట్సు వస్తున్నాయి, కాంట్రాక్టరుకు ఉన్న సంబంధం ఏమిటి ఇవన్నీ ఎలా తెలుస్తాయి? How the Labour Department of the Government of Andhra Pradesh can regulate or abolish this system? ఈ చట్టాన్ని పూర్తిగా పూర్వపక్షం చేసేసి నట్లు అయిపోతుంది. కార్మికుల చేతుల్లోంచి వీరికున్న హక్కుని పూర్తిగా లాగేసినట్లు అవుతుంది. యాజమాన్యాలకు మీ ఇష్టం వచ్చినట్లుగా చేసుకోండి అనేదానికి ఇది మనం దారిచూపించినట్లు అవుతుంది. కాబట్టి, నేను తమ ద్వారా మనవిచేసేది ఏమిటంటే, ఇది కార్మికులకి సంబంధించి చాలా ముఖ్యమైన చట్టం. వెల్ఫేర్ స్టేట్‌కి సంబంధించి వచ్చిన చట్టం ఇది. 1970లోనే పార్లమెంటులోను, కోర్టులలోను పెద్ద పెద్ద చర్చలు జరిగాయి. వీటికి సంబంధించి అనేక తీర్పులు కూడా వెలువడ్డాయి. వీటికి మీరు ఎలా జడ్జిమెంటు చేస్తారు? మీరు 50కి ఎలా న్యూట్రలైజ్ చేస్తారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, 20 మందికి లైసెన్సులు తీసుకోమంటే, ఎవరూ తీసుకోవడం లేదు. దానివలన బెనిఫిట్సు మనకు రావడం లేదు. కనీసం 50 మందిని ఉంటే, తప్పనిసరిగా లైసెన్సు తీసుకోవాలని చెప్పాము. ఈరోజున చాలామంది కాంట్రాక్టుగా తీసు కుంటున్నారు కానీ, అక్కడ కనీస వేతనాల చట్టం ప్రకారం ఏమీ అమలుజరగడం లేదు. ఈరోజు 50 మందిని మినిమైజ్ చేసి, ప్రతివారు తప్పనిసరిగా లైసెన్సులు తీసుకోవాలి. ఏవైతే మనం చట్టంలో పెట్టామో, వాటి ప్రకారం కనీస వేతనాలను ఫుల్‌ఫిల్ చేయాలని, కఠినంగా వ్యవహ రించాలనే ఉద్దేశంతోనే తీసుకు వచ్చాము తప్ప, కార్మికులకు నష్టం చేయాలనే ఆలోచన లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : (మైకు లేదు) సార్ ఒక యజమానికి 30 మంది కార్మికులు అవసరమయ్యారు. అప్పుడు వారు లైసెన్సు తీసుకోవలసిన అవసరం లేదు. ఒక యజమాని కేవలం 30 మంది కార్మికులనే తీసుకోదలచుకున్నాడు. So that he can choose.

శ్రీ కె. అచ్చన్నాయుడు : శ్రీ పి.జె. చంద్రశేఖర రావు గారు ఇప్పుడు అసలు లైసెన్సులే తీసుకోవడం లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : లేదండి, లేదు. That is an Act. తీసుకోకపోతే మీరు ప్రాసెసింగ్ ఎలా చేస్తారు. సార్, దయచేసి వినండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మళ్ళీ మనమే కనీస వేతనాలు అందించడం లేదని అంటారు. మీకు గతంలో ఉన్న చట్టాలను ఏమీ మార్చడం లేదు. అన్ని చట్టాలు యధాతథంగానే ఉన్నాయి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : (మైకు లేకుండా) సార్, మేము లేబర్ డిపార్టుమెంటులో సుమారు వేలకొద్దీ కేసులను ఫైల్ చేశాము. లేబర్ డిపార్టుమెంటులో ఎవరైనా లైసెన్సులు తీసుకో కుండా ఉద్యోగులను నియమిస్తే, they are deemed to be regular employees of that organization లేబర్ డిపార్టుమెంటులో అనేక ప్రోగ్రెసివ్ జడ్జిమెంట్లు ఇచ్చింది.

శ్రీ కె. అచ్చన్నాయుడు : అధ్యక్షా, మనం ఇక్కడ అనుకున్న దానిలో ఏవీ జరగడం లేదు.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : మేము క్రింద నుంచి వచ్చాము, మీరు పై నుంచి వచ్చారు.

శ్రీ కె. అచ్చన్నాయుడు : మీరు వచ్చారు కరెక్టే, కాని అది జరగడం లేదు. నేను వాస్తవా లను చూసి, 4, 5 మాసాల నుంచి వీటి గురించి అధ్యయనం చేశాను. అధ్యయనం చేసిన తరువాతే, ఏ రకంగా కార్మికులకు లాభాలు రావాలని ఆలోచించాము. కేంద్రరాష్ట్ర ప్రభుత్వాల దగ్గర కొన్ని వందల చట్టాలు ఉన్నాయి, ఉపయోగం ఏం ఉంది? ఆ చట్టాలు అమలు చేస్తేనే వాటి వల్ల ఉపయోగాలు ఉంటాయి.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : ఇప్పుడు దీనిని ఎలా అమలు చేస్తారు సార్?

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఇప్పుడు కనీస వేతన చట్టం ఉంది, ఎక్కడా అమలు జరగడం లేదు. కార్మికులను ఎవరో కాంట్రాక్టు పద్ధతిలో పెట్టుకుంటున్నారు. వారికి రూ.50, 100లుగా ఇస్తారు. ఒక దగ్గర బాగా పనిచేస్తే రూ.300 డబ్బులు ఇస్తున్నారు. దానిని ఎవరూ నియంత్రించలేక పోతున్నాము.

డా. ఎం. గేయానంద్ :(మైకు లేకుండా) చట్టాలు ఉంటే వాటిని అమలుచేయక పోత్నుమంటే ఎలా సార్?

శ్రీ కె. అచ్చన్నాయుడు : అమలుచేయకపోవడమేమిటి, ఇవి తరతరాలుగా ఈ చట్టాలు వస్తూనే ఉన్నాయని అంటున్నాను. అందుకే ఇవి పటిష్టంగా ఉండాలి. ఉన్న చట్టాలను వందకి వంద శాతం అమలుచేయడానికి పటిష్టంగా నిర్వహించడానికి ఏవేవి లొసుగులు ఉన్నాయి, ఏ రకంగా చేస్తే చట్టం వంద శాతం అమలు చేయడం వలన కార్మికులకు ఏ విధంగా మేలు చేస్తాము. ఇవన్నీ రెగ్యులేట్ చేస్తామని అంటున్నాము.

శ్రీ వై. శ్రీనివాసులు రెడ్డి : ఇది రెగ్యులేట్ చేస్తామని చెప్పండి.

శ్రీ కె. అచ్చన్నాయుడు : రెగ్యులేట్ చేస్తున్నామనే అంటున్నాం.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : అధ్యక్షా, ఇవన్నీ గౌరవ మంత్రిగారికి తెలియనివి కావు. వారు ఉన్న ప్రాంతం శ్రీకాకుళం జిల్లాలో మొత్తం పరిశ్రమలన్నీ కాంట్రాక్టు ఉద్యోగులనే నియమించు కుంటున్నాయి. ఈరోజు మొత్తం 13 జిల్లాలలో ఉన్న రెగ్యులర్ ఉద్యోగుల కంటే, కాంట్రాక్టు ఉద్యోగులే ఎక్కువగా ఉన్నారు. మరొక క్రొత్త విధానం ఏమిటంటే, ప్రభుత్వ శాఖలలో కూడా కాంట్రాక్టు ఉద్యోగుల సంఖ్య క్రమేణా పెరుగుతున్నది. గణాంకాల ప్రకారం చూసినట్లయితే, 1970, 80, 90, సంవత్సరాల ప్రకారం లెక్క వేసుకుంటే వస్తే, number of contract employees are fast increasing and number of regular employees are coming down ఈ విషయా లన్నీ మన ముందు ఉన్నప్పుడు, ప్రస్తుతం ఉన్న గణాంకాల వివరాలు కానీ, ప్రాక్టికల్ ఎక్స్‌పీరియన్స్ మనకు ఏం చెబుతోందంటే, కాంట్రాక్టు విధానాన్ని క్రమబద్ధీకరించడం, లేదా రద్దు చేయడం అనే చట్టాన్ని పెట్టి, దీనిని క్రమబద్ధీకరించే పనో, లేకపోతే రద్దుచేయడమో లేకుండా, దీనిని విస్తృతపరచ డమో, ఎక్స్‌పాండ్ చేయడమో చేస్తే ఎలా సార్? ఇది ఆ చట్టానికి ఉన్న మౌలికమైన స్ఫూర్తికి భంగంగాను, విరుద్ధంగాను, అన్యాయంగా ఉందని మనవిచేస్తున్నాను. దయచేసి ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరేదేమిటంటే, ఈ అమెండ్‌మెంటు ఏదైతే ప్రతిపాదించారో ఇది పూర్తిగా కార్మికుల కాళ్లు, చేతులు కట్టి, యాజమాన్యాల ముందు నెట్టేదానికోసం ఉపయోగపడుతుంది కాబట్టి, దీనిని ప్రభుత్వం విరమించుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. అచ్చన్నాయుడు : ఇది క్రొత్తగా తీసుకువచ్చామని కాదు. దీనిని నేను గతంలో చెప్పాను. ఈ చట్టం చాలా రాష్ట్రాలలో అమలవుతోంది. దీనివలన ఏ ఒక్కరికీ, ఎటువంటి నష్టం జరగలేదు. లేదా క్రొత్తగా ఆంధ్రప్రదేశ్ మాత్రమే తీసుకురాలేదు. ఇది కేవలం ఆంధ్రప్రదేశ్ తీసుకు రాలేదు. దాదాపు 15 రాష్ట్రాలలో ఈ చట్టం అమలులో ఉంది. దీనిలో ఎటువంటి నష్టం లేదు. దీనివలన చిన్న చిన్న కాంట్రాక్టులను మనం ప్రోత్సహించినట్లు అవుతుంది. తద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడానికి దీనివలన ఎక్కువ అవకాశాలు ఉంటాయి. ఇది అనేక రాష్ట్రాలలో అమలవుతోంది. దీనివలన ఎటువంటి దుష్పరిణామాలు జరగలేదు. దీనివలన కార్మికులకి ఎక్కడా నష్టం జరగలేదు. దయ ఉంచి కార్మికుల శ్రేయస్సు, వారికి అన్యాయం చేయకుండా ఉండేందుకు ఈ చట్టం తీసుకువచ్చాము కాబట్టి, దీనిని సభ్యులు అర్థం చేసుకోవాలని కోరుతున్నాను. ఇది ప్రో కార్మికుల గురించి చేస్తున్న పథకం. గతంలో ఎవరూ, ఎప్పుడూ చేయనటువంటి కార్యక్రమాలను ఈ రోజు చేస్తున్నాం. ప్రతి పైసా కార్మికులకు చెందాలని పలు సంక్షేమ కార్యక్రమాలను పెడు తున్నాం. కాబట్టి, దయ ఉంచి దీనిని గౌరవ సభ్యులు ఆమోదించవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు : (మైకు లేకుండా) అధ్యక్షా, కేవలం రికార్డులలో చూపించడానికే ఈ అమెండ్‌మెంట్సు కానీ, దానిమీద చర్చించి, కన్విన్స్ చేసినా కానీ, ఉపయోగం లేకుండా పోతోంది.

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు ః (పట్టభద్రుల నియోజక వర్గం – శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) అధ్యక్షా, గౌరవ మంత్రిగారు మంత్రిగా బాధ్యతలు తీసుకున్న దగ్గర నుంచి కూడా కార్మికులలో మార్పులు తీసుకురావడం కోసం, కంపెనీలలో క్రొత్త విధానాలు తీసుకు రావడం కోసం, ఆ కంపెనీలలో అసోసియేట్సు ఉండడం వల్ల, ఆ కంపెనీలు బాగా నడుస్తాయని భావించే వ్యక్తిగా అనేకసార్లు వారు ఇక్కడ మాట్లాడడం జరిగింది. అయితే, ఈ బిల్లు ఉద్దేశాన్ని ప్రధానంగా ఆలోచించినట్లయితే, 20 మంది వర్కర్లు ఉన్నవాళ్ల లైసెన్సు తీసుకోవాలన్నది కరక్టుగా అమలుచేయడంలో పలు ఇబ్బందులు రావడం వలన ఎవరికీ కూడా వారు ఎంతమంది ఉన్నా 20 మంది కానీ, 50 మంది కానీ, వంద మంది కానీ, ఎంతమంది ఉన్నా సరే ఎవరికీ కూడా న్యాయం చేయలేకపోతున్నాం.

మ.01.20

దానివల్ల ఎవరికీ కూడా మంచి జరగడం లేదు కాబట్టి, ఆ 20ని, 50 క్రిందకు మార్చి, పర్‌ఫెక్ట్‌గా 50 మంది నుండి కాంట్రాక్టు కార్మికుల చట్టాన్ని అమలుచేస్తూ, ఆయా పరిశ్రమల్లో పనిచేస్తున్న కార్మికులెవరైతే ఉన్నారో, వారికి సంబంధించినటువంటి ఆర్థికపరమైన ఇబ్బందులు, డెయిలీ వేజెస్, రెగ్యులరైజేషన్ వంటి సదుపాయాలను వారు పనిచేస్తున్న సంస్థల ద్వారా అందించాలనే ముఖ్య ఉద్దేశంతో ఈ బిల్లును సభలో ప్రవేశపెట్టారు. కాబట్టి, ఒక మంచి ఉద్దేశంతో మంత్రి గారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు నెం.8ని, పి.ఆర్.టి. ఫ్రంట్ తరఫున పూర్తిగా సమర్థిస్తున్నాను. అలాగే, ఈ 50 మంది కార్మికులు ఉన్నటువంటి సంస్థలను గుర్తించి, వారంతా తప్పనిసరిగా లైసెన్సులు తీసుకునేటట్లు చేస్తే, ఆ కార్మికులకు అన్ని సదుపాయాలూ అందేటట్లు చూసి, తరువాత సిస్టం మొత్తం రెగ్యులేట్ అయిన తరువాత, అప్పుడు కావాలంటే పునరాలోచించుకుని కార్మికుల సంఖ్యని 50 నుండి తగ్గించుకునే విధంగా ఆలోచిద్దామని సభకు మనవి చేసుకుంటూ, మంత్రి గారిని ఆ రకంగా కృతనిశ్చయంతో ముందుకు వెళ్లాలని కోరుకుంటూ, ప్రభుత్వ పరంగా కార్మికులకు పూర్తి సహకారమందించాలని కోరుకుంటున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః మంత్రి గారూ.. మీరు పెట్టిన ప్రతిపాదన కొద్దిగా ఇబ్బందిగా ఉన్నది గానీ, సభ్యులు శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు గారు సపోర్టు చేయడం మాత్రం ఆశ్చర్యంగా ఉంది సార్.

MR.CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2015 (LA. Bill No.6 of 2015) (As passed by A.P. Legislative Assembly)” be taken into consideration.

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses 2 & 3, Clause-1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

“ There are no amendments to Clauses 2 & 3.”
“That Clauses 2 & 3, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill. “

(PAUSE)

**Clause- 4**:

MR. CHAIRMAN: The question is:

"That there was one non-official amendment given notice of by Sri P.J. Chandrasekhara Rao to Clause-4 to substitute Rs.70 with Rs.75, be taken into consideration."

(PAUSE)

SRI.P.J.CHANDRASEKHARA RAO: Sir, I am pressing for voting.

MR.CHAIRMAN: Mr. Chandrasekhara Rao, you are asking for the Division Bell.

SRI.P.J.CHANDRASEKHARA RAO: Yes Sir.

MR.CHAIRMAN: Okay, there is no problem. Minister Garu the Member is pressing for the Division.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఇది డివిజన్, ఓటింగ్‌కు వెళ్లవలసినంత బిల్లేం కాదు. చాలా చిన్న బిల్లు ఇది. ఒకవేళ లోటుపాట్లేమన్నా ఉంటే, మళ్లీ సవరణలు చేద్దాం. నా ఉద్దేశమేమంటే–కాంట్రాక్టర్లు లైసెన్సులు తీసుకోనందువల్ల, అసలు ఎవరు, ఎక్కడ పని చేస్తున్నారనేది తెలియడం లేదు. వారికి కనీస వేతనాలు అందడం లేదు. దీన్ని ఒక సిస్టమ్యాటిక్ చేసి, ప్రతి ఒక్కరూ లైసెన్స్ తీసుకుని, కనీస వేతనాలు ప్రతి ఒక్కరికీ అమలుచేసే విధంగా చేయాలనే ఉద్దేశంతో ప్రవేశపెట్టిన బిల్లు ఇది. కాబట్టి, దయచేసి సహకరించమని కోరుతున్నాము. తప్పనిసరిగా, ఇందులో ఏవైనా లోటుపాట్లు ఉంటే, మళ్లీ వాటిని సవరించుకుని ముందుకు వెళ్లడానికి ఎప్పుడూ కూడా ఇబ్బంది ఉండదు కాబట్టి, దయచేసి సహకరించమని కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః ఇంకా సహకరించడమేమిటి సార్? నేను బాగా లాగి కొడతాను, మీరు చెంప చూపించండి అని అంటూ, ఇంకా సహకరించమంటారేమిటి? (మైకు లేదు)

శ్రీ బొడ్డు నాగేశ్వరరావుః (పట్టభద్రుల నియోజక వర్గం – కృష్ణా, గుంటూరు) అధ్యక్షా, ఇప్పటికే అమలులో ఉన్న చట్టాన్నే యథాతథంగా కొనసాగించవచ్చు కదా? 20 మంది కార్మికులు పనిచేస్తున్న సంస్థలు ఏవైతే ఉన్నాయో, అక్కడ గుర్తింపు కార్డులిచ్చి, అదే విధానాన్ని కొనసాగించవచ్చు. దాన్ని యాభైకి పెంచాల్సిన అవసరం లేదు. అలా 50కి పెంచినట్లయితే, ఈ 50 లోపు పనిచేసే వాళ్లంతా కూడా పెద్ద ఎత్తున దోపిడీకి గురయ్యేటటువంటి అవకాశముంటుంది. వాళ్ల మీద ప్రభుత్వానికి పట్టు కూడా ఉండదు. కాబట్టి, ఈ 20 అనేది ఏదైతే ఉందో, కనీసం దాన్ని అలాగే ఉంచి, పకడ్బందీగా ఈ చట్టాన్ని అమలుచేసేలా చూడటం మంచిదనేది మా అభిప్రాయం సార్.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడుః అధ్యక్షా, ఎందుకు ఇక్కడ ఇబ్బంది జరుగుతోందన్న విషయంలో దేశవ్యాప్తంగా మేము స్టడీ చేశాము. ఈ విధానం అన్ని రాష్ట్రాల్లోనూ అమలు జరుగుతోంది. ఇదేదో కొత్తగా మన రాష్ట్రంలోనే అమల్లోకి తీసుకువచ్చింది కాదు. దీనివల్ల ఎవరికీ నష్టం జరగడం లేదు. మనం కార్మికుల సంఖ్యకు సంబంధించి తక్కువ లిమిట్ పెట్టడం వల్ల, ఎవరూ రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లేదు. దీనివల్ల కార్మికులకు చాలా నష్టం జరుగుతోంది. కాబట్టి,

కార్మికులు రిజిస్ట్రేషన్ చేయించుకున్న తరువాత వారికి కనీస వేతనాలు గానీ, బెనిఫిట్స్ గానీ చెల్లించడం జరుగుతుందనే మంచి ఉద్దేశంతోనే ఈ బిల్లును తీసుకువచ్చాము. కాబట్టి, దీని ఆమోదానికి సహకరించవలసిందిగా సభ్యుల్ని కోరుతున్నాను.

శ్రీ యండపల్లి శ్రీనివాసులు రెడ్డిః మంత్రి గారూ.. 20 కంటే తక్కువ మంది కార్మికులు ఉన్నా, మీరు రిజిస్ట్రేషన్‌కు అనుమతించవచ్చు కదా? (మైకు లేదు)

శ్రీ కింజరపు అచ్చన్నాయుడుః ఎంత కట్టుదిట్టం చేసినా అది జరగడం లేదు. లిమిట్ కొంచెం పెంచడం వల్ల, మనం కూడా దాని మీద కాన్‌సెన్‌ట్రేట్ చేయగలుగుతాము. మిగతా రాష్ట్రాల్లో కూడా ఆ పద్ధతి అమల్లో ఉంది. ఇది కేవలం మన రాష్ట్రంలో మాత్రమే కాదు.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః సార్, నేను మనవి చేసేదేమంటే – కేంద్ర ప్రభుత్వం, దాని ఆలోచనా విధానం మేరకు వాళ్ల చెప్పుల్లోకి మీరు కాళ్లు పెట్టి నడవాలనుకుంటున్నారు. అది ఓకె. కానీ, ఈ బిల్లును సమర్థించడానికి, మీరు చెబుతున్న సబ్జెక్టుకీ ఏమాత్రం సంబంధం లేదు. నేను మీకు మనవి చేసేదేమంటే – 50 మందికైనా, 20 మందికైనా, 100 మందికైనా కాంట్రాక్టు పెట్టుకోకూడదనేది ఏమీ లేదు. 100 మందికైనా కాంట్రాక్టు తీసుకోవచ్చు. చట్టం ప్రకారం ఒక వర్కర్‌కి ఎంత డబ్బు కట్టాలి, ఎంత రెన్యువల్ చేసుకోవాలనేది రూల్స్‌లో ఉంది. 51 మంది ఉన్నా కాంట్రాక్టు పెట్టకూడదనేది ఏమీ లేదు. ఒక్కొక్క పరిశ్రమలో 5 మంది నుండి గానీ, 10 మంది నుండి గానీ, 100 మంది మొదలుకుని, 1000 మంది దాకా కూడా కాంట్రాక్టు లేబర్ ఉండే పరిస్థితి ఉన్నది. దానికి లైసెన్స్ ఇచ్చే అవకాశముంది. నా పాయింట్ ఏమంటే – మీరు 50 మంది కంటే తక్కువ మంది కార్మికులుంటే లైసెన్స్ అవసరం లేదని అంటున్నారు. మరి కొన్నిచోట్ల ఈ 50 మంది కంటే తక్కువగా ఉన్నటువంటి సందర్భాల్లో, అంటే 49 మంది నుండి ఐదారుగురు వరకు పనిచేసే లక్షలాది కాంట్రాక్టు కార్మికులకు ఈ చట్టం వర్తించకపోవడం వల్ల, మన డిపార్టుమెంటు యొక్క గవర్నెన్స్ దాని మీద ఉండకపోవడం వల్ల వీళ్లంతా వర్క్ ఎక్స్‌ప్లాయిటేషన్‌కు గురయ్యే దారుణమైన పరిస్థితి ఉంటుంది. కాబట్టి, దయచేసి మీరు ఆ పాయింట్‌ని అర్థం చేసుకోండి. మీరేమో ఫ్యాక్టరీల చట్టంలో కూడా దానికొక సవరణ పెట్టారు. దానికి కూడా నేను అమెండ్‌మెంట్ ఇచ్చాను. ఇటు ఫ్యాక్టరీల చట్టం వర్తించక, అటు కాంట్రాక్టు లేబర్ చట్టం వర్తించక, 40, 50 శాతం కంటే తక్కువగా ఉండే కార్మికుల పరిస్థితి ఏమిటి? వాళ్లను ఆల్‌మోస్ట్ స్లేవరీ క్రిందకు నెట్టివేసిన వాళ్లమైపోతాము. మీరు దయచేసి ఈ విషయాన్ని అర్థం చేసుకోండి. ఏదో రాష్ట్రాల్లో చేశారని, మన దగ్గర చేయాల్సిన అవసరం లేదు. At the same time, ఈ చట్టాల వల్ల మాకు ప్రొడక్షన్ రావడం లేదు, మాకు ఇబ్బందులౌతున్నాయి, మాకు ఫలానా నష్టం జరుగుతోందని ఎవ్వరూ రిప్రజెంట్ కూడా చేయడం లేదు. అలాంటప్పుడు, ఎందుకు అనవసరంగా ఇవన్నీ చేయడం?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడుః అధ్యక్షా, నేను రెండు, మూడు సార్లు చెప్పాను. మళ్లీ అదే చెబుతున్నాను. ఈ రోజు ఎవరైతే మనం 5 మంది, 10 మంది అని చట్టంలో పెట్టామో, ఏ ఒక్కరూ కూడా రిజిస్ట్రేషన్ చేయించుకోవడం లేదు. దానివల్ల కార్మికులకు చాలా నష్టం జరుగుతోంది. ఎందుకంటే, చిన్న, చిన్నవి అయ్యేటప్పటికి మనం ఎక్కువ దృష్టి కూడా పెట్టలేకపోతున్నాము. కనీసం ఈ సంఖ్యని 50 వరకు పెట్టుకోగలిగితే, మనం కాన్‌సెన్‌ట్రేట్ చేసి, తప్పనిసరిగా కాంట్రాక్టర్లు లైసెన్సులు తీసుకోవాలి, లైసెన్సులు తీసుకున్న తరువాత బెనిఫిట్స్ అన్నీ కార్మికునికి

అందించాలన్నదే ఈ చట్ట సవరణ లక్ష్యం. దీనివల్ల, కార్మికులకు వేతనాలు కూడా పెరిగే అవకాశం ఉంది. కనీస వేతనం వచ్చే అవకాశం ఉంది. ఇదేదో మన రాష్ట్రంలో, కేంద్రంలో చేయడం మాత్రమే కాదు. ఇండస్ట్రీల్లో కార్మికులకు మంచి జరిగిన రాష్ట్రాలైన రాజస్థాన్, యూపీ, మధ్యప్రదేశ్ లాంటి చోట్ల ఇండస్ట్రియల్ గ్రోత్ బాగా ఉంటోంది, అక్కడి కార్మికుల్లో ఎలాంటి డిస్ప్యూట్స్ లేవు. ఈ రోజున మీరు రాజస్థాన్‌ని చూస్తే, అక్కడ కార్మికుల్లో డిస్ప్యూట్ లేదు, ఇండస్ట్రియల్ గ్రోత్ చాలా వస్తోంది. అటువంటి రాష్ట్రాల్లో కూడా ఇది అమలు చేస్తున్నారు. అందుచేత, దీన్ని కొత్తగా తీసుకురావడం లేదు. దీనివల్ల చిన్న, చిన్న వాళ్లని మనం ఇబ్బందిపెట్టకుండా, కార్మికుడికి న్యాయం చేయడానికి, కనీస వేతనాలను కరెక్టుగా అందించడానికి ఈ చట్టం ఉపయోగపడుతుంది కాబట్టి, దీన్ని తప్పనిసరిగా ఆమోదించాలని సభ్యులను కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖర రావుః అధ్యక్షా, కనీస వేతనాల చట్టం పూర్తిగా వేరు. ఈ నెంబరాఫ్ ఎంప్లాయీస్‌కి, ఈ కాంట్రాక్టు లేబర్ చట్టానికి, కనీస వేతనాల చట్టానికి సంబంధమే లేదు. కనీస వేతనాలకు సంబంధించిన చట్టం మేరకు 50 మంది కార్మికులు ఉంటే ఇంత వేతనం ఉంటుంది, 10 మంది కార్మికులు ఉంటే ఇంత వేతనం ఉంటుంది అని, కనీస వేతనాల చట్టంలో ఎక్కడా లేదు. A regular perennial nature of job ఏదైతే ఉంటుందో, అది కాంట్రాక్టులో ఉండటానికి వీల్లేదు, అది రెగ్యులర్ ఎంప్లాయిమెంట్‌లో ఉండాలని మాత్రమే చట్టంలో ఉంది. ఈ కాంట్రాక్టు లేబర్ చట్టాన్ని తీసుకువచ్చి, పెరినియల్ నేచరాఫ్ ఎంప్లాయిమెంట్‌ని కూడా కాంట్రాక్టులోకి తీసుకువస్తే, ప్రభుత్వాలు పట్టించుకోకుండా, ఎక్స్‌ప్లాయిటేషన్‌కు యజమానులకు అవకాశమిస్తున్నారు. అది 20 మంది కార్మికులు ఉన్నా జరిగిపోతోంది. అందువల్ల, మేము 10కి, 5కి రెడ్యూస్ చేయమని అడుగుతున్నాము. Even in ESI and Provident Fund Act also, దాని అప్లికబిలిటీకి సంబంధించి కేంద్రం మొన్న బడ్జెట్‌లో ఆ 10 సంఖ్యని 5కి, 20 సంఖ్యని 10కి రెడ్యూస్ చేసింది. ప్రావిడెంట్ ఫండ్, ఇఎస్ఐ చట్టంలో కేంద్ర ప్రభుత్వం ప్రపోజ్ చేసింది. దాని ఇంటెన్షన్ గురించి నేను ఎక్కువ మాట్లాడటం లేదు. మీరేమో రాజస్థాన్ గవర్నమెంట్ అమలు చేసిందని అంటున్నారు. అక్కడ గవర్నమెంట్ చేసింది, ఇక్కడ గవర్నమెంట్ చేసిందని మీరంటే ఎలా? రాజస్థాన్ గవర్నమెంట్ చేసిందంటే – they have to fall in line with the NDA Government. కాబట్టి, వాళ్లు అమలు చేస్తున్నారు. లేదూ, మేం కూడా ఎన్డీఏలో భాగస్వాములుగా ఉన్నాం కాబట్టి, దీనికి నష్టం జరిగినాసరే, కార్మికులకు ఏం జరిగినాసరే మేం ఫాలో అవుతామనంటే, altogether it is a political problem. కానీ, మన వర్కర్స్, మన రాష్ట్రం, మన కాంట్రాక్టు లేబర్ అబాలిషన్ చట్టం అమల్లో ఉన్నప్పుడు, దీంట్లో ఉన్నటువంటి మెరిట్స్, డిమెరిట్స్‌ని, మన వర్కింగ్ కండీషన్స్‌ని దృష్టిలో పెట్టుకుని మీరు చట్ట సవరణలు చేయాలి. అంతేతప్ప, తమరు చెప్పినట్లుగా, కనీస వేతనాల చట్టానికి, ఈ కాంట్రాక్టు లేబర్ అబాలిషన్ యాక్టులో ఉన్నటువంటి అమెండ్‌మెంట్‌కి ఏ విధమైన సంబంధం లేదు.

మ.1.30

నేను కోరేదేమంటే, కనీసం ఇప్పుడు ఉన్న విధానాన్నే కొనసాగించే విధంగా చేసి, ప్రభుత్వం  ఇప్పుడు పెట్టే ప్రతిపాదనను విరమించుకుంటే చాలా సంతోషం. వర్కింగ్ క్లాస్ వారు కూడా సంతోషపడతారు. This is the Government, which stand for the cause of the people and workmen అనే మాట నిలిచిపోతుంది. ప్రభుత్వానికున్న బలంతో ఈ బిల్లును ఆమోదింపచేసుకుంటే కార్మికులకు ఒక నెగెటివ్ మెసేజ్ పంపినట్లు అవుతుంది.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు : అధ్యక్షా, కార్మికులకు వ్యతిరేకంగా చట్టాలు చేయవలసిన అవసరం మాకు లేదు. దీనివల్ల ఎటువంటి నష్టం రాదు. ఇదేమీ కొత్త చట్టం కాదని నేను ఒకటికి రెండుసార్లు చెప్పాను. చాలా రాష్ట్రాలలో కొత్త చట్టాలు వచ్చాయి. కానీ, వాటి జోలికి పోలేదు. కొన్ని రాష్ట్రాలలో 55 శాతం మంది కార్మికులు బ్యాలెట్ ద్వారా ఓటు వేస్తే వారు సమ్మెకు వెళ్లడానికి, ఇంకేమైనా కార్యక్రమాలు చేయడానికి వీలుంటుంది. కానీ, మన దగ్గర అటువంటి చట్టాలను తీసుకురాలేదు. ఇంకొన్ని రాష్ట్రాలలో కొత్తగా ఏదైనా పరిశ్రమ పెడితే 4,5 సంవత్సరాల వరకూ ఎటువంటి సమ్మెలు, నిరసనలు చేయకూడదని చట్టాలు ఉన్నాయి. కానీ, మన దగ్గర అటువంటివి రాకూడదని ఆ చట్టాలన్నీ తీసేశాము. ఇది కార్మికులకు ఉపయోగపడేది కాబట్టి మేము తీసుకువచ్చాము. కొంతమంది ఆ చట్టాలు పెడితే కొత్తగా పరిశ్రమలు ఎక్కువగా వస్తాయని కూడా మాకు సలహాలు ఇచ్చారు. అయినా సరే, కార్మికులకు వ్యతిరేకంగా ఉండే చట్టాలను ఈ ప్రభుత్వం తీసుకురాదు. అటువంటి చట్టాలను తీసుకురావలసిన అవసరం కూడా లేదు. కార్మికులకు మేలు చేయడానికి, కనీస వేతనాలను అమలు చేయడానికి 10 మందికి, 5 మందికి ఇస్తే ఎవరు లైసెన్సులు తీసుకుంటున్నారో ఎవరు తీసుకోవడం లేదో కూడా తెలియడం లేదు. కనీసం 50 మందికి అని పెట్టుకుంటే ఒక లెక్క ఉంటుంది. తీసుకోని వాళ్లపై యాక్షన్ తీసుకునే అవకాశం ఉంటుంది. 50 మందికి అయితే, కనీస వేతనాలు అందుతున్నాయో లేదో తెలుసుకోవడానికి అవకాశముంటుందని ఈ చట్టాన్ని తీసుకువచ్చాము. దీనిని ఇంత వివాదం చేయవలసిన అవసరం లేదు. ఇంకా ఏమైనా అనుమానాలుంటే చెప్పండి. జి.వో.కూడా ఇస్తాము. దయచేసి ఈ బిల్లును యథాతథంగా ఆమోదించాలని కోరుతున్నాను.

శ్రీ రుద్రరాజు పద్మరాజు : రాష్ట్ర కార్మిక శాఖా మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లు మీద మంత్రిగారు ఉద్దేశాలు, కారణాలు చెప్పినప్పుడు ఇక్కడున్న కొంతమంది గౌరవ సభ్యులు కూడా వారి ఆలోచనలను, అభిప్రాయాలను వ్యక్తం చేశారు. కార్మికుల శ్రేయస్సు దృష్ట్యా వారు తీసుకువచ్చిన బిల్లును ఖచ్చితంగా మనం సమర్థించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉన్నది. మా నుండి మంత్రిగారికి ఒక విజ్ఞప్తి ఏమిటంటే, కార్మికుల శ్రేయస్సుకు ఇబ్బంది కలిగే విధంగా కాకుండా, దీనిని పకడ్బందీగా అమలుచేసే బాధ్యతను మంత్రిగారు వహించాలని కోరుతూ, దీనిపై సభ్యులందరూ అంగీకరించే రీతిలో వెళ్లాలని కోరుతున్నాను.

**<u>L.A.Bill No.6 of 2015</u>**: (Continuation)

MR. CHAIRMAN: The amendment was lost.

**<u>Clause 4:</u>**

Now, Clause (4) was before the House. The question is:
"That Clause 4 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 4 do stand part of the Bill.

**<u>Clauses 5 & 6, Clause 1, Enacting Formula & Long Title:</u>**

"There are no amendments to Clauses 5 & 6, Clause-1 Enacting formula & Long Title.
"That Clauses 5 & 6, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

MR. CHAIRMAN: Now, I request the Minister for Labour and Employment to move the motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2015 (LA. Bill No.6 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Labour Welfare Fund (Amendment) Bill, 2015 (LA. Bill No.6 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**<u>L.A. Bill No.7 of 2015</u>**

MR. CHAIRMAN: Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for introducing the Industrial Disputes (Andhra Pradesh Amedment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amedment) Bill, 2015. (L.A. Bill No.7 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the leave be granted to introduce the Industrial Disputes (Andhra Pradesh Amedment) Bill, 2015. (L.A. Bill No.7 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for taking into consideration of the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Industrial Disputes (Andhra Pradesh Amedment) Bill, 2015. (L.A. Bill No.7 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amedment) Bill, 2015. (L.A. Bill No.7 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

MR. CHAIRMAN: The question is:

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

The motion was carried and the Clauses 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for passing the Industrial Disputes (Andhra Pradesh Amendment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Industrial Disputes (Andhra Pradesh Amedment) Bill, 2015. (L.A. Bill No.7 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Industrial Disputes (Andhra Pradesh Amedment) Bill, 2015. (L.A. Bill No.7 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. Bill No. 8 of 2015**:

MR. CHAIRMAN: Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for introducing the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the leave be granted to introduce the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for taking into consideration of the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015) (As passed by A.P. Legislative Assembly)." be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015) (As passed by A.P. Legislative Assembly)." be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

**Clause 4:**

MR. CHAIRMAN: The question is:

"That there was one non-official amendment given notice of by Sri P.J. Chandrasekhara Rao to Clause-4 for substituting 50 with 10 in Clause-2 before the House.

(PAUSE)

The amendment was lost.

**Clauses 2, Clause 1, Enacting Formula & Long Title:**

"That Clauses 2, Enacting Formula & Long Title do stand part of the Bill. "

(PAUSE)

"That Clause 1, Enacting formula & Long Title do stand part of the Bill.

The motion was carried and the Clauses 1 & 2 Enacting Formula and Long Title were added to the Bill.

Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for passing the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Contract Labour (Regulation and Abolition) (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.8 of 2015) (As passed by A.P. Legislative Assembly)." be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. Bill No. 9 of 2015**.

MR. CHAIRMAN: Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for introducing the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.9 of 2015) (As passed by A.P. Legislative Assembly).

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the leave be granted to introduce the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.9 of 2015) (As passed by A.P. Legislative Assembly).

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

Now, I request Sri Kinjarapu Atchannaidu, Minister for Labour & Employment to move the motion for taking into consideration of the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.9 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 (L.A. Bill No.9 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bill was considered.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు ః సార్, భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అంటే 1948లోనే ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఇంత ముఖ్యమైన ఈ చట్టంలో పరిశ్రమలు, ఉద్యోగుల నిష్పత్తితో పోల్చుకుంటే కనీసం పదవ వంతు కూడా ఉద్యోగులు లేని ఆ రోజుల్లోనే విద్యుత్తుతో పనిచేసే పరిశ్రమలో ఎంతమంది పనిచేయాలి, విద్యుత్తు లేకుండా పనిచేసే కర్మాగారంలో ఎంతమంది పని చేయాలి అని చాలా threadbare గా చర్చించి నిర్ణయం తీసుకోవడం జరిగింది. దేశ వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని రంగాలకు సంబంధించిన కార్మికులు, ఉద్యోగులు, కార్మిక సంఘాలు, మేధావులు, సామాజిక శాస్త్రవేత్తలు ఇప్పుడు దానిని తక్కువచేయాలనే దిశగా కోరుతున్న నేపథ్యంలో, ఇంతకుముందు ఉన్న 10 అనే పదానికి బదులు 20 పెట్టడం సమంజసం కాదు. గతంలో 10 మంది కార్మికులు ఉంటే ఫ్యాక్టరీ అని పిలిచేదానిని ఇప్పుడు 20 మంది ఉంటేనే ఫ్యాక్టరీ అనాలి. 10, 19 మంది ఉన్నా అది పరిశ్రమ కిందకు రాదు. పరిశ్రమల చట్టానికి వర్తించదు అని చెబుతున్నారు. విద్యుత్తు యంత్రాల సహకారం లేకుండా పనిచేసే కర్మాగారంలో ఇంతకుముందు 20 మంది ఉండే సంఖ్యను ఇప్పుడు 40 మందికి పెంచుతున్నారు. నేను మనవి చేసేదేమంటే, కార్మికులు, కష్టజీవులు ఫ్యాక్టరీలలో కార్మికులుగా పనిచేసేవారికి ఆ యజమానులకు ఏ విధంగా లాభం చేకూరుతుందో నాకర్థంకావడం లేదు.

మ.1.40

అధ్యక్షా, ఒక కంపెనీని స్థాపించి దానిలో 39 మంది కార్మికులు పనిచేస్తే అది ఫ్యాక్టరీ క్రిందకు రాదా? ఫ్యాక్టరీల చట్టం క్రింద అనేక రక్షణలున్నాయి. "కంపెనీ ఎలా ఉండాలి, వారికి మంచినీరు ఏర్పాటు ఎలా ఉండాలి, గాలి, వెలుతురు ఏ విధంగా ఉండాలి, సేఫ్టీ ఎలా ఉండాలి, వారాంతపు శెలవులు ఏవిధంగా ఉండాలి", ఇవన్నీ ఫ్యాక్టరీల చట్టం క్రిందకు వస్తాయి. "The Worker is identified, there employee is identified by virtue of the protection of the Law given by the Society." ఈసమాజంలో ఒక వ్యక్తి ఒక కార్మికునిగా, ఒక ఉద్యోగిగా, ఒక కష్టజీవిగా గుర్తింపబడుతున్నాడు. ఈ ప్రపంచంలో ఒక నాగరిక సమాజంలో గుర్తించాలంటే ఎన్ని రక్షణలు ఆ పనిచేసే వ్యక్తికి, సంపదలు సృష్టించే వ్యక్తికి ఉన్నాయనేది ప్రామాణికంగా తీసుకుంటారు. ఇక్కడున్నటువంటి రక్షణలన్నీ తొలగించేటటువంటి కార్యక్రమంలో ఈప్రభుత్వం పోవడమనేది

చాలా దురదృష్టకరం. నేను తమరిద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరేదేమంటే, '20' గా ఉన్న సంఖ్యను '5' కు తగ్గించాలి, '40' గా ఉన్న సంఖ్యను '10' కి తగ్గించాలని నేను సవరణను కోరుతున్నాను. దానిని నేను మూవ్‌చేస్తున్నాను, బలపరస్తున్నాను.

అధ్యక్షా, in the interest of labour, in the interest of the people working at the grass-root level, ఈ చట్టాన్ని ఈమేరకు సవరించవలసిన అవసరముందని గౌరవ మంత్రిగారికి మరియు ప్రభుత్వానికి తమరిద్వారా నేను మనవిచేస్తున్నాను.

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఫ్యాక్టరీలచట్టంలో ఈ చిన్న సవరణ ఎందుకు చేశామంటే, ఇప్పటివరకూ విద్యుత్‌పై ఆధారపడిన పరిశ్రమలు, విద్యుత్ లేకుండా నడుస్తోన్న పరిశ్రమలకు ఒక సంఖ్య ఉంది. దీనివల్ల మనకు చిన్నచిన్న పరిశ్రమలు రావడానికి చాలా ఆటంకం కలుగుతోంది. చిన్న పరిశ్రమలను ఎక్కువగా ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతోనే ఈ సవరణను తేవడం జరిగింది. ఈ సవరణను తేవడం వల్ల కార్మికులకు ఎటువంటి నష్టం ఉండదు. ఇప్పటికే ఒక చట్టం ఉంది. అవసరాలను బట్టి సెక్షన్ '85' క్రింద తక్కువమంది కార్మికులున్నా ఫ్యాక్టరీ అని ప్రకటించే అధికారం రాష్ట్రప్రభుత్వానికి ఉంది కాబట్టి దానికీ, దీనికీ ఎటువంటి సంబంధం లేదు. కార్మికులకు ఎటువంటి నష్టం కూడా జరగదు. చిన్నచిన్న పరిశ్రమలను ప్రోత్సహించాలనే ఉద్దేశ్యంతోనే దీనికి సవరణ చేయడం జరిగింది కాబట్టి సెక్షన్ '85' ను ఉపయోగించి ఎటువంటి నిర్ణయాలనైనా చేయవచ్చు కాబట్టి దీనివల్ల కార్మికునికి ఎటువంటి నష్టం జరగదు కాబట్టి దీనిని as it isగా ఆమోదించవలసిందిగా నేను తమరిద్వారా కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

"the non-official amendment moved by Sri P.J. Chandrasekhar Rao to Clause (2), to substitute the word 'twenty' with the word 'five' in sub-clause (i) to clause (m) of section 2 of Factories Act, 1948 be taken into consideration."

(PAUSE)

The amendment was lost.

The question is that

"the non-official amendment moved by Sri P.J. Chandrasekhar Rao to Clause (2), to substitute the word 'forty' with the word 'ten' in sub-clause (ii) to clause (m) of section 2 of Factories Act, 1948 be taken into consideration."

(PAUSE)

The amendment was lost.

**Clause 2:**

Now, Clause (2) is before the House. The question is:

"That Clause 2 do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses 2 do stand part of this Bill.

**Clauses 3 to 5, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

"That Clauses 3 to 5, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 3 to 5, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

I now request the Minister for Labour to move the Motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 be passed"

MR. CHAIRMAN: The question is:

"That the Factories (Andhra Pradesh Amendment) Bill, 2015 be passed"

(PAUSE)

The motion was carried and the bill was passed.

L.A.BILL NO.1 OF 2015:

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, on behalf of Minister for Municipal Administration & Urban Development, I beg to move:

"That the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2015 be taken into consideration"

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, ఇది చాలా చిన్న బిల్లు. ఏదైతే రెగ్యులరైజేషన్ స్కీము ఉందో, అది 2008వ సంవత్సరంలో వచ్చింది. తేది. 15.12.2007 వరకూ జరిగిన అనధికారిక కట్టడాలను ఈ స్కీము ద్వారా రెగ్యులరైజ్ చేయడం జరిగింది. ప్రస్తుతం తేది. 31.12.2014 వరకూ జరిగిన అనధికారిక కట్టడాలను రెగ్యులరైజ్ చేయడం కొరకు ఈ బి.పి.ఎస్. స్కీమును తెచ్చుటకు ఈ చట్టాన్ని సవరిస్తూ తీసుకువచ్చాము. ఇది చాలా ఉపయోగకరమని అందరూ ఎదురుచూస్తున్నారు. దీనిలో ఎటువంటి వివాదం లేదు. ఈ బిల్లుకు సహకరించాలని తమరిద్వారా సభ్యులను కోరుతున్నాను.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2015 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the bill was considered.

**Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

"That Clauses 2 to 4, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2 to 4, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Now, I request the Minister to move the Motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2015 be passed."

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Municipalities, the Andhra Pradesh Urban Areas (Development) and the Andhra Pradesh Capital Region Development Authority (Amendment) Bill, 2015 be passed."

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

<u>L.A.BILL NO.2 OF 2015</u>:

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, on behalf of Minister for Municipal Administration & Urban Development, I beg to move:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015 be taken into consideration."

రెండవ బిల్లు, మునిసిపాలిటీలలో నిధులు ఖర్చు పెట్టే అవకాశం ఇంతవరకూ రూ. 10 వేలు నుంచి రూ. 20 వేలు ఉండేది, రూ. 20 వేలు నుంచి రూ. 30 వేలు ఉండేది. ఎందుకంటే, ఈరోజు మనం స్వచ్ఛభారత్ కార్యక్రమం తీసుకున్నాము. కాబట్టి, మనం రూ. 10 వేలు నుంచి రూ. 20 వేలు ఖర్చుచేయడానికి ఒక అవకాశం ఇచ్చాము. రూ. 20 వేలు కంటే ఎక్కువ ఖర్చు చేయాలంటే మునిసిపల్ కమీషనరు, మునిసిపల్ ఛైర్మన్‌గారు, ఇద్దరు లేదా ముగ్గురు వార్డు మెంబర్లతో కలిసి ఒక కమిటీని నియమించి వారంతా కలిసి నిర్ణయం తీసుకునే అవకాశం కల్పించే చిన్న సవరణ చేశాము కాబట్టి ఈ రెండూ ప్రజలకు ఉపయోగపడే సవరణలు కాబట్టి ఏకగ్రీవంగా ఈ బిల్లులు ఆమోదం పొందడానికి సహకరించాలని తమరిద్వారా నేను సభ్యులను కోరుతున్నాను.

శ్రీ పి.జె.చంద్రశేఖరరావు: అధ్యక్షా, దీనికి ఎగ్జిక్యూటివ్ ఆర్డరు సరిపోదా? ఇంత చిన్న విషయాలకు చట్ట సవరణ చేయవలసిన అవసరమున్నదా?

శ్రీ కింజరపు అచ్చన్నాయుడు: అధ్యక్షా, సవరణ చేయవలసిన అవసరముంది. వారు సలహా ఇచ్చారు కాబట్టి ఇకమీదట చూద్దాము. అలా చేసి ఉంటే, ఎందుకు అలా చేశారు చట్టం చేయకుండా అని వారే అడుగుతారు.

MR. CHAIRMAN: The question is:

"That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015 be taken into consideration."

(PAUSE)

The motion was carried and the bill was considered.

**Clauses 2, Clause 1, Enacting Formula & Long Title:**

The question is:

“That Clauses 2, Clause 1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clause 2, Clause 1, Enacting Formula and Long Title were added to the Bill.

Now, I request the Minister to move the Motion for passing the Bill.

SRI KINJARAPU ATCHANNAIDU: Chairman Sir, I beg to move:

“That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015 be passed.”

MR. CHAIRMAN: The question is:

“That the Andhra Pradesh Municipalities (Amendment) Bill, 2015 be passed.”

(PAUSE)

The Motion was carried and the Bill was passed.

Now, Lunch Break and the House will again meet at 3 p.m. Print and electronic Media People are also requested to take part in the Lunch along with the Members and Ministers.

(Then the House adjourned at 1.52 p.m. to meet again at 3 p.m.)

---

మ.**3.30**

**AFTER LUNCH BREAK, THE HOUSE RE-ASSEMBLED AT 3.30 P.M.**
**(THE HON’BLE CHAIRMAN IS IN THE CHAIR)**

* * *

మిస్టర్ ఛైర్మన్ : రెండు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి, అవి పాస్ అయిన తరువాత ఖాయిలా పడిన పరిశ్రమల మీద లఘు చర్చను కొనసాగిద్దాము. ముందు బిల్లులు చర్చిద్దామా?

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, రెండూ “లా” డిపార్టుమెంటుకు సంబంధించిన బిల్లులు సార్, ముఖ్యమంత్రి గారికి సంబంధించిన బిల్లు, వారి బదులు నేను చెప్పాలి. ఇది చాలా చిన్న బిల్లు, సివిల్‌కోర్టు యొక్క పెక్యునరీ జ్యూరిస్‌డిక్షన్, జిల్లా కోర్టు యొక్క పెక్యునరీ జ్యూరిస్‌డిక్షన్ పెంచడానికి చేశాము. గౌరవ సభ్యులను బిల్ పాస్ చేయాలని కోరుతున్నాము.

**L.A. BILL NO.2 OF 2015**

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS) (DEPUTISED ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015.”

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the leave be granted to introduce the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS) (DEPUTISED ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015, be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses- 2 & 3, Clause-1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses-2 & 3, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses-2 & 3, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS) (DEPUTISED ON BEHALF OF THE HON'BLE CHIEF MINISTER): Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015, be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Civil Courts (Amendment) Bill, 2015, be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**L.A. BILL NO.4 OF 2015**

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move that:

"That the leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2015."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the leave be granted to introduce the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2015."

(PAUSE)

The Motion was adopted and the Bill was introduced.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move that:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2015, be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

**Clauses- 2 & 3, Clause-1, Enacting Formula & Long Title:**

MR. CHAIRMAN: The question is:

"That Clauses-2 & 3, Clause-1, Enacting Formula & Long Title do stand part of the Bill."

(PAUSE)

The motion was carried and the Clauses-2 & 3, Clause-1, Enacting Formula and Long Title were added to the Bill.

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): Chairman Sir, I beg to move that:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2015, be passed."

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Value Added Tax (Amendment) Bill, 2015, be passed."

(PAUSE)

The motion was carried and the Bill was passed.

మిస్టర్ ఛైర్మన్ : ఖాయిలా పడ్డ పరిశ్రమల మీద చర్చకు రిప్లై ఇచ్చిన తరువాత క్లారిఫై చేసుకోండి.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇప్పటికే చాలా సమయం అయింది, దేనిమీదైనా సరే క్లారిఫికేషన్ ఇస్తాము, ఇంతకు ముందు శ్రీ బి. చెంగల్ రాయుడు గారు అడిగారు. బైరటీస్ మీద ఇదే సభలో సమాధానం చెప్పాను.

శ్రీ. బి. చెంగల్ రాయుడు : ఖాయిలా పడ్డ పరిశ్రమల మీద మాట్లాడాలి సార్. సిక్ ఇండస్ట్రీస్ మీద చర్చ జరగాల్సిందే. I will not be convinced. Don't try to convince me. సిక్ ఇండస్ట్రీస్ వలన జనం నాశనమైపోతున్నారు. I want to speak. సార్, ఈ సభలో

సమస్యలను పరిష్కారం చేయకపోతే మా గోడు ఎవరికి చెప్పుకోవాలి? This is the Supreme House. Let us discuss on this. Let us debate on this subject.

మిస్టర్ ఛైర్మన్ : బి. చెంగల్‌రాయుడు గారు.. మీరు మాట్లాడండి. మాట్లాడడానికి ఎవ్వరూ అభ్యంతరం చెప్పలేదు. There are two options for you to consider the issue. ముందు ఖాయిలా పడ్డ పరిశ్రమల మీద మాట్లాడి తరువాత ద్రవ్యవినిమయ బిల్లు మీద మాట్లాడుదామన్నా సరే, లేదా ఒకటే సారి మాట్లాడిన తరువాత లఘు చర్చ కొనసాగిద్దాము. నేనేం చెబుతున్నానంటే.. everybody is there for discussion and nobody is discouraging you to discuss on the Sick Industries. అభిప్రాయం చెప్పకముందే నిర్ణయాలు తీసుకుంటే ఎలా?

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, బి. చెంగల్ రాయుడు గారు ముఖ్యమంత్రిగారితో మాట్లాడేటప్పుడు కోపంగా ఉన్నప్పుడు anger will come out, not speech అన్నారు కదా. ఇప్పుడు బి. చెంగల్ రాయుడు గారు కూడా కోపంలో ఉన్నారు.

SRI B. CHANGAL RAYUDU: Sir, sometimes anger will only solve some of the problems. That is more important. Sri Pandit Jawaharlal Nehru was a very cool minded man and he solved several problems. That is why this is the major problem prevailing in the State.

మిస్టర్ ఛైర్మన్ : ఎవరైనా అడ్డు చెబితే కోపం రావాలి, ఇవన్నీ మాట్లాడాలి కానీ, ఎవ్వరూ ఏమీ అనకుండా మాట్లాడడం వల్ల ఎవరికీ లాభం ఉండదు.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు కూడా బాగా అప్రీషియేట్ చేశారు.

మిస్టర్ ఛైర్మన్ : మీరు ఎక్కువగా మాట్లాడితే సబ్జెక్ట్ పోతుంది, అధికంగా మాట్లాడితే అలసట వస్తుంది. అలసట వచ్చినప్పుడు కోపం వస్తుంది. కోపం వచ్చినప్పుడు గుణం దూరమైపోతుంది. ఇవన్నీ అర్థం చేసుకోవాలి. అన్నింటికంటే ముఖ్యంగా చిన్నగా మాట్లాడినప్పుడు సమస్యకు పరిష్కారం దొరుకుతుంది. "నిదానమే ప్రధానము".

శ్రీ బి. చెంగల్ రాయుడు : అధ్యక్షా, ఖాయిలా పడ్డ పరిశ్రమల మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

ఖాయిలాలకు తాయిలాలు, ఖాయిలాలకు తాయిలాలు
అందుకోండి అర్హులారా, అందుకోండి అర్హులారా
రారు ఒక్కరు ఆరు నుండి రెండువేల ఆరు నుండి
రారు ఒక్కరు ఆరు నుండి రెండువేల ఆరు నుండి
మారినా ప్రభుత్వం మారవే మార్గదర్శకాలు
మూతపడ్డ పరిశ్రమా, తెరవలేని ప్రభుత్వమా,
పెట్టుబడులు పందిరెక్కె, పొట్టకూటికి పారిపోయే
పెట్టుబడులు యాత్రలు, విదేశీ యాత్రలు

రాకపోయే రూపాయి కూడా, దానికోసం ఎదురు చూపులు
పాలకుల పాలసీలు, మూతపడ్డ పరిశ్రమలు

అధ్యక్షా, దీనిలో గూడార్థం ఉంది. ఇది నా కవిత్వం కాదు, ఖాయిలా పడ్డ పరిశ్రమల గురించి ఒక వ్యక్తిని అడిగితే చెప్పిన విషయాలు. అధ్యక్షా, ఈ రాష్ట్రంలో గతంలో నేను ఒక ప్రశ్న వేశాను, అదే ప్రశ్న మా ఎల్ఓపీ గారు కూడా అడిగారు, ఎన్ని పరిశ్రమలు మూతపడ్డాయని అడిగితే మన ఆర్థికశాఖ మంత్రి గారు ఒక్క పరిశ్రమ కూడా మూతపడలేదని సమాధానం ఇచ్చారు. నేను నిన్న నెట్ ఓపెన్ చేసి చూస్తే దాదాపు 30వేల చిన్న, పెద్ద పరిశ్రమలు మూతపడి ఉన్నాయి.

మ.3.40

కొత్తగా పరిశ్రమలు పెట్టడానికి ఎవరూ ముందుకు రావడం లేదు. కారణమేమిటంటే.. ఈ దేశంలోని వారుకానీ, విదేశీయులు కానీ ఇక్కడ ఉన్న పరిస్థితులు ఏమిటి? ఇక్కడ ఇప్పటికే ఉన్న పరిశ్రమల పరిస్థితి ఏమిటి? అనేటువంటి వాటి గురించి ఆలోచనలు చేస్తారు. ఒక చిన్న ఉదాహరణ చెబుతాను. నేను ఒక ఐఎఎస్ ఆఫీస్ దగ్గర ఉంటే నగరి నుంచి అక్కడికి ఒక పారిశ్రామికవేత్త వచ్చాడు. సార్, మా పరిశ్రమను ఇక్కడి నుంచి తంజావూరుకు మార్చుకోవడానికి పర్మిషన్ కావాలని అడగడానికి వచ్చాను. అదేమి పెద్ద ప్రాబ్లమ్ కాదు. ఎందుకు మారుస్తున్నారని నేను అడిగాను. వారు ఉన్న కష్టాలన్నీ చెప్పుకుంటూ వచ్చి, తంజావూరులో ఫలానా సౌకర్యాలు ఉన్నాయి, ఇక్కడ ఇలాంటి సౌకర్యాలు లేవు. ఏ ప్రభుత్వం మారినా, ఏప్రభుత్వం అధికారంలోకి వచ్చినా అక్కడ పరిశ్రమల జోలికి ఎవరూ రారు. తమిళనాడు పరిశ్రమలకు సేఫ్ జోన్‌గా ఉంది. మూడు పార్టీలకు సమానంగా చందాలివ్వడం నేను చేసిన పొరపాటని ఆయన అన్నారు. వాళ్లకెందుకిచ్చారని నా మీద కక్ష కట్టారు. ఇలాంటి పరిస్థితుల్లో ఇక్కడ మేము తట్టుకోలేము, అందుకే ఇక్కడ నుంచి వెళ్లిపోతున్నాను, దానిలో 400 మంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇంతకు ముందు సభ్యులు చంద్రశేఖర్‌గారు మాట్లాడినట్లు పశ్చిమ బెంగాల్‌లోని కలకత్తాకు జూట్‌మిల్లు వెళ్లిపోయింది, ఇక్కడి జూట్‌మిల్లు మూత పడిపోయింది. కాటన్ మిల్లు తమిళనాడుకు వెళ్లిపోయింది. జిన్నీ మిల్లు తమిళనాడుకు వెళ్లిపోయింది. ఆగ్రోబేస్‌డ్ పరిశ్రమ తమిళనాడుకు వెళ్లిపోయింది. ఇక మీద పరిశ్రమలన్నీ మూత పడేకొద్దీ, కార్మికులకు కడుపు కోతలు తప్పడం లేదు. దీనికి బలమైన కారణాలు ప్రభుత్వ పరంగా ఆలోచించి చేయాలి. స్వయాన ఆర్థికమంత్రిగారే ఉన్నారు కాబట్టి, కొన్ని విషయాలు వారి దృష్టికి తీసుకువస్తున్నాము. సార్, వైజాగ్‌లో ఉన్న ఉక్కు పరిశ్రమ తరువాత, బాక్సైట్ పరిశ్రమ పెద్దది. సుమారు రూ. 5,500 కోట్ల పెట్టుబడితో నేషనల్ అల్యూమినియం కంపెనీ (NALCO) ముందుకు వచ్చింది. దానితో ఒప్పందం కూడా కుదిరింది. జిందాల్ ఆంధ్రకు వచ్చింది ఇంతవరకు గ్రాము బాక్సైటు కూడా ఇవ్వలేదు. ఆ మూడు కంపెనీలు పనిని ప్రారంభిస్తే 20 వేల మందికి ఉద్యోగాలు ప్రత్యక్షంగా వస్తాయి. తరువాత పరోక్షంగా కూడా డౌన్ స్ట్రీమ్ ప్రాజెక్టులు వస్తాయి. కారులో గేర్ బాక్స్‌కు కావలసినవి అల్యూమినియంతో తయారు చేస్తారు. ప్రభుత్వం మారినంత మాత్రాన పాలసీలు మారిపోతాయా? ప్రభుత్వం ఇచ్చిన ఒప్పందాలు ఏమవుతాయి? కొత్తగా వచ్చిన ప్రభుత్వం గతంలో చేసుకున్న ఒప్పందాలు కాన్సిల్ చేస్తుందా? ఎంతమందికి బ్రతుకు తెరువు కావాల్సి వస్తుంది. ఆ బ్రతుకు తెరువును మీరు ఏమి చేయాలనుకుంటున్నారు? ఆ ప్రభుత్వంలో ఉన్న పాలసీ మా ప్రభుత్వానికి నచ్చలేదని జీవోలను రద్దు చేసుకుంటూ పోతారా? ఇది ఎంతవరకు మంచిదని నేను

అడుగుతున్నాను. ఈ ప్రభుత్వంలో ఇలాంటి పద్ధతే పెట్టుకుంటూ పోతుంటే పాత ప్రభుత్వం చేసిందని, ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వం చేసిందని పాత ప్రభుత్వం వచ్చే ప్రభుత్వము రద్దు చేసుకుంటూ పోతే, పరిశ్రమలు ఎలా అభివృద్ధి చెందుతాయి? కార్మికులకు భోజనం ఎలా దొరుకుతుంది. ప్రభుత్వం వారు ఆదాయం వస్తుందని ఊహించుకోవచ్చు. దీనికి సరైన ఉదాహరణ మేము స్వయాన పడుతున్న బాధ బెరైటీలు. సార్, ఇంతమోసము ఎక్కడా లేదు. ఫోర్ ట్వెంటీ (420)లుగా తయారవుతున్నారు. let me use this word. 18 నెలలు క్రితం డబ్బు కట్టించుకుని, ప్రజల దగ్గర డబ్బు తీసుకుని, ఒప్పందం చేసుకుని, డెలివరీ ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి, సుమారు 174 పల్వరైజింగ్ మిల్లులను మూత పెట్టిన ఘనత ఈ ప్రభుత్వానికి ఉంది. ముప్పై వేలమంది కార్మికులు రోడ్డున పడ్డారు. ఈ ప్రభుత్వం వచ్చిన దగ్గర నుంచి దీని గురించి ఈ సభలో నేను మాట్లాడుతున్నాను. ఆఖరుకు పోడియం వద్ద కూర్చుంటే, నేను న్యాయం చేస్తానని సంబంధిత మంత్రిగారు చెప్పారు. అధికారులు కొంత గ్రాంట్ చేద్దామని ఎక్సర్‌సైజ్ చేశారు. ఈ రోజు వరకు కూడా ఏమి చేయలేదు. ఆఖరుకు మేము ఇతర దేశాల నుంచి పాకిస్థాన్ నుంచి బెరైటీస్‌ను తెచ్చుకుని మేము మా మిల్లులను ఆడించుకోవలసి వస్తుంది. విచిత్రమేమిటంటే.. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ వారు టెండర్లు పిలిచారు. Nobody quoted the tender. ఒకేసారి వాళ్లు ఎనిమిది వేల రూపాయలు పెట్టుబడి పెడితే 4.20 మెటీరియల్ స్పెసిఫిక్ గ్రాంట్‌కి, 4.30 మెటీరియల్ రూ.6,200 లకు పాకిస్థాన్‌లో దొరుకుతుందని, అక్కడ నుంచి తెచ్చుకుంటున్నాము. మొత్తం భారతదేశంలో ఉండే బెరైటీస్‌లో 28 శాతం ఇక్కడ ఉంటే, ప్రపంచంలో ఉన్న 72 శాతం ఉన్నది. అది తెచ్చుకోరా? పాకిస్థాన్, చైనా, టర్కీ, వియత్నాం నుంచి ఇంపోర్ట్ చేసుకునే పరిస్థితి ఏర్పడుతుంది. ఇక్కడ బెరైటీ ఓర్ పెట్టుకొని, బెరైటీస్ పల్వరైజింగ్ మిల్లులు పెట్టుకుని పొరుగుదేశాలైన పాకిస్థాన్ నుంచి పదివేల మెట్రిక్ టన్నుల 4.30 మెటీరియల్ **రూ.6,200** లకు FOB తీసుకుంటే, ఇక్కడ మాత్రం రూ. 7,500 లకు 4.30మెటీరియల్ దొరుకుతుంటే 4.30 మెటీరియల్ అంటే స్పెసిఫిక్ గ్రాంట్ ఎక్కువగా ఉన్న మెటీరియల్. మనకు ఇక్కడ 4.30 మెటీరియల్ ఉత్పత్తి, అవుతుంటే మనం మాత్రం దానిని పాకిస్థాన్ నుంచి తెచ్చుకుంటున్నాము. కొంచెం 1శాతం, 2శాతం అటుఇటు ఇక్కడ దొరుకుతుంది. ఇలాంటి పరిస్థితులలో ఈ సభ తప్పనిసరిగా జవాబు ఇవ్వవలసిన పరిస్థితి ఉంది. 2000 సంవత్సరంలో శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఒక పాలసీ తెచ్చారు. ఒక నిపుణుల కమిటీ వేశారు. ఈ బెరైటీలను ఏవిధంగా సద్వినియోగం చేయాలి, పరిశ్రమలకు ఎంత ఇవ్వాలి, ఎంత ఎగుమతి చేయాలనే దాని గురించి పరిశీలించాలి. ఆ ప్రభుత్వం అధికారం నుంచి తొలగిపోయిన తరువాత 2004లో 40శాతం పరిశ్రమలకు, మిగిలిన 60 శాతం ఎగుమతులకని ఒక జీవో వచ్చింది. ఒప్పందం కుదుర్చుకున్నారు. అప్పుడు 30 పల్వరైజింగ్ మిల్లులు ఉన్నాయి. 2004లో ఈ పాలసీ వచ్చిన తరువాత 200 పల్వరైజింగ్ మిల్లులు వచ్చాయి. పెద్ద పల్వరైజింగ్ మిల్లులో ఒక్క షిఫ్టుకు 60 మంది, చిన్న పల్వరైజింగ్ మిల్లుకు 30 మంది పని చేయడానికి కావాలి. ఈ విధంగా పనిచేస్తుంటే బ్రేకింగ్ మోడ్, లోడర్స్, ట్రాన్స్‌పోర్టర్స్, పౌడర్ లోడింగ్, బ్యాగ్ మాన్యుఫాక్చరింగ్, ట్రక్కు రిపేర్లు ముచ్చటగా కోడూరు చుట్టుపక్కల వుంటే, అక్కడ పనిచేసేవారు కలకత్తా నుంచి కొందరు, అనంతపురం నుంచి కొందరు, కర్నూలు నుంచి కొందరు, కోడూరు చుట్టుపక్కల వాళ్లు అందరూ కలిసి ప్రత్యక్షంగా 30 వేల మంది కార్మికులకు, పరోక్షంగా 20 వేల మంది కార్మికులకు, మొత్తంగా 50 వేల మంది కార్మికులకు పొట్టకూటికి లేకుండా పోయింది. అన్ని ఊర్లలో లాగా మా దగ్గర కూడా సంక్రాంతి పండుగ బాగా జరుగుతుంది. అక్కడి వారు సంక్రాంతికి బట్టలు, ఉప్పు, పప్పు లాంటి సామాగ్రిని, essential commodities ని కోడూరులోనే కొనుక్కుంటారు. ఈసారి 20

శాతం కూడా మా వ్యాపారం జరుగలేదని అక్కడి అంగడి వాళ్లు చెప్పిన మాట మీకు చెబుతున్నాను. 20 శాతం కూడా వ్యాపారం జరుగలేదంటే, ఈ బెరైటీ ప్రాజెక్టుల్లో ఆధారపడిన కార్మికులందరికీ జీతభత్యాలు లేనటువంటి పరిస్థితి. సగం సగం జీతాలు చెల్లిస్తున్నారు. ఒక పల్వరైజింగ్ మిల్లు కట్టాలంటే రెండు కోట్ల రూపాయలు అవుతుంది. బ్యాంకర్ల దగ్గర నుంచి కోటి రూపాయలు తీసుకుని, మిగిలినవి వారి దగ్గర నుంచే పెట్టుబడులు పెట్టారు. ఒక 15 శాతం ఇల్లు పెట్టుకున్నందుకు మనం సబ్సిడీ ఇచ్చాము. కరెంటు ఛార్జీల్లో , రిజిస్ట్రేషన్‌లో సబ్సిడీ ఇచ్చాము. ఇల్లు కట్టుకుంటే అప్పిస్తారు, ఇల్లు తాకట్టు పెట్టుకుంటే సబ్సిడీ ఇస్తారు, కానీ రాయి ఇవ్వరు, డబ్బు కట్టించుకుంటారు. 18 నెలల క్రితం సుమారు 175 కోట్ల రూపాయలు డబ్బు కట్టించుకున్నారు, మీ దగ్గరే ఉందది, మేము రాయి ఇచ్చే వరకు ఎవరూ ఇంక డబ్బు కట్టవద్దని చెబుతారు, మళ్లీ మాకు లెటర్లు పంపిస్తారు. పంపిన లెటర్లు మా వాళ్లకు అందాయి, రాయి మాత్రం ఇవ్వలేదు. ముఖ్యమంత్రిగారిని కలిసి చెప్పాము, మైనింగ్ మంత్రిని కలిశాము, ఎపి యం.డిసి ని నేను స్వయంగా కలిసి చెప్పాను, ప్రిన్సిపల్ సెక్రటరీగారిని కలిసి చెప్పాము, తిరగడం తప్ప ఫలితం లేకుండా పోయింది. ఎపిఎండిసీ ఎం.డీ గాని ప్రిన్సిపల్ సెక్రటరీ గాని దీనిమీద కొంత ఎక్సర్‌సైజ్ చేశారు. వాళ్లకు డబ్బు కడితే, వడ్డీలేకుండా చేస్తామని చెప్పారు. వినే నాథుడే లేడు. ఈ విధంగా మనం పరిశ్రమలు మూసేసుకుంటూ వెళితే, ఇతర దేశాలనుంచి ఇక్కడకు ఓర్ దిగుమతి చేసుకుంటుంటే, పరిశ్రమలు మూతపడిపోతుంటే, మనకు కొత్తగాపరిశ్రమలు ఏమి వస్తాయి? ప్రత్యేక విమానాల్లో విదేశాలకు వెళ్లి, డబ్బుల్ని తెస్తామంటే ఎవరు నమ్ముతారు. ఇవన్నీ నమ్మరాని మాటలు. దీనిమీద ఈ సభలోనే తప్పనిసరిగా ఒక ప్రకటన రావలసి ఉంది.

మ.3.50

ఏ రోజు నుంచి మీరు డబ్బు కట్టించుకున్నారో, మీరు ఏ విధంగా అగ్రిమెంట్ అయ్యారో ఆ Constitutional validity ని నేను ప్రశ్నిస్తున్నాను. మీరు వ్యాపారం చేసుకోవడానికి కాదు. ప్రైవేటువాళ్ల దగ్గర మైనింగ్‌లు ఉన్నాయి. కొన్ని రాజకీయ కారణాల వలన మైన్స్ అన్ని జాతీయము చేసి A.P. Mineral Development Corporation కు అప్పజెపితే, ఈ కార్పొరేషన్ వల్ల స్థానికులకు వచ్చిన లాభం ఏమిటి సార్? మీరు ఎత్తుతున్న దుమ్ము మేము తిని బ్రతకాలా, మీరు తోలుతున్న పొగను మేము తిని బ్రతకాలా ఇది అన్యాయం. మీరు న్యాయం చేయలేని పరిస్థితిలో denationalize చేసి మళ్లీ వాళ్లకు అప్పజెప్పండి. లక్షణంగా మావాళ్లు బ్రతుకుతారు, మీరు బ్రతకలేరు, మమ్మల్ని బ్రతకనివ్వరు. అంతమంది కార్మికుల గోడు కొట్టుకున్నటువంటి ఈ ప్రభుత్వానికి వారి యొక్క శాపనార్థాలు తగులుతాయని నేను తెలియజేసుకుంటున్నాను.

శ్రీమతి పమిడి శమంతకమణిః (శాసనసభ నియోజక వర్గం) ఆ శాపాలు ఏమి మాకు తగలవు.

శ్రీ బి.చెంగల్ రాయుడు ః మీకు శాపాలు తగలవు, శాపనార్థాలు తగలవు. మీరు కన్నులు ఉండి గ్రుడ్డివారు, చెవులు ఉండి చెవిటివాళ్లు, గొంతు ఉండి మూగవారు మీకు ఏమి వినపడుతుంది. వారి ఆర్తనాదాలు మీకు ఏమి వినబడుతాయి. ఈ శాసనసభ ఈ చట్టసభలు ఉన్నవి దేనికి? ఎవరి కోసం? ఇక్కడే పరిష్కారం దొరకకపోతే ఇంకెక్కడ పరిష్కారం దొరుకుతుంది. దానికి కన్నా రాష్ట్రపతి పాలన తెచ్చి రాష్ట్రపతి గారే ముఖ్యమంత్రిని ఎన్నుకునే చట్టం ఉంటే

బాగుంటుంది కదా. మీరు కాబినెట్‌కు whole and sole responsible for distribution of assets as per the commitment of the Government Orders సార్ మన Constitutional validity లో ఉన్నటువంటి ప్రశ్నను కూడా నేను ప్రశ్నించవలసి వస్తున్నది. ఎందుకంటే ఇంతమంది కార్మికులు కడుపు కొట్టుకొని తిరుగుతూ ఉంటే మీకు ఎంత వరకు ఆనందంగా ఉన్నది? నీరో చక్రవర్తి మాదిరిగా ప్రభుత్వం పట్టించుకునే పరిస్థితిలో లేదు. తరువాత sand based industries కేరళలో అగ్రస్థానంలో ఉన్నది. దీనిని అటామిక్ ఎనర్జీకి ఉపయోగిస్తారు. దానిని ఫిల్టర్ చేస్తే 4.8% వస్తున్నదని వాళ్లు చెప్పారు. శ్రీకాకుళం తీసుకువస్తే 3.2 ఉంది. రెండు ఇండస్ట్రీస్ కూడా వచ్చాయి. తమిళనాడు 4.1కు వచ్చింది. ఎ.పిలో ఇంతకుముందే మీకు చెప్పాను మనకు sea sand based industries మరిన్నీ వస్తాయనుకుంటే ప్రభుత్వపరమైనటువంటి ఆంక్షల వల్ల sea sand based industries రాలేకపోతున్నాయి. Agro-based industries తమిళనాడు ప్రథమస్థానం ఉంది. ప్రతి ఒక్క ఇండస్ట్రీస్ తమిళనాడు నుంచి వస్తున్నది. ఇక్కడ పండిన బొప్పాయిలోని పాలను, ఆకులను తమిళనాడుకు తీసుకువెళ్లి కెమికల్‌ను తయారుచేస్తున్నారు. అడవిలో దొరుకుతున్నటువంటి ఆకును సేకరించి అక్కడ ఇండస్ట్రీస్‌కు ఉపయోగిస్తున్నారు. కొబ్బరిపంట మనకు పెద్దది. కొబ్బరి పీచు ఇండస్ట్రీ అక్కడ బాగా విస్తరించి ఉన్నది. కాటన్ మనము కావలసినంత పండిస్తాము. సమైక్య రాష్ట్రం ఉన్నప్పుడు కాటన్ ఉత్పత్తిలో ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో ఉన్నది. ఇప్పుడు కాటన్ ఇండస్ట్రీ అంతా తమిళనాడులో ఎస్టాబ్లిష్ అయిపోయినది. దీనికి ఒక కమిటి వేయండి. ఈ sick industries ని బాగుపరచడానికి ఏదైనా ఒక హౌస్ కమిటిని ఏర్పాటు చేసి 90 రోజుల లోపు రిపోర్టు ఇచ్చే విధంగా అవసరమైతే మన ఆర్థిక మంత్రిగారిని ఆ కమిటికీ అధ్యక్షులుగా పెట్టండి. బెరైటీస్ మీద న్యాయం చేయమని అడుగుతున్నాము. ఇప్పుడికిప్పుడే ఇక్కడ ఒక ప్రకటన చేయాలి. 18 నెలలు క్రితం ఏ రేటుకు అయితే డబ్బు కట్టించుకున్నారో ఆ రేటుకే మేటీరియల్ సప్లై చేయవలసినటువంటి బాధ్యత ప్రభుత్వానికి ఉంది. అందువలన మంత్రిగారు తప్పకుండా దీనిపైన స్టేట్‌మెంట్ ఇస్తారని నేను అనుకుంటున్నాను. తరువాత Agro-based industries. మనది వ్యవసాయానికి సంబంధించినటువంటి రాష్ట్రం. నేను పిటిషన్ కమిటిలో ఉన్నప్పుడు 40 శాతం రైస్ మిల్లులను మూసేశాము అని వాళ్లు ఆర్జీలు తీసుకొని వచ్చారు. మనము ఒకటి, రెండూ ఆర్డర్లు ఇస్తే దీనిని బేస్ చేసుకొని మిగతావాళ్లు వచ్చేశారు. వాళ్లు అంతా రావడం వలన కోర్టులో పెండింగ్ పడిపోయినది. 40 శాతం రైస్ మిల్లులను మూసేశారు. కానీ తమిళనాడులో ఉన్నటువంటి రైస్‌మిల్లులు సూపర్ క్వాలిటీ రైస్‌ను ఉత్పత్తి చేస్తున్నాయి. ఎందుకంటే మనం దానిని ప్రోత్సహించలేకపోతున్నాము. సార్, నేను ఎక్కవగా మైనింగ్ గురించే మాట్లాడే పరిస్థితి ఉన్నది. మెటల్ ఓరియంటెడ్ ఇండస్ట్రీసీ తమిళనాడు, కర్ణాటక వాళ్లు ఆంధ్రప్రదేశ్‌కు వచ్చి ఇక్కడ ఉన్నటువంటి వాటిని తరలించుకుపోతున్నారు. దాని మీద పర్యవేక్షణ లేదు. ఇసుక మీద మహా పర్యవేక్షణ ఉన్నది. మీరు ఇసుక రేటు పెంచారు. మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. గవర్నమెంటు ఇబ్బందులలో ఉంది, బ్రిటీష్ వాళ్లు కనిపెట్టలేని పన్నును మేము కనిపెట్టాము, మేము ఇసుక పన్ను వేశాము కాబట్టి ఏరులోనే ట్రాక్టర్‌కు రెండు వేల రూపాయలు అని చెప్పి ప్రభుత్వాన్ని వసూలు చేయమనండి. గతంలో మాఫియా ఇసుక దొంగతనం చేసింది కాబట్టి మేము ఇప్పుడు పన్ను వేశామంటారు. గవర్నమెంటు మీదగ్గర ఉంది మాఫియాను మీరు పట్టుకోండి. ఇంతకు ముందు ఎంత తక్కువ ధరకు ఇసుకను ఇచ్చారో ఇప్పుడు కూడా అదే ధరకు ఇవ్వండి. మిమ్మల్నీ ఎవరూ తప్పుపట్టరు. ఇతర రాష్ట్రాలకు కావాలంటే ఒక ట్రక్కును లక్ష రూపాయలకు అమ్ముకోండి. ఏరులోని ఇసుకను తీసుకొని చేనులో తోలుకోవడానికి మీకు పన్ను కట్టాలా? ఇది ఎక్కడి న్యాయం? దీనిని న్యాయం అంటారా? నిన్న ముఖ్యమంత్రి గారు ఒక

స్టేట్‌మెంట్ ఇచ్చారు రూ.5,రూ.6 వేల కోట్లు బ్యాంకులకు పోయి మనకు ఇసుకలో ఇంత లాభం వస్తున్నది ఈ లాభాన్ని మీకు తీరుస్తాము. డ్వాక్రా మహిళలకు రుణాలను దీని ద్వారా తీరుస్తామని బ్యాంకులలో కుదువ పెట్టి ఇసుక పాలసీని కొదువ పెట్టి ఇసుక ద్వారా డబ్బును తీసుకొని వచ్చి మీకు తీరుస్తామని చెబుతున్నారు. ఇసుక పన్నును వసూలు చేసినది డ్వాక్రా మహిళలకు, రైతు సాధికారితగ్రూపులకు కట్టడానికి అని మీరు స్పష్టంగా చెప్పవచ్చుకదా. గతంలో మాఫియా మోసం చేసింది కాబట్టి మాఫియా మింగేసింది కాబట్టి మేము ఇసుక పన్ను వేశాము అని ఇసుకను దోచుకునే ప్రయత్నం చేస్తారా మీరు. బీదలకు అందకుండా చేస్తారా? ఒంటెద్దు బండి పెట్టుకొని ఇసుకను తోలుకొనే వారు మీకు కప్పం కట్టుకోలేకపోతున్నారు. నెల్లూరు జిల్లాలో 17వందల ఎడ్లబండ్లు, తిరుపతిలో 12 వందల ఎడ్లబండ్లు, తాడిపత్రిలో 12 వందల ఎడ్లబండ్లు ఈ ఎడ్లబండ్లకు ఇసుకను తీసుకొని పోయే పరిస్థితి కూడా లేదు. ఇది ఎంత వరకు న్యాయం? బీదలు తెచ్చుకునే ఇసుక ఏరులో ఉండే ఇసుకను తీసుకొని రావడానికి కూడా ఇంత పన్నును విధించడం మీకు న్యాయమేనా? ఇది బీదప్రజానీకానికి ఉపయోగపడే విధంగా రాష్ట్రంలో ఇసుకను తీసుకొని రావడానికి అంక్షలను తీసివేసి వాళ్లకు న్యాయం చేయండి. మీరు ఇతరు రాష్ట్రాలకు అమ్ముకుంటే అమ్ముకోండి. మాకు ఎలాంటి ఇబ్బంది లేదు.

సా. 4.00

అధ్యక్షా, నేను పదిమందికి ఉపయోగపడే అంశమే చెపుతున్నాను కానీ, అంతకన్నా వేరేదేమి లేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మిత్రపక్షంగా ఉన్న ప్రభుత్వం మనది. మన్నవరానికి సుమారు రూ.6,000కోట్లతో ఒక పరిశ్రమ వచ్చింది. గతంలో దానికి పునాదిరాయి వేశారు. అది ఒక దశకు వచ్చింది. ఇప్పటివరకూ సుమారు రూ.200కోట్లు ఖర్చుపెట్టారు. అప్పుడు సుమారు 2000 మందికి ఉద్యోగాలు అంటే, ఇప్పుడు కనీసం200 మందికి కూడా ఉద్యోగాలు వచ్చే అవకాశం లేదు. మీరు మీ ఫ్రెండ్లీ పార్టీని కేంద్రంలో పెట్టుకుని, సుమారు రూ.6,800కోట్లను తెప్పించి, మన్నవరం ప్రాజెక్టును పూర్తిచేయవలసిందిగా తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గతంలోని ప్రభుత్వాలు పరిశ్రమలన్నింటిని అమ్మేసి వేలం వేశారు. ఇప్పుడు కూడా అదే దారిలో పరిశ్రమలన్నీ అమ్మాలని చూస్తున్నారు. మీరు ఇప్పుడు అమ్ముకోవచ్చేమో కానీ, భావి తరాలకు అది నష్టం జరగబోతోంది. ఏ ఊరికి వెళ్ళినా, చక్కెర పరిశ్రమలు మూతపడుతున్నాయి. మా ప్రభుత్వ హయాములో చక్కెర పరిశ్రమలను తెరిపించే ప్రయత్నం చేశాము. అప్పటికీ, 3, 4 సంవత్సరముల వరకు నడిపే ప్రయత్నం చేశాము కానీ, అవి తిరిగి అప్పులలోకి వచ్చేశాయి. ఇది ఎన్ని రోజులని ఆ ప్రశ్న కూడా వస్తుంది. దీనిని గురించి నిన్న ఒక మిత్రుడితో మాటల సందర్భంలో మాట్లాడుతుంటే, ఈ చక్కెర పరిశ్రమలను రైతులకు అప్పచెపితే ఎలా ఉంటుందని అన్నారు. ఈ రోజున చెఱకు విలువ మొలాసిస్‌లో 10 శాతం కూడా లేదు. మొలాసిస్‌ను తగ్గించి ఇష్టం వచ్చి నట్లు అమ్మేస్తున్నారు. చెఱకుకు నష్టం వచ్చిందని ప్రభుత్వం అంటోంది. ఇతర రాష్ట్రాల నుంచి, ఇతర దేశాల నుంచి కూడా మనం మందులను తెచ్చుకుంటున్నాం. ఇవన్నీ ఆలోచిస్తే, నేను ఏదో మాట్లాడితే, ప్రతిపక్షంగా ఉండి మాట్లాడానని మీకు అనిపిస్తుందని అనుకోకుండా, ఈ పరిశ్రమ లన్నింటిని రివైవ్ చేయడానికి గట్టిగా ప్రయత్నం చేయండి. ఎంతమంది కార్మికులున్నా వారికి కూడా లాభం చేకూర్చేలా ప్రయత్నించండి.

శివకాశిలో మందుగుండు సామాను తయారు చేసే ముడిపదార్థం అంతా, బెరైటీసే. ఆ బెరైటీలు కూడా ఆటమిక్ ఎనర్జీకి ఉపయోగించే బరైటీస్‌లోవే. ఆ యూనిట్లు అన్నీ గత 12 మాసాల నుంచి విదేశాల నుంచే బెరైటీస్ రాయిని తెచ్చుకుంటున్నారు. ఇక్కడ ముడిపదార్థాలను పెట్టుకుని, ఇతర దేశాల నుంచి తెచ్చుకోవలసిన పరిస్థితి ఏర్పడిందంటే, ఇక్కడ ఏదో లోపం ఏర్పడిందనే పరిస్థితి తమ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ బెరైటీస్ ప్రైవేటు వారి నుంచి రాష్ట్రప్రభుత్వానికి జాతీయం చేయబడింది కాబట్టి, ఇవి ప్రభుత్వం చేతులలో ఉంది. ఆ రాయి పెత్తనం మీ చేతులలో ఉంది కాబట్టి, తప్పనిసరిగా పాత ధరలకే బెరైటీస్ రాయి ఇచ్చే ప్రయత్నం చేయాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

**L.A. BILL Nos. 10 & 11 OF 2015**

MR. CHAIRMAN: Now, I request Sri Yanamala Ramakrishnudu, Minister for Finance to move the motion for introducing the Andhra Pradesh Appropriation Bills, 2015.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I beg to move:

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2015 (L.A. Bill No.10 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

AND

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 (L.A. Bill No.11 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation Bill, 2015 (L.A. Bill No.10 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

AND

"That the leave be granted to introduce the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 (L.A. Bill No.11 of 2015) (As passed by A.P. Legislative Assembly)."

(PAUSE)

The Motion was adopted and the Bills were introduced.

Now, I request Sri Yanamala Ramakrishnudu, Minister for Finance to move the motion for taking into consideration of the Andhra Pradesh Appropriation Bills, 2015.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 (L.A. Bill No.10 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

AND

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 (L.A. Bill No.11 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

MR. CHAIRMAN: Motion moved. Now, the question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 (L.A. Bill No.10 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

AND

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 (L.A. Bill No.11 of 2015) (As passed by A.P. Legislative Assembly)" be taken into consideration.

(PAUSE)

The Motion was adopted and the Bills were considered.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, గత 20 రోజులకు పైగా జరుగుతున్న ఈ సభలో, చాలామంది సభ్యులు గవర్నరుగారి ప్రసంగం పైన, బడ్జెటు పైన మాట్లాడడం జరిగింది. ఈ రోజువరకు నేను గవర్నరుగారి ప్రసంగంపైన, బడ్జెటుపైన మాట్లాడడం జరగలేదు. ఈరోజున ద్రవ్య వినిమయ బిల్లుకు సంబంధించి మాట్లాడాలనే ఉద్దేశంతోనే ఆగాను. నాకు ఈ అవకాశం ఇచ్చి నందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

నేను ఇక్కడ బహుశా ఈ సమావేశంలో ఇది నా చివరి ప్రసంగం. ఈరోజుతో, ఈ సభనుంచి నేను వెడుతున్నాను. మళ్ళీ తిరిగి ఈ సభలోకి వస్తాననే ఆశ నాకు ఉంది. అలా రావాలనే బలంగా కోరుకుంటున్నాను. ఈ సభలో నా పట్ల మీరందరూ అభిమానం చూపించినందుకు మీ అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను ఎవరినైనా నొప్పించి ఉంటే మన్నించమని కోరుతు న్నాను. నాకు అందరిపట్ల ప్రేమ, అభిమానం ఉంది. ఈ ఆరు సంవత్సరములుగా సభలో మాట్లా డడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు శ్రీ ఎన్. చంద్రబాబునాయుడుగారికి, మా ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారికి, గౌరవ సభ్యులందరికీ పేరు పేరునా ధన్యవాదాలు తెలియజేస్తు న్నాను. గౌరవ ఛైర్మన్‌గారు కూడా నన్ను ఒక బిడ్డలాగా చూశారు. ప్రత్యేకించి మీకు ధన్యవాదాలు. అలాగే డెప్యూటీ ఛైర్మన్‌గారు నన్ను అక్కా, అక్కా అని పిలిచేవారు. ఏవో చిన్న చిన్న మనస్పర్థలతో నేను ఏదన్నా పరుషంగా మాట్లాడినా కూడా, వారిని అన్యథా భావించవద్దని, ఒక అక్కగానే నేను మందలించాననో, లేకపోతే, కోపడ్డానని అనుకోమని కోరుతున్నాను.

ప్రతిపక్షనాయకులు శ్రీ బి. చెంగల్ రాయుడు, శ్రీ పి.జె. చంద్రశేఖర్, శ్రీ సి. రామచంద్రయ్య గారు వీరిమీద నేను గట్టిగానే ఎదుర్కొనేదానిని. ఎదుర్కోక తప్పదు, ఎదుర్కోవాలి. ఎందుకంటే, మేము మొన్నటి వరకు అధికారంలో లేము కనుక, అధికారంలో వాళ్ళు ఉన్నప్పుడు మేము వాస్తవాలే మాట్లాడాము తప్ప, అవాస్తవాలు ఎప్పుడూ మాట్లాడలేదని భావిస్తూ, నా ఈ ఉపన్యాసాన్ని మొదలుపెడుతున్నాను.

ఈ రోజు అధ్యక్షా, ఎంత వద్దు అనుకున్నా, ఎంత కాదనుకున్నా, ఎందుకో నా మనసులో ఈ రాష్ట్రం విడిపోవడం అనేది వెంటాడుతూనే ఉంది. ఇంతకుముకుందే సోదరి శ్రీమతి పమిడి శమంత కమణితో కలిసి మేము తెలంగాణ శాసన మండలికి వెళ్ళడం జరిగింది. వారు ఎంతో గౌరవించి, ఆప్యాయంగా అక్కడకి తీసుకువెళ్ళారు. వాళ్ళ సభ్యులు వచ్చినప్పుడు మీరు కూడా ఇలాగే గౌర వించి, వారిని కూర్చోపెట్టి, చేయాలని కోరుతున్నాను. ఈరోజు అక్కడ ఛైర్మన్‌గారు మా ఇద్దరికీ స్వాగతం పలికి, సోదరీమణులు వచ్చారంటే, ఆ సభ్యులందరూ మాకు చేతులు ఊపి, నమ స్కారం పెట్టి ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేసి, అభినందనలు తెలియజేశారు.

మిస్టర్ ఛైర్మన్ ః శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ గారికి కూడా ఈ రోజే ఆఖరు. Last day for him from Telangana Council.

(గౌరవ సభ్యులు శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ గారు విజటర్స్ గ్యాలరీలోనుండి అందరికీ నమస్కరించారు.)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అవును అధ్యక్షా. ఇక్కడ నుంచి వెళ్ళిన వాళ్ళు తెలంగాణ రాష్ట్రంలో ఉన్నారు, తెలుగుదేశం పార్టీ నుంచి మారి అక్కడకు వెళ్ళిన వాళ్ళు ఉన్నారు. అందరూ కూడా అప్యాయంగా మమ్మల్ని పలకరించారు. ఎందుకంటున్నానంటే, అధ్యక్షా, ఎందుకు విడిపోయాము అనేది నాకు తెలియదు కానీ, ఎంత బాధ అంటే, నేను మరణించేంతవరకూ ఈ బాధ ఉంటుంది. నేను సరిపెట్టుకోలేకపోతున్నాను. దానికి కారణం ఏమిటంటే, అన్యాయంగా విడగొట్టపడ్డామనేటటువంటి భావన నన్ను వెంటాడుతోంది. మనం విడిపోలేదు. ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం విడిపోలేదు కానీ, విడగొట్టపడ్డాము. ఆ విడిగొట్టపడ్డ రాష్ట్రం ఏ విధంగా విడగొట్టపడ్డామంటే, చాలా అన్యాయంగా విడగొట్టపడ్డాము. వారు ఆప్యాయంగా పలకరించవచ్చు, మేము ఆప్యాయంగా పలకరించవచ్చు. ఒకరికొకరం తెలుగువారిగా, కలిసున్నవారంగా మాట్లాడుకోవచ్చును కానీ, విడగొట్టబడిన తీరుకి, ఆంధ్రప్రదేశ్‌కి చాలా దెబ్బతగిలింది. తెలుగుతల్లి బిడ్డలుగా, తెలుగు రాష్ట్రంలో ఈ రోజున వేరు వేరుగా ప్రక్క ప్రక్కన సభలు పెట్టుకోవడం. ఈరోజు మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు కూడా నాకు బాధ కలిగించిన విషయం ఏమిటంటే – ఒక చెక్క అడ్డం పెట్టుకుని ప్రక్క ప్రక్కన అంటే చెక్కకి ఒక వైపు తెలంగాణ వారు భోజనం చేయడం, మరొక ప్రక్కన మేము భోజనం చేయడమనేది చాలా బాధనిపించింది.

(సభలో కన్నీరు పెట్టుకున్నారు)

ఆ బాధను దిగమింగుకోవడం కోసమే మేము ఇద్దరం వెళ్ళి వాళ్ళని పలకరించి, వారి మధ్యన కూర్చుని వచ్చాము. వారందరూ కూడా అదే భావాన్ని వ్యక్తం చేశారు.

మరొక అంశం ఏమిటంటే, వారికి కొంత సంతోషం, బలం కూడా ఉంది. ఆర్థికంగా వారికి చాలా బావుంది. ఎందుకంటే, ఉమ్మడిగా అభివృద్ధి చేసినటువంటి ఈ ప్రదేశాన్ని అంతా కూడా మనం వారికి అప్పచెప్పడం కొండంత బలం. ఇక్కడ మనకు ఏమీ అప్పచెప్పకుండా, రాజధాని ఎక్కడో చెప్పకుండా, అనేకమంది రాజధాని గురించి మాట్లాడారు. భూసేకరణ గురించి, మన మూతపడ్డ పరిశ్రమల గురించి, ఆర్థికపరమైన అంశాలపై కూడా అనేకమంది అనేక రకాలుగా మాట్లాడారు. మనకు అనేక ఇబ్బందులు ఉన్నప్పటికీ కూడా అర్థంచేసుకోకుండా మాట్లాడారు. సహకరిద్దామనే భావన లేకుండా ఇక్కడ మాట్లాడారు కాబట్టే నేను కూడా ఇక్కడ చెప్పాల్సి వస్తోంది.

అధ్యక్షా, ఇద్దరు అన్నదమ్ములు ఉన్నప్పుడు ఒక అన్నకి అంతా అప్పచెప్పేసి, తమ్ముడికి ఏమీ లేకుండా పోతే, ఆ తమ్ముడు ఏ ఇంట్లో ఉండాలి? అతను ఆర్థికంగా ఎలా బలపడాలి? అక్కడ మళ్ళీ ఎలా గృహాన్ని నిర్మించుకుని అతను జీవనం ఎలా సాగించాలి అనేదే తలబద్దలుకొట్టు కుంటున్నారు. దానికి కనీసం 4, 5 సంవత్సరాలు లేక ఒక్కొక్కసారి 10 సంవత్సరాల సమయం కూడా పడుతుంది. అటువంటిది ఉమ్మడి రాష్ట్రంలో 10 సంవత్సరములు ఉండవచ్చు అని వాళ్ళు చెప్పినప్పటికీ, ఇంక ఆ తేడా కనిపించనప్పటికీ, కేవలం ఒక ఏ.సి. కార్యాలయాల్లోనో, ఏ.సి. ఉన్న ఈ

ప్రాంగణం లోనో, లేక ఈ శాసనమండలిలోనో, ఈ శాసనసభలోనో కూర్చుంటున్నప్పటికీ, మనం అక్కడ కూడా ఇటువంటి భవనాలను నిర్మించుకోవలసిన అవసరం ఖచ్చితంగా ఉందని చెప్పి మనవి చేస్తున్నాను. ఎందుకంటే, మనం ఇక్కడ అలవాటుపడ్డాము. దీనికి అలవాటు పడి ఎక్కడ, ఏ చెట్టు క్రిందనో ఉండవచ్చు కానీ, ఆత్మాభిమానంతో వెళ్ళవచ్చు. కానీ, అది మనం చేయలేని పరిస్థితి, అక్కడ కూర్చోలేని పరిస్థితి ఉన్నది. కాబట్టి, అక్కడ ఎన్నో నిర్మాణాలు చేయవలసిన అవసరం ఉంది. గవర్నరుగారి ప్రసంగంపైన, బడ్జెట్ పైన మాట్లాడిన ప్రతిపక్ష సభ్యులు ఈ ప్రభుత్వం 7 మాసాల క్రితం వచ్చిందని, అందులో ఒక మాసం గెలుపు, ఆ తరువాత ప్రమాణ స్వీకారం చేయడం, ఆ తరువాత రాజధాని ఎక్కడ, ఏమిటని అనుకోవడం, వీటితో కొంతకాలం గడిచిపోయిందని అన్నారు. ఈ రోజున అంతా కలిసి కార్యక్రమంలోకి దిగి సుమారు 4, 5 మాసాలు కూడా గడవలేదు. ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, 8, 9 మాసాలు అయినప్పటికీ కూడా మనం కార్యాలయాలను ముఖ్యంగా సెక్రటేరియట్‌ను ఇక్కడ, అక్కడ అని విభజించడం, లేక్‌వ్యూ గెస్ట్ హౌస్ నుంచి సెక్ర టేరియట్‌కి వెళ్ళడం, మనకున్న పరిస్థితి ఏమిటి? ఈలోపల బడ్జెట్ సమావేశాలు రావడం, వీటికి సంబంధించిన మనకున్న బడ్జెట్ ఏమిటి? కేంద్రప్రభుత్వ సహకారం ఎంత? మనకున్నటువంటి వనరులు ఎంత? వీటిని ఎలా సమకూర్చాలనేదాని మీద ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి, కేబినెటు గాని, సలహాదారులు కానీ, సూచనలు చేసేవారు కానీ, నిష్ణాతులైన, శిక్షణ పొందినటువంటి వారు కానీ, అందరూ కలిసి ఆలోచన చేయడానికి కొంతకాలం పడుతుంది. పట్టిన తరువాత, మనం ఈ రోజు ప్రవేశపెట్టిన బడ్జెట్ చూస్తే, ఆశాజనంగానే ఉంది. ఒక ప్రక్కన దీనిని ఎలా అధిగమించాలనే బాధ కూడా ఉంది. అలా అన్నప్పుడు వినోదం చూడడం కాకుండా, విమర్శించడానికే ప్రాధాన్యం కాకుండా, మనం కష్టకాలంలో విడగొట్టపడ్డాము, ఎవరి ద్వారా విడగొట్టపడ్డాము, ఎవరు విభేదించా రు? ఆ విధంగా వారు ఏమయ్యారు? అన్యాయంగా, అక్రమంగా విభజించి, ఏ విధంగా మట్టిక రిచారు అనేది అందరికీ తెలుసు. కానీ, అవన్నీ తెలిసి కూడా మళ్ళీ మళ్ళీ మీరు ఇంక ఏం చేస్తారు, ఎప్పుడు చేస్తారు? రేపు చేస్తారా, ఈ విధమైనటువంటి ప్రశ్నలు వేస్తున్నారు. మీరు ఏ రకంగా చేస్తారు? ఆదాయం తీసుకువచ్చేందుకు మీరు ఏం సూచనలు చేస్తున్నారు? ఈ రకంగా ఆదాయం రావడానికి తగిన సూచనలు చేద్దాము. కేంద్రంతో సఖ్యతగా ఉండండి. కేంద్రంతో అడ గండి అనడం వేరు. కేంద్రంతో పోట్లాడండి, మీరు ఇంకా వాళ్ళతో ఎందుకు ఉన్నారు, ఇంకా తెగ తెంపులు చేసుకోకపోయారా అనడం ఒక ప్రక్కన చేస్తున్నారు.

ప. 04.10

మీరు ఒకపక్క కేంద్రంతో బాగుండండి అనంటారు. ఢిల్లీ నడివీధుల్లో ఆంధ్రుల ఆత్మాభిమానం మీరు తాకట్టు పెడుతున్నారని కొందరంటారు. ముఖ్యమంత్రి గారు ఇన్నిసార్లు స్పెషల్ ఫ్లైట్స్‌లో ఎందుకు వెళుతున్నారంటారు. ముఖ్యమంత్రి గారు వెళ్లకుండా ఏం చేస్తున్నారని ఇంకొందరు అంటారు. వీళ్ల మాటల్లో దేనికీ పొంతనలేదు. అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు కేంద్రం వద్దకు వెళుతూనే ఉన్నారు, మనకేం కావాలో అడుగుతూనే ఉన్నారు. మంత్రులు వెళుతున్నారు, ఏమేం కావాలో చెబుతున్నారు. కేంద్రం వాళ్లు కూడా కొంత వరకు సహాయం చేస్తామని అంటున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో ప్రతిపక్షాలు ఆలోచించాల్సిన ఒక్క విషయం ఏమిటంటే – ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి, తమ కాళ్లమీద తాము నిలబడే పరిస్థితి ఇంకా రాలేదు. ఎందుకంటే, ఈ రోజున మనం ఇంకా ఆలోచనలోనే ఉన్నాము. ఆలోచనలోనే కాదు. ఏ విధంగా మనం అనుకున్న దాన్ని ఆచరణలో పెట్టాలన్న సంకటంలో ఉన్నాము. ఆ ప్రయత్నంలో భాగంగానే ఈ బడ్జెట్‌ని ప్రవేశపెట్టడం జరిగింది. అయితే, మన ఆలోచనల్ని ఆచరణలో పెట్టాలనుకున్న తరుణంలో,

అధికారంలోకి వచ్చీ రాగానే రాష్ట్రంలో హుద్-హుద్ తుఫాను వచ్చి దెబ్బ కొట్టింది. అంటే, ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌ని విభజించి, రాష్ట్రాన్ని ముక్కలు చేసి మనల్ని అన్యాయంగా విడగొట్టి చావు దెబ్బకొడితే, విభజన తరువాత హుద్-హుద్ తుఫాను వచ్చి మనల్ని దెబ్బ మీద దెబ్బ కొట్టింది.

అధ్యక్షా, 5 తెలంగాణా జిల్లాలతో కూడిన ఆంధ్రప్రదేశ్ రాజధాని గ్రేటర్ హైదరాబాదులో ఫ్లైఓవర్ బ్రిడ్జీలు మొదలుకుని, ఎయిర్ పోర్టులు, హైటెక్ సిటీ లాంటి ఐటీ హబ్బులు గానీ, ఇంకా అనేక రకాల పరిశ్రమల వరకు ఏనాడో ఉన్నటువంటివన్నీ చంద్రబాబు నాయుడు గారే అభివృద్ధి చేశాడా! అని మన చెంగన్న గారు లేస్తారు. అందుకనే, నేను ముందుగానే చెబుతున్నాను. ఏనాడో ఉన్నటువంటి బీహెచ్‌ఇఎల్ గానీ, ఇసిఐఎల్ గానీ, డీఆర్‌డీఎల్ గానీ, ఆ తరువాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చాక ఏర్పాటు చేసినటువంటి ఐటీ హబ్స్, హైటెక్ సిటీ గానీ, ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు గానీ, ఔటర్ రింగు రోడ్డు గానీ 5 తెలంగాణా జిల్లాలతో కూడిన ఉమ్మడి రాష్ట్రంలోనే అభివృద్ధి చెందాయనేది అందరికీ తెలిసిన విషయమే. ఆ 5 జిల్లాలు గ్రేటర్ హైదరాబాదులో కలిశాయనేది అందరికీ తెలిసిన విషయమే. ఇక్కడ హైదరాబాదు కార్పోరేషన్‌లో ఎన్నో మున్సిపాలిటీలు కలిశాయనేదీ అందరికీ తెలిసిన విషయమే. ఈ మున్సిపాలిటీలన్నీ కలవడానికి, ఈ హైదరాబాదు నగరం అభివృద్ధి చెందడానికి దాదాపుగా 80 శాతం చంద్రబాబు నాయుడు గారి కృషే కారణం. ఈ హైదరాబాదు నగర అభివృద్ధిలో తెలుగుదేశం పార్టీ కృషి ఎంతో ఉందని మరోసారి మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, 9 సంవత్సరాల పాటు రాష్ట్ర ముఖ్యమంత్రిగా పరిపాలన చేసి, దేశవిదేశాల నుండి పెట్టుబడులు ఆకర్షించి, హైదరాబాదుకు అంతర్జాతీయ ఖ్యాతి గడించడంలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వానికి ఎంత పేరుందో మనకందరికీ తెలుసు. ఇప్పుడు వాళ్లు (ప్రతిపక్షాలు) అనొచ్చు. ఆయన పార్టీ కూడా ఎన్నికల్లో ఓడిపోలేదా! అని. అధ్యక్షా, అలా అంటే కాంగ్రెస్ పార్టీ కూడా ఓడిపోయింది. శ్రీమతి ఇందిరాగాంధీ గారు గానీ, శ్రీ రాజీవ్‌గాంధీ గారు గానీ, శ్రీ పీవీ నర్సింహారావు గారు గానీ, శ్రీమతి సోనియాగాంధీ గారు గానీ ఓటమిని చవి చూసినవాళ్లే. అలాగే, ఇక్కడ ఎన్టీ రామారావు గారు ఒక్కసారి ఓడిపోయారు. అధికారంలో ఉండగా, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రెండు సార్లు ఓడిపోవడం జరిగింది. అయితే, అధ్యక్షా, ఇక్కడ గెలుపు-ఓటముల సమస్య కాదు. రాజకీయాలన్నాక గెలుస్తూ, ఓడుతూ ఉంటారు. అలాంటి పరిస్థితుల నుండి పుంజుకుని మళ్లీ ఇవాళ శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా అధికారంలోకి వచ్చారు. అలాంటి సందర్భంలో వారిపైన ప్రతిపక్షాల వారు ఎన్ని అభాండాలు వేశారు! ఆయన కూడా రాష్ట్ర విభజనకు కారణమన్నారు. ఈ విభజనలో వారు కూడా భాగమన్నారు. అయితే, ఎన్ని మాటలన్నా, ఎవరేం చెప్పినా ఆంధ్రప్రదేశ్‌లోని 13 జిల్లాల ప్రజానీకం మాత్రం కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించి, కమ్యూనిస్టు పార్టీకి గానీ, కాంగ్రెస్ పార్టీకి గానీ ఒక్క సీటు కూడా దక్కకుండా, ప్రజలంతా తెలుగుదేశం పక్షాన నిలబడి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి పట్టం కట్టారు. మరి వాళ్లంతా దేనికి పట్టం కట్టారు! ఆయనకున్న సిన్సియారిటీ, సీనియారిటీని చూసి పట్టం కట్టారు. ముఖ్యమంత్రిగా హైదరాబాదును ఏ విధంగానైతే వారు అభివృద్ధిపరిచారో, అదేవిధంగా 13 జిల్లాల ఆంధ్రప్రదేశ్‌లో ప్రపంచస్థాయి రాజధాని నిర్మాణాన్ని ఆయన మాత్రమే చేయగలడని, ఆయనైతేనే దేశవిదేశాల సహకారాన్ని తీసుకోగలడని, ఆయనైతేనే ఇతర రాష్ట్రాల నుండి పరిశ్రమలను రాష్ట్రానికి తీసుకురాగలరనే ప్రగాఢమైన విశ్వాసంతో ఆంధ్రప్రదేశ్ ప్రజలు

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గార్ని ముఖ్యమంత్రిగా మళ్లీ అధికారంలోకి తీసుకు రావడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఆ విధంగా అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి వారు. అలాంటి వ్యక్తి, అధికారంలోకి వచ్చాక ఏమనుకుంటారో చెప్పండి? సహజంగా ఏమనుకుంటారు? ఎవ్వరూ మకిలి తగిలించుకోవాలని అనుకోరు. తనని విమర్శించాలని కోరుకోరు. 9 సంవత్సరాల పాటు అపోజిషన్ లీడర్‌గా ఉన్నారాయన. అధికారంలో లేనప్పుడు కూడా ఆయన ఇంట్లోనే కూర్చుని ఉండాలను కోలేదు. పార్టీ ఆఫీసుకు తాళాలు వేసుకోలేదు. బాబ్లీ ప్రాజెక్టు విషయంలో తెలంగాణా ప్రజల కోసం వారం రోజుల పాటు మహారాష్ట్రలో ఉండి, అవమానాలు దిగమింగి, లాఠీ దెబ్బలు తిని జైలుకు వెళ్లి వచ్చినటువంటి వ్యక్తి ఆయన. అదే తెలంగాణా ప్రజానీకం కోసం శ్రీరాంసాగర్ ప్రాజెక్టు దగ్గర అన్నం కూడా తినకుండా నిరాహారదీక్ష చేశారు. తెలంగాణా ప్రజానీకం కోసం, రైతాంగం కోసం న్యూ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో 6 రోజుల పాటు నిరాహారదీక్ష చేశారు. తెలంగాణా ప్రజానీకం కోసం ఢిల్లీలో నిరాహారదీక్ష చేశారు. అలాగే, ఆంధ్రప్రదేశ్‌లో రాయలసీమ హక్కుల కోసం ఆయన పోరాడారు. బస్సు యాత్రలు చేశారు. మీ కోసం యాత్రలు చేశారు. పాదయాత్రలు చేశారు. కఠోర దీక్షతో, బహుదూరపు బాటసారిగా పాదయాత్ర చేస్తున్నప్పుడు, ఆడవాళ్లే కాదు, వృద్ధులే కాదు, అపోజిషన్ లీడర్లు కూడా ఆయన కాళ్లు పుళ్లు పడ్డ నాడు కన్నీళ్లు పెట్టుకున్నారు. బహుశా ఈ విషయాన్ని చెంగన్న గారు (శ్రీ బి.చెంగల్ రాయుడు) కూడా ఒప్పుకుంటారనుకుంటాను! ఆనాడు కాళ్లకు పుళ్లు పడ్డా, కాసేపు వేడినీళ్లలో పెట్టుకుని, తిరిగి సాక్సులు వేసుకుని మళ్లీ నడక ప్రారంభించారాయన. ఆనాడు అందరూ అన్నారు. మీరు వయస్సుకు మించి శ్రమపడుతున్నారని అన్నారు. కాదూ.. ఈ పాదయాత్ర ద్వారా ప్రజలందరి కష్టాలు నేను చూడాలి అని అన్నారాయన. ఇందాకే చెంగన్న గారు ఒక కవిత చదివారు. ప్రస్తుతం సమయం లేదు. ఎందుకంటే, చెంగన్న గారు ఇందాక షార్ట్ డిస్కషన్ మీద మాట్లాడటానికి టైం తీసుకున్నారు, అలాగే అప్రాప్రియేషన్ బిల్లు మీద ఇంకొంచెం టైం తీసుకోవాల్సింది. కానీ, అది కుదరలేదు.

అధ్యక్షా, ఇదిగో ఈ పుస్తకం నిండా నేను కవితలు రాశాను. (నన్నపనేని నవరత్నాలు అన్న పుస్తకాన్ని సభలో చూపించారు). ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వంలో, 9 ఏళ్ల పాలనలో పసిబిడ్డలు ఏవిధంగా అమ్మబడ్డారో, అమ్మాయిలు ఏ విధంగా విదేశాలకు అమ్మబడ్డారో, గల్ఫ్ దేశాలకు ఎలా వలస వెళ్లారో, విజయనగరం జిల్లా నుండి ఆదిలాబాద్ జిల్లా వరకు ఎంతోమంది తినడానికి తిండి లేక, కట్టుకోవడానికి గుడ్డ లేక, నిలువ నీడలేక తల్లడిల్లిపోయారో, రక్తాన్ని చెమటగా మార్చే రైతన్నలు ఎంతమంది ఆత్మహత్యలు చేసుకున్నారో వాటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని, ఆ రోజున కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నేను ఈ నన్నపనేని నవరత్నాలు అనే పుస్తకాల్ని రాశాను. ఒకటి కాదు, రెండు కాదు 9 పుస్తకాలు రాశాను. కాబట్టి, నేను కూడా కవితలు చదవగలను. కానీ, అధ్యక్షా, ఒక్క విషయం మీకు మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఒక ఇల్లు కట్టుకుంటామనుకోండి. ఆ ఇంట్లో వంట గది ఎటుండాలనేది చూస్తాము. తరువాత నీటి సంపు ఎటుండాలి, పడక గది ఎటుండాలన్నది కూడా చూస్తాము. డైనింగ్ టేబుల్ ఎక్కడుండాలి, వేపచెట్టు గానీ, రావి చెట్టు గానీ, పూలమొక్కలు ఎటుండాలనేది చూస్తాము. తులసి మొక్కలు ఎక్కడ పెట్టుకోవాలనేది చూస్తాము. ఎందుకంటే, ప్రతి ఇంట్లో కూడా ఏ మతమైనా, ఏ కులమైనా వాస్తు చూసుకుంటారు. అలాంటిది, మీరు రాజధానిని వాస్తు చూసి ఎంపిక చేశారంటారు. నాకైతే వాస్తు కోసం అక్కడ రాజధానిని పెట్టారని అనిపించడం లేదు. ఎందుకంటే, అక్కడ (తుళ్లూరులో) ఉన్నటువంటి సహజ వనరులే అందుకు నిదర్శనం. అయినా,

వాస్తు కోసం అక్కడ రాజధాని పెడితే మాత్రం తప్పేంటి? మనం ఒక ఇల్లు కట్టేటప్పుడు, ఫ్యాక్టరీ నిర్మాణం చేసేటప్పుడు, కొత్తగా ఒక షాపు పెట్టుకోవాలని, బిజినెస్ పెట్టుకోవాలని చూసేటప్పుడు, తప్పనిసరిగా మంచి రోజు, వాస్తు చూస్తున్నప్పుడు, ఆంధ్రప్రదేశ్ ప్రజల సంక్షేమం కోసం, రాజధాని నిర్మాణం కోసం వాస్తును చూడకుండా ఎలా ఉంటారు? వీళ్లు మాట్లాడే మాటలు ఇంట్లో గానీ, బయట గానీ, ఈ సభలో గానీ అందరూ వింటున్నారు. సరే, అదొక అంశం.

అధ్యక్షా, మరొక అంశమేమంటే – రైతాంగం భూముల్ని రాజధాని కోసం ఎందుకు తీసుకున్నారని అడుగుతున్నారు. రైతుల భూముల్నే ఎందుకు తీసుకున్నారు మీరు, బలవంతంగా ఎందుకు తీసుకున్నారని అన్నారు. కోర్టుకు కూడా వెళ్లారు. కోర్టు కూడా ఏమంది? బలవంతంగా భూములు తీసుకోకండి, వాళ్లు ఇస్తే తీసుకోండి అనంది. దానిక్కూడా స్టేట్‌మెంట్లు ఇస్తారు వీళ్లు. చూశారా కోర్టు కూడా ఆదేశాలిచ్చింది అనంటారు. కోర్టు ఇచ్చేదేముంది అధ్యక్షా? మేం కూడా చెప్పాం కదా! ఆర్థిక మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు గారు కూడా చెప్పారే. ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు కూడా చెప్పారే. మంత్రివర్యులు శ్రీ ప్రత్తిపాటి పుల్లారావు గారు కూడా చెప్పారే. నేను కూడా చెప్పాను. తుళ్లూరు ప్రాంతానికి అనేక మంది మంత్రులు వెళ్లినప్పుడు కూడా చెప్పారు. మీకు ఇష్టమైతేనే భూముల తాలూకు డాక్యుమెంట్ల తీసుకురండి, ఇష్టం లేకపోతే ఎవ్వరం కూడా తీసుకోము అని చెప్పాము. అలా ఇష్టపడి భూములు ఇచ్చిన వాళ్లవి మాత్రమే తీసుకున్నాము. ఆ విధంగా వాళ్లంతట వాళ్లు ముందుకొచ్చి, 33,000 ఎకరాల భూములు ప్రభుత్వానికి అప్పగించారు.

ఆ తరువాత, రాజధాని నిర్మాణం కోసం ఇంతెందుకు, ఇన్ని లక్ష ఎకరాలు ఎందుకన్నారు. పదెకరాల్లో చాలదా అని ఒకాయన అంటాడు. ఇరవై ఎకరాల్లో చాలదా అని మరొకాయనంటాడు. నైజాం నవాబు హైదరాబాదులో నిర్మాణం చేసిన రాజధాని వైశాల్యమెంత? ఆ తరువాత, గ్రేటర్ హైదరాబాదుగా రూపాంతరం చెందిన నగర వైశాల్యమెంత? చుట్టుప్రక్కల నిర్మాణమెంత అనేది ఒక్కసారి లెక్కలు వేయమనండి. అసలు వీళ్లకు వచ్చిన నష్టమేమిటి? ఈ భూమిని ఎందుకు తీసుకోవాలి, ఇన్ని ఎకరాల పొలాలు ఎందుకు తీసుకోవాలి? వేస్ట్ కదా అనంటున్నారు. అయితే, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు గానీ, మంత్రులందరూ కూడా చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్రానికి సంబంధించిన మొత్తం పరిపాలనా భవనాలు, అసెంబ్లీ, శాసన పరిషత్తు, సెక్రటేరియట్ వంటివి మాత్రమే కాకుండా, అక్కడ అనేక నిర్మాణాలు చేపట్టాల్సిన అవసరముంది. విద్యాలయాలు గానీ, వైద్యాలయాలు గానీ, ఉపాధి కల్పన వంటివన్నీ చేపట్టాల్సిన అవసరముంది. రాజధాని ఒకచోట ఉందంటే, అక్కడ విద్య, వైద్యం, ఉపాధి అన్నవి ఖచ్చితంగా ఉండాలి. ఈ మూడూ లేకుండా ఎట్లా? అవేమీ లేకుండా అక్కడికి ఎవరొస్తారు? అవన్నీ అక్కడ నిర్మాణం చేయాలి కదా. సాంస్కృతిక కార్యక్రమాల కోసం రవీంద్ర భారతి లాంటి కళా మండపాలు నిర్మించాలి కదా? వివాహాల కోసం కళ్యాణ మండపాలు నిర్మించాలి కదా? టూరిజం డెవలప్‌మెంట్ కోసం కొన్ని నిర్మాణాలు చేయాలి కదా? అటుప్రక్కన ఉన్న అమరావతిని, ఇటుప్రక్కన ఉన్న మంగళగిరిని కూడా డెవలప్ చేయాలి కదా? ఆంధ్రా ప్యారిస్‌గా పేరు గాంచిన తెనాలిని కూడా కొంత డెవలప్ చేయాల్సిన అవసరముంది కదా? గుంటూరు– విజయవాడల్ని కలపాల్సిన అవసరముంది కదా? రాజధానిగా సికింద్రాబాదు–హైదరాబాదు జంట నగరాలున్నాయని ఇప్పటిదాకా మనం గర్వపడుతూ వచ్చాము. మరి అక్కడ మన రాజధానిలో కూడా జంట నగరాలుండాలని ఎందుకు

అనుకోకూడదు. ఖచ్చితంగా ఉండాల్సిన అవసరముంది. పది మందీ మెచ్చే విధంగా మన నూతన రాజధాని ఉండాల్సిన అవసరముంది.

అధ్యక్షా, ఆనాడు ఇక్కడకి బిల్ క్లింటన్ వచ్చినా, బిల్‌గేట్స్ వచ్చినా, అన్నా హజారే వచ్చినా, భూటాన్ రాజు వచ్చినా, జర్మనీ, జపాన్, సింగపూర్, మలేషియా, రష్యా, ఇంగ్లాండ్ దేశీయులు ఎవరైనాసరే శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఇంటికి వచ్చారంటే, సెక్రటేరియట్‌కు వచ్చారంటే అది వారి ఘనత. బి.చెంగల్ రాయుడు గారు బాగా వినాలిది. ఆనాడు కర్నాటక రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి శ్రీ ఎస్.ఎం.కృష్ణ గారు ఒకసారి హైదరాబాదు వచ్చారు. ఆనాడు ఫోటో ఎగ్జిబిషన్‌కు నేను ఇంఛార్జ్‌ని. ప్రముఖులతో ఉన్న ఫోటోలతో నేను ఎప్పుడన్నా ఫోటో ఎగ్జిబిషన్ పెడుతుంటాను. ఆయన మన రాష్ట్రానికి వచ్చినప్పుడు, శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు నాకు ఆదర్శమని అన్నారు. శ్రీ మాధవరావు సింధియా గారు రాష్ట్రానికి వచ్చినప్పుడు కూడా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చాలా బాగా పరిపాలన చేస్తున్నారని అన్నారు.

చివరకు, వీళ్ల పార్టీ నేత శ్రీ రాహుల్ గాంధీ గారు చట్నీస్ హోటల్లో భోంచేసి బయటకు వచ్చినప్పుడు, ప్రెస్ వాళ్లు వచ్చి అడిగితే, హైదరాబాదు చాలా బాగుంది, చాలా అందంగా ఉంది, చంద్రబాబు నాయుడు గారు చాలా బాగా అభివృద్ధి చేశారని ఆయన కూడా ఆనాడన్నారు. అంతేకాదు. ఇంకొక మాట కూడా అన్నారు. మహిళా రిజర్వేషన్స్ గురించి మా నాన్న గారు ఆలోచన చేశారు. కానీ, ఇక్కడ ఆంధ్రప్రదేశ్‌లో మొదటగా అమలుపరచడం చాలా సంతోషంగా ఉందని ఆయన చెప్పడం కూడా జరిగింది. అనేకమంది కాంగ్రెస్ నాయకులు కూడా చంద్రబాబు నాయుడు గార్ని మెచ్చుకోవడం జరిగింది. నేను ఇవన్నీ ఎందుకు చెబుతున్నానంటే, ఆ విధంగా హైదరాబాదుని, రాష్ట్రాన్ని డెవలప్ చేశారు కాబట్టే మళ్లీ ముఖ్యమంత్రిగా శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారైతేనే శేషాంధ్రప్రదేశ్‌ని డెవలప్ చేయగలరనే ఆలోచన ప్రజల్లో ఉంది. ఇతర దేశస్థులను ఆకర్షించగలరనే నమ్మకముంది. మొన్నెప్పుడో కొందరు మాట్లాడుతున్నారు. ఎన్నిసార్లు విమానాలెక్కారు, ఎన్నిసార్లు స్పెషల్ ఫ్లైట్లు వేసుకెళ్లారని అడుగుతున్నారు. ఫ్లైట్లు కాకపోతే ఎద్దుల బండ్ల మీద పోతారా! లేదూ, మా పార్టీ గుర్తు సైకిల్ మీద పోతారా!

శ్రీ బి. చెంగల్ రాయుడుః సార్, సార్..

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః మధ్యలో మీరెలా మాట్లాడతారండీ? ఇందాక మీరు నన్ను మాట్లాడనివ్వలేదు. ఛైర్మన్ గారు నన్ను డిస్టర్బ్ చేయవద్దంటే మాట్లాడకుండా కూర్చున్నాను. కాబట్టి, మీరు మాట్లాడవద్దు. మీరు మాట్లాడేటప్పుడు నేను విన్నాను. నేను మాట్లాడేటప్పుడు మీరు కూడా వినండి. ఎందుకంటే మీరు మాట్లాడేటప్పుడు నేను విన్నాను. మీకన్నా ఓర్పు లేని దాన్ని నేను. అలాంటి దాన్ని నేను కూడా విన్నాను. అధ్యక్షా..

మ.4.20 &4.30

మిస్టర్ ఛైర్మన్ ః రాజకుమారి గారూ.. త్వరగా ముగించండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, నేను మాట్లాడుతున్నప్పుడు అడ్డుకట్టవేయవద్దు. మీకు దండం పెడతాను. నేను ఉండేది ఈ రోజే కాబట్టి నన్ను కొద్దిసేపు మాట్లానివ్వండి.

అధ్యక్షా, నేను ఎం.ఎల్.సీగా దిగిపోతున్నాన్న బాధ కన్నా రాష్ట్రం విడగొట్టపడిన విధానమే నన్ను జీవితాంతము బాధిస్తుంది. పదవులు శాశ్వతం కాదు. అనుబంధాలే శాశ్వతం. తెలుగు ఆడపడుచుగా ఈ రాష్ట్రంతో ఉన్న అనుబంధం వల్ల నాకు ఎంత బాధ ఉందో నన్ను చెప్పనివ్వండి.

అధ్యక్షా, రాజధాని కోసం భూ సమీకరణకు సంబంధించి ప్రతిపక్షం వాళ్లు ఇష్టం వచ్చినట్లు మాట్లాడారు. ప్రతి రోజూ వాళ్లు దీని గురించి విమర్శించడమే. వారు అక్కడకు వెళ్లి ప్రజలను రెచ్చగొట్టారు. రకరకాలుగా మాట్లాడారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. పెద్ద వాళ్ల కోసం చేస్తున్నారన్నారు. ఎన్నో విధాలుగా మాట్లాడారు. ఇక్కడ మీ అందరికి తెలిసిన విషయాన్నే చెబుతున్నాను. నా కుమారుని దగ్గర నుంచి , నా మేనల్లుడు దగ్గర నుండి, బంధుమిత్రుల దగ్గర నుండి అనేక మంది స్నేహితులు, సన్నిహితులు ఇతర దేశాల నుండిఫోన్లు వచ్చేవి. మా దగ్గర డబ్బులుంటే తుళ్లూరులో పొలం కొనుక్కోనేవారమని చెప్పేవారు. అప్పుడు నేను ఒకటే మాట అన్నాను. 10 ఎకరాలు కొనక్కరలేదు, కనీసం ఒక ఎకరమైనా కొనండి. ఈ రాజధాని నిర్మాణంలో భాగస్వాములవ్వండి అని చెప్పాను. నేను ఎలాగైతే నగలు పెట్టుకొనో అలాగే నా కోడలు కూడా అమెరికాలో నగలు పెట్టుకోదు. ఆ అమ్మాయి తనకున్న నగలను అమ్మితే వచ్చిన రూ.50లక్షలతో ఒక అర ఎకరం పొలం కొన్నది. ఈరోజు అర ఎకరం పొలం కొని, రేపు రిజిస్ట్రేషన్ చేయించుకొని, ఎల్లుండి ప్రభుత్వానికి ఇవ్వడానికి అంగీకార పత్రాన్ని ఇచ్చింది. ఎందుకు అలా చేశావని నేను అడిగితే అమ్మా.. నీవు చెప్పావు కదా అని అన్నది. లాభాలు కోసం కాదు. రాజధాని నిర్మాణంలో మనం భాగస్వాములైనట్లు ఉండాలని నేను వారితో చెప్పాను. తీరా అక్కడ ప్రభుత్వానికి భూములను ఇచ్చిన వాళ్లను చూస్తే 70 శాతం మంది ఇతర దేశాల నుండి వచ్చి పొలాలను కొని అక్కడ ఇచ్చి వెళ్లారు. రైతులకు నిజంగా నష్టమైతే ఎందుకు అమ్మారు? రేట్లు ఎందుకు పెరిగాయి? రైతులు నష్టపోయింది ఎక్కడ? గతంలో తుళ్లూరు పొలం రూ.3 లక్షలు ఉండేది. అక్కడ ఉండేది అంతా మా బంధువులే. రాయపూడిలోని తోటలు కూడా ఎకరం రూ.5 లక్షలే ఉండేది. రూ.3లక్షలు, రూ.5 లక్షలు ఉండే పొలం రూ.1.70కోట్లకు వరకు వెళ్లింది. ఎప్పుడైతే ప్రతిపక్షాలు గొడవలు చేయడం మొదలు పెట్టాయో, ఇక్కడ రాజధాని రాదు, రాకుండా చేస్తామని ఉద్యమాలు మొదలుపెట్టాయో అప్పుడు కొంత ధర తగ్గింది. దానితో, రైతులందరూ కూడా 'మా పొట్టలు కొట్టకండి', 'మాకు వచ్చే లాభాన్ని మీరు తీసివేయకండి' అని చెప్పి బ్యానర్లు పెట్టుకున్నారు. ఆ విధంగా అక్కడ ఇతర దేశస్తులే కాదు, ఇతర రాష్ట్రాలైన తెలంగాణ కార్లు, కర్నాటక కార్లు, తమిళనాడు కార్లు, మహారాష్ట్ర కార్లు వచ్చి అక్కడ పొలాలు కొని ప్రభుత్వానికి అప్పచెప్పారు. దేనికంటే-- చంద్రబాబునాయుడు గారి మీద ఉన్న నమ్మకం. బ్రహ్మాండమైన రాష్ట్ర రాజధాని వస్తుందనే నమ్మకం. ఈ రాష్ట్ర రాజధానిలో భాగస్వాములు కావాలనే ఉత్సాహం. రైతాంగం కూడా తమ బిడ్డలకు ఉద్యోగాలు వస్తాయని ఆలోచించారు. మా బిడ్డలు మాలాగా వ్యవసాయ పనులలో నష్టపోయే దానికన్నా ఉద్యోగం వచ్చి వాళ్ల జీవితాలు బాగుపడతాయనే నమ్మకం.

అధ్యక్షా, నేను రెండు, మూడు సార్లు మంగళగిరి, తుళ్లూరు ప్రాంతాలకు వెళితే ఒక రైతు నాతో రాజకుమారి గారూ.. మీరు పొలం కొనడానికి వస్తున్నారా లేక పొలం తీసుకోవడానికి వస్తున్నారా అని అడిగాడు. నాకు ముందు అర్థం కాలేదు. అప్పుడు నేను కారు దిగి నేను పొలం కొనే దానిని కాదు, తీసుకునే దానిని కాదు. రాజధానికి మీ భూములు ఇవ్వమని నచ్చ చెప్పడానికి వస్తున్నామని చెపితే అప్పుడు ఆ రైతు రాజధానికి భూమిని ఇవ్వడమేమో కాని, అమ్మడానికి

సిద్ధంగా ఉన్నామని, ప్రభుత్వం రిజిస్ట్రేషన్లను ఆపుదామని అనుకుంటుందంటా, రిజిస్ట్రేషన్లను ఆపవద్దు, మాకు పట్టాదారు పాస్ పుస్తకాలు ఇవ్వండి, మా పొలాల్లో కొన్ని పేచీలు ఉన్నాయి, మా ఆడపిల్లలు కూడా ఇప్పుడు భాగం కోసం వస్తున్నారు, మా మనవరాళ్లు కూడా వచ్చి మాకు కూడా భాగం ఇవ్వమని అడుగుతున్నారు కాబట్టి వీటన్నింటిని పరిష్కరించవలసిన అవసరం ఉందన్నారు. అంటే.. రూ.3 లక్షలు, రూ.5 లక్షలు ఉన్న పొలం రూ.1.30కోట్ల నుండి రూ.1.70 కోట్లకు వెళ్లిందంటే.. రైతులకు లాభం చేకూర్చామా లేక నష్టం చేకూర్చామా? చెప్పండి. ఒకవేళ రియల్ ఎస్టేట్ చేసేవారు ఎవరైనా ఒకరు కొన్నారని అనుకున్నా, వారి దగ్గర కూడా భూమిని రాజధాని కోసం ప్రభుత్వం తీసుకుంటుంది కదా. ఈ విధంగానైనా రైతులకు లాభం చేకూరింది కదా. నష్టం జరగలేదు కదా. ఇక్కడ ఇంకొక విషయం కూడా ఉంది. గతంలో కౌలు ఎకరానికి రూ.10,000 ల నుండి రూ.18,000ల వరకు ఉండేది. చౌడు భూమి అయితే సంవత్సరానికి రూ.5000లు కౌలు ఉంది. పత్తి, మిరప, జొన్న, మొక్కజొన్న పండేవి అయితే కౌలు రూ.10,000లు ఉంది. రూ.20,000లు, రూ.25,000లు కౌలు ఉన్నదంటే.. అది రెండు పంటలు పండేది. రూ.30,000ల నుండి రూ.40,000 కౌలు ఉండేవి అంటే... అవి మామిడి తోటలు. అక్కడ భూమిని తీసుకున్నవారికి ఎకరానికి రూ.1000 గజాలు ఇవ్వడం జరుగుతుందని ప్రభుత్వం ముందు చెప్పింది. ఇక్కడ లేక్ వ్యూలో గెస్ట్ హౌస్‌లో మీటింగు పెట్టినప్పుడు రైతులందరూ వచ్చి అది మాకు చాలదు అని చెప్పారు.

మిస్టర్ ఛైర్మన్ : రాజకుమారి గారూ.. కంక్లూడ్ చేయండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, ఇది చాలా ముఖ్యమైన అంశం. ఇది ఉపన్యాసం కాదు. అక్కడ ఏమి జరిగిందనే దాని గురించి చెప్పడం కోసమే నేను అప్రాప్రియేషన్ బిల్లు మీద మాట్లాడుతున్నాను. నేను వాస్తవాలు చెబుతున్నాను కాబట్టి మాట్లాడటానికి ఇంకా కొద్ది సేపు నాకు అవకాశం ఇవ్వండి. దయచేసి అడ్డు రావద్దు.

లేక్‌వ్యూ గెస్ట్ హౌస్‌కు రైతులు వచ్చి ఎకరానికి 1200 గజాల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేస్తే దానికి కూడా ప్రభుత్వం ఒప్పుకుంది. మరల ఈ మధ్య కాలంలో ఇద్దరు ముగ్గురు రైతులు నన్ను కలిసి ఏమని చెప్పారంటే.. అమ్మా.. మేము చెప్పేది మీరు అర్థం చేసుకోండి. మీరు ఉపన్యాసం చేయగలుగుతారు. మీరు చట్టసభలలో కూడా చెప్పండి. అది ఇనుప ముక్క, ఇది బంగారపు ముక్క అని అన్నారు. అప్పుడు రెండింటికి తేడా ఏమిటని అడిగితే.. అది సంవత్సరానికి ఒక పంట పండితే ఇది రెండు, మూడు పంటలు పండుతుందని చెబుతూ, బంగారపు ముక్కను బంగారపు ముక్కలాగానే చూడమనండి. ఇనుప ముక్కను ఇనుప ముక్కలాగానే చూడమనండి, రెంటిని ఒకే విధంగా చూడవద్దని అన్నారు. అప్పుడు నాకు అర్థమై నేను ఆ మాటను మన మంత్రులతో చెబితే, వారు ఈ విషయాన్ని మాకు కూడా చెప్పారు. దానికి అప్పుడు ఏమి చేశారంటే-- ఇనుప ముక్క లాంటి భూమికైతే రూ.30,000లు, బంగారం లాంటి భూమికైతే రూ.50,000లతోపాటు ప్రభుత్వం ఇస్తానన్న 1200 వందల గజాలలో కూడా 1000 గజాలు మామూలు బిట్ ఇచ్చేసి, మరొక 450 గజాల కమర్షియల్ బిట్‌ను ఇచ్చేటట్లు ఎకరానికి మొత్తం 1450 గజాల స్థలం ఇచ్చే విధంగా ప్రభుత్వం నిర్ణయించింది. ఎకరానికి 1450 గజాలు అంటే దాదాపు మూడవ వంతు భూమిని మరల రైతులకే ఇస్తున్నాము. రేపు రాజధాని ఏర్పడ్డాక దాని వాల్యూ దగ్గర, దగ్గర రెండు, మూడు కోట్ల రూపాయలు అవుతుందనే అంచనా వేసి అందరూ

మేము ఇస్తాం, మేము ఇస్తామని ముందుకు వచ్చారు. ఒకసారి గడువు అయిపోతున్న సందర్భంలో ఒక వారం పొడిగిస్తే అది కూడా అయిపోయింది. మరల ఇంకొక వారం పొడిగించారు. అది కూడా అయిపోయింది. ఇప్పుడు ఇంకా మేము కూడా భూములు ఇస్తామని రైతులు క్యూలో నిలబడుతున్నారు. మేము ఎక్కడకు వెళ్లినా అమ్మా.. పొడిగించమని చెప్పండని ఒకటే గొడవ. అర ఎకరం ఉన్న వాళ్లు ఇచ్చారు. వంద ఎకరాలు ఉన్న వాళ్లు ఇచ్చారు. ఈ విధంగా వాళ్లు ఇస్తుంటే కందకు లేని దురద కత్తి పీటకు ఎందుకు? వాళ్లు ఏమైనా గోల పెడుతున్నారా? సరే గొడవ పెట్టారనుకోండి. వాళ్లు ప్రతిపక్షాల దగ్గరకు వచ్చారనుకోండి. నన్నపనేని రాజకుమారి మాట్లాడుతున్నా కూడా జెండాలు పట్టి ఎవరో ఒకరు గొడవ చేశారనుకుందాం. వంద మంది ఉన్న సభలో ఒకరు గొడవ చేస్తే అది మీరు (ప్రతిపక్షాలు) పట్టించుకుంటారా? వెయ్యి మంది ఉన్న సభలో 20 మంది గొడవ చేస్తే అది పట్టించుకుంటారా? ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలలో మెజార్టీ వచ్చిన పార్టీనే అధికారాన్ని చేజిక్కుంచుకున్నట్లు, ఒక మంచి రాజధానిని నిర్మించడానికి ప్రభుత్వం పూనుకుంటున్న సందర్భంలో దానికి వ్యతిరేకంగా 10 మంది గొడవ చేస్తేనో, 20 మంది గొడవ చేస్తేనో పార్టీల పేరుతోనే, కులాల పేరుతోనో గొడవ చేస్తే దానిని మీరు పట్టించుకొని భుజాన వేసుకుంటారా? ముఖ్యమంత్రి గారికి రాజకీయ పార్టీలు సహకరించాల్సిన అవసరం లేదా? రాష్ట్ర విభజన విషయంలో ఏ విధంగా పలుచబడ్డామో ప్రతిపక్షాలకు తెలియదా? ఏ విధంగా అన్యాయం చేయబడ్డామో తెలియదా? దీని కోసం సహకరించాల్సిన అవసరం లేదా అనేది ఆలోచించాలని ప్రతిపక్షాలను కోరుతున్నాను.

రాజధాని నిర్మాణ విషయానికి వస్తే.. ఎవరు అవునన్నా, కాదన్నా రాజధాని నిర్మాణం జరిగి తీరుతుంది. అందమైన సుందర ప్రదేశమే కాదు, అక్కడ ఈ రోజు టూరిజం అభివృద్ధి చెందే విధానమే కాదు, బౌద్ధ స్తూపాలే కాదు ఇంకా అనేక విషయాల గురించి ముఖ్యమంత్రి గారు చెప్పారు కాబట్టి వాటి జోలికి నేను పోవడం లేదు. ఇతర జిల్లాలను ఏ ఏ రకాలుగా అభివృద్ధి చేస్తారో అర్థిక శాఖ మంత్రి గారు చెబుతారు. ఈ సభలో ప్రతిపక్షాల వారు చేసిన విమర్శలకు సమాధానం చెప్పడం కోసం నేను మాట్లాడుతున్నాను.

అధ్యక్షా, కార్మికుల గురించి, కర్షకుల గురించి సభ్యులు కొంతమంది మాట్లాడారు. ఆత్మహత్యలు చేసుకుంటున్నారని లెక్కలు చెబుతున్నారు. ఇక్కడ, అక్కడ 10 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలో ఉంటే రాష్ట్రంలో ఎన్నిసార్లు తుఫాన్లు వచ్చాయని చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వర్షాలు పడలేదని విమర్శించిన వారిని అడుగుతున్నాను. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఎన్నిసార్లు ఎన్ని వేల ఎకరాలు నీటిలో మునిగిపోయాయి? వర్షాలు ఎక్కువ అయి గోదావరి జిల్లాల్లోనైనా, కర్నూలు వంటి రాయలసీమ జిల్లాల్లోనైనా, తెలంగాణ జిల్లాలలో సైతం కొన్ని వేల ఎకరాలు నీటమునిగిపోయినా, పంటలన్నీ నాశనమైనా రాష్ట్రానికి సంబంధించి 7గురు కేంద్రమంత్రులున్నా, కనీసం ఒక్కరు కాకపోతే ఒక్కరైనా ఎప్పుడైనా పర్యటన చేశారా? వరద ప్రాంతాలను వచ్చి చూశారా? బురదలో మునిగిపోయిన పంటను చూశారా? నష్టపరిహారం ఇచ్చారా? మేము అప్పుడు ప్రతిపక్షంలో ఉండి ఈ విషయం గురించి అరవ లేదా? మేము మాట్లాడలేదా? కాంగ్రెస్ ప్రభుత్వం రైతాంగానికి ఏమి చేసిందని అడుగుతున్నాను? ఏ రైతుకూ నష్టపరిహారం ఇవ్వలేదు. రేపల్లె నుండి నాగాయలంక వరకు కరకట్టలన్నీ తెగిపోయి అరటి, పసుపు, కొబ్బరి సమస్త పంటలు నాశనమైపోతే ఒక్క రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. వర్షాలు ఎక్కువైపోయి ఈ విధంగా పంటలు నాశనమైపోయాయి. ప్రకృతిలో అతివృష్టులు, అనావృష్టులు

రావడం సహజం. దానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబునాయుడు గారు వచ్చారని మాట్లాడతారా? అధ్యక్షా, చంద్రబాబునాయుడు గారు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వర్షాలు కురవకపోయినా ఇతర రాష్ట్రాల నుండి విద్యుత్తును కొనుగోలు చేసి 9 గంటల ఉచిత విద్యుత్తును సరఫరా చేసి తన యొక్క శక్తిని చాటుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏమి చేశాయి? గత 10 సంవత్సరాల కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్ కోతలుంటే.. ఈరోజు నూతన ఆంధ్రప్రదేశ్‌లో కరెంట్ కోతలే లేవు. దానికి ప్రతిపక్షాలు మెచ్చుకోవా? మంచిని ఎందుకు మెచ్చుకోవు? ప్రతిపక్షాలకు ఎంతసేపూ చెడే కనిపిస్తుందా? కళ్లు ఉండి చూడలేని వారా? చెవులు ఉండి వినలేని వారా? నోరు ఉండి మాట్లాడలేని మూగవారా ప్రతిపక్షాల వాళ్లు. హృదయం ఉండి గుండెను రాయిగా చేసుకున్న వాళ్లా వారంతా? గత 10 సంవత్సరాలలో ఏమి చేశారో చెప్పమనండి. గత 10 సంవత్సరాలలో అక్కడా, ఇక్కడా అధికారంలో ఉన్న కాంగ్రెస్ వాళ్లే ఏమీ చేయలేకపోతే, ఇప్పుడు అక్కడ వేరే ప్రభుత్వం, ఇక్కడ వేరే ప్రభుత్వం. అయినా మనం కేంద్రంతో సఖ్యతగా ఉండాలని నిర్ణయించి కేంద్రంలో రెండు మంత్రి పదవులను తెలుగుదేశం తీసుకొని, ఇక్కడ రాష్ట్రంలో వారికి రెండు మంత్రి పదవులను ఇవ్వడం జరిగింది. ఎప్పుడైనా పరుషంగా మాబోటి వాళ్లం మాట్లాడితే, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు మమ్ములను మందలిస్తూ, అమ్మా... మీరు తొందరపడవద్దు. కన్నీళ్లు పెట్టుకోవద్దు, ఆ విధంగా మాట్లాడవద్దని చెబుతూ, కేంద్రం మనకు తప్పకుండా సహాయం చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. చూద్దాం, ఇంకా నాలుగు సంవత్సరాల సమయం ఉంది ఎందుకు మీరు తొందరపడుతున్నారని చంద్రబాబునాయుడు గారు నన్ను మందలించారు. నేను కూడా తొందరపడ్డానేమోనని అనుకున్నాను. బడ్జెట్‌లో మనకు ఇచ్చేదాని గురించి కాని, ప్రత్యేక ప్రతిపత్తి గురించి కాని లేదనప్పుడు, రైల్వే బడ్జెట్‌లో ప్రత్యేక రైల్వే జోన్ గురించి లేదనప్పుడు నాకు చాలా బాధ వేసి ఒంగోలులో స్టేట్‌మెంట్ ఇచ్చిన మాట వాస్తవం. నేను కన్నీళ్లు పెట్టుకున్న మాట నిజం. కాంగ్రెస్ వాళ్లు చేసిన బుద్ధిలేని పని గురించి కన్నీళ్లు పెట్టుకున్నాను. ఈ రాష్ట్రాన్ని నిర్దాక్షిణ్యంగా, భయంకరంగా విడగొట్టబడ్డ పాపం వారిని వెంటాడుతుందని కన్నీళ్లు పెట్టుకున్నాను. మా నాయకుడు, మన ముఖ్యమంత్రి గారు నన్ను మందలించినప్పుడు సరే సార్, ఇక నేను ఎప్పుడూ తొందరపడను. అలాగే, వెయిట్ చేద్దామని అన్నాను. కేంద్రం తప్పనిసరిగా సహాయం చేస్తుందనే ఆలోచనతో వెయిట్ చేస్తున్నాం.

మరొక విషయం.. ఆనాడు ఉల్లిపాయలు, టమోటా, బంగాళదుంపల ధరలు పెరుగుతున్నాయని మహిళలు గగ్గోలు పెడుతుంటే, చంద్రబాబునాయుడు గారు ఆనాడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కోల్డ్ స్టోరేజీ గోదాములను అద్దెకు తీసుకొని ఉల్లిపాయలు, టమోటా, బంగాళదుంపలను కొని వాటిల్లో నిల్వ ఉంచి సరసమైన ధరలకు పంపిణీ చేయించారు. తరువాత, పొగాకు, మిర్చి మొదలైన పంటలకు గిట్టుబాటు ధరలు లేకపోతే ఆనాడు ఆయన కేంద్రంతో మాట్లాడి గిట్టుబాటు ధరలు లభించే విధంగా ఏర్పాటు చేశారు. అటువంటి సామర్థ్యం కలిగిన ముఖ్యమంత్రి ప్రజలకు సంబంధించి ఏ సమస్య వచ్చినా కచ్చితంగా పట్టించుకుంటారు. ఈరోజు ధాన్యానికి పెద్దగా ధర లేదు కాని పత్తి, మిర్చి, పసుపు, పొగాకు వంటి వాటికి ధరలు బాగానే ఉన్నాయి. రైతులకు ఈరోజు ఏ సమస్యా లేదు. రైతులకు ఇచ్చే ఉచిత కరెంట్‌కు ఎక్కడా కూడా కోత లేదు. ఇప్పుడే మా మంత్రి ఉమామహేశ్వరరావు గారు సభలోకి వచ్చారు. ఎప్పుడూ కూడా ఆయన ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తూ ఉంటారు. మొన్నటి వరకు ఆయన కేర్ ఆఫ్ అడ్రస్ విజయవాడ పోలీస్ స్టేషన్. పోలీస్ స్టేషన్ అంటే ఆయనేదో తప్పు చేసి వెళ్లారనుకోవద్దు. రైతుల కోసం, కార్మికుల కోసం, కర్షకుల కోసం నిరంతరం ఉద్యమాలు చేసేటటువంటి వారు ఆయన.

ఆయనను పోలీస్ స్టేషన్‌కు తీసుకెళ్లారని టి.వీలో వస్తున్న స్క్రోలింగ్‌ను చూడగానే నేను పలకరించడానికి పరిగెత్తేదానిని. నేను పోలీస్ స్టేషన్‌కు వెళ్లి వాళ్లమీద పోట్లాడి ఆయనను బయటకు తీసుకువచ్చేదానిని. నేను ఎందుకు చెబుతున్నానంటే.. బి. చెంగల్‌రాయుడు గారి దగ్గర నుండి రామచంద్రయ్య గారి వరకు వారందరూ ఇదంతా మరచిపోయారు. గత పది సంవత్సరాలు వాళ్ల ప్రభుత్వమే ఉన్న విషయాన్ని కూడా వాళ్లు మరచిపోయారు. 10 సంవత్సరాలు మేము ప్రభుత్వంలో ఉన్నా చేయలేనిది ఆరు నెలల్లో వీళ్లు ఎలా చేస్తారనే ఆలోచన కూడా వీరికి కలగడం లేదు. ఎంతసేపూ మమ్ములను నిందించడం తప్ప.

అధ్యక్షా, గౌరవ సభ్యులు చంద్రశేఖర రావు గారు మాట్లాడుతూ, తెలుగుదేశానిది నియంత ధోరణి అని, మాకు అసూయ, ద్వేషమని, మేమెవరిని పిలవం అని అన్నారు. చంద్రశేఖర రావు గారిని తెలుగుదేశం పార్టీ ఆనాడు ఎంఎల్‌సీగా చేసి ఇక్కడ కూర్చోపెడితే ఆయనకు కనీస ధర్మం ఉండాలి కదా. వారు ఎక్కడ మాట్లాడినా, అసెంబ్లీలో మాట్లాడినా చంద్రబాబునాయుడు గారు ఏమిటి అని మాట్లాడతున్నారు. మరి ఉదయం ముఖ్యమంత్రి గారు ఇక్కడకు వచ్చినప్పుడు మాట్లాడలేదే? చంద్రబాబునాయుడు గారు చెబుతుంటే మెదలకుండా విన్నారు. అంటే.. విమర్శించాలి కాబట్టి విమర్శిస్తున్నారు కాని చంద్రబాబునాయుడి గారి మీద వారికి గౌరవం, ప్రేమ, నమ్మకం ఉంది. ఎందుకంటే ప్రజలు చంద్రబాబునాయుడు గారిని అధికార పీఠంపై కూర్చోబెట్టారన్న విషయం వారికి తెలుసు. మేము ఎన్. చంద్రబాబు గారి మీద ఎన్ని అభాండాలు వేసినా, ఎన్ని అభూత కల్పనలు చేసినా చివరికి ఎన్. చంద్రబాబునాయుడు గారినే ప్రజలు ముఖ్యమంత్రిని చేశారనే ఆలోచన వారికి కూడా ఉంది. విమర్శలు వారి పెదవులపై నుండి వస్తున్నాయి కాని, వారి హృదయాలలో నుండి రావడం లేదు. ఏదేమైనా, ప్రజలను తప్పుదారి పట్టించకూడదని అంటున్నాను.

చివరిగా మహిళలు, కార్మికుల స్థితిగతుల గురించి మాట్లాడి సెలవు తీసుకుంటాను అధ్యక్షా. కార్మికుల గురించి పి.జె.చంద్రశేఖర రావు గారు మరియు బి. చెంగల్ రాయుడు గారు మాట్లాడుతూ, 17 వేల ఫ్యాక్టరీలు మూతపడ్డాయని చెప్పారు. ఇవన్నీ ఎప్పుడు మూతపడ్డాయి? ఏ సంవత్సరంలో మూత పడ్డాయి, ఎవరి హయాంలో మూతపడ్డాయి? ఆ రోజున మూతపడిన కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీలకు సంబంధించిన యాజమాన్యాలే ఆ రోజున ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబునాయుడు గారి దగ్గరకు వచ్చి లాభాలు రావడం లేదు అమ్మితే ఎలా ఉంటుందని చెప్పడం జరిగింది. దానితో అందరూ గగ్గోలు పెడితే వాటిని అసలు అమ్మనే లేదు. దానిలో నన్నపనేని షుగర్ ఫ్యాక్టరీ కూడా ఒకటి. ఆనాడు చివరిలో అంటే చంద్రబాబునాయుడు గారి ప్రభుత్వం దిగిపోయే సమయంలో నన్నపనేని కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీ మూతపడింది. తరువాత 10 సంవత్సరాలు కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత జంపనిలో ఉన్న నన్నపనేని కో-ఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపించమని డి.కె. అరుణ గారు, గీతా రెడ్డి గారు ఇక్కడ ఉన్నప్పుడు నేను ఎన్నోసార్లు అడిగాను. ఒక్కసారి కాకపోయినా ఒక్కసారి కూడా ఒక్క మంత్రి కూడా అక్కడకు వచ్చి చూడడం కాని, కమిటీని పంపించడం కాని, ఆ ఫ్యాక్టరీని తిరిగి తెరిపించడానికి పట్టించుకోవడం కాని, అక్కడ పనిచేస్తున్న వారికి జీతాలు ఇవ్వడం కాని, నష్టపోయిన చెరకు రైతాంగానికి నష్టపరిహారాన్ని ఇవ్వడం కాని ఏమీ చేయలేదు. మేము ప్రతిపక్షంలో ఉండి కూడా మా వెంకటసుబ్బయ్య గారు, మా జిల్లా వాళ్లమంతా కలిసి ఆ చెరకును ఉయ్యూరు షుగర్ ఫ్యాక్టరీకి తీసుకెళ్లి అమ్మించి రైతులకు చెల్లించాము. అక్కడ ఫ్యాక్టరీలో సరుకు నిల్వ ఉంటే దానిని అమ్మి

ఉద్యోగుల జీతాలను చెల్లించాము. కాంగ్రెస్ వాళ్లు వారి తప్పులను తెలుసుకోకుండా ఎంతసేపూ ప్రభుత్వం మీద నెపం వేయడం ఎంతవరకు సమంజసమో ఒకసారి ఆలోచించమని అడుగుతున్నాను.

అధ్యక్షా, కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న 10 సంవత్సరాల కాలంలో రాజశేఖర రెడ్డి గారు, రోశయ్య గారు, కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రులుగా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో పసి పిల్లను అమ్మిన విషయం మీకు తెలుసు. పసిపిల్లలనే కాదు, అమ్మాయిలను కూడా అమ్మారు. అమ్మడమే కాదు, అమ్మాయిల మీద మానభంగాలు, అత్యాచారాలు జరిగాయి. ఆయేషా మీరా దగ్గర నుండి ప్రణీత దగ్గర నుండి చెప్పుకుంటూ పోతే చాలా మందిపై అత్యాచారాలు, యాసిడ్ దాడులు జరిగాయి. విజయవాడలో అర్ధరాత్రి పూట కాంగ్రెస్ పార్టీకి చెందిన వాళ్ల నాయకత్వంలో పిల్లలు వెళ్లి ఆ కుటుంబ సభ్యులపై దాడి చేసి ఏ విధంగా ఆ అమ్మాయిని అన్యాయంగా చంపారో మీకు తెలియంది కాదు. ఆరోజు అర్ధరాత్రి పూట చదువుకునే ఆడపిల్లను మానభంగం చేశారు. ఇంతకు ముందు బి.చెంగల్ రాయుడు గారు ఏదో కవిత చదివారు కదా. కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన దురాగతాలపై నేను కూడా కవితలు వ్రాసుకున్నాను. వాటిని చదివి వినిపిస్తాను అధ్యక్షా.

"అంగట్లో బొమ్మల్లా అమ్మాయిల అమ్మకాలు.
దత్తత పేరిట అప్పగింతలు, దగాకోరు వ్యవహారాలు,
కలిగినవారింట్లో కడుపు పండితే చాలు సంబరాలు, శ్రీమంతాలు.
కడుపు కాలే వాళ్ల కడుపు ఒత్తి చూడు కన్నీటి గడగడలు
కుటుంబ నియంత్రణ అంటే తెలియదంటారు కొందరు,
తినడానికి తిండి లేని వారు, నిలువ నీడ లేని వారు
పేదలు దారిద్ర్యంలో మగ్గుతున్నారు
ప్రేమ బంధాలను తెంచుకుంటున్నారు.

ఆడపిల్లగా పుట్టడమే పాపమా, పేదరికంలో జన్మనెత్తడం నేరమా?
చీదరింపులు, చీత్కారాలు, పెళ్లిచేసి వదిలించుకునే వారు గతంలో,
పసితనంలోనే వదిలేస్తున్నారు ఈరోజుల్లో,
మానవత్వం మంటకలుస్తున్న వేళ, మాను సైతం సిగ్గుపడుతున్న వేళ

వెచ్చని అమ్మ ఒడి నుండి పచ్చని నోటు కోసం ఏమి చేస్తున్నారో తెలియని పసికూనలు,
చక్కని కనుపాపలు చెక్కేస్తున్నారు తెలుసుకోలేని చిన్నారులు,
అమ్మాయిల బ్రతుకుల్లో చీకటి దారులు, దళారుల చేతులు మారి,
నుదిటి రాతలు మారి మరణానికి దారితీతలు.

అవయవాల అమ్మకాలు అంధకారాన్ని చూపిస్తున్నాయి,
నాథలు లేని అనాథలు దారి చూపులు మానవత్వాన్ని ప్రశ్నిస్తున్నాయి,
తియ్యని చనుబాలను త్రాగాలని నోరు తెరచి ఆశగా చూస్తే,
చీమలు పట్టిన పిండి పాలను విసుగుతో గొంతులో పోస్తారు ఆయాలు.

చందమామను చూపించి గోరు ముద్దలు తినిపించే అమ్మ దూరమై
పురుగులు ప్రక్కిన అన్నమే  పరమాన్నంగా తినడానికి సిద్ధమయ్యారు
(మధ్యాహ్న భోజన పథకం క్రింద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టిన భోజనం)

పెద్ద, పెద్ద వారి సైతం పలుకుబడి కలిగిన వారిలా
తమతో వ్యాపారం చేస్తున్నారని కానీ,
ధనార్జన చేసుకుంటూ తమను పావులుగా
వాడుకుంటున్నారని కానీ తెలుసుకోలేని ఆ
మూగ జీవులను చూస్తుంటే అనిపిస్తుంది
మౌన మానవత్వమా నీ చిరునామా ఎక్కడా?
దానవ దళారితనమా నీదే విజయమా,
దారిద్ర్య దౌర్భాగ్యాన్ని వరించవా మరణమా! "

అధ్యక్షా, ఇవి నన్నపనేని వ్రాసుకున్న నవరత్నాలలోనివి .

శ్రీ బి. చెంగల్ రాయుడు ః అధ్యక్షా, నా కవిత్వం గురించి కాదు, ఆమె పైత్యం గురించి ...

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, నా చేత అనిపించుకోవడానికి వారికే పైత్యమెక్కింది. ఒకసారి బయటకు వెళ్లి వామిట్ చేసుకొని రమ్మనండి. నెల రోజుల నుండి వాళ్లు తిట్టిన తిట్లనన్నింటిని వింటున్నాము. మేము ఇప్పుడు సమాధానం చెపుతుంటే వారు సహించలేరా? వారు మాట్లాడుతున్నప్పుడు ఎదురు మాట్లాడవద్దని మీరు, ఆర్థిక శాఖ మంత్రి గారు చెబితే మెదలకుండా కూర్చున్నాను.

అధ్యక్షా, అమ్మాయిల అమ్మకాలు,  పసిపిల్లల అమ్మకాలు,  వరకట్న చావులు, రేప్‌లు, మానభంగాలు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జరిగాయో లేదో చెప్పమనండి.

మ.1.30

ఢిల్లీలో నిర్భయ సంఘటన దగ్గర నుండి అనేకచోట్ల ఆడపిల్లలమీద అఘాయిత్యాలు జరుగుతుంటే, తెలియనట్లుగా కాంగ్రెస్‌వారు ఊరుకుంటున్నారు. చంద్రబాబు గారి నాయకత్వంలో మేము కొత్త రాష్ట్రాన్ని నిర్మాణం చేస్తాము, కొత్త రాజధానిని నిర్మించుకుంటాము, అందరూ సహకరించండి, సూచనలు చేయండి అని నేను వారిని కోరుతున్నాను. అంతేగానీ,ఇతర రాష్ట్రాలకు వెళ్లవద్దు, ఇతర దేశాలకు వెళ్లవద్దు, ఇక్కడే కూర్చోవాలి మేము చెప్పిందే వినాలి, మా తిట్లు భరించాలి, మేము ఉద్యమాలు చేస్తాం, జెండాలు పట్టుకోవాలి, మేము ఖాళీగా ఉన్నాము, మాకు పనీపాటా లేదు, చెవులుండీ మాకు వినిపించడం లేదు, కళ్లు ఉండీ మాకు కనిపించడం లేదు, మాకు హృదయం ఉండీ రాయి అయిపోయింది, నోరు ఉండి కూడా మూగవాళ్లమైపోయాము అని అనుకోకండి. ఖచ్చితంగా మంచి మాటలు మాట్లాడండి. మంచి కళ్లతో చూడండి, మంచి చెవులతో వినండి, పరిస్థితులను అర్థం చేసుకుని తెలుగుదేశం ప్రభుత్వానికి సహకరించమని నేను

కోరుతున్నాను. మనం ఏ విధంగా అన్యాయం కాబడ్డామో, దానిని భర్తీ చేసుకునేందుకు అందరం భాగస్వాములు కావలసిన అవసరముందని నేను తెలియచేస్తున్నాను.

చివరగా ఒక మాట చెబుతాను. ఈ రాష్ట్రంలో మంత్రులు గానీ, ఎమ్ఎల్ఏలు గానీ, చంద్రబాబునాయుడు గారు గానీ అష్టావధానం చేస్తున్నారు. ఎవరూ ఖాళీగా లేరు.

మిస్టర్ ఛైర్మన్ ః అష్టావధానం పాతదైపోయింది. ఇప్పుడందరూ శతావధానం చేస్తున్నారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి ః అవును అధ్యక్షా.. తెలుగుతల్లి బిడ్డగా నేను ప్రమాణం చేస్తున్నాను. ఈ సభద్వారా ఈ ఒక్క కవిత చదువుతాను. దయచేసి వినండి. తరువాత నేను ముగిస్తాను.

తెలుగుతల్లీ నీ నుదుటిబొట్టు చెరగనివ్వం
నీ చిరునవ్వును తొలగినివ్వం
నీ కంట కన్నీరు కారనివ్వం
నీ కనురెప్పల కాటుక కరగనివ్వం
నీ అరచేతుల అమృత భాండం పగులనివ్వం
నీ హృదయానికి గాయం కానివ్వం
ఐక్యతగా అందరం ఉంటాం,
సఖ్యతగా కలసిమెలసి కొనసాగుతాం
తెలుగుతల్లి ముద్దుబిడ్డలం

సమైక్యరాష్ట్రంగా ఉండాలని ఆశ ఉన్నా ఈ రోజన స్వర్ణాంధ్రప్రదేశ్‌ను నిర్మించడానికి కంకణం కట్టుకున్నా నవ్యాంధ్రప్రదేశ్‌కి అందరూ కూడా దృఢ సంకల్పంతో ఉన్నామని చేతులెత్తి నమస్కరిస్తూ, సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN: All the best. Another retiring person Sri Padma Raju Garu, వచ్చే కొత్త మెంబర్లకు సూచన మాదిరిగా ఆదర్శప్రాయమైన ప్రసంగం ఇవ్వండి.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః అధ్యక్షా, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించిన ద్రవ్యవినిమయ బిల్లుపై మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ప్రప్రథమంగా మీకు నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. గడచిన 8 సంవత్సరాలనుండి ప్రతి బడ్జెట్ మీద, గవర్నరు ప్రసంగం మీద, ద్రవ్యవినిమయ బిల్లుపై ముఖ్యాంశాలను స్పృశిస్తూ నేను సుదీర్ఘమైన ఉపన్యాసాలు ఇవ్వడం జరిగింది. ఈ సంవత్సరం కూడా గవర్నరు ప్రసంగం మీద ధన్యవాదాలు చెప్పే కార్యక్రమంలో, బడ్జెట్‌మీద అలాగే ఈ ద్రవ్యవినిమయ బిల్లుపై మాట్లాడే అవకాశం కల్పించినందుకు నా ప్రత్యేక ధన్యవాదాలు. ఈ రోజు రిటైర్ అయిపోతున్నాననే భావన కూడా నాకు లేదు. ఎందుకంటే, గడచిన 30 సంవత్సరాల నుండి కూడా శాసనసభ సభ్యునిగా, శాసనమండలి సభ్యునిగా పనిచేసినప్పుడు నిరంతరం చైతన్యవంతంగా ఉంటూ, సమాజంలో ఉన్న పదిమందికీ సహాయం చేయాలనే దృక్పథంతో, సేవాభావంతో ఉన్నాను తప్ప ఏదో ఆశించి రాజకీయాలలోకి రాలేదదనే విషయం చాలామందికి తెలుసని నేను అనుకుంటున్నాను. ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం చాలా క్లిష్టమైన పరిస్థితులలో ఉన్నది. ఆర్థికంగా ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొనే పరిస్థితి ఉన్నది. ఈ

విషయాలను రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రిగారు మాట్లాడినప్పుడు కూడా చాలా స్పష్టంగా చెప్పారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దృష్ట్యా వేస్ అండ్ మీన్స్ పరంగా ఓవర్‌డ్రాఫ్ట్‌కు వెళ్లే పరిస్థితి ఉన్నదని ఆయనే ఒప్పుకున్నారు. గడచిన 15 సంవత్సరాల క్రితం రాష్ట్రంలో ఉన్న ఆర్థిక పరిస్థితి మరల పునరావృతం అయ్యే దుస్థితిలో ఉన్న మనం పార్టీలకతీతంగా ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వానికి అందరం సహకరించాల్సిన అవసరం ఉన్నది. అనుభవం కలిగిన పరిపాలనాదక్షుడిగా నిరూపించుకోబడినటువంటి ఒక దార్శనికుడైన రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చేసే ప్రతి కార్యక్రమానికి చేయూతనివ్వవలసిన బాధ్యత మనపై ఉందని ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నాను. 2014 –15 సంవత్సరానికి సంబంధించిన బడ్జెట్‌ను చూశాము. శ్రీ యనమల రామకృష్ణుడు గారు ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్‌లోని గణాంకాలను చూసినట్లయితే మన రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఏవిధంగా ఉన్నదో మన కళ్లముందు నడయాడుతుంది. 2014–15లో రూ.1,11,583కోట్లు బడ్జెట్ ప్రవేశ పెడితే, ఈ సంవత్సరం రూ.1,13,049 అంటే 1.1 శాతాన్ని పెంచుకుని బడ్జెట్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. ఆర్థిక లోటు రూ.7,300కోట్లు, ఫిస్కల్ డెఫిసిట్ రూ.15,583కోట్లుగా గణాంకాలు తెలియచేస్తున్నాయి. ఒక పక్క చూస్తే రాజధాని నిర్మాణం ఏ విధంగా చేయాలి అనేది పెద్ద సమస్యగా ఉన్నది. భూ సమీకరణ విషయంలో రాష్ట్రప్రభుత్వం ఎన్ని ఇబ్బందులు పడిందో చెప్పనలవి కాదు. అక్కడున్న రైతాంగాన్ని ఒప్పించడంలో గానీ, వారికి అర్థమయ్యే రీతిలో విషయాలను చెప్పడానికి రాష్ట్ర ముఖ్యమంత్రిగారు పడిన తపన అనితరసాధ్యమైనది. రైతులకు అనుకూలంగా, వారికి ఏ రకంగానూ నష్టం జరగకుండా, రాష్ట్రాభివృద్ధిలో వారిని కూడా భాగస్వామ్యం చేయాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం చేసిన ఈ ప్రక్రియలో భాగంగా, భూ సమీకరణలో 33వేల ఎకరాలను రైతాంగం ఇష్టపూర్వకంగా వచ్చి రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చిన తీరు చూసి నేను ముగ్ధుడనయ్యాను. నిజంగా రైతులు చూపిన చొరవకి , వారి దృఢ సంకల్పానికి, రాజధాని నిర్మాణానికి మేము కూడా భాగస్వాములం కావాలనే సంకల్పంతో చేసినందుకు వారికి నా హృదయపూర్వక అభినందనలు తెలియచేస్తున్నాను. బలవంతంగా వారిని భయపెట్టి లాక్కున్నారని కొంతమంది మాట్లాడుతున్నారు. అది వాస్తవం కాదు. రాబోయే రోజులలో రైతాంగం ఖచ్చితంగా ఆర్థికంగా పరిపుష్టం అవుతారనే ప్రగాఢ విశ్వాసం నాకుందని రాష్ట్ర ముఖ్యమంత్రి అనేక సందర్భాలలో చెప్పిన తీరును బట్టి అది వాస్తవమని నాకు అర్థమవుతున్నది. అక్కడున్న రైతాంగానికి ఇచ్చిన ప్యాకేజీని చూస్తే, ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలో, ప్రపంచంలో మరెక్కడా ఇదివరలో అంత చక్కని ప్యాకేజీ ఇచ్చిన సందర్భాలు లేవు.

మ.04.50

దానికి సంబంధించి బడ్జెట్‌లో రూ. 3,168 కోట్లు కేటాయించి వారికిచ్చే కౌలు విషయంలోగానీ, రైతుకూలీలకిచ్చే పెన్షన్లు, మొదలైన అన్నింటినీ కూడా దానిలో పొందుపర్చి, వారికి ఎక్కడా కూడా ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో కేటాయింపులన్నీ జరిగాయని నేను ఈసందర్భంగా గుర్తుచేస్తున్నాను.

రాష్ట్రంలోని వ్యవసాయరంగం గురించి ఒకసారి సభలో మనం మాట్లాడుకోవలసిన ఆవశ్యకత ఉంది. ఈమధ్యనే ఎన్.ఎస్.ఎస్.ఓ. అనే ఒక సంస్థ రైతాంగంపై ఒక సర్వేను నిర్వహించి ఒక నివేదికను కూడా సమర్పించింది. “ఆంధ్రప్రదేశ్‌లో 93 శాతం మంది రైతులు అప్పులఊబిలో కూరుకుపోయారు, వారు ఎన్నో ఇబ్బందులపాలై, వారిలో కొంతమంది ఆత్మహత్యలు చేసుకుంటున్న హృదయ విదారకమైన సంఘటనల గురించి చెప్పిన ఆ నివేదిక మన

కళ్లముందు ఉందని నేను తెలియజేస్తున్నాను. ఇటువంటి క్లిష్టపరిస్థితుల్లో వారిని ఏవిధంగా ఆదుకోవాలి? ఏవిధంగా వారిని ఆర్థికంగా పరిపుష్టం చేయాలి? ఆ రంగానికి ఏవిధంగా కేటాయింపులు చేయాలనే ఆలోచనతోనే ఈరోజు వ్యవసాయశాఖకు ఒక ప్రత్యేకమైనటువంటి బడ్జెటును కూడా ప్రవేశపెట్టడం, దానిలో రూ. 14,184 కోట్లు వ్యవసాయరంగానికి కేటాయించడమనేది కూడా ఈ రాష్ట్రప్రభుత్వానికి రైతాంగం మీద, వ్యవసాయరంగం మీద, వ్యవసాయ అనుబంధ రంగాల మీద ఉన్నటువంటి ప్రీతిని, మమకారాన్ని తేటతెల్లం చేస్తుంది. 2014-15వ సంవత్సరంలో వ్యవసాయం గురించి చూసినట్లయితే, ఈ రాష్ట్రంలో సుమారుగా 32 శాతం వర్షాలు తక్కువగా కురవడం జరిగింది. సాధారణంగా నైరుతి రుతుపవనాల వల్ల జూన్ నెల నుంచి సెప్టెంబర్ నెలవరకూ కురిసే వర్షాలు 554 మిల్లీమీటర్లు కురవవలసి ఉండగా, 375 మిల్లీమీటర్లు మాత్రమే కురిసి, 32 శాతం వర్షాపాతం తక్కువగా కురవడం వల్ల ఆహారధాన్యాల ఉత్పత్తి కూడా తగ్గిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. మనం అంచనాలు వేశాము. 1.11 కోట్ల మెట్రిక్ టన్నుల ఆహారధాన్యాలను ఉత్పత్తిచేయాలని అంచనాలు వేసినప్పటికీ కూడా, దానిలో 4.7 శాతం ఉత్పత్తి తగ్గిందని గణాంకాలు చెబుతున్నాయి. ఇన్ని విపత్కర పరిస్థితుల్లో ఉన్నప్పటికీ కూడా, 65 శాతం మంది ఈ రంగంపై ఆధారపడి బ్రతుకుతున్న వారికి అన్నివిధాలా రక్షణ కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్రప్రభుత్వం తీసుకున్నటువంటి చర్యలు దృష్టాంతాలుగా కనిపిస్తున్నాయి.

రైతాంగం పండించిన పంటకు కనీస మద్దతు ధర రూ. 1400 లు వస్తోంది. ఆ రూ. 1400 లు వారికి గిట్టుబాటు ధరగా ఉందా అంటే ఖచ్చితంగా లేదని నేను చెబుతున్నాను. ఈ విషయంలో రాష్ట్రప్రభుత్వం కూడా కేంద్రప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావలసిన అవసరముంది. కేంద్రంలో అధికారంలో ఉన్న భాగస్వామ్యపార్టీ అయిన ఎన్.డి.ఏ. ప్రభుత్వంపై ఒత్తిడిని తీసుకువచ్చి స్వామినాథన్ కమీషన్ ఇచ్చిన నివేదికను అమలుచేసేటటువంటి రీతిలో చేయకపోతే రాబోయే రోజుల్లో వ్యవసాయం చేయడం చాలా కష్టమని, చాలా ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని నేను తమరిద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. వ్యవసాయ రంగంలో కూలీలపాత్ర చాలా ప్రముఖమైనది. కూలీ రేట్లు పెరగడం వల్ల రైతుకు గిట్టుబాటు ధర లభించక వారు చాలా ఇబ్బందిపడుతున్న వాస్తవాన్ని మనమంతా చూస్తూ ఉన్నాము. వ్యవసాయరంగాన్ని యాంత్రీకరణ చేయకపోతే రాబోయే మూడు, నాలుగు సంవత్సరాలలో ఈ రాష్ట్రంలో వ్యవసాయం చేయడానికి ఎవరూ కూడా ముందుకు రారు. దానివల్ల ఆహారోత్పత్తులు తగ్గిపోతాయి. అదేవిధంగా, ఫుడ్ సెక్యూరిటీ విషయంలో కూడా చాలా ఇబ్బందులు ఎదుర్కోవలసిన పరిస్థితిని కూడా గమనించాలని నేను తమరిద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తిచేస్తున్నాను. రాష్ట్రప్రభుత్వం వ్యవసాయాన్ని యాంత్రీకరించకపోతే ఇబ్బందులను ఎదుర్కోవలసి వస్తుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అదేవిధంగా, జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయ రంగానికి అనుసంధానం చేయవలసిన ఆవశ్యకత కూడా ఉందని చెప్పి ఈ సందర్భంగా తమరిద్వారా నేను ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నాను.

మనరాష్ట్రంలో ఉన్న గోదావరి, క్రిష్ణా, పెన్నా, వంశధార లాంటి జీవనదుల ద్వారా సుమారుగా 1.01 కోట్ల ఎకారాలు సాగులోకి వచ్చిన పరిస్థితి ఉంది. ఇంకా రాబోయే రోజుల్లో మరింతగా సాగునీటిని పెంచేవిధంగా చేయాలని తద్వారా ఆహారాధాన్యాల ఉత్పత్తికి దోహదాకారి కావాలని ఈ రాష్ట్రప్రభుత్వానికి నేను తెలియజేస్తున్నాను. మరీ ముఖ్యంగా, షెడ్యూలు కులాలు,

తెగలకు సంబంధించి చూసినట్లయితే, వారి సబ్‌ప్లాన్‌కు సంబంధించి, జనాభా ప్రాతిపదికన 17.1 శాతం ఉన్న ఎస్.సి.లకు రూ. 5,878 కోట్లు, 5.5 శాతం ఉన్న ఎస్.టి.లకు రూ. 1,904 కోట్లు 26.6 శాతం నిధులను ఈ రాష్ట్రప్రభుత్వం కేటాయించిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అంటే, పేదరికంతో మగ్గి విద్యా, వైద్యరంగానికి దూరంగా ఉన్నటువంటి ఈవర్గాల అభివృద్ధికోసం ఈరాష్ట్రప్రభుత్వం కంకణం కట్టుకుందనే వాస్తవాన్ని ఈసందర్భంగా నేను తెలియజేస్తున్నాను. షెడ్యూలు కులాలు, తెగలు, దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న పేదలు మొదలైన నిమ్న వర్గాలను పైకి తీసుకువెళ్లకపోతే రాష్ట్రాభివృద్ధి జరగదనేటటువంటి ఒక ప్రగాఢ విశ్వాసంతో ఈ కేటాయింపులు చేసి వారి విద్య, వైద్యం, ఆరోగ్యరంగాల గురించి కృషిచేస్తున్న రాష్ట్రప్రభుత్వం దేశంలో ఎక్కడా ఉండదేమోనని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అదేవిధంగా, సమాజంలో ఉన్నటువంటి వితంతువులు, వికలాంగులు, వృద్ధులు మొదలైనవారి పూటగడవని ఇబ్బందికర పరిస్థితులను గమనించిన ఈరాష్ట్రప్రభుత్వం మేనిఫెస్టోలో కూడా పెట్టి, గతంలో రూ. 200 లకే పరిమితమైనటువంటి ఈ పెన్షన్‌ను ఐదు రెట్లు పెంచడం ద్వారా రూ. 1000 లకు పెంచి, 41 లక్షల మందికి ఇవ్వడం, ఆ సంఖ్యను మరో 2 లక్షలకు కూడా పెంచి సాలీనా రూ. 5,500 కోట్లు ఈ పథకానికి ఖర్చుచేయాలనే సంకల్పంతో ఉన్నటువంటి ఈ రాష్ట్రప్రభుత్వ అధినేత అయినటువంటి శ్రీ చంద్రబాబునాయుడు గారికి నా పూర్తి సహకారాన్ని అందజేస్తానని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. అదేవిధంగా, పేద, బడుగు, బలహీనవర్గాలు ఎవరైతే తెల్లరేషన్ కార్డు కలిగినవారు, దారిద్ర్యరేఖకు దిగువున ఉన్న 1.25 కోట్ల మంది ప్రజలున్న ఈ రాష్ట్రంలో వారికి ఎన్.టి.ఆర్. వైద్యసేవ పథకం ద్వారా పరిమితిని రూ. 2.50 లక్షలకు పెంచి సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యసేవలను అందించడానికి ఈరాష్ట్రప్రభుత్వం కంకణం కట్టుకుందంటే, ఈ వర్గాలమీద మమకారం గానీ, బాధ్యతను గానీ గుర్తించి ఈ వర్గాలకు ఈ రాష్ట్రప్రభుత్వం పెద్దపీట వేసిందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను.

సాగునీటి రంగం విషయానికి వస్తే, గత పది సంవత్సరాలలో ప్రాధాన్య క్రమం లేకుండా సుమారుగా 86 ప్రాజెక్టులను ఒకేసారి తీసుకుని ఏదీ పూర్తిచేయలేక అన్నింటినీ విడిచిపెట్టినటువంటి దుస్థితిలో వీటికి ఒక ప్రాధాన్య క్రమం పెట్టి తక్షణమే కొన్ని ప్రాజెక్టులను పూర్తిచేసి దాహార్తితో ఉన్నటువంటి రాయలసీమ ప్రాంతానికి నీరందించాలనే ఉద్దేశంతోనే అనంతపురం, కడప, కర్నూలు, చిత్తూరు జిల్లాలకు సాగునీటితోపాటు ప్రజల దాహార్తిని తీర్చడానికి పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని కూడా ఈరాష్ట్రముఖ్యమంత్రి చేపట్టడం ఆయన చిత్తశుద్ధికి తార్కాణమని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. గోదావరి నదికి సంబంధించిన ఈ పట్టిసీమ ప్రాజెక్టు సుమారుగా 80 టి.ఎమ్.సి.ల నీటిని గోదావరి నుంచి క్రిష్ణాకు ఎత్తిపోతల పథకం ద్వారా ప్రకాశం బ్యారేజి వద్దకు తీసుకువచ్చి, శ్రీశైలం నుంచి రాయలసీమకు తీసుకువచ్చి, రాయలసీమ ప్రజల దాహార్తిని తీర్చాలనే సంకల్పంతో ఉన్నటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రి ఖచ్చితంగా విజయం సాధించగలరనే ప్రగాఢ విశ్వాసం నాకుంది. ఒక్క సంవత్సరంలోనే ఈ ప్రాజెక్టును పూర్తిచేస్తానని ఆయన అనేక సందర్భాలలో చెప్పడం జరిగింది. కానీ, కొంతమందికి కొన్ని అనుమానాలున్నాయి. కానీ, ఆ అనుమానాలన్నీ కూడా ఒక సంవత్సరంలోపే నివృత్తి అవుతాయనే విశ్వాసాన్ని కూడా ఈ సందర్భంగా నేను తమరిద్వారా సభకు తెలియజేస్తున్నాను.

సా. 5.00

అధ్యక్షా, ఈరోజు ఇన్ని కష్టాలు, సంక్షోభం ఉన్నా, గడిచిన తొమ్మిది నెలల కాలంలో ఎన్నో ఇబ్బందులు పడినా రాష్ట్ర అధినేతగా ఉన్న చంద్రబాబునాయుడుగారు ఈ రాష్ట్రాన్ని ఉషోదయ ఆంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలనే ఆలోచనతో కృషి చేస్తున్నారు. 2029 సంవత్సరం నాటికి ఈ ఉషోదయ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అక్షర క్రమంలోనే కాదు అభివృద్ధిపథంలో కూడా దేశంలో ప్రగతిపథంలో ఖచ్చితంగా ముందుకు దూసుకెళ్తుంది. ప్రగతిపథంలో ఇదివరకటికన్నా ఎక్కువగా ముందుకెళ్ళి అందరి మన్ననలు పొందగలిగే సత్తా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగారికి ఉందనే విశ్వాసం, నమ్మకం నాకు ఉంది.

అదేవిధంగా, రాష్ట్రంలో అనేకమైన వ్యవహారాలున్నాయి. తెల్ల రేషన్ కార్డుదారులకు మొన్నటివరకూ తలసరి నాలుగు కేజీల బియ్యం అందచేస్తే, ఈరోజు దానిని ఐదుకేజీల వరకూ పెంచడమనేది ఈ సంక్షేమ రంగంలో పెద్దపీట వేయడానికి దృష్టాంతం. అదికూడా ఇదివరకులాగా కుటుంబానికి 20కేజీల వరకే అని పరిమితం చెయ్యకుండా ఆరుమంది ఉంటే 30కిలోలు, 8మంది ఉంటే 40కిలోలు ఇచ్చే విధంగా ఈ రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంది.

అదేవిధంగా, 7మిషన్స్, 5గ్రిడ్స్, 5 కేంపైన్స్ అని పెట్టడంద్వారా ఈ రాష్ట్రం అన్నివిధాల సమగ్ర అభివృద్ధి సాధించడానికి ఈ రాష్ట్ర ప్రభుత్వ యంత్రాంగంతోపాటు ముఖ్యమంత్రిగారు అహర్నిశలూ కృషిచేస్తున్నారు. ఎన్నో అవమానాలకు గురైనప్పటికీ మొక్కవోని ధైర్యంతో ఈనాడు ఈ చర్యలన్నీ చేపట్టడంద్వారా ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకూ చేదోడు, వాదోడుగా ఉందని తెలియజేస్తున్నాను.

ముఖ్యంగా రాష్ట్రంలో విద్య, వైద్య రంగాలకు పెద్దపీట వేస్తూ, ఈ రెండు రంగాలలో ప్రగతి పథంవైపు పయనించాలని ప్రాథమికవిద్యకు సుమారు రూ.14,962కోట్లు కేటాయించారు. గత బడ్జెట్‌లో ప్రాథమికవిద్యకు 3.92శాతం కేటాయింపులు చేయగా, ఈరోజు 5.07శాతంకు అంటే 2శాతం ఎక్కువగా పెంచిన ఘనత ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కిందని ఘంటాపథంగా చెప్పవచ్చు. అదేవిధంగా వైద్యరంగానికికూడా గత బడ్జెట్‌లో 11.26శాతం ఉండగా, ఈరోజు 13.24శాతానికి పెంచిన ఘనత కూడా ఈ రాష్ట్ర ప్రభుత్వానికే దక్కింది. ముఖ్యంగా ఆర్థికశాఖా మంత్రిగారైన శ్రీ యనమల రామకృష్ణుడుగారికి ఉన్నటువంటి విజ్ఞత, ఆలోచనవల్ల ఈ రెండు రంగాలకు కేటాయింపులు హెచ్చుగా చేశారు. దీనివల్ల ఈ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతిశీలంగా, పేదలందరికీ రక్షణ కలిగించే ప్రభుత్వంగా ఉంటుందన్న విశ్వాసాన్ని ప్రజలకు కల్పించినందుకు వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. ఈ బడ్జెట్‌లోని గణాంకాలన్నీ కూడా తు.చ తప్పకుండా అమలుచేయడంవల్ల రాబోయే రోజులలో సత్ఫలితాలు సాధించడంతోపాటు, ఈ రంగాలన్నీకూడా ముందుకు వెళ్ళడమేగాక ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాలకు కూడా సముచితమైన గౌరవం ఇచ్చినట్లుగా భావిస్తున్నాము.

నాకు ఈ అవకాశమిచ్చిన మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తూ, ఈ ఎనిమిది సంవత్సరాలకాలంలో నాకు సహకరించిన సహచర సభ్యులకు, మిత్రులైన సిబ్బందికి, మిగిలినవారికీ, అలాగే సామాన్య ఉద్యోగి నుంచి కార్యదర్శి వరకూ అందరికీ కూడా నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశమిచ్చినందుకు మీకు మరొకసారి నా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

మిస్టర్ ఛైర్మన్‌ః ఇప్పటికే సమయం అయినందుకు ఆర్థికశాఖామంత్రిగారి రిప్లై తరువాత, మిగిలిన సభ్యుల క్లారిఫికేషన్ తీసుకోవచ్చు. Now reply by the Minister Finance.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, కొంతమంది సభ్యులకు మాట్లాడడానికి అవకాశం వచ్చింది. మరికొంతమందికి అవకాశం రాకపోవచ్చు. రెండు సభలూ కూడా పొద్దుటి నుంచీ జరుగుతూనే ఉన్నాయి. శాసనసభలో అప్రాప్రియేషన్ బిల్లు రావడం, దానికి సమాధానం చెప్పడం జరిగింది. ఆ తరువాత ఇక్కడికి వచ్చాం. అదేవిధంగా చాలామంది ఇంతకుముందు చాలా సందర్భాల్లో ఎన్నో అంశాల గురించి చెప్పారు. ఇప్పుడు కూడా కొంతమంది మాట్లాడడం జరిగింది. ఏదేమైనప్పటికీ అన్ని ప్రశ్నలకూ సమాధానం చెప్పమంటే చెప్పవచ్చుకానీ, కొన్ని ప్రధానమైనవాటికి సమాధానం చెప్పాల్సిన అవసరముంటుంది.

ముఖ్యంగా క్లిష్టమైన పరిస్థితుల్లోనే ఈ బడ్జెట్‌ను తయారుచేయడం జరిగింది. గత సమావేశాలలో మొదటి బడ్జెట్‌ను 10 నెలల వరకూ మాత్రమే ప్రవేశపెట్టాం. అది పూర్తి బడ్జెట్‌కూడా కాదు. అయితే ఆరోజున్న ఆదాయంతో, అనేక రకాలైన ఇబ్బందులతో ఆ బడ్జెట్‌ను ప్రవేశపెట్టాం. అదేవిధంగా రాష్ట్ర విభజన జరిగిన తరువాత ఇప్పుడు 12 నెలలకు సంబంధించిన పూర్తి బడ్జెట్‌ను ప్రవేశపెడుతున్నాము. ఈరోజు ఆదాయాన్ని, ఖర్చును అంచనా వేస్తే ఖర్చుకు తగ్గ ఆదాయం కనబడడంలేదు. ఇది చాలా ఇబ్బందికరమైన పరిస్థితి. ఉన్న వనరులను పక్కాగా ఉపయోగించుకోవాలనే ఉద్దేశంతోనే ఈ కేటాయింపులు జరిగాయి. మేము పార్టీ పరంగాను, ప్రభుత్వ పరంగాను చాలా హామీలిచ్చాం. ఆ హామీలన్నీ నెరవేర్చకపోతే ఆ ప్రభావం మామీద ఉంటుంది. అదేవిధంగా ఒకవైపు హామీలను, మరొకవైపు రాష్ట్రంలోని సమస్యలను, ఉద్యోగులయొక్క ఇంట్రస్టును, ఆర్థికపరమైన ఒడిదుడుకులను కూడా దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌ను తయారుచేయడం జరిగింది. ఈ బడ్జెట్‌లో అదనపు భారం చాలా ఎక్కువగా ఉంది.

1999-2000 సంవత్సరంలో మేము ఆర్థిక మంత్రిగా ఉన్నప్పుడు కూడా పే రివిజన్ కమీషన్ వచ్చింది. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకూ ఆరోజు పి.ఆర్.సివల్ల కూడా రూ.1800కోట్ల భారం పడింది. అప్పడి నుంచి అప్పుల ఊబిలోకి వెళ్ళే పరిస్థితికి వచ్చేశాం. అదేవిధంగా ఈసారి మళ్ళీ చూస్తే సరిగ్గా నేను ఆర్థికమంత్రిని అయ్యేటప్పటికే మళ్ళీ పదవ పి.ఆర్.సి వచ్చింది. మళ్ళీ ఉద్యోగులకుకూడా సహాయం చెయ్యాలి. వాళ్ళుకూడా ఎంతో ఆశపెట్టుకున్నారనే ఉద్దేశంతో 43శాతం ఫిట్‌మెంట్ ఇచ్చాము. 43శాతం ఫిట్‌మెంట్ ఇవ్వడమే కాకుండా వాళ్ళ పదవీవిరమణను రెండు సంవత్సరాలు పొడిగించడం జరిగింది. ఇంకా ఉద్యోగులకు చిన్న చిన్న కోరికలున్నాయి. వాటిపై కూడా నిర్ణయం తీసుకోవాల్సిన అవసరముంది. ఉద్యోగుల వర్గానికి సంబంధించి చూస్తే దాదాపు రూ.5000కోట్ల నుంచి రూ.7000కోట్లవరకూ భారంపడే అవకాశముంది. అయినా దానినికూడా దృష్టిలో పెట్టుకుని ఈ బడ్జెట్‌లో కొంతవరకూ కేటాయింపులు చేయడం జరిగింది.

ఈ విధంగా అనుకోకుండా వచ్చిన అదనపు భారాలు కూడా కొన్ని ఉన్నాయి. ఏదేమైనప్పటికీ రాష్ట్రంలోని సమస్యలను, ప్రజలకుండే సమస్యలను, మేం ఇచ్చిన హామీలను దృష్టిలో పెట్టుకుని బడ్జెట్‌పై క్లిష్టతరమైన కసరత్తునే చేశాం. అయితే ఇది జీరో బేస్డ్ బడ్జెట్ అయితేనే మనం చెయ్యగలం. ఎందుకంటే పాతవన్నీకూడా యథాతథంగా నడపాలంటే కొంత కష్టమైన పని. అందుచేత గత ప్రభుత్వాలు వాళ్ళకున్న ప్రాధాన్య క్రమంలో వాళ్ళు ఇచ్చారు. ప్రాతిపదికలకు

సంబంధించినవి, రాష్ట్ర అభివృద్ధికి సంబంధించినవి పూర్తిగా మేం తీసెయ్యలేం. వాటిని తప్పనిసరిగా కొనసాగించాలి. అలాగే మేము ఇచ్చిన హామీలనుకూడా నెరవేర్చాలి. వీటన్నింటినీ ఆలోచించి మొదటి ప్రాధాన్యం వ్యవసాయానికి ఇవ్వడం జరిగింది. వ్యవసాయంలో ప్రణాళికా వ్యయానికి కొంత ఎక్కువగాను, ప్రణాళికేతర వ్యయానికి కొంత తక్కువగాను కేటాయింపులు చేసి ఉండవచ్చు. నాకు జ్ఞాపకం ఉన్నంతవరకూ దగ్గరదగ్గర రూ.5,000కోట్ల పైచిలుకు నిధులను వ్యవసాయ బడ్జెట్‌కు కేటాయించాము. అది ప్రత్యేక బడ్జెట్ కనుక ఆ మంత్రిగారు వాటిగురించి చెప్పే ఉంటారు. భారతదేశ ఆర్థిక వ్యవస్థకే కాక రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు కూడా వ్యవసాయమే వెన్నెముక కాబట్టి వ్యవసాయానికి అంత ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. అయితే ఎప్పుడు వ్యవసాయ దిగుబడి తగ్గుతుందో అప్పుడు తప్పనిసరిగా జియస్‌డిపి, జిడిపి గ్రోత్ పడిపోతుంది. ఎప్పుడైతే గ్రోత్ పడిపోతుందో అప్పుడు గ్రామీణ ప్రాంతంలో సమస్యలు పెరుగుతాయి.

సా. 05.10

గ్రామీణ ప్రాంతాలలో ఉండే ఎకానమీ దెబ్బతిన్నప్పుడు గ్రామీణ ప్రాంతాలలో నివసించే 73శాతం ప్రజల తలసరి ఆదాయం పడిపోతుంది. వారి తలసరి ఆదాయం పడిపోయినప్పుడు పొదుపు చేసే సామర్థ్యం తగ్గిపోతుంది. పొదుపు చేసే సామర్థ్యం తగ్గిపోయినప్పుడు పెట్టుబడి పెంచుకోవడానికి అవకాశం ఉండదు. వారి సంపాదన అంతా తినడానికే సరిపోతుంది. So, hand to mouth అనే పరిస్థితి గ్రామాలలో ఉంటుంది.

వ్యవసాయానికి ప్రాధాన్యం ఇచ్చి, వ్యవసాయ రంగాన్ని sustainable చేయాలనేది ఈ ప్రభుత్వం యొక్క ముఖ్య ఉద్దేశం. వ్యవసాయ రంగం sustainable అవ్వాలంటే రెండు, మూడు కారణాలు కనపడుతున్నాయి, మొదటిది ప్రభుత్వం కేవలం అలకేషన్ ఇచ్చినప్పటికీ sustainable కాకపోవచ్చు. ఎందుకంటే వ్యవసాయం ఎప్పుడూ కూడా subject to climatic conditions. అందుచేత అక్కడుండే ప్రాంతాలలో వాతావరణ పరిస్థితులు సరిగ్గా లేకపోయినా, తుఫాను వచ్చినా, కరువు వచ్చినా వ్యవసాయ ఉత్పత్తుల మీదనే ఎక్కువగా ప్రభావం చూపుతుంది. వ్యవసాయ ఉత్పత్తుల మీద ఎప్పుడైతే ప్రభావం పడుతుందో, ప్రైమరీ గ్రోత్ రేటు పడిపోతుంది. అలా పడిపోవడం వల్ల మొత్తం భారం అంతా కూడా మొత్తం జీఎస్‌డిపీ, గ్రోత్ రేటుమీద పడుతుంది. అందుచేత వ్యవసాయం sustainable అవ్వాలంటే మొదటిది వాతావరణ పరిస్థితులు అనుకూలించాలి. తుఫానులను, కరువుని మనం ఆపలేము. కానీ ఒక చోట ఉన్న నీళ్లను మరో చోట మనం ఉపయోగించుకునే విధంగా మనం నిధులు ఖర్చుపెట్టుకోగలగాలి. అందుచేతనే పట్టిసీమ ప్రాజెక్టు ద్వారా నీటిని రాయలసీమ లోని కరువు పీడిత ప్రాంతాలకు నీటిని తీసుకుపోయినట్లయితే అక్కడ కూడా ప్రొడక్షన్ వస్తుంది, ఈస్ట్‌కోస్ట్‌లో గాని, మరే ప్రాంతంలోనైనా తుఫానులు వచ్చి పంట నష్టం జరిగితే, ఇతర ప్రాంతాలలో వచ్చిన ప్రొడక్షన్ substantiation అవుతుందనే ఆలోచనలో ఉన్నాం. రెండవది, మన వ్యవసాయంలో అధికశాతం వరి ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది. ధాన్యం ఎక్కడైనా దెబ్బతిన్నప్పుడు వ్యవసాయంలో ఉండే అనుబంధ రంగాలు అయిన హార్టీకల్చర్ లాంటివాటిని రక్షించాలనే ఆలోచనలో ఉన్నాము. ప్రాథమిక రంగలో ఇంచుమించు మేము 15 నుండి 20 గ్రోత్ ఇంజన్స్‌ను తీసుకున్నాము. ఈ గ్రోత్ ఇంజన్స్‌మీదే శ్రద్ధ పెడుతున్నాము. ఉదాహరణకు చేపల పెంపకం, హార్టీకల్చర్‌కు సంబంధించిన కొన్ని రకాల పంటలను ప్రాధాన్యతలుగా తీసుకున్నాము. ఇవి కూడా మనకున్న 13 జిల్లాలలో ఏ జిల్లాలో ఏది బాగుంటుందనేదానిని బట్టి చేయడం జరిగింది. రాయలసీమలో వేరుశనగ బాగా పండుతుంది,

కోస్తా ప్రాంతంలో కొన్ని పంటలు బాగా పండుతాయి, పిక్ అండ్ చూజ్ పద్ధతిలో ఎంపిక చేశాము. అటువంటి పంటలలో గ్రోత్ నిలుపుకోగలిగితే ప్రాథమిక రంగం యొక్క గ్రోత్ రేటు సస్టైన్ చేసుకోవచ్చు. అందుచేత ఆ విధంగా ప్రాథమిక రంగానికి ప్రాధాన్యత ఇచ్చాము. అందువల్ల మనకు భవిష్యత్తులో పేదరిక నిర్మూలనకు, అసమానతల తొలగింపుకు ఉపయోగపడుతుంది. ఎందుకంటే గ్రామీణ, పట్టణ ప్రాంతాలలోని ఆదాయాలలో చాలా వ్యత్యాసం ఉంది. తలసరి ఆదాయాన్ని ఓవరాల్‌గా వేయడం సరైనది కాదని అందరి ఆలోచన. అందుచేత గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో వ్యత్యాసం కనపడుతోంది కాబట్టి ఈ వ్యత్యాసాన్ని పూరించడానికి వ్యవసాయం ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించుకున్నాము. తద్వారా పేదరికాన్ని నిర్మూలించడానికి అవకాశం ఏర్పడుతుంది. ఇదంతా ఈ రోజే జరుగుతుందా అంటే ఈ రోజే జరుగకపోవచ్చు , కానీ దీర్ఘకాలంలో అమలు చేయగలిగితే ఖచ్చితంగా గ్రామీణ ప్రాంతాలలో నివసించే ప్రజానీకానికి , బలహీన వర్గాలకు కొంత ఉపయోగపడుతుంది. వారుకూడా కొంత పొదుపు చేసుకుని పెట్టుబడి పెట్టడానికి ఉపయోగపడతారు. వారు పెట్టుబడి పెట్టడం వల్ల మొత్తం గ్రోత్ రేటులో భాగస్వాములు అవుతారు. That is called inclusive growth. దానికి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. రెండవది చాలా ముఖ్యమైనది. ఎందుకంటే GSDP లో మన దేశాన్ని ఇతర దేశాలతో ఎలా పోల్చి చూస్తామో, అదే విధంగా మన రాష్ట్రాన్ని ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తాము. ఈ రోజు మన రాష్ట్ర గ్రోత్ రేటు 7.2శాతంగా ఉంది. అదేవిధంగా గత సంవత్సరం ఇంచుమించు అలాగే ఉంది. అంతకుముందు సంవత్సరం కొద్దిగా తక్కువగా ఉంది. భవిష్యత్తులో ఈ గ్రోత్ రేటుని డబుల్ డిజిట్ చేయాలనేది ప్రభుత్వం యొక్క ఆలోచన. డబుల్ డిజిట్ చేయాలంటే కొన్ని రంగాలను ప్రాధాన్యతగా తీసుకుని ఆ రంగాలకు ఆర్థికపరమైన సహాయం మాత్రమే కాకుండా లోకల్‌గా ఉండే సపోర్టుని కూడా ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని భావించి, ఈ గ్రోత్ రేటుని రాబోయే రెండు సంవత్సరాలలో డబుల్ డిజిట్ చేయాలి. ఎందుకంటే మన దేశంలో ఉన్న ఇతర రాష్ట్రాలతో పోల్చి చూస్తే మన రాష్ట్రం దాదాపు చాలా తక్కువగా ఉంది. మన రాష్ట్రం 10 నుండి 15వ స్థానంకు మధ్యలో ఉంది. ఒకప్పుడు 5వ స్థానంలో ఉండేవాళ్లం. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడు మహారాష్ట్ర, గుజరాత్, కర్ణాటక, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్‌లు మొదటి 5 స్థానాలలో ఉండేవి. రాష్ట్రం విడిపోయిన తరువాత దాదాపు 12వ స్థానానికి వెళ్లిపోయాము. మనం మళ్లీ మొదటి 5 స్థానాలలోకి వెళ్లాలంటే మనం గ్రోత్ రేటుని డబుల్ డిజిట్‌కు పెంచాలి. ఎంతో వెనకబడి ఉన్న మధ్యప్రదేశ్‌లో ప్రస్తుతం వృద్ధి రేటు 10 శాతం ఉంది. మనకన్నా బాగా వెనుకబడిన రాష్ట్రాలు మనకన్నా ముందుకు వెళ్లాయి. విభజన వల్ల మనకు కొన్ని కష్టాలు వచ్చాయి, ఆర్థికపరంగా, వృద్ధి పరంగా, అన్నిరకాలుగా కష్టాలు వచ్చాయి. ఈ కష్టాల నుండి బయటకు రావాలంటే కొంత సమయం పడుతుంది. ఇప్పటికిప్పుడే జరిగిపోతాయని ఎవ్వరూ అనడం లేదు. జరగడానికి ఒక ప్రణాళిక తయారు చేశాము. అదే విజన్ 2029. దాని ప్రకారం అప్రోచ్ అయితే 2022కి ఒక పద్ధతిలో వస్తాము, 2050కి ఒక పద్ధతికి రావాలి. అందుచేత దీని ప్రధానమైన ముఖ్య ఉద్దేశం పేదరికం నిర్మూలన జరిగి, పేదరికం లేని రాష్ట్రంగా తయారు అవ్వాలనేది తెలుగుదేశ ప్రభుత్వం, పార్టీ యొక్క ముఖ్య ఉద్దేశం. అందుకే వ్యవసాయ రంగానికి ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చాము.

జాతీయ మరియు అంతర్జాతీయ స్థాయిలో Human Development Index (HDI) ఆరోగ్య రీత్యా మనం బాగున్నామని, పేదరికం లేదని, అక్షరాస్యతా రేటులో మనం బాగున్నామని చెప్పడానికి దాదాపు ఐదారు పారామీటర్స్ ఉన్నాయి. ఈ ఐదారు పారామీటర్స్ లో కేరళ మొదటి

స్థానంలో ఉంది. మనం 15వ స్థానంలో ఉన్నాము. అందుచేత కేరళ కంటే కొన్ని రాష్ట్రాలు దగ్గరగా ఉన్నాయి. మనం 15వ స్థానం నుండి మొదటి 5 స్థానాలలోకి వెళ్లాల్సిన అవసరం ఉంది. మన దేశంకూడా HDI లో చాలా తక్కువ స్థానంలో ఉంది. మొత్తం 164 దేశాలలో మన దేశం 134వ ర్యాంకులో ఉంది. మన రాష్ట్రానికి సంబంధించి HDI లో వర్కౌట్ చేయాలి, మొదటి 5 రాష్ట్రాలలోకి మనం రావాలనే ఉద్దేశంతో ఒక కార్యాచరణ ప్రణాళికను తయారు చేసుకున్నాము. అందుకు ప్రధానంగా నూరుశాతం అక్షరాస్యత సాధించాలి. నూరుశాతం అక్షరాస్యతను సాధిస్తే కొన్ని మార్పులు వస్తాయి. వైద్యపరంగా కొంత అభివృద్ధిని సాధించాలి. పేదరికంతో నిండి ఉన్న కుటుంబాల విషయంలోనే మనం బలహీనంగా ఉన్నాము. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలోనే మనకు ఈ ఇబ్బంది ఉంది. అదేవిధంగా పట్టణ ప్రాంతాలలోని మురికివాడలలో కూడా ఈ సమస్యలు ఉన్నాయి. ముఖ్యంగా చదువు విషయంలో గ్రామాలలోని పేద కుంటుంబాలలో ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనారిటీలలో ఈ సమస్యలు ఎక్కువగా ఉన్నాయి. అదేవిధంగా ఇబిసి, ఆర్థికంగా వెనుకబడిన వారున్నారు. అందుచేత స్కూల్ ఎడ్యుకేషన్‌కు మొదటి ప్రాధాన్యం ఇవ్వాలనుకున్నాము. స్కూల్ ఎడ్యుకేషన్‌లో క్లస్టర్డ్ స్కూల్స్ పెట్టాలనుకున్నాము. గౌరవ సభ్యులు శ్రీ రుద్రరాజు పద్మరాజు గారు చెప్పినట్లు పాఠశాల విద్యకు మొదటి ప్రాధాన్యం ఇవ్వడం జరిగింది. మొత్తం విద్యకు ఎక్కువ ప్రాధాన్యంను ఇచ్చాం కాని, దానిలో కూడా పాఠశాల విద్యకు ఎక్కువ ప్రాధాన్యం ఇచ్చాము. పాఠశాల విద్యను పూర్తిగా పునరుద్ధరించాల్సిన అవసరం ఉంది. ఈ రోజున ప్రభుత్వ పాఠశాలల్లో చదివిన విద్యార్థులు ప్రైవేటు స్కూల్స్‌లో చదివిన విద్యార్థులతో క్వాలిటీలో పోటీ పడలేకపోతున్నారు. అదేవిధంగా కల్చర్, స్పోకెన్ లాంగ్వేజ్ లో కూడా పోటీపడలేక పోతున్నారు. దానివలన చదువుకుంటే ఉద్యోగాలు వస్తాయనే ఆశ కూడా పోయింది. అందుచేత చదువుకున్న వారికి ఉద్యోగాలు రావాల్సిన అవసరం ఉందని ప్రభుత్వం భావించింది. అందుచేత పాఠశాల విద్యను పూర్తిగా revamp చేసి, enlighten, elevated, privilege class వారితో సమానంగా పేదవారికి కూడా అవకాశాలు రావాలనేది తెలుగుదేశం పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నది. మేము అధికారంలోకి వచ్చిన తరువాత పాఠశాల విద్యకు బడ్జెట్‌లో మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. ఈనాడు పిల్లలకు మొహాల మీద మచ్చలు రావడం, రక్త ప్రసరణ సరిగ్గా లేకపోవడం వంటి ఇబ్బందులను పేద పిల్లలు ఎదుర్కొంటున్నారు. సరైన పోషకాహారాన్ని తీసుకోకపోవడం వల్ల ఇటువంటి సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వం సరఫరా చేసే ఆహారం దుర్వినియోగమవడం జరుగుతోంది. మనిషికి ఆరోగ్యమనేది చాలా ముఖ్యమైనది. భవిష్యత్తులో మానవ వనరులు బాగా అభివృద్ధి అయితే మన రాష్ట్రం బాగుపడుతుంది. భవిష్యత్‌తరాలవారిని పర్‌ఫెక్ట్‌గా తయారు చేస్తేనే రేపు మనకు భవిష్యత్తు ఉంటుందనే ఉద్దేశంతో ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యాన్ని ఇచ్చాము. బడ్జెట్ తయారు చేసేటప్పుడే ఆరోగ్య రంగానికి 1 శాతం కేటాయించాలని అధికారులకు సూచించాము. ఆ విధంగానే ఆఫీసర్స్‌కూడా వర్కౌట్ చేశారు.

సా. 5.20

వైద్య, ఆరోగ్య శాఖ అడిగినా అడగకపోయినా మొత్తం బడ్జెటులో వారికి 1 శాతం ఎక్కువ ఇస్తామని చెప్పాము. ఆ విధంగానే అధికారులు వర్కవుట్ చేసి ఆవిధంగానే వారికి కేటాయించాము. అందుచేత ప్రధానంగా అందరికి ఉపయోగపడే ఆరోగ్యం, విద్య, వ్యవసాయం వల్ల వృద్ధిరేటు పెరుగుతుంది, హెచ్‌డిఐ రేటు పెరుగుతుంది, దానివల్ల పారామీటర్లలో మనం టాప్ లెవల్‌కి వెళుతున్నప్పుడు మనకు ఓవరాల్‌గా అడ్వాంటేజ్ ఉంటుంది. మూడోది, పరిశ్రమల రంగం. సెకండరీ సెక్టారులో అధిక ప్రాధాన్యం ఇచ్చాము, దానిలో మాన్యుఫాక్చరింగ్ సెక్టార్ రావాలి. ప్రత్యేక

విమానంలో  వెళుతున్నారని ఇంతకు ముందు అన్నారు. ఎటూ వెళ్లకుండా ఇంట్లో కూర్చొని, లేదా ఉన్నదంతా తినేసి, ఒకవిధంగా రాష్ట్రాన్ని ఖాళీ చేసే పద్ధతి మాకు లేదు. రాష్ట్రంలో రెవెన్యూ పెరగాలి. రెవెన్యూ పెరగాలంటే  పరిశ్రమలు రావాలి. అవి మామూలు పరిశ్రమలు కాదు, నాన్ పొల్యూటెడ్ ఇండస్ట్రీస్,  తయారీ పరిశ్రమలు రావాలి. తయారీ పరిశ్రమలు వస్తే అధిక సంఖ్యలో ఉద్యోగాలు వస్తాయి. ఇంటికొక ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తామని చెప్పాము, అలా అనలేదని మేము చెప్పడం లేదు. ఉద్యోగం ఇవ్వలేని పరిస్థితులలో నిరుద్యోగ భృతిని ఇస్తాము, దానికి సంబంధించి కూడా మేము బడ్జెటులో కొంత కేటాయించడం జరిగింది. అయితే ఈ రోజు ఉద్యోగాలు రావాలంటే తయారీ పరిశ్రమలు ఉంటేనే వస్తాయి. అదృష్టమో, దురదృష్టమో కానీ, టెక్నాలజీ పెరుగుతుంటే ఉద్యోగాల రేటు తగ్గిపోతుంది. నిరుద్యోగ రేటు పెరుగుతుంది. ఉన్న ఉద్యోగాలు కూడా పోతున్నాయి. అందుచేత దీనిని ఖచ్చితంగా మనం అడ్రస్ చేయాలనే ఉద్దేశంతోనే, తయారీ పరిశ్రమలకు అధికప్రాధాన్యాన్ని ఇచ్చాము. ఈరోజు భారత ప్రభుత్వ ప్రోత్సాహంతో  చెన్నై నుంచి విశాఖపట్నానికి కోస్టల్ కారిడార్ తయారు చేశారు. అదేవిధంగా చెన్నై నుంచి బెంగుళూరుకి కూడా వయా రాయలసీమ కారిడార్‌ను  చేశారు, ఇవన్నీ కూడా మనం ఉపయోగించుకున్నట్లయితే సహజవనరులైన పోర్ట్సు కాని,  ఎయిర్‌పోర్ట్స్ కానీ అదేవిధంగా మనకుండే కోస్టల్‌ను ఉపయోగించుకున్నట్లయితే, ఒకవైపు తయారీ పరిశ్రమలు రావాలి, మరొక వైపు మనకు పర్యాటక రంగాన్ని అభివృద్ధి  చేయాలి. వీటన్నింటికి మనం పెట్టుబడి పెట్టవలసిన అవసరం లే దు. పరిశ్రమలకు సంబంధించిన కొత్త పాలసీని తయారు చేస్తాము. అది కూడా రేపో ఎల్లుండో ఇండస్ట్రియల్ పాలసీలో అప్రూవ్ చేస్తాము. ఆ ఇండస్ట్రీ పాలసీ ప్రకారం కొంత ఇన్‌సెన్‌టీవ్స్‌ని కూడా చేస్తాము, అంతేగాక మిగతా రాష్ట్రాలకంటే మన పరిశ్రమల పాలసీ మెరుగైన విధంగా  ఉండేలా చేస్తాము. కొద్ది రోజులలోనే దానిని అప్రూవ్ చేస్తాము. దాని ప్రకారం మనకు ఎక్కువ ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తే, అదేవిధంగా ఎక్కువ రీ–ఆర్గనైజేషన్ యాక్ట్‌లో ఉన్నటువంటి స్పెషల్ డెవలప్‌మెంట్ ప్యాకేజీలుగాని, స్పెషల్ ఇన్‌సెన్‌టీవ్స్ గురించి భారతప్రభుత్వంతో చర్చిస్తున్నాము. అవి కూడా వస్తే మనకు అడిషనల్‌గా అడ్వాంటేజ్ వస్తుంది. మనకుండే సహజవనరులు మనరాష్ట్రంలో ఎవరికి ఇవ్వాలనేది చూడాలి. అందుచేత ఇప్పుడు రాయలసీమలో మైన్స్ అండ్ మినరల్స్ ఉన్నాయి. అదేవిధంగా తీరప్రాంతాలలో మినరల్స్,  మైన్స్ మరియు పోర్ట్సు ఉన్నాయి. మరొకవైపు చూస్తే మనకు కావలిసినంత అటవీ ప్రాంతం ఉంది. ఆ అటవీప్రాంతంలో కావలసినంత ఉత్పత్తి ఉంది. ఇవన్నీ కూడా నాన్‌ప్లాన్. పన్నులు పెంచడానికి మనకు స్కోప్ లేదు. మన పన్నులు చూస్తే 8.4 శాతం జిఎస్‌డిపి రేషియో ఉంది. మిగతా రాష్ట్రాలతో పోల్చిచూస్తే మనం కొంత తక్కువగా ఉన్నాము, తక్కువగా ఉన్నాకాని మన రాష్ట్రంలో 8.4 శాతం జిఎస్‌డిపి రేషియో ఉంది, అది ఎక్కువనే చెప్పాలి. ఎందుకంటే మనం పన్ను అంతకన్నా ఎక్కువ వేసుకోవడానికి స్కోప్ లేదు. మన ఫిసకల్ స్పేస్ అయ్యింది.  నాన్‌టాక్స్ రెవెన్యూ మనం ఎంతైనా వసూలు చేసుకోవడానికి అవకాశం ఉంది. అదేవిధంగా అటవీ ఉత్పత్తి, మినరల్స్, మైన్స్ ఉంటాయి. ఇవన్నీ ప్రాపర్‌గా explore చేసుకుని, ప్రాపర్‌గా యుటిలైజ్ చేసుకున్నప్పుడు మనకు కావలసిన నాన్ ట్యాక్స్ రెవెన్యూ వస్తుంది. అది కూడా వస్తుందని మేము ఆలోచన చేస్తున్నాము. ఇసుక మొన్నటివరకు ప్రభుత్వానికి రూ.80కోట్లు కన్నా ఎక్కువ రావాలి. ఏదైనా ఐఎస్‌డిఎఫ్ చూస్తే రూ.80కోట్లు, ఈ సంవత్సరం 5 నెలల్లో రాష్ట్రానికి రూ.388 కోట్లు వచ్చింది. అది కాదని ఎవరినైనా చెప్పమనండి. అంత ఆదాయం ఎందుకు వచ్చింది? మా ఇసుక పాలసీ వల్ల వచ్చింది. ఆ పాలసీని కూడా 100 శాతం ప్రభుత్వమే తీసుకోవడం లేదు. దానిలో 25 శాతం డ్వాక్రా గ్రూపులకు, 25 శాతం రైతు గ్రూపులకు, మిగతాది ప్రభుత్వానికి రెవెన్యూ వస్తుంది. ఈ రెవెన్యూను కూడా  మరల పేదవారికి పంచిపెట్టాలనే ఆలోచన

వస్తుంది. అందుచేత గత 10 సంవత్సరాలలో ఏ సంవత్సరం కూడా ఇసుక మీద ఆదాయం రూ.80కోట్లకు మించి లేదు. కానీ ఈ 5 నెలల్లోనే మనకు ఇసుక మీద వచ్చినటువంటి రెవెన్యూ చూస్తే దాదాపు రూ.388 కోట్లు వచ్చింది. ఆ 10 సంవత్సరాలలో రెవెన్యూ అంతా ఎక్కడకు పోయింది? ఈ 5 నెలల్లోనే రూ.388 కోట్లు వస్తే, గత పది సంవత్సరాలలో ఏ సంవత్సరంలోనూ ఇంత ఎందుకు రాలేదని అడుగుతున్నాము. ఎందుకు ఇసుక మాఫియాలు వచ్చాయి, ఇసుక లావాదేవీలన్నీ మాఫియాల చేతిలోకి వెళ్లింది. అందుచేత ఆ విధంగానే పోయిన విషయాన్ని మనం గమనించుకోవలసిన అవసరముంది. మేము ఎవరినీ తప్పుపట్టడం లేదు. మన రాష్ట్రానికి రావలసిన రెవెన్యూ రావాలి. అదేవిధంగా ఎర్రచందనానికి సంబంధించి గతంలో ఒక్క పైసా కూడా ప్రభుత్వానికి రాలేదు. వచ్చినా కూడా రూపాయి, రెండు రూపాయిలు వచ్చి ఉండవచ్చు. ఈ సంవత్సరం ఎర్ర చందనం స్మగ్లర్లను పట్టుకోవడం వల్ల, ఆ స్మగ్లర్లకు ఎవరితో లింకులు ఉన్నాయో అందరికీ కూడా తెలుసు, దాని జోలికి నేను పోవడం లేదు. స్మగ్లర్లను పట్టుకొని, పట్టుబడ్డ ఎర్రచందనాన్ని వేలం వేయడం వల్ల ప్రభుత్వానికి రూ.800 కోట్లు ఆదాయం వచ్చింది. దానిని కూడా డ్వాక్రా గ్రూపుల సంక్షేమానికి ఖర్చుపెడుతున్నాము, అదేవిధంగా రైతుల సంక్షేమానికి కూడా ఖర్చు పెట్టాలని అనుకుంటున్నాము. అందుచేత ప్రతిది వీలైనంత వరకు రాబట్టుకుని, ఆ రెవెన్యూను రైతుల సంక్షేమానికి గాని, మహిళల సంక్షేమానికి గాని ఖర్చుపెట్టాలని మా ఆలోచన. అదేవిధంగా, పేదరిక నిర్మూలనకు, వ్యవసాయానికి కూడా ఖర్చుపెట్టాలి. ఒకప్పుడు మనకు అనంతపురంలో బంగారపు గనులు ఉన్నాయి, ఒకప్పుడు వాటికి సంబంధించి మనకు economic viability లేదు. Export చేసినపుడు కూడా economic viability లేదు. ఈ రోజు టెక్నాలజి పెరిగినపుడు ప్లాటినం గానీ, డైమెండ్స్ గానీ, ఖరీదైన ఖనిజాలను ఎక్స్‌పోర్ట్ చేసుకోవడానికి అవకాశం ఉంది. ఇవన్నీ కూడా వర్కౌట్ చేస్తే, మనకు రెవెన్యూలు విపరీతంగా పెరుగుతాయి. ఈ రోజు మన రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా బంగారు రాష్ట్రంగా చేసుకోవడానికి అవకాశం ఉంది. అందుచేత పరిశ్రమల రంగంలో ఏదైతే సెకండరీ సెక్టారు ఉందో, ఈ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను బాగా అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. మీరు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి ఏమి పెట్టలేదని కొంత మంది అంటున్నారు. నాకు జ్ఞాపకం ఉన్నంత వరకు దాదాపు రూ.190 కోట్ల వరకు పెట్టాము. నేను ఫిగర్‌లోకి పోదలచుకోలేము, రఫ్‌గా చెబుతాను. రూ.190 కోట్ల వరకు పెట్టాము. ఎక్కడైతే క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఉందో వాళ్లు ఎక్కడైనా ఒక మారుమూల ప్రాంతంలో పరిశ్రమలు పెట్టుకుంటే కావలసిన రోడ్లుగానీ, విద్యుచ్ఛక్తిగానీ ఇవ్వడానికి ఆ క్రిటికల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి లేకపోతే సపోర్టింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌కి అమౌంట్‌ను ఖర్చు పెట్టాలి. ఈరోజు మనం చూచినట్లయితే పిపిపి పద్ధతిలో అభివృద్ధి చేయడానికి చాలా మంది ముందుకు వస్తున్నారు. ఈరోజు ADB has come forward. అలాకాకుండా మొత్తం లోను తెచ్చుకోవడానికి మా దగ్గర శక్తి కూడా లేదు. ఒకవేళ FRBM Act ఉంది. దానికింద ఈ సంవత్సరం లిమిటేషన్ చూస్తే సుమారు రూ.17 వేల కోట్లు ఉంది. అందుచేత ఎక్కువ తెచ్చుకోవడానకి కూడా అవకాశం లే దు. అందుచేత ప్రైవేటు సెక్టారులో మనం అభివృద్ధి చేసుకున్నట్లయితే ఒకవైపు ఉద్యోగాలు వస్తాయి, ఒకవైపు పరిశ్రమలు వస్తాయి, మరొకవైపు ఉత్పత్తి వస్తే దాని విలువ పెరుగుతుంది. మనకు సెకండరీ సెక్టారులో కూడా వృద్ధి రేటు స్థిరంగా పెరిగే అవకాశం ఉంది. ఎప్పుడైతే ప్రైమరీ సెక్టారు, సెకండరీ సెక్టారులలో వృద్ధి ఉంటుందో అప్పుడు ఖచ్చితంగా సర్వీసు సెక్టారులో మంచి వృ ద్ధి రేటు వస్తుంది. అందుచేత ఈ మూడింటిలో మనకు ఓవరాల్‌గా వృద్ధి వస్తుంది, ఆ వృద్ధి వ చ్చినప్పుడు inclusive growth రావాలని ప్రభుత్వం యొక్క ఆలోచన. ఆవిధంగానే పనిచేస్తున్నాము, ఆ విధంగానే నడుస్తుంది. ఈ విధంగా మేము చేస్తున్న ప్రయత్నంలో అందరూ భాగస్వాములు కావాలని అనుకుంటున్నాము. విమర్శలనేవి రాజకీయంగా అందరికీ ఉంటాయి.

మేము మిమ్మల్ని విమర్శిస్తాం, మీరు మమ్మల్ని విమర్శిస్తారు, వీటన్నింటిని బయటి ప్రజలు కూడా గమనిస్తుంటారు. ఈరోజు కన్‌స్ట్రక్టివ్‌గా, కాంక్రీట్‌గా ఒక పాలసీని తయారు చేసుకుని, ఆ పాలసీకి తగ్గట్లుగా ప్రభుత్వం ముందుకు వెళుతుంది. లక్షా పదమూడు వేల కోట్లరూపాయాలకు పైచిలుకు బడ్జెటులో పెట్టాము. దీనిలో నాన్‌ప్లాన్‌ను వీలైనంత వరకు తగ్గించుకున్నాము, ప్లాన్‌కి పెంచాము. అదేవిధంగా capital expenditure పెంచడమంటేనే రాబోయే రోజులలో కొంత అభివృద్ధి జరుగుతుంది. క్రిందటి సంవత్సరం చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఉండడం వల్ల మేము పెట్టలేకపోయాము. పెట్టిన ఐదారు కోట్ల రూపాయలు కూడా డబ్బులు లేక ఖర్చుపెట్టలేకపోయాము. అదేవిధంగా ఈ రోజు రూ.7వేల కోట్లకు, రూ.10వేల కోట్లు ఖర్చుపెట్టాము. రేపు రెవెన్యూ బాగుపడితే రూ.10వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్ల వరకు ఖర్చుపెడతాము. దీనికి సంబంధించి ఒక ఉదాహరణ కూడా చెప్పాలి. 13వ ఆర్థిక సంఘం రూ.800కోట్లు విడుదల చేసింది. అంతేకాక, NREGS ద్వారా రూ. 800కోట్లు విడుదల చేశారు. ఈ రూ.1600కోట్లతో గ్రామాలలో ఉండే డ్రైనేజీలు గాని, త్రాగు నీటికి, సిమెంట్ రోడ్లను అభివృద్ధి చేయడానికి ఖర్చు పెట్టమని చెప్పాము. అదేవిధంగా ఈనెలాఖరుకు మరల రెండవ విడత కూడా కొంత భారతప్రభుత్వం నుంచి విడుదల కావచ్చు. అదంతా నేరుగా స్థానిక సంస్థలకే ఇస్తున్నాము. స్థానిక సంస్థలకు ఇచ్చిన డబ్బుతో స్థానిక సంస్థలు పర్‌ఫెక్ట్‌గా ఖర్చు పెట్టి అభివృద్ధి చేయాలి. గత పది సంవత్సరాల నుండి చూస్తే రోడ్లు చాలా దారుణంగా, వెళ్లలేని పరిస్థితులలో ఉన్నాయి. అందుచేత ఆర్‌అండ్‌బి కి కూడా అధిక ప్రాధాన్యతనిచ్చాము. ఎందుకంటే దానికి one of the infrastructure profits కాబట్టి రోడ్లు కూడా బాగుండాలి. ఒకవైపు రూరల్‌రోడ్లు బాగుండాలి, మరొకవైపు రాష్ట్ర రోడ్లు బాగుండాలనే ఉద్దేశం. విశాఖపట్టణం నుంచి చెన్నై వరకు ఉండే కారిడార్ కానీ, లేదా చెన్నై నుంచి బెంగుళూరు ఉండే కారిడార్ కానీ ఎడిబి వాళ్లు ప్రెజెంట్ చేశారు. దాదాపు ఆరు లైన్ల రోడ్డు వేయాలని వారి ప్రతిపాదన. దానికి కూడా మేము అంగీకరించాము. ఇప్పుడు ఏవిధంగా వారి దగ్గర నుంచి సిగ్నల్స్ వస్తాయో చూస్తాము. అందుచేత ఓవరాల్‌గా అభివృద్ధి జరిగి పేదరికం లేకుండా చేయాలనే ఉద్దేశం మీద మా బడ్జెటు ఉంటుంది కానీ, మరొకటి కాదు.

సా.5.30

అందుచేత ఈ రోజు లోటు బడ్జెట్‌ను చూస్తున్నాము. గత సంవత్సరం దాదాపుగా రూ.16 వేల కోట్లు లోటు బడ్జెట్ ఉన్నది. అందుచేత తప్పకుండా మనకు రెవెన్యూ గ్యాప్ చట్టప్రకారం ఇవ్వాలి. నాన్‌ప్లాన్ రెవెన్యూ గ్యాప్ మనకు ఇవ్వాలి. గవర్నర్ పరిపాలనలో ఉన్నప్పుడు ఆ రూ.16 వేల కోట్లు లోటుబడ్జెట్ ను మేమే చూపించాము. దానిని అడుగుతున్నాము. కొంత వరకు రూ.500 కోట్లు ఇచ్చారు. మిగతాది కూడా ఇవ్వవలసిందిగా అడుగుతున్నాము. మీ లెక్కలు తప్పులు అని కొంత మంది శాసనసభలో కూడా అన్నారు. లెక్కలు తప్పులు ఉండవు. ప్రభుత్వతరపున చేసే లెక్కలు, ప్రభుత్వానికి ఉన్నలెక్కలు ప్రభుత్వం ఇస్తుంది. గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ఉండే వాళ్లకు వాళ్ల సిస్టమ్ వేరే విధంగా ఉండచ్చు. వాళ్ల లెక్కలు వేరే ఉండవచ్చు. అదే విధంగా ఆర్.బి.ఐకు వేరే లెక్కలు ఉండవచ్చు. ఈ 5 సంవత్సరాలు మీరు లోటు బడ్జెట్‌లో ఉంటారని14వ ఆర్థిక సంఘంలో చెప్పారు. 5 సంవత్సరాల తరువాత కూడా ఉంటుందనే ఇండికేషన్ ఇచ్చారు. అందుచేత ఎవరి లెక్కలు తప్పుకాదు, వాళ్ల సిస్టమ్ ప్రకారం ఎవరి అంచనాల ప్రకారం వాళ్లు లెక్కలు వేసుకున్నారు. మనము రెవిన్యూలోటు 14వ ఆర్థిక సంఘం సమయంలోనే కాకుండా తరువాత కూడా రెవిన్యూలోటులో ఉండే ప్రమాదం ఉంది. అది రాకుండా ఉండడానికి మేము అన్ని ప్రయత్నాలు

చేస్తున్నాము. వీలైనంతవరకు గవర్నమెంట్ ఆఫ్ ఇండియా సలహా, సహాయం తీసుకుంటాము. అదే విధంగా మన రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందాలి. స్వర్ణాంధ్రప్రదేశ్‌గా తయారు చేయాలనేది మా టార్గెట్. దాని ప్రకారం జరగాలనేది మా ఉద్దేశం. ఈనాడు per capita income దాదాపు చూస్తే అర్బన్, రూరల్ కలిపి రూ.90 వేలు. అది గత సంవత్సరం తక్కువగా ఉన్నది. ఈ సంవత్సరం పెరిగింది. ప్రక్క రాష్ట్రంతో పోల్చి చూస్తే మన రాష్ట్రం తక్కువగా ఉన్నది. కొన్ని రాష్ట్రాలతో చూస్తే ఎక్కువగా ఉన్నాము. కానీ per capita income అనేది లెక్కకట్టడానికి ఇంటర్నేషనల్ సిస్టమ్ ప్రకారం చేసినా కూడా ఈ రోజున నేను statistical department కు మండలంలో GSDP ఎలా ఉంది, మండలంలో గ్రోత్ రేటు ఎలా ఉందో చూడమని చెప్పాను. మనకున్నటువంటి దాదాపు 1200 మండలాలలో కూడా ఏ మండలం బాగుంది, ఏ మండలం బాగాలేదు, ఏ మండలంలో వ్యవసాయం బాగుంది, ఏమండలంలో పారిశ్రామిక విధానం బాగుంది, ఏ మండలంలో సర్వీస్ సెక్టారు బాగుంది అని తెలిస్తే దాని ప్రకారంగా పెట్టుబడులు పెట్టడానికి, ఆ ప్రకారం పరిశ్రమలను నడపడానికి బాగుంటుందని ఉద్దేశంతో ఒక ప్రణాళికను మొదలుపెట్టడం జరిగింది. ప్రస్తుతం తూర్పుగోదావరి, అనంతపురంను పూర్తి చేసారు. మిగతా 11జిల్లాలలో కూడా పూర్తి చేయమని చెప్పాము. అది ఒక బేస్ ఫిగర్ మాత్రమే. దీని ప్రకారం ఎక్కడ ఎలా గ్రోత్ రేటు ఉంది, వ్యవసాయం ఎలా ఉంది అనేది తెలుస్తుంది. ఉదాహరణకు వైజాగ్, విజయవాడ చూస్తే సర్వీస్ సెక్టారు బాగుంటుంది. అది పట్టణ ప్రాంతం కాబట్టి. తూర్పు, పశ్చిమ గోదావరిలో చూస్తే అగ్రికల్చర్ బాగుంటుంది. అదే విధంగా రాయలసీమలో చూస్తే కొంతవరకూ ఇండస్ట్రీ సెక్టారు బాగుంటుంది. కాకపోతే చంగల్‌రాయుడు గారు చెప్పినటువంటి ఖాయిలా పడిన పరిశ్రమలకు సంబంధించి నేను గత సమావేశంలో కూడా సమాధానం చెప్పాను. వీటన్నింటినీ కూడా మేము అధ్యయనం చేస్తున్నాము. దాదాపుగా రూ.2,062కోట్లు బాకీ ఉంటే మేము కష్టాలలో ఉన్నా కూడా మొత్తం డబ్బును రిలీజ్ చేయమని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇప్పుడు రూ.1200కోట్ల వరకు రిలీజ్ చేసారు. అవన్నీ కూడా పేమెంట్ జరుగుతున్నాయి. అందుచేత మీ ఇండస్ట్రీసే కాదు సిక్ ఇండస్ట్రీస్ NSABA కాదు ఏదైనప్పటికి కూడా సిక్ ఇండస్ట్రీస్‌కు చాలా కారణాలు ఉండవచ్చు. లాస్ట్‌టైం పవర్ సప్లై లేకుండా ఉండవచ్చు. బ్యాంకులతో ఇబ్బంది ఉండవచ్చు. లేకపోతే ఉత్పత్తి సరిగా రాకపోవచ్చు. అది గవర్నమెంట్ తప్పిదమా లేక పారిశ్రామికవేత్తల తప్పిదమా అని నేను చెప్పడం లేదుకానీ ఏదిఏమైనా మొత్తానికి సిక్ యూనిట్స్ ఉన్నాయి. అంటే మొత్తం సిక్ యూనిట్స్‌ని revamp చేయడానికి అవకాశం ఉంటుందో అవన్నీ కూడా మళ్లీ పునరుద్ధరించాలని చేయాలని ప్రభుత్వం యొక్క ఆలోచన. ఏవైతే పునరుద్ధరించడానికి అవకాశం లేదో వాటిని ముట్టుకున్నాగానీ మనకు లాభం లేదు. కొంత మంది మూసేసుకొని వెళ్లిపోయారు. అందుచేత మొత్తం పారిశ్రామిక ప్రోత్సాహకాలను మరియు బాకీలున్నవి కూడా ఇస్తే కొంతవరకూ ఉపయోగంగా ఉంటుంది. నా దగ్గరకు చాలా మంది వచ్చి కొంత వరకు ప్రోత్సాహకాలను ఇస్తే మేము investment చేసుకుంటామని చెప్పారు. ఆ పరిశ్రమలను పునరుద్ధరించడానికి అవకాశం ఉంటుంది అని చెప్పారు. అందుకనీ ముఖ్యమంత్రి గారు దగ్గరకు వెళ్తే ఆయన ఒక్కటే చెప్పారు. ఎంత కష్టం ఉన్నప్పటికీ బాకీలున్న మొత్తాన్ని రిలీజ్ చేయండని ముఖ్యమంత్రిగారు చెప్పారు. మా శాఖ నుంచి మొత్తం డబ్బును విడుదల చేశాము. ఇండస్ట్రీస్ కమీషనర్‌కు పే చేశాము. ఈ సిక్ యూనిట్స్ మాత్రమే కాదు. అదే విధంగా ప్రతి ఇండస్ట్రీలో కూడా బాకీ ఉన్న మొత్తాన్ని చెల్లిస్తున్నాము. అందుచేత వాళ్లు seed capital గా వాడుకునే అవకాశం ఉంది. ఒక వేళ మీరు చెప్పినటువంటి బెరైటీస్ మీద సమస్యలు ఉన్నాయి. దీనికి గత సమావేశంలో నేను సమాధానం చెప్పాను. దాని మీద అధ్యయనం చేస్తున్నాము. తప్పకుండా మీరు చెప్పినటువంటి 15వేలు సిక్ యూనిట్స్ ఉన్నాయి

వాటికి payment చేస్తామని లాస్ట్‌టైం కూడా చెప్పారు. గత సమావేశంలోనే నేను హామీ ఇచ్చాను వాటిని కూడా మేము pay చేస్తాము. రూ.2000కోట్లు పైచిలుకు రిలీజ్ చేసాము. రూ.1200కోట్ల వరకు చెల్లించాము. అందులో మీకు రావలసినటువంటివి ఉంటే తప్పకుండా వాళ్లందరికి చెల్లిస్తాము. మిగితావి కూడా వీలైనంతవరకు చెల్లిస్తాము. ఎందుకంటే పరిశ్రమలకు ప్రాధాన్యం ఇస్తున్నాము కాబట్టి పునరుద్ధరించడానికి మేము ప్రయత్నం చేస్తున్నాము తప్ప ఏది క్లోజ్ చేయాలని అనుకోవడం లేదు. ముఖ్యంగా ఇంతకుముందు మీ దగ్గర వచ్చినటువంటి సమస్య ఏంటంటే కాంట్రాక్ట్ క్లోజ్ అయ్యాయి. అగ్రిమెంట్స్ క్లోజ్ అయ్యాయి. అగ్రిమెంట్స్ క్లోజ్ కావడం వలన అవి వాలెంటరీగానే అవి క్లోజ్ అయ్యాయి.మేము ఏమి క్లోజ్ చేయమనలేదు. మేము ప్రస్తుతం ప్రభుత్వంలోకి వచ్చాము. ఈ 10 సంవత్సరాలు వచ్చిన సమస్యలన్నీ మేము ఇప్పుడు ఎదుర్కోవలసి వస్తున్నది. అయినప్పటికి కూడా Government is a continuous body and we will face. కాబట్టి మాకు వీలైనంతవరకు అందరికి న్యాయం చేస్తాము. చేయలేని వారికి మేము ఏమి చేయలేము. తప్పకుండా మీరు చెప్పినటువంటి సూచనలను పాటిస్తాము. ఇప్పటికే వీటిమీద కమిటీలు పని చేస్తున్నాయి. అన్నీ కూడా examine చేస్తున్నారు. వాటిని పరిశీలించిన తరువాత అవసరమైతే నేనే ఈ సిక్ యూనిట్స్ యాజమాన్యంతో మాట్లాడి వీలైనంతవరకు న్యాయం చేస్తాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః మీ consent వేరు, మీరు కట్టిన డబ్బు వేరు, బెరైటీస్ విషయంలో now we are expecting incentive from your side. Sir, we are expecting what we have paid.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః తెలుగులో చెప్పండి.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః తెలుగులోనే చెబుతాను. 18 నెలలు క్రితం A.P. Mineral Development Corporation వాళ్లకు **174** pulverizing Mills కొరకు రూ.175 కోట్లు కట్టారు. As per agreement, as per delivery instructions రాయి తీసుకొని పొమ్మని చెప్పారు. అప్పుడు టన్ను రేటు రూ.5040. అక్కడ మైనింగ్ కాంట్రాక్టరు మైన్ నుంచి ఓర్ తీయలేదు. ఆగస్టు వరకు అగ్రిమెంట్స్ ఉన్నాయి. 2012-2013 వరకు ఉన్న వాళ్ల డబ్బులు కట్టినా కూడా ఓర్ ఇవ్వలేదు. మీ ఓర్ మీ మైనింగ్‌లోనే ఉన్నది. ఇప్పుడు ఓర్ తీసారు తీసిన తరువాత ఆ రేటుకు ఇవ్వమంటున్నారు. దాని వలన 18 నెలలు నుంచి మిల్లులు మూతపడ్డాయి. గవర్నమెంట్ డబ్బులు ఒక్క రూపాయి కూడా అడగడం లేదు. మీరు ఏదైతే అగ్రిమెంట్ చేసుకున్నారో మీరు ఏదైతే డెలివరి instructions ఇచ్చారో రాయి తీసుకొని పొమ్మని వాళ్లు రాయి ఇవ్వలేదు. ఉదాహరణకు సినిమా టికెట్ ఇచ్చారు.షో వేయలేదు. సినిమా టికెట్ ఇచ్చిన తరువాత షో వేయవలసిన బాధ్యత థియేటర్ యజమానిదే కదా. టికెట్‌కి డబ్బు తీసుకున్నారు. షో వేయకుండా మూసివేసేశారు. ఆలస్యంగా అయిన షో వేయండి అంటే మీరు షో వేయడం లేదు.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు ః అనివార్య కారణంగా ఆటనిలిపి వేస్తే తిరిగి డబ్బులు వాపస్ ఇవ్వబడును అని టికెట్ వెనకాల ఉంటుంది.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః అది లేదు ఇక్కడ. సినిమాకు అయితే తిరిగి ఇవ్వమని ఉంటుంది. ఇక్కడ అలా ఉండదు. 174పల్వరైజింగ్ మిల్లులు, 30వేల మంది కార్మికులు .....

శ్రీ యనమల రామకృష్ణుడు ః గత సమావేశంలో కూడా నేను చెప్పాను. రూ.160 కోట్లు డబ్బు వాళ్లు చెల్లించారు. వాళ్లు చెల్లించిన డబ్బు వాళ్లకు కావాలంటే వెనకకు ఇస్తారు. వాళ్లు ఏదైనా రివైవ్ చేసుకుంటామంటే రివైవ్ చేసుకోవడానికి కూడా మేము వీలైనంత వరకూ సహకరిస్తాము. I am also asking the Commissioner, Industries to hold a meeting with all the proprietors.

సా. 5.40

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః సార్, ఇది పరిశ్రమల శాఖ కమీషనర్‌కి సంబంధమే లేదు. ఆంధ్రప్రదేశ్ మినరల్ డెవలప్‌మెంట్ వారికి డబ్బులు కట్టాము.

శ్రీ యనమల రామకృష్ణుడు ః (మైకు లేకుండా) డబ్బు కాదండీ...

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః మేము ఓర్ కోసం 18 నెలల క్రితం డబ్బులు కట్టాము. ఏ రేటుకి డబ్బులు కట్టామో, ఆ రేటుకే మాకు రాయి ఇవ్వండి. ఆ తరువాత టెండర్లు పెట్టుకోండి.

SRI YANAMALA RAMAKRISHNUDU: I will ask the Commissioner, Industries to examine the whole issue and to call all proprietors. What best we can do, we will do it. No problem. అంతేకానీ, మీరు అంతా ఇచ్చేయండి అంటే ఇచ్చే స్తాము, నో ప్రాబ్లం. మీరు కట్టినది ఇచ్చేస్తారు. లేదు ఈక్వలెంట్ మెటీరియల్ కావాలంటే, అప్పటి పరిస్థితిని బట్టి ఆలోచించి చేస్తారు.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః మీరు అదే రేటుతో ఈక్వలెంట్‌గానే మెటీరియల్ ఇవ్వండి.

SRI YANAMALA RAMAKRISHNUDU: Our Commissioner, Industries is here, he is making note of it.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః అధ్యక్షా, ఆర్థిక మంత్రిగారు పోషకాహారానికి సంబంధించి చాలా స్పందించారు. గత 9 మాసాల నుంచి పోషకాహారం ఆంధ్రప్రదేశ్‌కు రావడం లేదు. ఇది నగ్న సత్యం. కావాలంటే, మీరు సమాచారం తీసుకోండి. ఆంధ్రప్రదేశ్ పోషకాహార సంస్థకు సుమారు వందకోట్ల రూపాయల వరకూ మనం బాకీ ఉన్నాము. మీకు తుమ్మల నాగేశ్వరరావు గారు మంచి దోస్తులు. మీరు ఆ డబ్బులు ఇచ్చేస్తే, మన రాష్ట్రానికి న్యూట్రిషన్ ఫుడ్ ఇస్తారు. మన రాష్ట్రంలో ఉన్న గర్భిణీ స్త్రీలకు, పసిపిల్లలకు ఆ ఆహారాన్ని అందచేయడానికి అవకాశం ఉంటుంది. అది 9 నెలల నుంచి ఒక్క గ్రాము కూడా ఇవ్వలేదు, ఇది నగ్నసత్యం.

శ్రీ యనమల రామకృష్ణుడు ః మీకు ఏదన్నా సమస్యలు ఉంటే, ఒక కాగితం పైన వ్రాసి ఇవ్వండి. నేను చూస్తాను.

శ్రీ బి. చెంగల్‌రాయుడు ః రైతులు 93 శాతం అప్పులలో ఉన్నారని ఆర్థిక శాఖా మంత్రి అన్నారు. 2013 అక్టోబరు మాసం నుంచి మనం ఊరు ఊరు తిరిగి చెప్పడం వలన అప్పుల యొక్క శాతం పెరిగిపోయింది. ఈ మధ్య మా బ్యాంక్ మేనేజర్ బిడ్డ పెళ్ళి నిమిత్తం నేను ఖమ్మం

జిల్లా వెళ్ళాను. మహిళా గ్రూపుల వరకు బ్యాంకులలో ఎంత బాకీలు ఉన్నాయని ఆయనని అడిగితే, సుమారు 98 శాతం వరకూ మా దగ్గర చెల్లించేశారు. వారి వద్ద నుంచి ఎటువంటి డ్యూస్ లేవు. రైతుల దగ్గర నుంచి మాత్రం ప్రభుత్వం హామీ ఇవ్వడం వల్ల కొంత ఆలశ్యం జరిగిందని ఆయన చెప్పారు. వారికి హామీ ఇచ్చింది మనమే. రైతులు అప్పులపాలయ్యారు తప్ప, వారికి వారు అప్పుల పాలు కాలేదు. ఈ నగ్నసత్యాన్ని కూడా సరిచేయాలి. అలాగే, ఆర్థిక మంత్రిగారు జిఎస్‌పి గురించి చెప్పారు. ఎస్సీ, ఎస్టీలలో ఈ జిఎస్‌పి ఎంత ఉంది? మీరు మండలాల వారీగా తీసుకుంటామని చెప్పారు. అంతేగాకుండా, కమ్యూనిటీ వైజ్‌గా తీసుకోమని తమ ద్వారా కోరుతున్నాను. ఈ అంశం బడ్జెట్ ప్రసంగం ద్వారా కూడా చెప్పాను. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న వారిని, దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వారిని తీసుకోవడం వలన మీకు నిజాలు తెలుస్తాయి. దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నవారు సుమారు 1400మంది కన్నా ఎక్కువ లేరు. ఇది నగ్నసత్యం. మీరు సుమారు రూ.90,500లు అని ఫోకస్ చేశారు. కుబేరులు, కోటీశ్వరులదే చేశారు. హ్యూమన్ డెవలప్‌మెంట్ సెక్టారుకు, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటుకు ఎంత వ్యత్యాసం ఉందో చూడండి. There is a very big gap. దానిని తీసివేసే ప్రయత్నం ఏదైనా చెయ్యండి. మీరు హ్యూమన్ డెవలప్‌మెంట్ మీద ఎక్కువ ఖర్చు పెట్టే ప్రయత్నం చేస్తే బావుంటుందని నా ఉద్దేశం. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంటు మీద విపరీతమైన మోజు చూపిస్తున్నారు.

SRI YANAMALA RAMAKRISHNUDU: Chairman Sir, we will consider what all suggestions the Hon'ble Member has made.

SRI VENKATA SATISH KUMAR REDDY SINGAREDDY: Now that the Hon'ble Minister for Industries is here, I want to bring to his notice a burning problem in Kadapa District. As told by Sri B. Changal Rayudu and Sri C. Ramachandraiah, 174 pulverizing units in Kadapa District stopped functioning for lack of barites ore. ఇప్పుడు వేరే సమస్యల వలనో అనగా విద్యుచ్ఛక్తి, సహజవనరులు, కార్మికులు లేకపోవడం తదితర కారణాల వలన అవి మూతపడలేదు. బెరైటీస్ ఓర్ ఆ కంపెనీలకు సరఫరా చేయకపోవడం వల్ల అవి ఆగిపోయాయి. The previous Government has taken money in advance. గత ప్రభుత్వాలు ఈ బెరైటీల గనుల నుంచి సుమారు రూ.5,040లకు ఒక టన్నుకు తీసుకుంటామని చెప్పి, ఒక అగ్రిమెంటు తీసుకుని, డబ్బులు కట్టించుకున్నారు. ఆ డబ్బులు కట్టించుకుని కూడా సుమారు 18 మాసాలు అయిపోయింది. వారికి ఈ రోజు వరకు మనం ఓర్ ఇవ్వడం లేదు, ఏ విషయం కూడా చెప్పడం లేదు. ఇది చాలా పెద్ద సమస్య అవుతోంది. I request the Hon'ble Minister to sort it out at the earliest. అప్పుడు కాంట్రాక్టు లేదని అన్నారు. But now the mineral is there. Anything that is concerning my district, where people are losing their jobs, where they don't have opportunities…

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, ఇందులో వేరియస్ క్యాటగిరీలు ఉన్నాయి. కొన్ని పలమరైజింగ్ చేస్తున్నామని, పలమరైజింగ్ చేయకుండా వ్యాపారం చేసే యూనిట్లు కూడా కొన్ని ఉన్నాయి. కొన్ని పలమరైజింగ్ చేస్తున్నటువంటి యూనిట్లు కూడా ఉన్నాయి. అందుచేత, మా కమీషనర్ అన్నీ అధ్యయనం చేస్తారు. ఆ తరువాత, అందరం కూర్చుని మాట్లాడిన తరువాత what best we can do, we will do it.

మిస్టర్ ఛైర్మన్ : (శ్రీ బి. చెంగల్‌రాయుడు గారిని ఉద్దేశించి) మీరు వ్రాసి పంపిస్తే, చూస్తామన్నారుగా. Minister is going to reply all your queries. I will send them to the Department and get them also.

శ్రీ బి. చెంగల్‌రాయుడు (మైకు లేకుండా) రాయలసీమ నీటికి సంబంధించి సార్. చాలా ముఖ్యమైనది.

MR. CHAIRMAN: You send all the details so that they will be answered to you.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : (మైకు లేకుండా) సార్, రెండు నిమిషాలు .....

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : అధ్యక్షా, పై విషయాలన్నీ కొన్ని వందల సార్లు ప్రస్తావనకు వచ్చాయి. గౌరవ ముఖ్యమంత్రిగారు స్వయంగా జవాబులు చెప్పారు. సంబంధిత మంత్రులు కూడా జవాబులు చెప్పారు. ఇప్పటికే సమయం కూడా చాలా ఎక్కువ అయిపోయింది. అడిగిన అంశాన్నే అడిగితే ఎలా? ఇప్పుడు క్రొత్త అంశం ఏదైనా మాట్లాడితే మాకు కూడా ఉత్సాహం ఉంటుంది. Chairman Sir, I request you to go forward with the Appropriation Bill.

శ్రీ యనమల రామకృష్ణుడు : శ్రీ బి. చెంగల్‌రాయుడు గారు మీకు ఏ అభ్యంతరాలు ఉన్నా, నాకు వ్రాసి పంపించండి. Definitely positively we will think over, definitely we will try to implement. అయితే, ఒకటి ఏమిటంటే, మేము వచ్చి 9 మాసాలు అవుతోంది. అయితే, మీరు 10 సంవత్సరాలలో ఉండే సమస్యలన్నీ తెచ్చి ఇప్పుడే తీర్చమంటే అది మా వల్ల కాదు. ఒక్కొక్కటిగా అన్నీ తీరుస్తాము. మేము చేయగలిగిన అంశాలు ఉంటే చేస్తాము, లేకపోతే చేయలేనివి ఉంటే చేయలేమని చెపుతాము. మీరు పంపించండి, I will try to examine all those issues.

శ్రీ బి. చెంగల్‌రాయుడు : మీరు ప్రభుత్వంలో ఉన్నప్పుడు నేను 2, 3 విషయాలలో మిమ్మల్ని అభినందిస్తున్నాను. మీతో కొంచెం జాగ్రత్తగానే మాట్లాడవలసి ఉంటుంది. అధ్యక్షా, రాయలసీమ మంచినీటికి సంబంధించి కొంచెం మాట్లాడతాను.

(అంతరాయం)

MR. CHAIRMAN: Changal Rayudugaru, you have taken 100 minutes on budget. Still you want to persist, I don't know. Even Minister said whatever you want you write it and send it. What more you want?

SRI B. CHANGAL RAYUDU: I am expecting a reply from the Finance Minister….

MR. CHAIRMAN: (Addressing Sri B. Changal Rayudu) Don't waste the time like this. Senior Members can't raise many times. I have given you 100 minutes on budget speech. Reply was also given. Again you are raising. More than that, the Hon'ble Minister wanted you to seek clarifications in writing promising to send his reply in writing. Still you are insisting reply from the Minister. He himself said that he will reply on all your clarifications.

**APPROPRIATION BILL (L.A. BILL NO.10 OF 2015)**

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): I beg to move:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 (L.A. Bill No.10 of 2015)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation Bill, 2015 (L.A. Bill No.10 of 2015)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

**APPROPRIATION BILL (L.A. BILL NO.11 OF 2015)**

SRI YANAMALA RAMAKRISHNUDU (MINISTER FOR FINANCE & PLANNING, COMMERCIAL TAXES AND LEGISLATIVE AFFAIRS): I beg to move:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 (L.A. Bill No.11 of 2015)" be passed.

MR. CHAIRMAN: Motion moved. The question is:

"That the Andhra Pradesh Appropriation (No.2) Bill, 2015 (L.A. Bill No.11 of 2015)" be passed.

(PAUSE)

The motion was carried and the Bill was passed.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా, మన సభలో కొంతమంది సభ్యుల పదవీ కాలం ముగియనున్నది. వారు శ్రీ జి. తిప్పేస్వామి, శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ రుద్రరాజు పద్మరాజు, శ్రీ సింగం బసవ పున్నయ్య, శ్రీ ఐలాపురం వెంకయ్య, శ్రీ కె.వి.వి. సత్యనారాయణ రాజు, శ్రీ కె.ఎస్. లక్ష్మణరావు, శ్రీ జూపూడి ప్రభాకర రావు, శ్రీమతి బలశాలి ఇందిర, శ్రీ డి.వి. సూర్య నారాయణ రాజు గారు దాదాపు ఎనమండుగురు సభ్యులు పదవీవిరమణ చెందుతున్నారు. ఇందులో ఒకరు మాత్రం తిరిగి ఎన్నికయ్యారు. వారందరూ వారి పదవీ కాలంలో చక్కగా పనిచేశారు. We hope that they will come back.

సా. 05.50

శ్రీ బి.చెంగల్‌రాయుడుః ముందు శ్రీమతి నన్నపననేని రాజకుమారి గారిని సభకు రప్పించే మార్గం చూడండి సార్. (ఆర్థిక శాఖామాత్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారిని ఉద్దేశించి)

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః ఇదిగో నేను ఆ సభలోకి (అసెంబ్లీ) వెళ్లను. వస్తే, ఇక్కడికే (శాసన పరిషత్) వస్తాను. మీ పని పడతాను.

శ్రీ బి. చెంగల్ రాయుడుః తల్లీ.. మీరు ఈ సభకు రావాలనే కోరుకుంటాను. మీరు నా భరతం పట్టారో, లేదో నాకు తెలియదు గానీ, మీరు తప్పకుండా ఈ సభలో ఉండాలి. వాళ్ల మీద (అధికార పక్షంపై) కోపం, మా మీద చూపిస్తున్నారు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః నాకు ఎవ్వరి మీదా కోపం లేదండీ.

మిస్టర్ ఛైర్మన్ః అభిమానం ఎక్కువైనప్పుడు ఇలా పొంగుకొస్తుంది అంతే. ఏదేమైనా మీ ఆకాంక్షకు ధన్యవాదాలు.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అధ్యక్షా, మంత్రివర్యులు శ్రీ యనమల రామకృష్ణుడు గారు మాకు బాగా సహకరించారు. మీరు కూడా బాగా సహకరించారు. అందరూ బాగా సహకరించారు. నిజానికి మిమ్మల్ని వదిలి వెళ్లాలంటే చాలా బాధగా ఉంది, ఏడుపొస్తోంది. కానీ, తమాయించుకుంటున్నాను. అసలు ఆరేళ్లు ఎలా గడిచిందా అనిపిస్తోంది.

శ్రీ బి. చెంగల్ రాయుడుః అధ్యక్షా, శుక్రవారం నాడు ఆడబిడ్డ ఏడిస్తే, ఈ హౌస్‌కు అరిష్టం. ఈ పొద్దు నువ్వు ఏడవకూడదమ్మా.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అందుకే ఏడవ లేదు. అధ్యక్షా, నిజంగా ఆరేళ్లు అప్పుడే గడచిపోయాయా అనిపిస్తోంది. అయితే, చిన్న బాధేమిటంటే – రోజూ మా ప్రెస్ సోదరులు ఇక్కడికి వస్తారు. నేను మాట్లాడేది చూద్దామనే కూర్చుంటారు. నేను మాట్లాడే మాటలు మరి వాళ్లు రాసుకుంటారో, మనసులోనే పెట్టుకుంటారో నాకు తెలియదు గానీ, పేపర్లో మాత్రం ఎక్కడా రాదు. అక్కడ (అసెంబ్లీలో) తన్నుకుంటే వస్తుంది గానీ, మేమిక్కడ చక్కగా బుద్ధిమంతుల్లా మాట్లాడినా రాదు. కాబట్టి, దయచేసి మీ ద్వారా వారికి నా విజ్ఞప్తి ఏమంటే – ఈ సభలో సభ్యురాలిగా ఇది నాకు చివరి అవకాశం కాబట్టి, కనీసం నా ప్రసంగం రేపటి పత్రికల్లో వచ్చేలా చూడమని వారి యాజమాన్యాన్ని వేడుకుంటున్నాను. ఎందుకంటే, అన్ని వాస్తవాలు నేను మాట్లాడాను గనుక. వారు (ప్రతిపక్షాలు) మాట్లాడిన అవాస్తవాలన్నీ నేను ఖండించాను గనుక. మీ ద్వారా వారిని ప్రార్థిస్తున్నాను.

శ్రీ బి. చెంగల్ రాయుడుః వాస్తవాలూ, అవాస్తవాలూ రెండూ వ్రాయమని అడగండమ్మా.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః అందరికీ నమస్కారాలు అధ్యక్షా. నిజంగా చాలా సంతోషంగా ఉంది. మరొక్కసారి, మీకందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. సభ్యులందరూ చాలా అభిమానంగా నన్ను చూశారు. అధికారులు, సిబ్బంది అందరూ నాకు సహకరించారు. ప్రతి ఒక్కరికీ మీ ద్వారా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. నేను అప్పుడప్పుడూ వస్తుంటాను. అంతగా అయితే, మళ్లీ ఎమ్మెల్సీగా ఎన్నికై ఈ సభలోకి వచ్చేంతవరకు అక్కడ (విఐపి గ్యాలరీలో) కూర్చుని సభా కార్యక్రమాలను చూస్తాను. ఎమ్మెల్సీగా ఎన్నికై ఖచ్చితంగా మళ్లీ ఇదే సభకు వస్తాను.

శ్రీ బి. చెంగల్ రాయుడుః మీరిక్కడికే రావాలి. మళ్లీ అక్కడే (అధికారపక్షంలో) కూర్చోవాలి. మంత్రిగా ఇక్కడికి రావాలని కోరుకుంటున్నాను.

MR.CHAIRMAN: Now, the proceedings are over. I express my thanks to all the Members for their cooperation. Now, I read the statistics for the Session.

**STATISTICS FOR THE TWENTY THIRD SESSION**
**FROM 07.03.2015 TO 27.03.2015**

| | | | |
|---|---|---|---|
| 1. | No. of days for which the Council sat. | ::: | 15 |
| 2. | No. of Hours for which the Council worked. | ::: | 48 Hrs. 54 Mts. |
| 3. | No. of Starred Questions answered orally | ::: | 85 |
| 4. | No. of answers to Starred Questions placed | ::: | 70 |

| | | | |
|---|---|---|---|
| | on the Table of the House on 27.03.2015 | | |
| 5. | No. of answers to Un-starred Questions placed on the Table of the House on 27.03.2015 | ::: | 8 |
| 6. | No. of Supplementaries | ::: | 151 |
| 7. | No. of Notices under Rule 70 admitted and Statement made by the Minister. | ::: | 1 |
| 8. | No. of Speeches made by the Members. | ::: | 63 |
| 9. | No. of Bills Passed | ::: | 11 |
| 10. | No. of Short Discussions answered | ::: | 4 |
| 11. | No. of Statements made by the Ministers. | ::: | 1 |
| 12. | No. of Reports presented by the Committee | ::: | 1 |
| 13. | No. of Reports laid by the Committee | ::: | 1 |

**PARTY POSITION IN THE COUNCIL AS ON 27.03.2015**

| | | | |
|---|---|---|---|
| 1. | Indian National Congress | ::: | 12 |
| 2. | Telugu Desam Party | ::: | 08 |
| 3. | Communist Party of India | ::: | 01 |
| 4. | Yuvajana Sramika Rythu Congress Party | ::: | 01 |
| 5. | Progressive Democratic Front | ::: | 06 |
| 6. | Progressive Recognised Teachers Union | ::: | 02 |
| 7. | Independents | ::: | 04 |
| 8. | Nominated | ::: | 06 |

Now, with the consent of the House, I adjourn the house **SINE DIE.**

(The House then adjourned sine die at 5.54 P.M.)

* * *